
సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 14+4 వెల: ₹ 5.50
సంపుటి: 16
సంచిక: 240
మంగళవారం 21-11-2023
SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL


'స్వచ్ఛమైన రక్షిత జలాలను అందిస్తేనే గోండు, చెంచు, ఆదివాసి గిరిజనులు ఆరోగ్యంగా ఉంటారు.'

ప్రపంచ మత్స్య దినోత్సవ శుభాకాంక్షలతో..
ఫిష్ ల్యాండింగ్ సెంటర్ కు శంకుస్థాపన..
పులికాట్ సరస్సు సముద్ర ముఖద్వారం పునరుద్ధరణ..
ONGC సంస్థ పైప్ లైన్ పనుల కారణంగా జీవనోపాధి కోల్పోయిన 23,458 మత్స్యకార కుటుంబాలకు ONGC ద్వారా నాలుగో విడతగా రూ. 161.86 కోట్ల ఆర్థిక సాయాన్ని నేడు తడ మండలం మాంబట్టు గ్రామం వద్ద బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి..



జీవితాలను పణంగా పెడుతూ, రాత్రనకా, పగలనకా సముద్రం పైన కాలం గడిపే మత్స్యకార కుటుంబాల జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా.. పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న జగనన్న ప్రభుత్వం..

ప్రపంచ మత్స్య దినోత్సవ శుభాకాంక్షలతో..


ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

తిరుపతి జిల్లా వాకాడు మండలం రాయదరువు వద్ద

ఫిష్ ల్యాండింగ్ సెంటర్ కు శంకుస్థాపన.. పులికాట్ సరస్సు సముద్ర ముఖద్వారం పునరుద్ధరణ..

..వీటితో పాటు ONGC సంస్థ పైప్ లైన్ పనుల కారణంగా జీవనోపాధి కోల్పోయిన డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల్లోని **23,458** మత్స్యకార కుటుంబాలకు మన ప్రభుత్వమే చొరవ తీసుకుని ONGC ద్వారా నాలుగో విడతగా ఒక్కొక్కరికి నెలకు రూ. **11,500** చొప్పున 6 నెలలకుగాను రూ. **69,000**, మొత్తంగా రూ. **161.86** కోట్ల ఆర్థిక సాయాన్ని నేడు తడ మండలం మాంబట్టు గ్రామం వద్ద బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

1 వైఎస్సార్ మత్స్యకార భరోసా
సముద్రంపై చేపల వేట నిషేధ సమయంలో (ఏప్రిల్ 15 నుండి జూన్ 14 వరకు) అర్హతగల మత్స్యకార కుటుంబాలకు ఏటా రూ.10,000 ఆర్థిక సాయం.. మర, యాంత్రిక పడవలతో పాటు సముద్రంలో సాంప్రదాయ పడవలపై వేట జరిపే మత్స్యకారులకు కూడా భృతి చెల్లింపు.. ఈ నాలుగున్నరేళ్లలో మత్స్యకార భరోసా ద్వారా రూ.538 కోట్లు అందజేత..

2 ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు
సముద్రంపై వేటకు వెళ్లే మత్స్యకారుల స్థితిగతులను మెరుగుపరిచి వలసలను అరికట్టే లక్ష్యంతో రూ. 3,793 కోట్లతో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ కేంద్రాల ఏర్పాటు..

3 డీజిల్ పై సబ్సిడీ
డీజిల్ ఆయిల్ పై లీటరుకు సబ్సిడీ రూ.6.03 పైసల నుండి రూ. 9.00 లకు పెంపు.. మత్స్యకారులకు మేలు కలిగేలా స్మార్ట్ కార్డుల ద్వారా ఆయిల్ పోయించుకునే సమయంలోనే రేటు తగ్గించి పోసే ఏర్పాటు.. ఈ నాలుగున్నరేళ్లలో రూ.118.27 కోట్ల లబ్ధి..

4 ఎక్స్ గ్రేషియా
వేట చేస్తూ మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు అండగా ఉండాలని ఎక్స్ గ్రేషియా రెండు రెట్లు పెంచి రూ. 10 లక్షలు ఇస్తున్న జగనన్న ప్రభుత్వం.. పారదర్శకంగా, అర్హులందరికీ..

5 కొత్తగా 4 పోర్టులు
రాష్ట్ర చరిత్రలో నవశకానికి నాంది పలుకుతూ మత్స్య సంపద, ఇతర ఉత్పత్తుల ఎగుమతి, దిగుమతులకు ఊతమిస్తూ ఈ నాలుగున్నరేళ్లలోనే దాదాపు రూ. 11,000 కోట్ల వ్యయంతో రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట, కాకినాడ గేట్ వే పోర్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన జగనన్న ప్రభుత్వం..







6 పులికాట్ పునరుద్ధరణ
గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా మూసుకుపోయిన పులికాట్ సరస్సు సముద్ర ముఖ ద్వారాన్ని రూ. 94.75 కోట్ల వ్యయంతో పునరుద్ధరించి, కుంచించుకు పోయిన సరస్సుకు పూర్వ వైభవం తీసుకురావడంతో పాటు 20,000 మత్స్యకార కుటుంబాలకు జీవనోపాధి కల్పించనున్న జగనన్న ప్రభుత్వం..

ఈ 54 నెలల్లో మత్స్యకారుల సంక్షేమం కోసం మన జగనన్న ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయం..

పథకం	లబ్ధిదారుల సంఖ్య	లబ్ధి (రూ.కోట్లలో)
వైఎస్సార్ మత్స్యకార భరోసా	1,15,618	538.01
డీజిల్ పై సబ్సిడీ (పడవలు)	20,514	118.27
వేట చేస్తూ మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా	159	15.90
GSPC త్రవ్వకాల వల్ల జీవనోపాధి కోల్పోయిన కుటుంబాలకు పరిహారం	16,554	78.22
ONGC త్రవ్వకాల వల్ల జీవనోపాధి కోల్పోయిన కుటుంబాలకు పరిహారం	23,458	485.58
ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ (కనెక్షన్లు)	41,850	3,250.00
మొత్తం	2,18,153	4,485.98

గత ప్రభుత్వం

- వేట నిషేధ భృతి మొదటి రెండేళ్లలో ఇచ్చింది కేవలం రూ. 2 వేలు మాత్రమే.. ఆ తర్వాత ఇచ్చింది కూడా కేవలం రూ.4 వేలే.. అది కూడా మర, యాంత్రిక పడవలకే పరిమితం.. కొందరికే లబ్ధి.. సగటున 60 వేల మందికి కూడా ఇవ్వని దుస్థితి.. ఏటా సగటున ఇచ్చింది కేవలం రూ. 21 కోట్లు మాత్రమే, అది కూడా పెండింగులు పెట్టి..
- డీజిల్ సబ్సిడీ లీటర్ కు కేవలం రూ. 6 మాత్రమే.. అది ఎప్పుడు ఇస్తారో తెలియదు.. అరకొరగా పారదర్శకత లేకుండా.. కేవలం 1,100 బోట్లకు మాత్రమే పరిమితం.. ఏటా సగటున చేసిన ఖర్చు కేవలం రూ. 12 కోట్లు మాత్రమే..
- ఆక్వా రైతులకు ఎన్నికలకు కొన్ని రోజుల ముందు వరకు యూనిట్ విద్యుత్ రూ. 3.80 పైసలు.. ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలకు 4 నెలల ముందు సబ్సిడీపై రూ. 2లకే యూనిట్ విద్యుత్ ఇస్తామని జీవో ఇచ్చి సబ్సిడీ ఇవ్వకుండా రూ. 451.77 కోట్లు ఎగ్గొట్టిన దుస్థితి..
- వేట చేస్తూ మరణించిన మత్స్యకార కుటుంబాలకు ఇస్తామన్న ఎక్స్ గ్రేషియా కేవలం రూ. 5 లక్షలు.. అందించింది అరకొరగా పెండింగ్ లతో అదీ కొందరికే..
- వలసలు నివారించేందుకు చర్యలు శూన్యం.. మన మత్స్యకారులు పాకిస్తాన్ జైళ్లలో చిక్కుకుని నానా అగచాట్లు.. పట్టించుకోకుండా వారి మానాన వారిని వదిలేసిన వైనం..
- దేశీయ చేపల వినియోగం పెంచి మత్స్యకారులను ఆదుకోవాలనే ఆలోచనే లేదు..

మన ప్రభుత్వం

- అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రతి ఏటా వేట నిషేధ సమయంలో ఇచ్చే భృతి రూ. 10,000 లకు అంటే రెండున్నర రెట్లు పెంపు.. మర, యాంత్రిక పడవలతో పాటు సాంప్రదాయ పడవలపై వేట జరిపే మత్స్యకార కుటుంబాలకు కూడా లబ్ధి.. అర్హులైన అందరికీ ఏటా సగటున దాదాపు 1,10,000 కుటుంబాలకు అందించిన లబ్ధి రూ.110 కోట్లు.. గతంతో పోలిస్తే 5 రెట్లు అధికం.. చెప్పిన మాట ప్రకారం ప్రతి ఏటా వేట నిషేధ సమయంలోనే భృతి చెల్లింపు..
- డీజిల్ సబ్సిడీ లీటర్ కు రూ. 9 లకు పెంచడమే గాక మత్స్యకారులకు మేలు కలిగేలా స్మార్ట్ కార్డుల జారీ.. దీని ద్వారా మత్స్యకారులకు లబ్ధి చేకూరేలా, డీజిల్ పోయించుకునేటప్పుడే సబ్సిడీ మొత్తాన్ని మినహాయించి వారికి ఆ తక్కువ ధరకే డీజిల్ అందించేలా ఏర్పాటు.. 20,514 పడవలకు లబ్ధి చేకూరుస్తూ రూ.118.27 కోట్లు సబ్సిడీ..
- ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన మొట్ట మొదటి రోజు నుండి ఆక్వా రైతులకు సబ్సిడీపై యూనిట్ విద్యుత్ కేవలం రూ. 1.50కే ఇస్తూ గత ప్రభుత్వం ఎగ్గొట్టిన బకాయిలు రూ. 451.77 కోట్లతో కలిపి ఇప్పటికే రూ. 3,250 కోట్ల విద్యుత్ సబ్సిడీ చెల్లింపు..
- వేట చేస్తూ మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు అండగా ఉండాలని ఎక్స్ గ్రేషియా రెండు రెట్లు పెంచి రూ. 10 లక్షలు ఇస్తున్న జగనన్న ప్రభుత్వం.. పారదర్శకంగా, అర్హులందరికీ..
- వలసల నివారణపై ప్రత్యేక దృష్టితో కొత్తగా 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు, 4 పోర్టుల నిర్మాణం.. పాకిస్తాన్ భద్రతా దళాలకు పట్టుబడి నెలల తరబడి కరాచీ జైలులో గడిపిన 23 మంది మత్స్యకారులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే, విదేశాంగ శాఖతో పలుమార్లు మంతనాలు జరిపి వారిని పాకిస్తాన్ చెర నుండి విడుదల చేయించడంతో పాటు వారికి ఒక్కొక్కరికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం కూడా అందించిన జగనన్న ప్రభుత్వం..
- "ఫిష్ ఆంధ్ర" బ్రాండ్ ద్వారా నాణ్యమైన చేపలు, రొయ్యలు అందుబాటులోకి తీసుకొచ్చి దేశీయ వినియోగం పెంచడం.. రాష్ట్ర వ్యాప్తంగా 26 ఆక్వా హబ్ లు వాటికి అనుసంధానంగా 4వేల రిటైల్ దుకాణాలు ఏర్పాటు దిశగా అడుగులు.. ఇప్పటికే 2,184 రిటైల్ దుకాణాల ఏర్పాటు..

మత్స్య, ఆక్వా రైతులకు సేవలు అందించేందుకు వీలుగా వెబ్ అప్లికేషన్ eMatsyakar ప్రారంభం... సహాయం కొరకు టోల్ ఫ్రీ నంబర్ **155251** / జగనన్నకు చెబుదాం 1902

డా॥ సీదిరి అప్పలరాజు, మత్స్య, పశు సంవర్ధక, డెయిరీ శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి తిరుపతి జిల్లా మాంబట్టు వద్ద 'రాయదరువు ఫిష్ ల్యాండింగ్ సెంటర్'కు 21 నవంబర్, 2023 ఉదయం 10 గంటలకు శంకుస్థాపన మరియు మత్స్యకారులకు జీవనోపాధి ఆర్థికసాయాన్ని విడుదల చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



బ్యూటిప్

టీ స్పూన్ పచ్చిపాలలో అయిదారు చుక్కల తులసి రసం కలపాలి. ఈ మిశ్రమంలో కాటన్ ముంచి ముఖానికి, మెడకి అప్లై చేసి 20 నిమిషాల తరువాత గోరువెచ్చని నీటితో కడిగితే మొటిమలు తగ్గి ముఖం పొడిబారకుండా ఉండి చర్మం నిగనిగలాడుతుంది.



భార్గవి పప్పూరి

నా రోల్‌మోడల్ నేనే!

భార్గవి పప్పూరి... మన కళలను ఇష్టపడ్డారు. మన కళాకారులకు అండగా నిలవాలనుకున్నారు. అందుకోసం కళాత్మకమైన వేదికను నేశారు. అది తన సృజనాత్మకతకే వేదికవుతుందనుకోలేదామె. ఆర్ట్‌ఎన్ వీవ్స్... కృషి ఆమెదే... కళ ఆమెదే.

ఆర్ట్ అండ్ వీవ్స్ స్థాపించడానికి ముందు నా జర్నీ గురించి ఒక్కమాటలో చెప్పాలంటే... అది సరదాగా సాగిపోయే ఓ సినిమాని తలపిస్తుంది. నేను పుట్టింది పెరిగింది హైదరాబాద్, వనస్థలి పురం దగ్గర ఆర్‌కే పురంలో. నాన్న పోస్ట్ మాస్టర్‌గా రిటైరయ్యారు. అమ్మ గృహిణి. బీకామ్ చదివి చాలా కామ్‌గా ఉండేదాన్ని. కొత్త వాళ్లతో మాట్లాడాలంటే నోరు పెగిలేది కాదు. పెళ్లయిన తర్వాత మా వారు నన్ను మార్కెటింగ్ వైపు నడిపించారు. ఆయనది కూడా అదే ఫీల్డ్ కావడంతో నాకు మెళకువలు నేర్పించారు. మొదట క్రెడిట్ కార్డ్, పర్సనల్ లోన్‌లు మార్కెట్ చేశాను. మా వారికి కోల్‌కతాకి ట్రాన్స్‌ఫర్ అయింది. అక్కడ కార్ లోన్ మార్కెటింగ్ చేశాను. కాలి నడకన కోల్‌కతా మొత్తం తిరిగాను.

మళ్లీ బదలీ

కోల్‌కతాలో మార్కెటింగ్ మీద పట్టు వచ్చేటప్పటికి మా వారికి మళ్లీ బదలీ. ఈ సారి విజయవాడ. అప్పుడు బాబు పుట్టడంతో నా కెరీర్‌లో విరామం తీసుకున్నాను. మళ్లీ బదలీలు. మొత్తానికి బాబు స్కూల్‌కెళ్లే వయసు వచ్చేటప్పటికి హైదరాబాద్‌కొచ్చాం. బాబు పెద్దయ్యాడు కాబట్టి ఉద్యోగం చేద్దామనుకున్నప్పటికీ ఇక ఆ వయసుకు ఎవరూ ఉద్యోగం ఇవ్వరని ఫ్రెండ్‌తో కలిసి క్రెష్ నడిపించాను. కొంతకాలానికి ఇంట్లోనే ఉంటూ కేటరింగ్ మొదలు పెట్టాను. మేముండే వెస్ట్ మారేడ్‌పల్లిలో ఎక్కువ మంది వయసు మళ్లిన దంపతులే. పిల్లలు విదేశాలకు వెళ్లిన తర్వాత పెద్ద దంపతులు విశ్రాంత జీవితాన్ని గడుపుతుంటారు. వాళ్లను దృష్టిలో పెట్టుకుని లంచ్, డిన్నర్ పంపించే ఏర్పాటు చేశాను. ఉదయం తొమ్మిదిలోపు ఆర్డర్ చేస్తే భోజనం సమయానికి ఒక బాయ్ సహాయంతో క్యారియర్ చేర్చాను. మా వారికి తరచూ బదలీలు, ఆయన కష్టమంతా ఎన్నో కంపెనీల అభివృద్ధికి దోహదం అవుతున్నాయి. మాకు మాత్రం ఒక చోట స్థిరంగా ఉండే అవకాశం లేదు. మంచి జీతం వస్తోంది. కానీ మనకు మనంగా సాధించింది ఏమిటని చూసుకుంటే వెలితి కనిపించ సాగింది. అప్పుడు పంథా మార్చుకున్నాం. ఇదంతా ఆర్ట్ అండ్ వీవ్స్ ప్రారంభానికి ముందు నా జీవితం.

కళాకృతుల సేకరణ



> జీవితం మనకు రెండే రెండు ఆప్షన్‌లనిస్తుంది. ఒకటి సంతోషంగా జీవించడం, మరొకటి దిగులుగా జీవించడం. కష్టాల్లేని వాళ్లెవరూ ఉండరు. సంతోషంగా జీవించాలా.. దిగాలుగా రోజులు గడపాలా అనేది నిర్ణయించుకోవాల్సింది మనమే.
> – భార్గవి పప్పూరి

ఆర్ట్ అండ్ వీవ్స్ అనే ప్రాజెక్ట్ రూపొందించుకుని, దేశంలో ఏడెనిమిది రాష్ట్రాల్లో కళలు, కళాకారులు, చేనేతకారులను స్వయంగా కలిశాం. భారతీయ కళలు ఒకదానికి మరొకటి పూర్తిగా భిన్నం. దేనికదే ప్రత్యేకం. అంతటి వైవిధ్యతను ఒక వేదిక మీదకు తీసుకురావడం ద్వారా ఆ కళారూపాలను అభిరుచి ఉన్నవారికి దగ్గర చేయడం, కళాకృతుల తయారీదారులకు పని కల్పించడం మా ఉద్దేశం. నాన్ ప్రాఫిటబుల్ ఆర్గనైజేషన్‌గా రిజిస్టర్ చేయించాం. ఒడిశా, రాజస్థాన్, బీహార్, కర్నాటక, తమిళనాడు, రెండు తెలుగు రాష్ట్రాల్లో రూపుదిద్దుకునే కళాకృతుల ఫొటోలను మా వెబ్‌సైట్‌లో పెట్టాం. మధుబని, బిద్రీ వంటి కళాఖండాలకు ఆదరణ బాగా వచ్చింది, ఆర్డర్‌లు కూడా వచ్చాయి. కానీ తయారీదారుల దగ్గర ఆ సమయానికి కస్టమర్ కోరుకున్న మధుబని ఆర్ట్ కానీ, చేనేత చీర కానీ ఉండేది కాదు. ఇవన్నీ చాలా సమయం తీసుకునే కళాకృతులు. అంత సమయం వేచి చూసే ఓపిక కస్టమర్‌లకు ఉండేది కాదు. కస్టమర్‌కి సకాలంలో అందించాలంటే తయారీదారులం మనమే అయి ఉండాలనుకున్నాను. టెర్రకోట కళాకృతులు నేర్చుకోవడానికి ప్రయత్నించాను. కానీ కుదరలేదు. అదే సమయంలో ఖాదీ గ్రామోద్యోగ్ వాళ్లు హ్యాండ్ మేడ్ సోప్ మేకింగ్ వారం రోజుల కోర్సు ప్రకటించారు. నేర్చుకోవడం, ఇంట్లో ప్రాక్టీస్ చేయడం, పొరపాట్లను సరిదిద్దుకుంటూ 54 రకాల సబ్బుల తయారీలో నైపుణ్యం సాధించాను. నా ఉత్పత్తులకు ఆయుష్ లైసెన్స్ వచ్చింది. ఆర్గానిక్ హోమ్‌మేడ్ సబ్బులు, షాంపూ, బాత్ జెల్స్ చేస్తున్నాను. మా బ్రాండ్‌కు మౌత్ పబ్లిసిటీ వచ్చింది. విదేశాలకు వెళ్లే వాళ్లు తమ పిల్లల కోసం పచ్చళ్లు, పొడులతోపాటు మా దగ్గర నుంచి ఏడాదికి సరిపడిన సబ్బులు, షాంపూలు కూడా తీసుకెళ్తున్నారు. నా వర్క్ యూనిట్, ఆఫీస్, ఇల్లు ఒకే బిల్డింగ్‌లో. ఆర్డర్లు ఎక్కువున్నప్పుడు ఎక్కువ గంటలు పని చేస్తాను. సాధారణంగా మధ్యాహ్నం రెండు వరకు పని చేస్తాను. ఓ గంట ధ్యానం, గార్డెనింగ్ నా డైలీ రొటీన్‌లో భాగం.

ప్రకృతి సహకారం

నా క్రియేటివిటీని నా బ్రాండ్ కోసమే ఉపయోగిస్తున్నాను. మరో నలుగురికి జీతం ఇవ్వగలుగుతున్నాను. మన సంకల్పం మంచిదై ఉండి, నిబద్ధతతో పని చేస్తే ప్రకృతి తన వంతుగా సహకారం అందిస్తుందని, అదే మనల్ని ఓ మార్గంలో నడిపిస్తుందని నమ్ముతాను. ఎమ్ఎస్ఎమ్ఈ (మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్)తో అనుసంధానమయ్యాను. ముద్ర లోన్ వచ్చింది. ఈ రోజు నేనిలా నాకంటూ గుర్తింపు తెచ్చుకోవడానికి కారణం ఏ పనికి గౌరవం ఎక్కువ, ఏ పనికి గౌరవం తక్కువ అని ఆలోచించకపోవడమే. అన్ని పనులూ గౌరవంతో కూడినవే. మహిళలకు నేను చెప్పగలిగిన మాట ఒక్కటే. గొప్పవాళ్లు ప్రత్యేకంగా పుట్టరు. నిజాయితీగా కష్టపడే తత్వమే మనల్ని ప్రత్యేకమైన వ్యక్తులుగా నిలుపుతుంది. నాకు రోల్‌మోడల్ ఎవరూ లేరు. నాకు నేనే రోల్‌మోడల్‌ని. అలాగే నాకు నేనే కాంపిటీటర్‌ని. ఈ రోజు చేసిన పనిని రేపు మరింత మెరుగ్గా చేయాలనే లక్ష్యాన్ని మనకు మనమే నిర్దేశించుకోవాలి. జీవితం మనకు రెండే రెండు ఆప్షన్‌లనిస్తుంది. ఒకటి సంతోషంగా జీవించడం, మరొకటి దిగులుగా జీవించడం. కష్టాల్లేని వాళ్లెవరూ ఉండరు. ఆర్థిక సవాళ్లతోపాటు ఆరోగ్యం పెట్టే పరీక్షలూ ఉంటాయి. అన్నింటినీ ఎదుర్కొంటూ ముందుకు సాగడమే మన ఏకైక కర్తవ్యం. సంతోషంగా జీవించాలా దిగాలుగా రోజులు గడపాలా అని నిర్ణయించుకోవాల్సింది మనమే. మనసు బాగాలేకపోతే ఇష్టమైన వ్యాపకంతో రిలాక్స్ కావడం అనే చాయిస్ ఎప్పుడూ మన చేతిలోనే ఉంటుంది'' అన్నారు భార్గవి.

– వాకా మంజులారెడ్డి, సాక్షి ఫీచర్స్ ప్రతినిధి
ఫొటోలు : మోహనాచారి

చదువుల కోసమో.. ఉద్యోగాల కోసమో పెళ్లయ్యాక వేరొక చోట ఉండేందుకో పిల్లలు తల్లిదండ్రులను విడిచి వెళతారు. ఆ సమయంలో ఇల్లు ఖాళీ అవుతుంది.. బోసి పోతుంది. తల్లిదండ్రుల జీవితంలో నైరాశ్యం వచ్చే అవకాశం ఉంటుంది. దీనినే 'ఎంప్టీ నెస్ట్ సింద్రోమ్' అంటారు. ఈ సమయంలో భార్యను భర్త, భర్తను భార్య పట్టించుకోకపోతే, కొత్త జీవితం మొదలుపెట్టకపోతే అనేక సమస్యలు వస్తాయంటున్నారు నిపుణులు. తల్లిదండ్రులు ఏం చేయాలి?



ఎంప్టీ నెస్ట్ సిండ్రోమ్

పిల్లలు ఎగిరెళ్లాక ఒకరికి ఒకరై

కేస్ స్టడీ 1: దీపావళి పండగ వచ్చింది. అపార్ట్‌మెంట్‌లో అందరూ టపాకాయలు కాలుస్తున్నారు. కాని మూర్తి గారు, ఆయన భార్య సరళ గారు మాత్రం కిందకు రాలేదు. సరదాకైనా నిలబడలేదు. మామూలుగా ప్రతి సంవత్సరం వాళ్లు బోలెడన్ని టపాకాయలు కాలుస్తారు. సందడి చేస్తారు. ఈసారి అస్సలు తలుపులే తీయలేదు. కారణం? ఆరు నెలల క్రితమే వాళ్ల ఒక్కగానొక్క కొడుకు ఎం.ఎస్. చేయడానికి యు.ఎస్. వెళ్లాడు. అప్పటి నుంచి వారిలో ఒక రకమైన నిర్లిప్తతను అపార్ట్‌మెంట్ వాసులు గమనిస్తున్నారు. చివరకు ఆ నిర్లిప్తత పండగల మీద కూడా ఆసక్తిని కోల్పోయేలా చేసింది.

కేస్ స్టడీ 2: యాభై ఏళ్ల సీతాదేవికి విపరీతంగా కాలు నొప్పి వస్తోంది. భర్త జానకిరామ్ ఆమెను అన్ని హాస్పిటళ్లకు తిప్పాడు. కాల్లో ఏ సమస్యా లేదు. ఏదైనా ఆందోళన వల్ల వస్తున్న సైకలాజికల్ నొప్పేమోనని డాక్టర్లు అంటున్నారు. సీతాదేవి, జానకిరామ్‌లకు కూతురు, కొడుకు. మొదట కూతురు పెళ్లి చేసుకుని అమెరికా వెళ్లింది. కొడుకు చదువుకుంటానని స్వీడన్ వెళ్లాడు. అప్పటి నుంచి ఆమెకు తెలియని ఆందోళన. ఒంటరితనం. దిగులు. భర్త ఏదైనా కాలక్షేపం కోసం బయటకు వెళ్లినా ఆమెకు దిగులు ముంచుకొస్తోంది. పిల్లలు లేని ఇల్లు ఆమెకు ఎంతకాలానికీ అలవాటు కావడం లేదు.

'నెస్ట్' అంటే గూడు. పిల్లలు లేని గూడు ఎంత లేదన్నా బోసి పోతుంది. తల్లిదండ్రులు... వారు లేని వెలితితో ఇంట్లో మిగులుతారు. ఆ సమయంలో వారిలో అనేక రకాలైన మానసిక సంచలనాలు వస్తాయి. అటువంటి సందర్భాన్ని మానసిక నిపుణులు 'ఎంప్టీ నెస్ట్ సిండ్రోమ్' అంటున్నారు. పాశ్చాత్య దేశాలలో పిల్లలను విడి గదుల్లో ఉంచి పెంచడం అలవాటు. 18 ఏళ్ల రాగానే వారు దూరమవుతారనే మానసిక సంసిద్ధతతో ఉంటారు. భారతీయులు మాత్రం పిల్లలను తమ వద్దే పడుకోబెట్టుకుంటారు. వారికి ఎంత వయసొచ్చినా వారు తమతో లేదా వారి వెంట తాము ఉండాలనుకుంటారు. అలాంటిది చదువు, ఉద్యోగాలు, పెళ్లి చేసుకొని విడి కాపురం పెట్టడాలు లేదా వేరే చోట స్థిరపడటాలు జరిగినప్పుడు ఒక ఖాళీతనం వారిని ఇబ్బంది పెడుతుంది. దానికి అడ్జస్ట్ కావడానికి టైమ్ పడుతుంది. అలాంటి సందర్భంలో తల్లిదండ్రులు కాస్తా భార్యాభర్తలుగా మారి ఒకరికి ఒకరై కనిపెట్టుకోవాలని నిపుణులు అంటున్నారు.

ఎంప్టీ నెస్ట్ సిండ్రోమ్ ప్రతికూలతలు: • పిల్లల గురించి ఆందోళన... వారితో మానసిక ఎడబాటు వస్తుందేమోనన్న భయం • ఒంటరితనం ఫీల్ కావడం • సంతోషంగా ఉండలేకపోవడం • కలత నిద్ర • జీవితానికి అర్థమేమిటి అనే సందేహం

ఎంప్టీ నెస్ట్ సిండ్రోమ్ అనుకూలతలు: • బోలెడంత ఖాళీ టైమ్ రావడం • బాధ్యతలు లేని స్వేచ్ఛ • స్వీయ ఇష్టాలు నెరవేర్చుకునే వీలు • కొత్తగా ఏదైనా చేద్దాం అనే ఉత్సాహం

అయితే తమ మానసిక సామర్థ్యాన్ని బట్టి అనుకూలతలను తీసుకోవాలా ప్రతికూలతలతో కుంగిపోవాలా అనేది తేల్చుకుని ప్రతికూలతలను జయించి ముందుకు సాగాలి.

కొత్త జీవితం: అన్నింటి కంటే మించి అంతవరకూ తల్లిదండ్రులుగా ఎక్కువ మసలినవారు పిల్లలు స్థిరపడ్డాక మళ్లీ భార్యాభర్తలుగా మారతారు. ఆ సమయంలో ఇద్దరూ ఇంట్లో ఎక్కువ సేపు గడిపే వీలు చిక్కుతుంది. దాంతో ఒకరితో ఒకరు అనుబంధం పెంచుకోవచ్చు. కాని సాధారణంగా ఒకరిని మరొకరు భూతద్ధంలో చూస్తూ పాత నష్టాలనూ, తొక్కిపెట్టిన పాత ఫిర్యాదులనూ బయటకు తీస్తే జీవితం దారుణంగా మారుతుందని హెచ్చరిస్తున్నారు నిపుణులు. ఈ సమయంలోనే భార్యను భర్త, భర్తను భార్య ఎక్కువగా అర్థం చేసుకోవాలి... స్నేహంగా ఉండాలి... పరస్పరం కలిసి యాత్రలు, విహారాలు, బంధుమిత్రులను కలవడం, ఏదైనా హాబీని అలవర్చుకోవడం, వాకింగ్ గ్రూపుల్లో చేరడం, ఇష్టమైన సినిమాలు చూడటం, జీవితంలో గడిచిన మంచి విషయాలు గుర్తుకు చేసుకోవడం, ఒకప్పుడు ఇవ్వలేని సమయాన్ని ఇప్పుడు ఇవ్వడం చేయాలి. ఈ సమయంలో పరస్పర భద్రత కూడా ముఖ్యమే కాబట్టి దానికి ప్రాధాన్యం ఇవ్వాలి. ఆర్థికపరమైన సౌలభ్యం ఉంటే అందాక తీరని ముచ్చట్లను తీర్చుకోవడం కూడా మంచి వ్యాపకమే. జీవితంలో పిల్లలకు ఇవ్వదగ్గ ప్రేమంతా ఇచ్చాం... ఇప్పుడు పరస్పరం ప్రేమను పంచుకుందాం అనే భావన అత్యంత ముఖ్యమైనది ఈ 'ఎంప్టీ నెస్ట్' కాలంలో. ఈ జాగ్రత్తలు తీసుకుంటే బెంగ ఉండదు. పిల్లలు ఫోన్ చేసినప్పుడు అలాంటి తల్లిదండ్రుల గొంతులో తప్పక సంతోషాన్ని వింటారు. ఆ సంతోషమే పిల్లలకు గొప్ప కానుక. ●

సాగుబడి
అనూరాధ కార్తె: డిసెంబర్ 2 వరకు



మంత్రి అమిత్‌షా నుంచి ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ఎన్‌సిఓఎల్ ఆవిర్భావ సభలో మెంబర్‌షిప్ సర్టిఫికెట్‌ను అందుకుంటున్న ఎం.నిట్టపుట్టు గిరిజన రైతుల సొసైటీ (ఏఎస్ఆర్ జిల్లా) సీఈవో పి. గంగరాజు

సహకార 'భారత్ ఆర్గానిక్స్'!

- **అమూల్ మాదిరిగా సేంద్రియ/ప్రకృతి ఆహారోత్పత్తుల సహకార మార్కెటింగ్‌కు విస్తృత ఏర్పాట్లు**
- **రూ. 500 కోట్ల అధీకృత మూలధనంతో నేషనల్ కోఆపరేటివ్ ఆర్గానిక్స్ లిమిటెడ్ (ఎన్‌సిఓఎల్) ఆవిర్భావం**
- **సహకార సంఘాలు, ఎఫ్‌పిఓలు, మండల సమాఖ్యలు సభ్యులుగా చేరొచ్చు.. ఏపీలో నోడల్ ఏజెన్సీగా రైతు సాధికార సంస్థ**
- **దేశ విదేశాల్లో ఆన్‌లైన్‌లో, రిటైల్ దుకాణాల్లో అందుబాటులోకి రానున్న భారత్ ఆర్గానిక్స్ ఉత్పత్తులు**

సహకార రంగంలో పాల ఉత్పత్తులకు కొండగుర్తుగా మారిన 'అమూల్' బ్రాండ్ మాదిరిగానే ప్రకృతి/సేంద్రియ ఆహారోత్పత్తుల విక్రయానికి 'భారత్ ఆర్గానిక్స్' బ్రాండ్‌ను కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ ఇటీవల ఆవిష్కరించింది. ప్రకృతి /సేంద్రియ వ్యవసాయదారులు దేశవ్యాప్తంగా పండిస్తున్న ఆరోగ్యదాయక ఆహారోత్పత్తులకు 'భారత్ ఆర్గానిక్స్' బ్రాండ్ ఇక చిరునామాగా మారనుంది. ఇందుకోసం రూ. 500 కోట్ల అధీకృత మూలధనంతో 'నేషనల్ కోఆపరేటివ్ ఆర్గానిక్స్ లిమిటెడ్ (ఎన్‌సిఓఎల్)' పేరిట ఓ మెగా మల్టీస్టేట్ కోఆపరేటివ్ ఏర్పాటైంది. సేంద్రియ/ప్రకృతి వ్యవసాయం చేసే రైతుల సహకార సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఎఫ్‌పిఓల) నుంచి పంట దిగుబడులను ఎన్‌సిఓఎల్ కొనుగోలు చేస్తుంది. వాటిని శుద్ధి చేసి, విలువను జోడిస్తుంది. ఆ సేంద్రియ ఆహారోత్పత్తులను 'భారత్ ఆర్గానిక్స్' పేరిట దేశవిదేశాల్లో విక్రయిస్తుంది. ప్రస్తుతం బియ్యం, కందిపప్పు, పెసరపప్పు, బెల్లం, రాజ్మా అమూల్ నెట్‌వర్క్ ద్వారా విక్రయాలు ప్రారంభమయ్యాయి. 2024 జనవరి నుంచి మరో 14 రకాలు కూడా అమ్ముతారు. లాభాల్లో 50%ను రైతులకు తిరిగి చెల్లించనున్న ఈ మెగా ఆర్గానిక్ మార్కెటింగ్ కోఆపరేటివ్ గురించి కథనం..

సేంద్రియ / ప్రకృతి సేద్యంలో పండించిన రసాయనిక అవశేషాల్లేని ఆరోగ్యదాయక ఆహారోత్పత్తుల ప్రాధాన్యాన్ని ప్రపంచం అర్థం చేసుకుంటోంది. 27 లక్షల హెక్టార్లలో సేంద్రియ/ప్రకృతి సాగుతో ప్రపంచంలో మన దేశం నాలుగో స్థానంలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా 34 లక్షల మంది సేంద్రియ/ప్రకృతి వ్యవసాయదారులలో 16 లక్షల మంది మన దేశీయులే. అయినప్పటికీ, విశ్వ విపణిలో మన సేంద్రియ ఉత్పత్తుల వాటా మాత్రం 2.7% మాత్రమే. సేంద్రియ ఉత్పత్తులు పండించే రైతులు, సహకార సంఘాలు, ఉత్పత్తిదారుల సంఘాల (ఎఫ్‌పిఓ) నుంచి ఉత్పత్తుల నాణ్యతను పరీక్షించి, కొనుగోలు చేసి, ప్రాసెస్ చేసి, మార్కెట్ చేయడానికి దేశంలో తగినన్ని ప్రభుత్వ /సహకార రంగంలో సదుపాయాలు లేకపోవటం ఇందుకు ఒక కారణంగా చెప్పొచ్చు.

రసాయనిక అవశేషాల్లేని పంటలు పండించే రైతుల్లో చాలా మందికి ఆ పంట దిగుబడులను మంచి ధరకు అమ్ముకోవటం సమస్యగా మారింది. అదేమాదిరిగా, పూర్తిగా నమ్మదగిన సేంద్రియ/ ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పండించిన ఆహారోత్పత్తులను ప్రజలకు నేరుగా విక్రయించే దేశవ్యాప్త వ్యవస్థ కూడా ఇన్నాళ్లూ కొరవడింది. ఇప్పుడు ఆ కొరత తీరనుంది.

రూ.500 కోట్ల అధీకృత మూలధనం

ఈ సమస్యలన్నిటినీ పరిష్కరించేందుకు మూడు అతిపెద్ద మల్టీస్టేట్ కోఆపరేటివ్‌లను కేంద్ర సహకార శాఖ ఇటీవల నెలకొల్పింది. సర్టిఫైడ్ విత్తనాలు/దేశీ వంగడాల పరిరక్షణ, సరఫరా కోసం ఒకటి.. సహకార కళాకృతులు, ఇతర ఉత్పత్తుల మార్కెటింగ్‌కు మరొకటి.. ఈ కోవలోనిదే 'నేషనల్ కోఆపరేటివ్ ఆర్గానిక్స్ లిమిటెడ్ (ఎన్‌సిఓఎల్)' కూడా. రూ.500 కోట్ల అధీకృత మూలధనంతో ఎన్‌సిఓఎల్ ఏర్పాటైంది. మల్టీ-స్టేట్ కోఆపరేటివ్ సొసైటీస్ యాక్ట్ 2002 కింద నమోదైంది. దేశంలోని 5 ప్రధాన సహకార సంఘాలు, సంస్థలు – నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్‌సిసిఎఫ్), గుజరాత్ కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ (జిసిఎంఎఫ్), నేషనల్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (నాఫెడ్), భారత ప్రభుత్వ జాతీయ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఎన్‌డిడిబి), నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌సిడిసి) సంయుక్తంగా ఎన్‌సిఓఎల్‌ను ఏర్పాటు చేశాయి.

సేంద్రియ/ప్రకృతి రైతులకు సౌలభ్యకరమైన, ఆధారపడదగిన, శక్తివంతమైన, సహకార మార్కెటింగ్ వ్యవస్థను అందించటంతో పాటు.. దేశంలోనే కాదు విదేశాల్లోని వినియోగదారులకు విశ్వసనీయతతో కూడిన సేంద్రియ సహకార ఆహారోత్పత్తులను 'భారత్ ఆర్గానిక్స్' బ్రాండ్ ద్వారా అందుబాటులోకి తేవటమే ఎన్‌సిఓఎల్ లక్ష్యంగా పెట్టుకుంది.

సేంద్రీయ రైతు ఉత్పత్తి సంస్థలకు మార్కెట్‌లోకి ప్రత్యక్ష ప్రవేశం కల్పించడం ద్వారా ఉత్పత్తులపై రాబడిని పెంచడం ఎన్‌సిఓఎల్ లక్ష్యం. బలమైన బ్రాండ్‌తో జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌లోకి ప్రవేశించటం ద్వారా సహకార సంఘాల్లో సభ్యులైన రైతులు తమ సేంద్రియ ఉత్పత్తులకు మెరుగైన రాబడిని పొందుతారు. సంబంధిత మంత్రిత్వ శాఖల సహకారంతో దేశవ్యాప్తంగా వివిధ సహకార సంఘాలు, సంబంధిత సంస్థలు ఉత్పత్తి చేసే సేంద్రియ ఉత్పత్తుల మొత్తం సరఫరా గొలుసును నిర్వహించడం ద్వారా ఎన్‌సిఓఎల్ ఒక గొడుగు సంస్థగా పనిచేస్తుంది.

దక్షిణాది తొలి సభ్యత్వం

ఏదైనా సహకార సంఘం లేదా వ్యక్తుల సంఘం (సెంట్రల్ రిజిస్ట్రార్ అనుమతించిన విధంగా) ఎన్‌సిఓఎల్‌లో సభ్యత్వం పొందవచ్చు. దాదాపు 2,000 సహకార సంఘాలు ఇప్పటికే ఎన్‌సిఓఎల్‌లో సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకున్నాయి. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఎన్‌సిఓఎల్‌లో తొలి సభ్యత్వాన్ని పొందిన ఘనత ఏఎస్ఆర్ జిల్లాకు చెందిన 'ఎం.నిట్టపుట్టు గిరిజన రైతు సేవా మరియు ఉత్పత్తిదారుల మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ'కి దక్కింది. ఎన్‌సిఓఎల్ మెంబర్‌షిప్ సర్టిఫికెట్‌ను అమిత్‌షా నుంచి సొసైటీ సీఈవో పి. గంగరాజు అందుకున్నారు. సభ్యత్వ ధృవీకరణ అందుకున్న తొలి ఐదుగురిలో ఈయన ఒకరు కావటం విశేషం.

అతిపెద్ద బ్రాండ్ కానున్న 'భారత్ ఆర్గానిక్స్'

రానున్న పదేళ్లలో ప్రపంచంలో అతిపెద్ద ఆర్గానిక్ ఫుడ్ బ్రాండ్‌గా 'భారత్ ఆర్గానిక్స్' రూపుదాల్చుతుందని ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ఎన్‌సిఓఎల్ ఆవిర్భావ సభలో కేంద్ర సహకార మంత్రి అమిత్‌షా ఆశాభావం వ్యక్తం చేశారు. భూసారం, సేంద్రియ ఆహారోత్పత్తుల పరీక్షల కోసం ప్రతి జిల్లా, తహసీల్‌లో నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ ఆర్గానిక్ ప్రొడక్షన్(ఎన్‌పిఓపి) గుర్తింపు పొందిన లేబరేటరీలు ఏర్పాటు కానుండటం విశేషం.

– పంతంగి రాంబాబు,
సాక్షి సాగుబడి డెస్క్

ప్రకృతి సేద్యానికి మరింత ప్రోత్సాహం

నేషనల్ కోఆపరేటివ్ ఆర్గానిక్స్ లిమిటెడ్ (ఎన్‌సిఓఎల్) ఆవిర్భావంతో సర్టిఫైడ్ ఆర్గానిక్ ఆహారోత్పత్తుల మార్కెటింగ్ వ్యవస్థ జాతీయ స్థాయిలో వ్యవస్థీకృతం అవుతుండటం ఆనందదాయకం. మార్కెటింగ్ సదుపాయం పెరిగితే ప్రకృతి సేద్య విస్తీర్ణం మరింత పెరగటానికి వీలవుతుంది. ఎన్‌సిఓఎల్ కార్యకలాపాలకు ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ఏపీ రైతు సాధికార సంస్థ నోడల్ ఏజెన్సీగా పనిచేస్తోంది. ఎన్‌సిఓఎల్‌లో వ్యక్తిగతంగా రైతులు సభ్యులుగా చేరలేరు. 1964 సహకార చట్టం, 1995 మాక్స్ చట్టం కింద రిజిస్టరైన ప్రకృతి వ్యవసాయదారుల సహకార సంఘాలు, ఎఫ్‌పిఓలు (కంపెనీ చట్టం కింద నమోదైన ఎఫ్‌పిఓలు అర్హులు కాదు), మండల మహిళా సమాఖ్యలు ఎన్‌సిఓఎల్‌లో సభ్యులుగా చేరొచ్చు. కనీస మద్దతు ధర లేదా మార్కెట్ ధరలో ఏది ఎక్కువ ఉంటే దాని మీద అదనంగా 10-15 శాతం ప్రీమియం చెల్లించి ఎన్‌సిఓఎల్ కొనుగోలు చేస్తుంది. లాభాల్లో 50% సభ్యులకు తిరిగి చెల్లిస్తుంది. ఏపీలో ప్రతి జిల్లాకు రెండు చొప్పున ఎఫ్‌పిఓలు /సహకార సంఘాలు /మండల సమాఖ్యలను సభ్యులుగా చేర్చుతున్నాం. ప్రస్తుతానికి ప్రాసెసింగ్ చేసిన బియ్యం, బెల్లం, కందిపప్పు, పెసరపప్పు, శనగపప్పు, రాజ్మా గింజలను ఎన్‌సిఓఎల్ కొనుగోలు చేస్తున్నది. వచ్చే జనవరి నుంచి 20 రకాల సేంద్రియ ఆహారోత్పత్తుల్ని కొనుగోలు చేస్తుంది. చిత్తూరు జిల్లాలోని అమూల్ సంస్థ ఆవరణలో ప్రాసెసింగ్ యూనిట్‌ను ఎన్‌సిఓఎల్ నెలకొల్పనుంది. అమూల్ ఆర్గానిక్స్ బ్రాండ్‌తో ఈ ఉత్పత్తులు ఇప్పటికే మార్కెట్‌లోకి వచ్చాయి. భారత్ ఆర్గానిక్స్ బ్రాండ్ ఉత్పత్తులు త్వరలోనే అందుబాటులోకి వస్తాయి. ఉత్తరాదిలో సఫల్, మదర్ డెయిరీ, అమూల్ రిటైల్ ఔట్‌లెట్లలో సేంద్రియ ఆహారోత్పత్తుల విక్రయం ప్రారంభమైంది. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ఎన్‌సిఓఎల్ ఆవిర్భావ సభలో ఏపీ ఆర్‌వైఎస్ఎస్ నుంచి వచ్చిన 55 మంది ప్రతినిధులం పాల్గొన్నాం. ప్రతి జిల్లాకు రెండు చొప్పున ఎఫ్‌పిఓలు, సహకార సంఘాలు, మాక్స్ చట్టం కింద నమోదైన మండల సమాఖ్యలను సభ్యులుగా చేర్పిస్తున్నాం. ప్రకృతి వ్యవసాయం విస్తారంగా జరుగుతున్న ఏపీ నుంచే ఎక్కువ సభ్యులు చేరే అవకాశం ఉంది. ఏపీ నుంచి ఎన్‌సిఓఎల్‌లో చేరదలచిన సంస్థలు మమ్మల్ని సంప్రదించవచ్చు.



– బొడ్డు ప్రభాకర్ (97714 63539),
మార్కెటింగ్ హెడ్,
రైతు సాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.
prabhakar@ryss.ap.gov.in

త్వరలో ఆన్‌లైన్ విక్రయాలు



ప్రకృతి/సేంద్రియ వ్యవసాయోత్పత్తులను సహకార సంఘాలు, ఎఫ్‌పిఓల నుంచి కనీస మద్దతు ధరకన్నా కొంత అధిక ధర చెల్లించి కొనుగోలు చేస్తాం. మరో ముఖ్య విషయం ఏమిటంటే.. ఎన్‌సిఓఎల్ పొందే నికర లాభాల్లో 50 శాతం మొత్తాన్ని రైతులకు తిరిగి చెల్లిస్తాం. ప్రకృతి/సేంద్రియ ఆహారోత్పత్తులను 'భారత్ ఆర్గానిక్స్' బ్రాండ్‌తో ప్రజలకు రిటైల్‌గా ఆన్‌లైన్‌లో విక్రయించే సదుపాయాన్ని త్వరలో అందుబాటులోకి తెస్తాం. ప్రస్తుతం ఈ ప్రయత్నాలు చివరి దశలో ఉన్నాయి. ఎన్‌సిఓఎల్‌లో సభ్యులుగా చేరదలచిన సహకార సంఘాలు, ఎఫ్‌పిఓలు, మండల సమాఖ్యలు ఏ రాష్ట్రం వారైనప్పటికీ ఈ కింది మెయిల్ ఐడి ద్వారా మమ్మల్ని సంప్రదించవచ్చు.


– కోదండపాణి, మేనేజింగ్ డైరెక్టర్,
నేషనల్ కోఆపరేటివ్ ఆర్గానిక్స్ లిమిటెడ్
(ఎన్‌సిఓఎల్), న్యూఢిల్లీ.
cooporganics@gmail.com

వినియోగదారుల సందేహాలకు తావుండదు



సేంద్రియ, ప్రకృతి వ్యవసాయంలో పండించిన ఆహారోత్పత్తులను కొనేటప్పుడు వినియోగదారులు వీటిని ఎవరు, ఎక్కడ పండించారు? నిజంగా ఆర్గానిక్‌గానే పండించారా అనే సందేహాలు వస్తుంటాయి. ఎన్‌సిఓఎల్ ద్వారా 'భారత్ ఆర్గానిక్స్' సేంద్రియ ఆహారోత్పత్తులు మార్కెట్‌లో అందుబాటులోకి వస్తే ప్రజలకు ఈ సందేహాలు తీరిపోతాయి. మా గిరిజన సహకార సంఘం దక్షిణాది నుంచి ఎన్‌సిఓఎల్‌లో తొలి సభ్యత్వం పొందటం ఆనందంగా ఉంది. గతంలో ఉన్న మార్కెటింగ్ సమస్యలు తీరిపోతాయి. ఏఎస్ఆర్ లల్లా జి. మాడుగుల మండలంలో 3683 మంది గిరిజన రైతులు మా సొసైటీలో సభ్యులుగా ఉన్నారు. ఇందులో 2012 మంది సర్టిఫైడ్ ఆర్గానిక్ రైతులు. కాఫీ, మిరియాలు, పిప్పళ్లు, పసుపు, అల్లం, రాజ్మా ఎగుమతుల కోసం విక్రయిస్తున్నాం. ఇతర పంట దిగుబడులను స్థానిక మార్కెట్లలో అమ్ముతున్నాం. ప్రభుత్వ ధరకన్నా ఎక్కువ ధరనే రైతులకు చెల్లిస్తున్నాం. గత ఏడాది రూ. 4 కోట్ల కాఫీ, మిరియాలు విక్రయించాం. ఏపీ ఆర్‌వైఎస్ఎస్, ఉద్యానశాఖ తోడ్పాటుతో 10 టన్నుల గోదాములు నిర్మించాం. ప్రకృతి వ్యవసాయంలో ఆరితేరిన మా రైతులు 20 మంది మేఘాలయ వెళ్లి అక్కడి రైతులకు ప్రకృతి సేద్యం నేర్పిస్తున్నారు. గత ఏడాది మా సొసైటీకి జాతీయ జైవిక్ ఇండియా పురస్కారం కూడా లభించింది. ఎన్‌సిఓఎల్ ద్వారా రైతులకు, ప్రజలకు మేలు జరుగుతుంది.

– పి. గంగరాజు (63018 76177), సీఈఓ,
ఎం.నిట్టపుట్టు గిరిజన రైతుల సొసైటీ, అరకు, ఏఎస్ఆర్ జిల్లా


'స్వచ్ఛమైన రక్షిత జలాలను అందిస్తేనే గోండు, చెంచు, ఆదివాసి గిరిజనులు ఆరోగ్యంగా ఉంటారు.'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4 వెల: ₹ 5.50

సంపుటి: 16
సంచిక: 240

మంగళవారం 21-11-2023

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

పదేళ్ల తర్వాత కెరీర్ బెస్ట్ ర్యాంక్‌లో బోపన్న



భారత టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న పదేళ్ల విరామం తర్వాత మళ్లీ కెరీర్ బెస్ట్ మూడో ర్యాంక్‌కు చేరుకున్నాడు. సీజన్ ముగింపు టోర్నీ ఏటీపీ ఫైనల్స్‌లో రోహన్ బోపన్న (భారత్)–మాథ్యూ ఎబ్డెన్ (ఆస్ట్రేలియా) జోడీ సెమీఫైనల్లో నిష్క్రమించింది. ఈ ప్రదర్శనతో ఏటీపీ డబుల్స్ ర్యాంకింగ్స్‌లో బోపన్న మూడు స్థానాలు ఎగబాకాడు. 43 ఏళ్ల బోపన్న 2013లో చివరిసారి కెరీర్ బెస్ట్ మూడో ర్యాంక్‌లో నిలిచాడు. ఈ ఏడాది బోపన్న–ఎబ్డెన్ ద్వయం ఏడు టోర్నీల్లో ఫైనల్ చేరి రెండింటిలో టైటిల్ నెగ్గి, ఐదింటిలో రన్నరప్‌గా నిలిచింది.

'టీమ్ ఆఫ్ ద టోర్నీ' కెప్టెన్‌గా రోహిత్



వన్డే ప్రపంచకప్‌లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాళ్లతో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ 'టీమ్ ఆఫ్ ద టోర్నమెంట్' ఎంపిక చేసింది. ఈ జట్టుకు భారత కెప్టెన్ రోహిత్ శర్మను సారథిగా నియమించింది. తుది 11 మంది జట్టులో ఆరుగురు భారత క్రికెటర్లు (రోహిత్, కోహ్లి, రాహుల్, షమీ, బుమ్రా, జడేజా) ఉన్నారు. మ్యాక్స్‌వెల్, జంపా (ఆస్ట్రేలియా), డికాక్ (దక్షిణాఫ్రికా), డరైల్ మిచెల్ (న్యూజిలాండ్), మదుషంక (శ్రీలంక) ఇతర సభ్యులుగా ఉన్నారు.

భారత టి20 జట్టు కెప్టెన్‌గా సూర్యకుమార్

- ఆస్ట్రేలియాతో టి20 సిరీస్
- 23న వైజాగ్‌లో తొలి మ్యాచ్



ముంబై: ఆస్ట్రేలియాతో జరగనున్న ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో పాల్గొనే భారత జట్టును సోమవారం ప్రకటించారు. 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టుకు సూర్యకుమార్ యాదవ్ తొలిసారి నాయకత్వం వహిస్తాడు. ఈ సిరీస్ కోసం భారత జట్టు హెడ్ కోచ్‌గా వీవీఎస్ లక్ష్మణ్ వ్యవహరిస్తాడు. వన్డే వరల్డ్‌కప్‌లో ఆడిన భారత జట్టు నుంచి సూర్యకుమార్, ఇషాన్ కిషన్, ప్రసిధ్ కృష్ణ, శ్రేయస్ అయ్యర్ మినహా మిగతా సభ్యులందరికీ ఈ సిరీస్ నుంచి విశ్రాంతి ఇచ్చారు. ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ ఈనెల 23న విశాఖపట్నంలో జరుగుతుంది. అనంతరం 26న తిరువనంతపురంలో రెండో మ్యాచ్... 28న గువాహటిలో మూడో మ్యాచ్... డిసెంబర్ 1న రాయ్‌పూర్‌లో నాలుగో మ్యాచ్... డిసెంబర్ 3న బెంగళూరులో చివరిదైన ఐదో మ్యాచ్ జరుగుతాయి. తొలి మూడు మ్యాచ్‌లకు దూరంగా ఉండనున్న శ్రేయస్ అయ్యర్... చివరి రెండు మ్యాచ్‌లకు జట్టులోకి వైస్ కెప్టెన్ హోదాలో వస్తాడు. తొలి మూడు మ్యాచ్‌లకు రుతురాజ్ గైక్వాడ్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. ముంబైకి చెందిన 33 ఏళ్ల సూర్యకుమార్ ఇప్పటి వరకు 53 టి20 మ్యాచ్‌ల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. 3 సెంచరీలు, 15 అర్ధ సెంచరీలతో కలిపి మొత్తం 1,841 పరుగులు చేశాడు. భారత టి20 జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్న 13వ ప్లేయర్‌గా సూర్యకుమార్ గుర్తింపు పొందనున్నాడు.

భారత టి20 జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రుతురాజ్ గైక్వాడ్ (వైస్ కెప్టెన్), ఇషాన్ కిషన్, యశస్వి జైస్వాల్, తిలక్ వర్మ, రింకూ సింగ్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, శివమ్ దూబే, రవి బిష్ణోయ్, అర్ష్ దీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణ, అవేశ్ ఖాన్, ముకేశ్ కుమార్.

ఇంకా తేల్చుకోలేదు!

భారత జట్టు హెడ్ కోచ్‌గా కొనసాగడంపై ద్రవిడ్ వ్యాఖ్య



అహ్మదాబాద్: టీమిండియా హెడ్ కోచ్ పదవీ కాలాన్ని పొడిగించుకోవాలా లేదంటే ముగించుకోవాలనే అంశంపై ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదని దిగ్గజ క్రికెటర్ రాహుల్ ద్రవిడ్ అన్నాడు. బీసీసీఐ ఆయనతో కుదుర్చుకున్న రెండేళ్ల కాంట్రాక్టు నవంబర్ 19న వరల్డ్‌కప్ ఫైనల్‌తో ముగిసింది. టైటిల్ పోరులో పరాజయం అనంతరం భారమైన హృదయంతో ద్రవిడ్ మీడియా సమావేశానికి వచ్చాడు. నిరాశను దిగమింగి జట్టు ప్రదర్శన, ఫైనల్ పరాజయంపై విలేకర్లు అడిగిన ప్రశ్నలకు బదులిచ్చాడు. 'కొంతకాలంగా నేను పూర్తిగా ప్రపంచకప్‌పైనే దృష్టి పెట్టాను. జట్టు సన్నద్ధత కోసమే అహర్నిశలు పనిచేశాను. ఇది కాకుండా మరో ఆలోచనేది నేను చేయలేదు. భవిష్యత్ ప్రణాళికలపై ఆలోచించడానికి కూడా నేను సమయం వెచ్చించలేదు. నా రెండేళ్ల పదవీకాలంలోని జయాపజయాలు, ఘనతలు, విశేషాలపై విశ్లేషించుకోవడం లేదు' అని 50 ఏళ్ల ద్రవిడ్ వివరించాడు. 'అన్ని ఫార్మాట్లకు కోచ్‌గా పనిచేయడం చాలా బాగా అనిపించింది. వచ్చే ఏడాది జరిగే టి20 ప్రపంచకప్ మార్గదర్శనంపై ఎలాంటి వ్యాఖ్యలు చేయదల్చుకోలేదు. జట్టు కోసం, ప్రపంచకప్ కోసం నాయకుడిగా రోహిత్ శర్మ ఎంతో శ్రమించాడు. ముమ్ముందు భారత హెడ్ కోచ్‌గా కొనసాగడంపై ఏ నిర్ణయం తీసుకోని నేను 2027 వన్డే ప్రపంచకప్‌పై ఏం మాట్లాడగలను. అప్పటికి జట్టులో ఎవరు ఉంటారో... ఏవరు పోతారో ఎవరికీ తెలియదు. అలాంటి దానిపై స్పందించడం తగదు' అని ద్రవిడ్ వివరించాడు.



భారత జట్టు డ్రెస్సింగ్ రూమ్‌లో ప్రధాని

అహ్మదాబాద్: వన్డే వరల్డ్‌కప్ టోర్నీలో ఉరకలెత్తే ఉత్సాహంతో ముందంజ వేసిన భారత జట్టు ఫైనల్ పరాభవంతో షాక్‌కు గురైంది. నిశ్శబ్దం ఆవహించి... నిరాశలో కూరుకుపోయిన రోహిత్ శర్మ జట్టును ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఓదార్చారు. ఆదివారం రాత్రి బహుమతి ప్రదానోత్సవం ముగిశాక కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో కలిసి మోదీ భారత డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లి ప్రతీ ఒక్క ఆటగాడిని సముదాయించారు. ఈ నిరాశ నుంచి కోలుకునేందుకు ఓదార్పు మాటలు చెప్పారు. 'ప్రియమైన టీమిండియా... మీ ప్రతిభ, ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. అంకితభావంతో ప్రపంచకప్ గెలిచేందుకు టోర్నీ ఆసాంతం గొప్పగా ఆడారు. మీ కృషి వెలకట్టలేనిది. ప్రపంచకప్‌లో మీరు కనబరిచిన క్రీడాస్ఫూర్తిని చూసి జాతి గర్విస్తోంది. యావత్ దేశం మీ వెన్నంటే ఉంది. ఇకపై కూడా ఉంటుంది' అని ఎక్స్‌లో ప్రధాని ట్వీట్ చేశారు. దీన్ని పలువురు క్రికెట్ అభిమానులు షమీని ప్రధాని ఓదారుస్తున్న ఫోటోను జతచేసి రీ ట్వీట్లతో అనుసరించారు. 'టోర్నీలో గొప్పగా ఆడాం. ఆఖరి పోరులోనే ఓడిపోయాం. ఈ చేదు ఫలితం అందరి గుండెల్ని బద్దలు చేసింది. ఇలాంటి సమయంలో ప్రధాని మా డ్రెస్సింగ్ రూమ్‌కు వచ్చి కొండంత బలాన్నిచ్చేలా ఓదార్పు పలికారు. మోదీకి కృతజ్ఞతలు' అని ఆల్‌రౌండర్ జడేజా ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

భారత్ సత్తాకు సవాల్

- నేడు ఆసియా చాంపియన్ ఖతర్ జట్టుతో మ్యాచ్
- ఫుట్‌బాల్ ప్రపంచకప్–2026 ఆసియా క్వాలిఫయర్స్
- రాత్రి 7 గంటల నుంచి స్పోర్ట్స్ 18, జియో సినిమాలో ప్రత్యక్ష ప్రసారం



భువనేశ్వర్: సొంతగడ్డపై సమష్టి ఆటతీరుతో రాణించి ఆసియా చాంపియన్ ఖతర్ జట్టును నిలువరించాలని భారత పురుషుల ఫుట్‌బాల్ జట్టు పట్టుదలతో ఉంది. ఫుట్‌బాల్ ప్రపంచకప్–2026 ఆసియా క్వాలిఫయింగ్ టోర్నీ రెండో రౌండ్‌లో భాగంగా నేడు కళింగ స్టేడియంలో ఖతర్ జట్టుతో భారత్ తలపడనుంది. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో ఖతర్ 61వ స్థానంలో, భారత్ 102వ స్థానంలో ఉన్నాయి. ర్యాంక్ పరంగానూ, ప్రావీణ్యం పరంగానూ తమకంటే మెరుగ్గా ఉన్న ఖతర్ జట్టును నిలువరించాలంటే భారత్ అత్యుత్తమ ప్రదర్శన కనబరచాలి. సునీల్ ఛెత్రి నాయకత్వంలోని భారత జట్టు ఆసియా క్వాలిఫయింగ్ టోర్నీని విజయంతో ప్రారంభించింది. కువైట్‌తో ఈనెల 16న జరిగిన తొలి లీగ్ మ్యాచ్‌లో భారత్ 1–0తో గెలిచింది. మరోవైపు ఖతర్ జట్టు తొలి లీగ్ మ్యాచ్‌లో 8–1తో అఫ్గానిస్తాన్‌పై ఘనవిజయం సాధించింది. ఈ నేపథ్యంలో నేడు జరిగే మ్యాచ్ భారతజట్టు సత్తాకు సవాల్‌గా నిలువనుంది. ఇప్పటి వరకు భారత్, ఖతర్ జట్లు ముఖాముఖిగా మూడుసార్లు తలపడ్డాయి. 1996లో ఖతర్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 0–6తో ఓడిన టీమిండియా, 2019లో రెండో మ్యాచ్‌ను 0–0తో 'డ్రా' చేసుకుంది. 2021లో జరిగిన మూడో మ్యాచ్‌లో భారత్ 0–1తో ఓటమి చవిచూసింది. ప్రపంచకప్ ఆసియా జోన్ క్వాలిఫయింగ్ గ్రూప్ 'ఎ'లో భారత్, ఖతర్, కువైట్, అఫ్గానిస్తాన్ ఉన్నాయి. ఇంటా బయటా పద్ధతిలో ఒక్కో జట్టు మిగతా మూడు జట్లతో మొత్తం ఆరు మ్యాచ్‌లు ఆడుతుంది. అనంతరం టాప్–2లో నిలిచిన రెండు జట్లు ప్రపంచకప్ మూడో రౌండ్ క్వాలిఫయింగ్ టోర్నీకి అర్హత సాధిస్తాయి.

పంకజ్ అద్వానీకి 26వ ప్రపంచ టైటిల్

లాంగ్ ఫార్మాట్‌లో ప్రపంచ బిలియర్డ్స్ చాంపియన్‌గా భారత స్టార్



దోహా: క్యూ స్పోర్ట్స్ (బిలియర్డ్స్, స్నూకర్)లో భారత దిగ్గజ క్రీడాకారుడు పంకజ్ అద్వానీ మరోసారి అంతర్జాతీయ వేదికపై మెరిశాడు. అంతర్జాతీయ బిలియర్డ్స్ స్నూకర్ సమాఖ్య (ఐబీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ బిలియర్డ్స్ లాంగ్ ఫార్మాట్‌లో 38 ఏళ్ల పంకజ్ అద్వానీ విజేతగా నిలిచాడు. సోమవారం జరిగిన ఫైనల్లో పంకజ్ అద్వానీ 1000–416 పాయింట్ల తేడాతో భారత్‌కే చెందిన సౌరవ్ కొఠారిపై గెలుపొందాడు. సెమీఫైనల్స్‌లో పంకజ్ 900–273తో రూపేశ్ షా (భారత్), సౌరవ్ కొఠారి 900–756తో ధ్రువ్ సిత్వాలా (భారత్)పై విజయం సాధించారు. గతంలో పంకజ్ పాయింట్ల ఫార్మాట్‌లో 8 సార్లు...లాంగ్‌ఫార్మాట్‌లో 8 సార్లు... స్నూకర్‌లో 8 సార్లు... టీమ్ ఫార్మాట్‌లో ఒకసారి ప్రపంచ టైటిల్స్‌ను సొంతం చేసుకున్నాడు.

జొకోవిచ్ రికార్డు విజయం

ఏడోసారి ఏటీపీ ఫైనల్స్ టోర్నీ టైటిల్ సొంతం



టురిన్ (ఇటలీ): అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) సీజన్ ముగింపు టోర్నీ ఏటీపీ ఫైనల్స్‌లో సెర్బియా దిగ్గజం, ప్రపంచ నంబర్‌వన్ నొవాక్ జొకోవిచ్ కొత్త చరిత్ర సృష్టించాడు. ఈ టోర్నీ చరిత్రలో అత్యధికసార్లు విజేతగా నిలిచిన ప్లేయర్‌గా 36 ఏళ్ల జొకోవిచ్ రికార్డు నెలకొల్పాడు. ఇటలీ ప్లేయర్ యానిక్ సినెర్‌తో జరిగిన ఫైనల్లో జొకోవిచ్ 6–3, 6–3తో నెగ్గి ఈ టోర్నీని రికార్డుస్థాయిలో ఏడోసారి సొంతం చేసుకున్న తొలి ప్లేయర్‌గా ఘనత సాధించాడు. గతంలో రోజర్ ఫెడరర్ (స్విట్జర్లాండ్) ఆరుసార్లు ఏటీపీ ఫైనల్స్ టైటిల్‌ను గెల్చుకున్నాడు. విజేతగా నిలిచిన జొకోవిచ్‌కు విన్నర్స్ ట్రోఫీతోపాటు 44,11,500 డాలర్ల (రూ. 36 కోట్ల 77 లక్షలు) ప్రైజ్‌మనీ, 1300 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. జొకోవిచ్ 2008, 2012, 2013, 2014, 2015, 2022లలో కూడా ఏటీపీ ఫైనల్స్ టోర్నీలో చాంపియన్‌గా నిలిచాడు. ఓవరాల్‌గా ఈ ఏడాది జొకోవిచ్ ఏడు టైటిల్స్‌ను దక్కించుకున్నాడు. అడిలైడ్ ఓపెన్‌లో విజేతగా నిలిచిన జొకోవిచ్ ఆ తర్వాత ఆస్ట్రేలియన్ ఓపెన్, ఫ్రెంచ్ ఓపెన్, సిన్సినాటి ఓపెన్ మాస్టర్స్ టోర్నీ, యూఎస్ ఓపెన్, పారిస్ ఓపెన్ మాస్టర్స్ టోర్నీ, ఏటీపీ ఫైనల్స్‌లో టైటిల్ సాధించాడు. కెరీర్‌లో 98వ సింగిల్స్ టైటిల్‌తో జొకోవిచ్ టెన్నిస్ చరిత్రలో 400 వారాలు ప్రపంచ నంబర్‌వన్ ర్యాంక్‌లో నిలిచిన తొలి ప్లేయర్‌గా గుర్తింపు పొందాడు.

సినిమా

పెళ్లయిన కథానాయికలు సినిమాల్లో కొనసాగాలంటే 'కీ' రోల్స్‌తో సరిపెట్టుకోవాల్సిందే అనే సీన్ మారిపోయింది. పెళ్లయినా, తల్లయినా 'లీడ్' రోల్స్ చేయొచ్చనే సీన్ వచ్చింది. మరీ ముఖ్యంగా ఫార్టీకి దగ్గర్లో, ఫార్టీ ప్లస్ తారలు లేడీ ఓరియంటెడ్ మూవీస్ చేస్తూ లీడ్ లేడీస్‌గా, రెగ్యులర్ కమర్షియల్ చిత్రాల్లో హీరోల సరసన నటిస్తూ దూసుకెళుతున్నారు. హాలీవుడ్‌లో ఫార్టీ, ఫిఫ్టీ ప్లస్ తారలు కూడా లీడ్ రోల్స్ చేస్తున్నట్లు ఇండియన్ హీరోయిన్లు చేయడం ఓ శుభ పరిణామం. ఇక ఆ కథానాయికలు చేస్తున్న చిత్రాల గురించి తెలుసుకుందాం.

సీన్ మారింది



• త్రిష

• లేడీ సూపర్ స్టార్ అనిపించుకున్న నయనతార చేతిలో ఎప్పుడూ మూడు నాలుగు సినిమాలు ఉంటాయి. వాటిలో లేడీ ఓరియంటెడ్ మూవీస్ మినిమమ్ మూడు అయినా ఉంటాయి. ప్రస్తుతం ఆమె కథానాయిక ప్రాధాన్యంగా చేస్తున్న చిత్రాల్లో 'అన్నపూరణి' (అన్నపూర్ణ), 'టెస్ట్' ఉన్నాయి. 'అన్నపూరణి' నయనకి 75వ చిత్రం. డిసెంబరు 1న విడుదల కానున్న ఈ చిత్రంలో బ్రాహ్మణ యువతిగా నటించారు నయన. ఈ చిత్రం టీజర్‌లో మాంసాహారానికి సంబంధించిన బుక్ చదువుతూ కనిపించారామె. ఇక మరో చిత్రం 'టెస్ట్'. ఇందులో మాధవన్, సిద్ధార్థ్, నయనతార లీడ్ రోల్స్‌లో కనిపిస్తారు. మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ముగ్గురి జీవితాలు క్రికెట్‌తో ఎలా ముడిపడ్డాయనేది ఈ చిత్రం కథాంశం.



• నయనతార



• జ్యోతిక, మమ్ముట్టి

• హీరో సూర్యను పెళ్లి (2006) చేసుకుని సుమారు పదేళ్లు సినిమాలకు గ్యాప్ ఇచ్చిన జ్యోతిక 2015 నుంచి ఇప్పటివరకూ దాదాపు డజను కథానాయిక ప్రాధాన్యంగా సాగే చిత్రాల్లో నటించారు. ఆ తరహా చిత్రాలు మరిన్ని చేయడానికి కథలు వింటున్న జ్యోతిక ఇరవయ్యేళ్ల తర్వాత ఇటీవల హిందీలో 'శ్రీ', 'బ్లాక్ మ్యాజిక్' చిత్రాల్లో లీడ్ రోల్ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అలాగే మలయాళంలో 'కాదల్–ది కోర్' అనే చిత్రంలో మమ్ముట్టితో స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు. పదేళ్ల తర్వాత జ్యోతిక మలయాళంలో చేస్తున్న చిత్రమిది. ఇరవయ్యేళ్ల తర్వాత హిందీలో, పదేళ్ల తర్వాత మలయాళంలో సినిమాలు ఒప్పుకున్నారంటే నటిగా తన కెరీర్‌ని ఇంకా విస్తరించేలా జ్యోతిక ప్లాన్ చేసుకుంటున్నారని ఊహించవచ్చు.

• కర్ణాటక మాజీ సీఎం కుమారస్వామి భార్య, నటి రాధికా కుమారస్వామి ఒకేసారి రెండు ఫీమేల్ ఓరియంటెడ్ చిత్రాలు 'అజాగ్రత్త', 'భైరా దేవి'లో నటిస్తున్నారు. 'భైరా దేవి' సినిమాలో ఆమె అఘోరాగా కనిపించనున్నారు. ఇక 'అజాగ్రత్త' ఏడు భాషల్లో విడుదల కానుంది. మామూలుగా స్టార్ హీరోల చిత్రాలు పాన్ ఇండియాగా పలు భాషల్లో విడుదలవుతుంటాయి. కథానాయిక ప్రాధాన్యంగా సాగే ఓ సినిమా ఏడు భాషల్లో పాన్ ఇండియాగా రిలీజ్ కావడం అంటే చిన్న విషయం కాదు.



• రాధికా కుమార స్వామి

నలభయ్యేళ్ల వయసులో ఉన్న తారల్లో త్రిష ఒకరు. ఈ బ్యూటీ ఫీమేల్ ఓరియంటెడ్ సినిమాల్లో కన్నా రెగ్యులర్ కమర్షియల్ చిత్రాల్లో హీరోల సరసన నటిస్తూ బిజీగా ఉంటున్నారు. ప్రస్తుతం అజిత్ సరసన తమిళంలో 'విడా ముయర్చి', మోహన్‌లాల్‌తో మలయాళంలో 'రామ్' చిత్రాల్లో నటిస్తున్నారు త్రిష. ఇక ఈ ఏడాది ఏప్రిల్‌లో 'పొన్నియిన్ సెల్వన్ 2'లో యువరాణిగా కనిపించిన త్రిష గత నెల విజయ్ సరసన 'లియో'తో పాటు 'ది రోడ్' అనే ఫీమేల్ ఓరియంటెడ్ సినిమాలో కనిపించారు.

రోల్స్ చేస్తూ దూసుకెళుతున్న మరో నటి రాధికా కుమారస్వామి సమర్పకురాలిగా వ్యవహరించడం విశేషం. త్వరలోనే ఈ చిత్రం విడుదల కానుంది.

• హీరో ఉపేంద్ర భార్య, నటి ప్రియాంక ఓ ప్రయోగాత్మక చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. సింగిల్ లెన్స్‌తో తీసిన తొలి చిత్రం 'క్యాప్చర్'లో ఆమె లీడ్ రోల్ చేశారు. ఒక నటి లీడ్ రోల్ చేసిన ఈ చిత్రానికి లీడ్



• ప్రియాంక

ఇలా ఏజ్‌తో సంబంధం లేకుండా తగ్గేదే లే అంటూ లీడ్ రోల్స్ చేస్తున్న తారలు ఇంకొందరు ఉన్నారు.

కిడ్నాప్ చేయడం ఓ కళ

చైతన్యా రావు, సునీల్, శ్రద్ధా దాస్, మాళవికా సతీశన్ ముఖ్య తారలుగా రూపొందుతున్న చిత్రం 'పారిజాత పర్వం'. కిడ్నాప్ ఈజ్ ఏన్ ఆర్ట్ అనేది ట్యాగ్ లైన్ (కిడ్నాప్ చేయడం అనేది ఓ కళ). సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో మహిధర్ రెడ్డి, దేవేష్ నిర్మిస్తున్న ఈ క్రైమ్ కామెడీ ఎంటర్‌టైనర్ ఫస్ట్ లుక్ పోస్టర్స్ విడుదలయ్యాయి. ఒక పోస్టర్‌లో చైతన్యా రావు, సునీల్, శ్రద్ధా దాస్, శ్రీకాంత్ అయ్యంగార్లు చేతిలో గన్‌తో, ఇతర పాత్రలు ఆశ్చర్యంగా చూస్తున్నట్లు కనిపించారు. ఇంకో పోస్టర్‌లో శ్రద్ధా దాస్ చేతిలో గన్‌తో స్టయిలిష్‌గా కనిపించారు.



• శ్రద్ధా దాస్

పక్కా మాస్

''ఆదికేశవ' సినిమా ట్రైలర్‌కి వస్తున్న స్పందన చూసి చాలా ఆనందంగా ఉంది. ప్రేక్షకులు మెచ్చే చిత్రాన్ని అందించడం కోసం మేమంతా ఎంతో కష్టపడ్డాం. ట్రైలర్‌లానే సినిమా కూడా ప్రేక్షకుల్ని మెప్పిస్తుంది'' అని హీరో వైష్ణవ్ తేజ్ అన్నారు. శ్రీకాంత్ ఎన్. రెడ్డి దర్శకత్వంలో వైష్ణవ్ తేజ్, శ్రీలీల జంటగా నటించిన చిత్రం 'ఆదికేశవ'. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించిన ఈ సినిమా ఈ నెల 24న విడుదలవుతోంది. సోమవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ మూవీ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ– ''ఆదికేశవ' పక్కా మాస్ చిత్రం. ఇందులో యాక్షన్, ఎమోషన్, కామెడీ, సాంగ్స్.. ఇలా అన్నీ బాగుంటాయి. గతేడాది వచ్చిన 'వాల్తేరు వీరయ్య, వీర సింహారెడ్డి' చిత్రాల తర్వాత ఈ ఏడాది వస్తున్న పర్ఫెక్ట్ మాస్ మూవీ 'ఆదికేశవ'' అన్నారు.



• వైష్ణవ్ తేజ్, శ్రీలీల

గూఢచారితో జోడీ

అడివి శేష్ హీరోగా నటిస్తున్న చిత్రం 'గూఢచారి 2' (జీ 2). వినయ్ కుమార్ సిరిగినీడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో హీరోయిన్‌గా బనితా సంధుని ఫిక్స్ చేసినట్లు యూనిట్ పేర్కొంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ పై టీజీ విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ''అక్టోబర్, సర్దార్ ఉదమ్' వంటి చిత్రాలతో బాలీవుడ్‌లో మంచి పేరు తెచ్చుకున్న బనితా. 'జీ 2'లో సరికొత్త పాత్రలో కనిపిస్తారు'' అన్నారు దర్శక–నిర్మాతలు. ''నా తొలి పాన్ ఇండియా చిత్రమిది'' అన్నారు బనితా సంధు.



• బనితా సంధు

వైవిధ్యమైన కథ

'రాజుగారి గది, హిడింబ' చిత్రాల ఫేమ్ అశ్విన్ బాబు హీరోగా, దిగంగనా సూర్యవన్షీ హీరోయిన్‌గా సోమవారం కొత్త సినిమా ప్రారంభమైంది. మహేశ్వర్ రెడ్డి మూలి నిర్మిస్తున్న ఈ సినిమా తొలి సన్నివేశానికి దర్శకుడు సుబ్బు మంగాదేవి కెమెరా స్విచ్చాన్ చేయగా, డైరెక్టర్ విజయ్ కనకమేడల క్లాప్ ఇచ్చారు. దర్శకుడు వశిష్ఠ గౌరవ దర్శకత్వం వహించగా, దర్శక–నిర్మాత ఓంకార్ యూనిట్‌కి స్క్రిప్ట్ అందించారు. నిర్మాతలు సుధాకర్ రెడ్డి, 'ఠాగూర్' మధు, శిరీష్ రెడ్డి, ఎర్రబెల్లి విజయ్ కుమార్ రావు జ్యోతి ప్రజ్వలన చేశారు. ''వైవిధ్యమైన కథ, సరికొత్త కథనాలతో రూపొందుతున్న న్యూ ఏజ్ సినిమా ఇది'' అన్నారు మేకర్స్. ఈ చిత్రానికి సంగీతం: వికాస్ బడిస, కెమెరా: దాశరథి శివేంద్ర.



• అశ్విన్, దిగంగనా సూర్యవన్షీ

అందుకే రాజీనామా చేశా! - రామ్ గన్ని



''ఇప్పటిదాకా మనకు మొత్తం సినిమాని ఇంటరాగేషన్ మీద తీయలేదు. 'ది ట్రయల్' సినిమా కథ ఇంటరాగేషన్ రూమ్ నుంచి మొదలై అదే గదిలో ముగుస్తుంది. అందుకే ఈ చిత్రాన్ని టాలీవుడ్ ఫస్ట్ ఇంటరాగేటివ్ ఫిల్మ్ అంటున్నాం'' అన్నారు దర్శకుడు రామ్ గన్ని. స్పందనా పల్లి, యుగ్ రామ్, వంశీ కోటు లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం 'ది ట్రయల్'. స్మృతీ సాగి, శ్రీనివాస నాయుడు కిల్లాడ నిర్మించారు. సుదర్శన్ రెడ్డి సహ నిర్మాతగా వ్యవహరించిన ఈ చిత్రం ఈ నెల 24న విడుదలవుతోంది. దర్శకుడు రామ్ గన్ని మాట్లాడుతూ– ''2012 నుంచి 2022 వరకు డిప్యూటీ జైలర్‌గా చేశాను. సినిమాలపై ప్యాషన్‌తో ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి, ఇండస్ట్రీకి వచ్చాను. దర్శకునిగా 'ది ట్రయల్' నా తొలి చిత్రం. డిప్యూటీ జైలర్‌గా నా పదేళ్ల కెరీర్‌లో ఎన్నో నేర ఘటనల గురించి, ఆ నేరాలు చేసిన ఖైదీల కథలను విన్నాను. వాటి స్ఫూర్తితో ఫిక్షనల్‌గా రాసుకున్న కథ 'ది ట్రయల్'' అన్నారు.

క్లీన్ కామెడీతో పార్టీ

''రెండు గంటల పాటు ప్రేక్షకులు నవ్వుకునే క్లీన్ కామెడీతో 'సౌండ్ పార్టీ'ని రూపొందించాం'' అన్నారు రవి పొలిశెట్టి, మహేంద్ర గజేంద్ర. వీజే సన్నీ, హ్రితికా శ్రీనివాస్ జంటగా సంజయ్ శేరి దర్శకత్వం వహించిన చిత్రం 'సౌండ్ పార్టీ'. జయ శంకర్ సమర్పణలో రవి పొలిశెట్టి, మహేంద్ర గజేంద్ర, శ్రీ శ్యామ్ గజేంద్ర నిర్మించిన ఈ సినిమా ఈ నెల 24న విడుదలవుతోంది. రవి పొలిశెట్టి, మహేంద్ర గజేంద్ర మాట్లాడుతూ– ''అమెరికాలో వ్యాపారం చేస్తున్న మేం సినిమాలపై ప్యాషన్‌తో తెలుగులో 'సౌండ్ పార్టీ' తీశాం. అమాయకులైన తండ్రీ కొడుకులిద్దరూ ధనవంతులు అయిపోవడానికి ఏం చేశారనేది ఈ చిత్రకథ. మన ప్రేక్షకులైనా, అమెరికా ఆడియన్స్ అయినా కామెడీ జానర్ చిత్రాలనే ఎక్కువగా ఇష్టపడతారు. మా చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో 100, యూఎస్‌లో 150కి పైగా థియేటర్స్‌లో రిలీజ్ చేస్తున్నాం'' అన్నారు.



• మహేంద్ర గజేంద్ర, రవి

మా వాళ్లని హీరోల్లా చూపించారు

- డా. అనితా ఎవాంజెలిన్



• కార్తీక్ రాజు, మహేశ్ రెడ్డి, డా. వెంకన్న, డా. అనిత

''పోలీస్ విభాగంలో క్లూస్ టీమ్ ఎంత ప్రముఖమైనదో 'అథర్వ'లో చూపించారు. మా వాళ్లని హీరోల్లా చూపించారు. ఈ సినిమా పెద్ద హిట్టవ్వాలి'' అన్నారు తెలంగాణ స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ లేబోరేటరీ అడిషనల్ డైరెక్టర్ డా. అనితా ఎవాంజెలిన్. కార్తీక్ రాజు, సిమ్రాన్ చౌదరి, ఐరా హీరో హీరోయిన్లుగా మహేశ్ రెడ్డి దర్శకత్వం వహించిన చిత్రం 'అథర్వ'. నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో సుభాష్ నూతలపాటి నిర్మించిన ఈ సినిమా డిసెంబర్ 1న విడుదల కానుంది. క్లూస్, ఫోరెన్సిక్ విభాగంలోని వారికి 'అథర్వ' ప్రత్యేక ప్రదర్శన వేశారు. ''మేం నిజంగానే క్రైమ్ సీన్లను చూస్తుంటాం కాబట్టి ఆ జానర్ సినిమాలు చూడం. కానీ 'అథర్వ' అద్భుతంగా అనిపించింది'' అన్నారు హైదరాబాద్ సిటీ పోలీస్, క్లూస్ జాయింట్ డైరెక్టర్ డా. వెంకన్న.

సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 14+4 వెల: ₹ 5.50
సంపుటి: 16 సంచిక: 240
మంగళవారం 21-11-2023


'ఆర్థిక అసమానతలు తొలగకపోతే రాజకీయ స్వాతంత్ర్యానికి అర్థం లేదు'


ఇంకా తేల్చుకోలేదు
భారత జట్టు హెడ్ కోచ్‌గా కొనసాగడంపై ద్రవిడ్ వ్యాఖ్య - స్పోర్ట్స్‌లో


వృద్ధి స్పీడ్‌కు 'ఎన్నికల' అడ్డంకి
2024 ఎకానమీ అంచనాను తగ్గించిన గోల్డ్‌మన్ శాక్స్ - బిజినెస్‌లో

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL


గాజాలో మరో ఆస్పత్రిపై దాడి
పెద్ద సంఖ్యలో క్షతగాత్రులు ఉన్న ఉత్తర గాజాలోని ఇండోనేషియన్ హాస్పిటల్‌పై ఇజ్రాయెల్ దాడులు చేసింది.
వివరాలు 6లో ▸


మూడేళ్లు ఏం చేసినట్లు?
బిల్లులపై మూడేళ్లుగా ఏ నిర్ణయమూ వెల్లడించని తమిళనాడు గవర్నర్ రవిపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది.
వివరాలు 6లో ▸


కొలీజియం సిఫార్సుల అమలేదీ?
కొలీజియం చేసిన సిఫార్సులను కేంద్రం పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడంపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది.
వివరాలు 6లో ▸


కాంగ్రెస్‌కు అవినీతే పరమావధి
కాంగ్రెస్ పార్టీకి వారసత్వ రాజకీయాలు, అవినీతి మాత్రమే పరమావధి అని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు.
వివరాలు 6లో ▸

ఫ్యాక్ట్‌చెక్



రైతు పథకాలకు కోతలంటూ కారుకూతలా?

- రైతు భరోసా ఎగ్గొట్టారంటూ రామోజీ తప్పుడు రాతలు
- సంతృప్తస్థాయిలో అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు ఇస్తుంటే కనబడటంలేదా?
- 53.53 లక్షల మందికి రూ.33 వేల కోట్ల పెట్టుబడి సాయం
- ఏటా పెరుగుతున్న రైతుభరోసా లబ్ధిదారులు

9 లో



అక్కడకంటే.. ఇక్కడే తక్కువ

- స్పిన్నింగ్ మిల్లులపై విద్యుత్ భారమంటూ 'ఈనాడు' అసత్య కథనం
- రాష్ట్రంలో స్పిన్నింగ్ మిల్లులకు యూనిట్ రూ.5.85కు విద్యుత్ సరఫరా
- తెలంగాణలో యూనిట్ రేటు రూ.7.15.. ఇది ఏపీ కంటే ఎక్కువా? తక్కువా?
- ఈపీడీసీఎల్ సీఎండీ పద్మాజనార్దనరెడ్డి

9 లో

చంద్రబాబు, రామోజీ, ఎల్లో బ్యాచ్ సమర్పించు..

అసత్యం.. నిత్యావసరం

దేశంలో ఏ రాష్ట్రంతో పోల్చినా ఏపీలోనే సరకుల ధరలు తక్కువ

పొరుగునున్న రాష్ట్రాలతో పోల్చినా చాలా వస్తువులది అదే పరిస్థితి

వాస్తవంగా చాలావరకూ ధరల నియంత్రణ కేంద్రం పరిధిలోనిదే

ఈ వాస్తవాలన్నీ తొక్కిపెట్టి టీడీపీ-ఈనాడు విషప్రచారం

- ఈ ప్రభుత్వం వచ్చాకే ధరలు పెరిగాయంటూ ఇంటింటికీ టీడీపీ
- ఛీకొట్టి ఎదురుతిరిగిన జనంపై దౌర్జన్యానికీ వెనకాడని తీరు
- అవే అబద్ధాలను పతాక శీర్షికల్లో అచ్చేసి రామోజీ వికృతానందం
- ఇలాంటివి తట్టుకోలేకే 'ఈనాడు'కు దూరమవుతున్న చందాదారులు
- విధిలేక బాబుకోసం పత్రికను ఉచితంగా పంచిపెడుతున్న రామోజీ
- వాస్తవానికి రవాణా, ద్రవ్యోల్బణం, డిమాండ్ సరఫరా ప్రభావం వల్లే ధరల్లో ఒడిదుడుకులు
- కానీ ఒక్క ఏపీలోనే పెరుగుతున్నట్టుగా 'ఈనాడు' వక్రీకరణ
- దేశంలో ఎక్కడాలేని విధంగా ధరల స్థిరీకరణకు ఏపీలో రూ.3వేల కోట్లు
- మార్కెట్‌లో ధరలు తగ్గితే రైతులకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం
- ఒకవేళ ధరలు పెరిగితే వినియోగదారులకు మేలు జరిగేలా చర్యలు
- పీడీఎస్‌లో నాణ్యమైన ఫోర్టిఫైడ్ రైస్ ఇవ్వడంతో పెరిగిన వినియోగం
- కిలో కందిపప్పు రూ.67కే... వచ్చే నెల నుంచి 100% కార్డులకు
- దేశంలోనే తొలిసారిగా పేదలకు మిల్లెట్లు
- కేంద్రం కంటే మిన్నగా కిలో రూ.16కే ఫోర్టిఫైడ్ గోధుమ పిండి
- ఎల్లో ప్రచారంపై మండిపడుతున్న సామాన్య జనం



సాక్షి, అమరావతి: ఈ ప్రభుత్వ హయాంలో ఇంటింటికీ చేరుతున్న సంక్షేమాన్ని ఎలా ఎదుర్కోవాలో తెలియని టీడీపీ-ఈనాడు సహిత ఎల్లో కూటమి సరికొత్త కుట్రలకు తెరతీస్తోంది. ఒకవైపు టీడీపీ కార్యకర్తలు పలు ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి పెరిగిన ధరలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే కారణమంటూ విష ప్రచారానికి దిగుతున్నారు. మరోవైపు వారు చేస్తున్న ప్రచారాన్నే 'ఈనాడు' కూడా పతాక శీర్షికల్లో అచ్చువేస్తోంది. నిజానికి ధరల పెరుగుదల చాలావరకూ రవాణా రంగంపై ప్రభావం చూపించే ముడి చమురు, బొగ్గు, గ్యాస్ వంటి ఇంధనాలపై ఆధారపడి ఉంటుంది. ఇవన్నీ

మిగతా 9వ పేజీలో ▸


ఎగసిపడుతున్న మంటల్లో కాలిపోతున్న బోట్లు

విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో భారీ అగ్నిప్రమాదం

36 మత్స్యకార బోట్లు పూర్తిగా.. తొమ్మిది పాక్షికంగా దగ్ధం

రూ.కోట్లలో నష్టం వాటిల్లినట్లు అంచనా

తొలుత అగ్నిప్రమాదానికి యూట్యూబర్ కారణమని అనుమానాలు
కానీ, ప్రాథమిక విచారణలో అది నిర్ధారణ కాలేదు
దీంతో ప్రమాదవశాత్తూ జరిగిందంటూ కేసు నమోదు
ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి

IV లో

బాధిత మత్స్యకారులపట్ల సీఎం జగన్ ఉదారత

బోట్ల విలువలో 80 శాతం పరిహారం ఇవ్వండి
మానవతా దృక్పథంతో సాయం చేయండి
బోట్లకు బీమా లేదనో లేదా వేరే సాంకేతిక కారణాలు చెప్పకండి
భవిష్యత్తులో బోట్లకు బీమా చేయించుకునేలా తోడ్పాటునివ్వండి
ఇలాంటి కష్టకాలంలోనే వారికి మనం భరోసా కల్పించాలి

IV లో

విభజనతో ఏపీకి తీవ్ర నష్టం

రాష్ట్ర విభజన చట్టంలోని అంశాల పురోగతిపై నేడు కేంద్ర హోంశాఖ కార్యదర్శి నేతృత్వంలో భేటీ



- ఈ భేటీలో ప్రస్తావించాల్సిన అంశాలపై అధికారులకు సీఎం జగన్ దిశానిర్దేశం
- రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు కావస్తున్నా చట్టంలో అంశాలు అలానే ఉన్నాయి
- ఇచ్చిన హామీలు నెరవేర్చాల్సిన బాధ్యత కేంద్రానిదే.. ఏపీని కేంద్రం ప్రత్యేకంగా చూస్తేనే విభజన నష్టాల నుంచి గట్టెక్కగలుగుతుంది
- అధికార వికేంద్రీకరణ, సమగ్రాభివృద్ధిలో భాగంగా 3 రాజధానులను ప్రకటించాం
- మూడు ప్రాంతాలను అనుసంధానిస్తూ రవాణా వ్యవస్థ అభివృద్ధి చెందాలి
- ఇప్పటికే పలు రోడ్ల నిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్నాయి
- భవిష్యత్తులో కూడా వీటిని మరింత విస్తరించాల్సిన అవసరం ఉంది
- విశాఖ నుంచి రాయలసీమకు హైస్పీడ్ రైల్ కారిడార్ కావాలి
- వీటికి కేంద్రం నుంచి సమగ్ర సహకారం అవసరం.. దీనికోసం సమావేశంలో కేంద్రాన్ని గట్టిగా కోరాలి

2 లో


• స్కిల్ కుంభకోణంలో..

చంద్రబాబుకు బెయిల్

చికిత్స కోసం ఇచ్చిన తాత్కాలిక బెయిల్ స్థానంలో రెగ్యులర్ బెయిలు

- తాత్కాలిక బెయిలు షరతులు... ఈ నెల 29 నుంచి సడలింపు
- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మల్లికార్జునరావు ఉత్తర్వులు
- నిధుల విడుదలకు ఆదేశాలిచ్చినంత మాత్రాన బాబు నేరం చేసినట్లు కాదు
- అలాగే, నిధులు మళ్లించారనటానికి కూడా ఆధారాల్లేవని వ్యాఖ్యలు
- తాను ఈ దశలో 'మినీ ట్రయల్' నిర్వహించడం లేదని చెప్పిన జడ్జి
- కానీ పూర్తి విచారణ జరిపేసినట్లుగా వ్యాఖ్యలపై న్యాయవర్గాల విస్మయం
- ఈ తీర్పును సవాలు చేస్తూ సుప్రీం కోర్టుకు వెళతామన్న ఏపీ ప్రభుత్వం
- వాస్తవానికి బాబుకు కేటరాక్ట్ ఆపరేషన్ చెయ్యాలనటంతో తాత్కాలిక బెయిలు
- ఆ తర్వాత ఆస్పత్రి ఇచ్చిన నివేదికతో..

10 లో



రెగ్యులర్ బెయిలు కోసం పిటిషన్

- దానిపైనే విచారణ... కేసు మెరిట్స్ జోలికి వెళ్లటం లేదని చెప్పిన జడ్జి
- కానీ బాబు పాత్రపై కీలక వ్యాఖ్యలు చేయటంతో న్యాయవర్గాల విస్మయం
- కేసు మెరిట్స్‌పై విచారణ జరిపి... బాబు పాత్రకు ఆధారాలున్నాయని స్పష్టంగా తేల్చిన ఏసీబీ కోర్టు
- దానిపై తదుపరి విచారణను కొనసాగిస్తున్న సీఐడీ... పలు కీలక ఆధారాలు లభ్యం
- ఈ దశలో విచారణ పూర్తికాకముందే హైకోర్టు జడ్జి కీలక వ్యాఖ్యలు!!
- బెయిల్ దశలో హైకోర్టు తన పరిధి దాటి వ్యవహరించిందని అభిప్రాయపడ్డ ప్రభుత్వం
- ఈ విషయంలో 'సుప్రీం' కొలమానాలకు విరుద్ధంగా హైకోర్టు వ్యవహరించిందని వ్యాఖ్య

బాబుకు శిక్ష ఖాయం


మెడికల్ బెయిల్‌ను రెగ్యులర్ బెయిల్‌గా మార్చితే సత్యం గెలిచినట్లా?: సజ్జల

10 లో

డేంజర్ మార్క్ దాటేశాం

భూతాపం 2 డిగ్రీలు పెరిగింది!
ఇంతటి పెరుగుదల ఇదే తొలిసారి
పెను వినాశనానికి సూచనే: సైంటిస్టులు
కట్టడి చర్యలేవీ ఫలించడం లేదు
పర్యావరణవేత్తలు ఆందోళన

- వివరాలు 6లో




అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో నిర్వహించిన సామాజిక సాధికార యాత్ర సభకు హాజరైన భారీ జనసందోహంలో ఓ భాగం

సాధికార మహోత్సవం

అచ్యుతాపురం, నరసరావుపేట, మైదుకూరులో సామాజిక సాధికార యాత్రకు పోటెత్తిన ప్రజలు

2 లో

వీధివీధిలో ఘనస్వాగతం పలికిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు
బహిరంగ సభలకు హాజరైన అశేష జనవాహిని
జై జగన్ నినాదాలతో హోరెత్తిన సభా ప్రాంగణాలు
రాష్ట్రంలో సాధించిన సామాజిక సాధికారత గురించి వివరించిన నేతలు

ఇది బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వం

'సీఎం వైఎస్ జగన్ హయాంలో బడుగు, బలహీనవర్గాల ప్రభుత్వం పాలన సాగిస్తోంది. దేశంలో ఎందరో మహనీయులు సామాజిక విప్లవం రావాలని, దేశం బాగుపడాలని, పేదవారు బాగుండాలని కోరుకున్నారు. కానీ దాన్ని ఆచరణలో చూపిన ఏకైక నాయకుడు సీఎం వైఎస్ జగన్. ఆయన మాత్రమే ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలను గుండెల్లో పెట్టుకున్నారు. కులం, మతం, ప్రాంతం, పార్టీ చూడకుండా అనేక సంక్షేమ పథకాల ద్వారా పేదలకు రూ.2.40 లక్షల కోట్లు అందించారు. పేదల పిల్లలకు ఇంగ్లిష్ విద్య అందిస్తున్నారు. నాణ్యమైన విద్య, వైద్యాన్ని పేదలకు చేరువ చేశారు. పేదవాడు ధైర్యంగా బతికేలా చూస్తున్నారు. టీడీపీ హయాంలో రాష్ట్రంలో పెత్తందార్ల పాలన సాగింది. చంద్రబాబు పాలనలో బడుగు, బలహీనవర్గాల ప్రజలు ఎన్నో అవమానాలు, దాడులు ఎదుర్కొన్నారు' అని సామాజిక సాధికార సభల్లో మంత్రులు, నాయకులు వివరించారు.

కులగణనతో భావి తరాలకు మరింత మేలు


సమావేశంలో మంత్రి చెల్లుబోయిన, వివిధ వర్గాల నాయకులు, అధికారులు

3 లో

ఏపీలో కులగణన-2023పై అభిప్రాయాల సేకరణలో భాగంగా సోమవారం విజయవాడ, విశాఖలో ప్రాంతీయ సదస్సులు జరిగాయి. ఈ సమావేశాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో నిర్వహిస్తున్న సమగ్ర కులగణన చరిత్రాత్మకం. దీనివల్ల భావితరాలకు మరింత మేలు జరుగుతుంది' అని చెప్పారు.

పారిశ్రామికవాడలో సాధికార నినాదం



అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో జరిగిన సభకు హాజరైన అశేష జనవాహినిలో ఓ భాగం

యలమంచిలిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల విజయ యాత్ర

- వేలాది ప్రజలతో వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర
- జనంతో కిక్కిరిసిన యలమంచిలి – అచ్యుతాపురం రహదారి
- చల్లటి వాతావరణంలో సామాజిక సాధికార సభ
- సీఎం జగన్ సామాజిక సాధికారత సాధించిన వైనాన్ని వివరించిన నేతలు
- హర్షధ్వానాలు చేసిన ప్రజలు

సాక్షి, అనకాపల్లి: పారిశ్రామికవాడలో సామాజిక సాధికారత నినాదం మార్మోగింది. సోమవారం అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార బస్సు యాత్రలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు విజయ యాత్ర చేశారు. ఈ యాత్రకు వేలాదిగా తరలివచ్చిన ఈ వర్గాల ప్రజలు సీఎం వైఎస్ జగన్ పాలనలో తమకు లభించిన ప్రాధాన్యతను, రాజ్యాధికారం పొందిన వైనాన్ని ప్రజలకు వివరిస్తూ నియోజకవర్గం మొత్తం కలియదిరిగారు. ఈ యాత్రతో యలమంచిలి–అచ్యుతాపురం రహదారి జనంతో కిక్కిరిసిపోయింది. జగన్ నామస్మరణతో ఊరూవాడా మార్మోగాయి. అచ్యుతాపురంలో సభ జరిగిన క్రీడా మైదానం నిండిపోవడంతో పాటు యలమంచిలి రోడ్డు, పూడిమడక రోడ్డు జనంతో నిండిపోయాయి. సాయంత్రం చల్లబడి చిన్న పాటి చినుకులు పడడంతో ఆహ్లాదకర వాతావరణంలో సభ జరిగింది. మంత్రులు, వైఎస్సార్‌సీపీ నేతలు సీఎం వైఎస్ జగన్ రాష్ట్రంలో సామాజిక సాధికారత సాధించిన వైనాన్ని వివరించినప్పుడు ప్రజలు పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు.

పేదల బతుకులు మార్చిన సీఎం జగన్ : మంత్రి ధర్మాన

సీఎం వైఎస్ జగన్ రాష్ట్రంలో ప్రతి పేదవాడికీ మేలు చేస్తూ వారి బతుకులను మారుస్తున్నారని రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు చెప్పారు. రామ రాజ్యాన్ని మించి జగనన్న రాజ్యాన్ని తీసుకొచ్చారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అనేక సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. ఈ వర్గాలకు చట్టసభల్లో అవకాశం కల్పించారని, కేబినెట్‌లో 17 కీలక మంత్రి పదవులు ఇచ్చి దేశ చరిత్రలోనే ఏ సీఎం చేయని విధంగా సామాజిక న్యాయం చేశారని అన్నారు. బడుగుల కుటుంబాలన్నీ ఆర్థికంగా బలపడ్డాయని, ఇది కాదా సామాజిక న్యాయం అని ప్రశ్నించారు. సంక్షేమ పథకాల పేరిట డబ్బు వృథా చేస్తున్నారని అన్న ప్రతిపక్షనేత చంద్రబాబు ఇప్పుడు అంతకు రెట్టింపు పథకాలు ఇస్తానంటున్నాడని, ఆయన మాయమాటలను నమ్మకుండా అందరూ అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు.

ముఖ్యమంత్రి జగన్ పాలనలో పేదోడు ఎదిగాడు: ఉప ముఖ్యమంత్రి ముత్యాలనాయుడు

సీఎం జగన్ పాలనలో బడుగు, బలహీన వర్గాలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదిగారని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు చెప్పారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక సాధికారత తీసుకొచ్చారన్నారు. సీఎం జగన్ బడుగు బలహీనవర్గాలకు చెందిన నలుగురికి ఉప ముఖ్యమంత్రులుగా అవకాశం కల్పించారన్నారు. రాజ్యసభకు నలుగురు బీసీలను పంపించారన్నారు. అనేక మందిని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చేశారని, నామినేటెడ్ పదవుల్లోనూ ఈ వర్గాలకే పెద్ద పీట వేశారని చెప్పారు. చంద్రబాబు పాలనలో సామాజిక న్యాయమనే పదమే రాలేదని చెప్పారు.

మహిళా సాధికారత మరువరానిది: ఎంపీ సత్యవతి

అనకాపల్లి ఎంపీ సత్యవతి మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ సంక్షేమ రాజ్యాన్ని స్థాపించారని, విద్య, వైద్యంలో విప్లవాత్మక సంస్కరణలు తెచ్చారని చెప్పారు. మహిళా సాధికారత తీసుకొచ్చారని చెప్పారు. సంక్షేమ పథకాల లబ్ధిని మహిళల ఖాతాల్లోనే జమ చేస్తున్నారన్నారు.

జెట్టీల నిర్మాణంతో మత్స్యకారులకు మహర్దశ: ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

యలమంచిలి ఎమ్మెల్యే యూవీ రమణమూర్తిరాజు (కన్నబాబురాజు) మాట్లాడుతూ.. అన్ని వర్గాల సంక్షేమమే సీఎం వైఎస్ జగన్ లక్ష్యమని చెప్పారు. మత్స్యకారుల కోసం రాష్ట్రంలో కొత్తగా 8 జెట్టీలు నిర్మిస్తున్నారని, వాటిలో రూ.397 కోట్లతో నిర్మిస్తున్న అచ్యుతాపురం జెట్టీ కూడా ఒకటన్నారు. దాదాపు 950 పడవలు వేటకు వెళ్లేలా జెట్టీ ఉంటుందని, జిల్లాలోని మత్స్యకారులంతా వేటాడుకున్నా సరిపోయేంత పెద్దగా ఉంటుందన్నారు. పనులు కూడా ప్రారంభమయ్యాయని చెప్పారు. ఆనాడు వైఎస్సార్ తీసుకొచ్చిన పారిశ్రామిక సెజ్ కారణంగా ఈ ప్రాంతవాసులు ఆర్థికంగా బలోపేతమయ్యారని, 2 లక్షల మంది యువతకు ఉద్యోగాలు లభించాయని చెప్పారు. ఇప్పుడు వైఎస్ జగన్ సెజ్‌లను బలోపేతం చేసి, కొత్త పరిశ్రమలు తెస్తున్నారని, వీటి ద్వారా లక్షలాది ఉద్యోగాలు కొత్తగా వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, నవరత్నాల వైస్ చైర్మన్ నారాయణమూర్తి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మైదుకూరులో సాధికార మహోత్సవం



వైఎస్సార్ జిల్లా మైదుకూరులో జరిగిన సభకు హాజరైన అశేష జనసందోహంలో ఓ భాగం



బస్సు యాత్రలో పాల్గొన్న మంత్రి రజిని. చిత్రంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు

- సామాజిక సాధికార యాత్రకు పోటెత్తిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు
- వీధివీధిలో ఘనస్వాగతం పలికిన ప్రజలు
- బహిరంగ సభకు హాజరైన అశేష జనవాహిని
- జై జగన్ నినాదాలతో హోరెత్తిన సభా ప్రాంగణం

సాక్షి ప్రతినిధి, కడప: వైఎస్సార్ జిల్లా మైదుకూరులో సోమవారం జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర ఓ మహోత్సవంలా సాగింది. వేలాదిగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలు పాదయాత్రగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరికి వీధివీధిలో ప్రజలు ఘనస్వాగతం పలికారు. బాణాసంచా, డప్పు వాయిద్యాల నడుమ యాత్ర పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలికి చేరుకుంది. అక్కడ అశేష జనవాహిని మధ్య బహిరంగ సభ జరిగింది. సభలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు రాష్ట్రంలో సీఎం జగన్ సంక్షేమ పాలనను వివరించారు. సీఎం జగన్ పేరు విన్న ప్రతిసారీ ప్రజలు పెద్దపెట్టున జై జగన్ అని నినాదాలు చేస్తూ సభా ప్రాంగణాన్ని హోరెత్తించారు.

సామాజిక సాధికారత నినాదం కాదు మా విధానం: ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా

స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి దేశంలో సామాజిక సాధికారత ఓ నినాదంగానే మిగిలిపోయిందని, ఆ కలను సాకారం చేసి బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి బాటలు వేస్తున్న తొలి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజాద్‌బాషా చెప్పారు. వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికారతలను విధానంగా మార్చుకుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను సీఎం వైఎస్ జగన్ అక్కున చేర్చుకొని, కేబినెట్ సహా అన్ని పదవుల్లో అధికభాగం ఇచ్చి, రాజకీయంగా ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. సంక్షేమ పథకాల్లోనూ అత్యధిక భాగం ఈ వర్గాలకే ఇస్తూ ఆర్థికంగా బలం చేకూరుస్తున్నారన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో ఒక్క మైనార్టీకీ మంత్రివర్గంలో స్థానం ఇవ్వలేదని, సీఎం జగన్ మంత్రి పదవితోపాటు నలుగురు మైనార్టీలను ఎమ్మెల్యేలుగా, మరో నలుగురికి ఎమ్మెల్సీలుగా అవకాశం కల్పించారని తెలిపారు. జగన్ సీఎం అయ్యాక రాష్ట్రంలో వర్షాలు పుష్కలంగా కురుస్తున్నాయని, నదులు, రిజర్వాయర్లు, చెరువులు జలకళను సంతరించుకున్నాయని తెలిపారు. ఇటీవల జిల్లాలో చంద్రబాబు, లోకేశ్ అడుగు పెట్టగానే కరువు మొదలైందని ఎద్దేవా చేశారు.

వైఎస్ జగన్‌కు బహుజనులు అండగా నిలవాలి: డిప్యూటీ సీఎం నారాయణస్వామి

సీఎం వైఎస్ జగన్ పాలనలో సామాజిక న్యాయం దక్కుతోందని, ఆకలితో ఉన్నవాడు రాజ్యమేలాలని ఆయన సంకల్పించారని డిప్యూటీ సీఎం నారాయణస్వామి చెప్పారు. చంద్రబాబు ఎస్సీలను కించపరుస్తూ మాట్లాడితే, అదే ఎస్సీలు తలెత్తుకొని బ్రతకాలనే ఉద్దేశంతో వైఎస్ జగన్ పనిచేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే అగ్రవర్ణాల పిల్లల్లానే పేదల పిల్లలూ ఉన్నత స్థితికి ఎదగాలనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టారని తెలిపారు. పేదలంతా చదువుకోవాలని కాంక్షిస్తూ అమ్మ ఒడి పథకం తెచ్చారన్నారు.

పేదల కోసం పెత్తందారులతో పోరాడుతున్న జగన్ : మంత్రి విడదల రజిని

సీఎం పేదల కోసం పెత్తందారులతో పోరాడుతున్నారని రాష్ట్ర మంత్రి విడదల రజిని అన్నారు. రాష్ట్రానికి గొప్ప నాయకత్వాన్ని అందించిన జిల్లాగా కడపలో ప్రతి గడప గర్వపడేలా వైఎస్ జగన్ పాలన సాగుతోందన్నారు. 25 మంది మంత్రుల్లో 17 మంది ఎస్సీ ఎస్టీ బీసీ, మైనార్టీలు ఉండడం సామాజిక సాధికారతకు నిదర్శనమన్నారు. బీసీల తోలు తీస్తా, తోకలు కత్తిరిస్తా అన్న చంద్రబాబుకు రాబోయే ఎన్నికల్లో ఆయన తోక కత్తిరించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

రణ నినాదం మోగుతోంది : ప్రభుత్వ సలహాదారు జూపూడి ప్రభాకర్‌రావు

సీఎం జగన్ ఏపీలో విప్లవాత్మక మార్పులు తెచ్చి, రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతున్నారని ప్రభుత్వ సలహాదారు (సాంఘిక సంక్షేమం) జూపూడి ప్రభాకర్‌రావు చెప్పారు. స్వార్థం లేకుండా పేదల తరఫున సీఎం జగన్ యుద్ధం చేస్తున్నారన్నారు. పేదలకు భూములందించాలని అంబేడ్కర్ సంకల్పిస్తే, సీఎం జగన్ ఆచరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే ఎస్ రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ ప్రసంగించారు.

నరసరావుపేటలో బడుగుల వేడుక

ఘనంగా సామాజిక సాధికార బస్సు యాత్ర

- వేలాదిగా తరలివచ్చిన ప్రజలు
- అడుగడుగునా నీరాజనాలు.. గజమాలతో ఘనస్వాగతం
- సభలో సీఎం జగన్‌కు జేజేలు పలికిన వేలాది ప్రజలు



సభకు హాజరైన మంత్రులు, ప్రజాప్రతినిధులు



పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరిగిన సభకు భారీగా హాజరైన జనసందోహంలో ఓ భాగం

సాక్షి, నరసరావుపేట: పల్నాడు జిల్లా నరసరావుపేటలో సామాజిక చైతన్యం వెల్లివిరిసింది. బడుగు, బలహీన వర్గాలు వేడుక జరుపుకొన్నాయి. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన చేయూతతో రాజకీయంగా, ఆర్థికంగా ఎదుగుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు సగర్వంగా సామాజిక సాధికార బస్సు యాత్ర నిర్వహించాయి. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో సోమవారం సాయంత్రం 4.45 గంటలకు లక్ష్మీతిరుపతమ్మ కాలనీ నుంచి ప్రారంభమైన యాత్ర పల్నాడు బస్టాండ్ సెంటర్ వరకు సాగింది. ఈ యాత్రకు వేలాది మంది ప్రజలు.. మహిళలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. గజమాలతో స్వాగతం పలికారు. మత పెద్దలు యాత్ర విజయవంతానికి ప్రార్థనలు చేశారు. పల్నాడు బస్టాండ్ సెంటర్‌లో జరిగిన సభలో పాల్గొన్న నేతలు ముందుగా జాతీయ నేతలకు నివాళులర్పించారు. సభకు పెద్ద ఎత్తున ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు, మహిళలకు సీఎం జగన్ చేసిన మేలును మంత్రులు, నేతలు వివరించారు.

ఇది బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వం: మంత్రి సురేష్

గతంలో రాష్ట్రంలో పెత్తందార్ల పాలన సాగిందని, కానీ సీఎం వైఎస్ జగన్ హయాంలో బడుగువర్గాల ప్రభుత్వం పాలన సాగిస్తోందని మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. నిజమైన సామాజిక సాధికారత ఫలితాలు ఎలా ఉంటాయో చేతల్లో చూపించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని చెప్పారు. బడుగువర్గాలకు చెందిన తనలాంటి ఎంతో మందిని మంత్రులుగా, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలుగా చేసి చట్టసభల్లో సముచిత స్థానం కల్పించారన్నారు. గుర్రం జాషువా ఆశయాలు, ఆలోచనలను ఆచరణలో పెడుతున్న వ్యక్తి వైఎస్ జగన్ అని అన్నారు. వందల కోట్లు ఖర్చు చేసి చంద్రబాబు బెయిల్ తెచ్చుకున్నారన్నారు. ఇక నుంచి కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టడానికి వస్తాడని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు.

సామాజిక విప్లవాన్ని ఆచరణలో చూపిన సీఎం జగన్: మంత్రి నాగార్జున

దేశంలో ఎందరో మహనీయులు సామాజిక విప్లవం రావాలని, దేశం బాగుపడాలని, పేదవారు బాగుండాలని కోరుకున్నారని, కానీ దాన్ని ఆచరణలో చూపిన ఏకైక నాయకుడు సీఎం వైఎస్ జగన్ అని మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. ఒక్క సీఎం జగన్ మాత్రమే ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలను గుండెల్లో పెట్టుకున్నారన్నారు. చంద్రబాబు పాలనలో ఎన్నో అవమానాలు, దాడులు ఎదుర్కొన్నామని చెప్పారు. సీఎం జగన్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. కులం, మతం, ప్రాంతం, పార్టీ చూడకుండా రూ.2.40 లక్షల కోట్లు పేదలకు అందించారని తెలిపారు. పేదల పిల్లలకు ఇంగ్లిష్ విద్య అందిస్తున్నారని, పేదవాడు ధైర్యంగా బతికేలా చూస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో పేదరికాన్ని 11.1 శాతం నుంచి 6 శాతానికి తగ్గించారంటే జీవన ప్రమాణాలు పెరిగాయో, తగ్గాయో ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు.

జగనన్న చెప్పినవి, చెప్పనివి కూడా చేసి ప్రజల మన్ననలు పొందారని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. 2019 ఎన్నికల్లో ఓటు వేయని ప్రతిపక్ష పార్టీల అభిమానులకు సైతం మేలు చేస్తున్న సీఎం వైఎస్ జగన్ అని తెలిపారు. సామాజిక సాధికార సభలకు ఇన్ని వేల మంది వస్తుంటే ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 లాంటి పచ్చమీడియా జనం లేరని అసత్య ప్రచారం చేస్తున్నారని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే పవన్ సభకు 10 మంది వస్తే 100 మంది వచ్చారని, చంద్రబాబుకు నలుగురు వస్తే 400 మంది అని చూపుతారని అన్నారు. సీఎం జగన్ పాలనలో పేదలకు సంక్షేమ పథకాలతోపాటు విద్య, వైద్యం వంటి రంగాల్లో ఊహించని అభివృద్ధి జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీ విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీలు కుంభా రవి, జంగా కృష్ణమూర్తి, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ పాల్గొన్నారు.

పాక్ గూఢచర్యం కేసులో మరో నిందితుడి అరెస్ట్

దొండపర్తి(విశాఖ దక్షిణ): విశాఖ నేవల్ డాక్‌యార్డ్ కేంద్రంగా భారత నావికాదళానికి సంబంధించిన పాకిస్తాన్ గూఢచర్యం కేసులో జాతీయ పరిశోధన సంస్థ(ఎన్‌ఐఏ) మరో నిందితుడిని సోమవారం ముంబైలో అరెస్టు చేసింది. ముంబైలోని రెండు ప్రదేశాల్లోను, అస్సాంలోని నాగావ్ జిల్లా హోజాయ్‌లో సోమవారం ఎన్‌ఐఏ నిర్వహించిన దాడుల తర్వాత అమన్ సలీం షేక్‌ను పట్టుకుంది. అమన్‌ను అరెస్టు చేసిన ప్రదేశం నుంచి ఎన్‌ఐఏ బృందాలు సోమవారం కూడా రెండు మొబైల్ ఫోన్లు, ఇతర ప్రాంతాల్లో చేసిన తనిఖీల్లో మరో రెండు ఫోన్లు, కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నాయి. విశాఖ నేవల్ డాక్‌యార్డ్‌లో ఎలక్ట్రికల్ ఆర్టిఫైసర్ రేడియో అప్రెంటీస్(ఈఏఆర్)గా పనిచేస్తున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆకాష్ సోలంకి(21) భారత నావికాదళానికి చెందిన యుద్ధనౌకలు, జలాంతర్గాములకు సంబంధించిన రహస్య సమాచారాన్ని పాకిస్తాన్‌కు చెందిన ఐఎస్‌ఐ గూఢచర్య నెట్‌వర్క్‌కు అందజేస్తున్నట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. 2021లో వెలుగులోకి వచ్చిన ఈ వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. దీనిపై ముందు విజయవాడలోని కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్‌లో కేసు నమోదైనప్పటికీ తర్వాత ఎన్‌ఐఏకు బదిలీ చేశారు. ఈ వ్యవహారంపై ఎన్‌ఐఏ దర్యాప్తు చేపట్టగా.. ఆకాష్ సోలంకి ఈ సమాచారాన్ని అందించినందుకు గాను అనుమానిత పాకిస్తాన్ జాతీయుడు మీర్ బాలాజ్‌ఖాన్ నుంచి క్రిప్టో చానెల్ ద్వారా నగదు పరిహారం పొందినట్లు నిర్ధారణైంది. దీనిపై ఆకాష్ సోలంకిని అరెస్టు చేసినప్పటికీ మీర్ బాలాజ్‌ఖాన్ మాత్రం పాకిస్థాన్‌లో తలదాచుకున్నాడు. ఈ ఏడాది జూలై 19న వీరిద్దరిపై ఎన్‌ఐఏ చార్జిషీట్ నమోదు చేసింది. అలాగే ఈ ఏడాది నవంబర్ 6న ఈ రాకెట్‌లో మన్మోహన్ సురేంద్ర పాండా, ఆల్వెన్ పాత్ర ఉన్నట్టు గుర్తించి వారిపైనా ఎన్‌ఐఏ అనుబంధ చార్జిషీట్ దాఖలు చేసింది. సురేంద్ర పాండాను ఇప్పటికే అరెస్ట్ చేయగా.. ఆల్వెన్ పాకిస్తాన్‌లో ఉన్నట్టు గుర్తించారు.

విభజనతో ఏపీకి తీవ్ర నష్టం

సాక్షి, అమరావతి: రాష్ట్ర విభజన వల్ల విభజిత ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర నష్టం జరిగిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. విభజన జరిగి పదేళ్లు కావొస్తున్నా చట్టంలో పేర్కొన్న అంశాలు అలానే ఉన్నాయని, ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన చట్టంలోని 13వ షెడ్యూల్లో పేర్కొన్న అంశాల పురోగతిపై మంగళవారం కేంద్ర హోంశాఖ కార్యదర్శి నేతృత్వంలో ఢిల్లీలో రాష్ట్ర ఉన్నతాధికారులతో సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్. జవహర్‌రెడ్డితో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో ఆ సమావేశంలో ప్రస్తావించాల్సిన అంశాలపై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం తన క్యాంపు కార్యాలయంలో సీఎస్, వివిధ శాఖల ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ ఏమన్నారంటే ఆయన మాటల్లోనే..

పోలవరం, ప్రత్యేక హోదా ప్రస్తావించండి

అప్పుల్లో 58% ఏపీకి, 42% తెలంగాణకు కేటాయించారు. కానీ రెవెన్యూ పరంగా 58% తెలంగాణకు, 42% ఏపీకి వచ్చింది. పరిస్థితి ఇలా ఉంటే రాష్ట్రం ఆదాయాలు ఏ రకంగా పెరుగుతాయి. ప్రత్యేక హోదా హామీని నెరవేర్చలేదు, పోలవరానికి నిధుల రాకలో సమస్యలున్నాయి. తెలంగాణ నుంచి రావాల్సిన విద్యుత్ బకాయిలూ రాలేదు. మరి విభజన కష్టాల నుంచి రాష్ట్రం ఏవిధంగా బయటకు రాగలుగుతుంది. పోలవరం, ప్రత్యేక హోదా అంశాలపై కూడా సమావేశంలో దృష్టిపెట్టండి. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీ పట్ల కేంద్రం తప్పనిసరిగా ప్రత్యేకత చూపించాల్సిన అవసరముంది. అప్పుడే విభజన నష్టాల నుంచి గట్టెక్కగలుగుతుంది. విభజన వల్ల రాష్ట్రానికి నష్టం జరుగుతుందనే కదా విభజన చట్టంలో హామీలిచ్చారు. హైదరాబాద్ రూపేణా పారిశ్రామిక, రోడ్డు రవాణా, విద్యా సంస్థల పరంగా ఇలా అన్ని రకాల మౌలిక సదుపాయాలను కోల్పోయాం. దీని వల్ల రాష్ట్రానికి రెవెన్యూ రూపంలో చాలా నష్టపోయాం. దీన్ని సర్దుబాటుచేస్తూ విభజన చట్టంలో ఆయా రంగాల మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కేంద్రం హామీలిచ్చింది. విభజన చట్టంలో ఉన్న స్ఫూర్తి ఇప్పుడు అమల్లో కూడా కనిపించాల్సిన అవసరముంది. ఇవి నెరవేరితే ఏపీలో వసతులు సమకూరి వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు ఊపందుకుంటాయి. రెవెన్యూ క్రమంగా పెరుగుతూ వస్తుంది. రాష్ట్రం పురోగమిస్తేనే దేశం కూడా పురోగమిస్తుంది.

విశాఖ నుంచి రాయలసీమకు హైస్పీడ్ రైల్ కారిడార్ కావాలి

విశాఖ నుంచి రాయలసీమ ప్రాంతానికి అత్యంత వేగంగా నడిచే రైళ్ల కోసం హైస్పీడ్ రైల్ కారిడార్ ఏర్పాటు కావాల్సిన అవసరం ఉంది. విశాఖ–వయా ఉమ్మడి కర్నూలు జిల్లా మీదుగా కడపకు అత్యంత వేగంగా నడిచే రైళ్లకోసం ఒత్తిడి తీసుకురావాలి. దీనివల్ల 3 ప్రాంతాల మధ్య రాకపోకలు సులభమవుతాయి. విశాఖ రైల్వే జోన్ అంశంపై కూడా దృష్టిపెట్టాలి.

కడప స్టీల్‌ప్లాంట్‌కు గనులు కేటాయించాలి

కొత్తగా సెంట్రల్ అగ్రికల్చర్ వర్సిటీని కోరుతున్నాం. కచ్చితంగా ఇది వచ్చేలా చర్యలు తీసుకోవాలి. దుగరాజపట్నం పోర్టు నిర్మాణం, కడపలో స్టీల్‌ప్లాంట్‌పై కేంద్రం హామీ ఇచ్చింది. స్టీల్ ప్లాంటుకు సమీపంలోని ఎన్‌ఎండీసీ నుంచి గనులు కేటాయించాలి. దీంతో ప్రతిపాదిత స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి మార్గం సులభమవుతుంది. వీటకోసం కేంద్రంపై ఒత్తిడి పెంచాలి.

భోగాపురం ఎయిర్‌పోర్టు రోడ్డును ప్రస్తావించండి

విశాఖ, విజయవాడ, తిరుపతి ఎయిర్‌పోర్టులను అంతర్జాతీయ విమానాశ్రయాలుగా మారుస్తామన్నారు. విశాఖలో నేవీ కార్యకలాపాల వల్ల పౌరవిమానాలకు ఇబ్బంది వస్తోంది. దీంతో ఎయిర్ పోర్టును వేరేచోటకు బదిలీచేయాల్సిన అవసరం ఏర్పడింది. ప్రస్తుతం భోగాపురం ఎయిర్‌పోర్టును నిర్మిస్తున్నారు. దీనికి కనెక్టివిటీ చాలా ముఖ్యం. మంచి రహదారి ఏర్పాటుకు కేంద్రం ఇతోధికంగా సహాయం అందించాలి. విశాఖ సిటీ నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టుకు అనుసంధానం చేసే రహదారి అంశంపై కేంద్రంతో జరుగుతున్న సమావేశంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. భోగాపురం ఎయిర్‌పోర్టుకు కూడా రాష్ట్ర ప్రభుత్వమే భూ సేకరణ చేయాల్సిన పరిస్థితి వచ్చింది. విజయవాడ లాంటి ఎయిర్ పోర్టుల్లోనూ భూ సేకరణ ఖర్చులను రాష్ట్రమే భరించాల్సి వస్తోంది.

విశాఖ మెట్రో రైలుపై ఒత్తిడి తెండి

విశాఖ మెట్రో రైలు అంశాన్ని కూడా కొలిక్కి తీసుకురావాలి. ప్రైవేట్ డెవలపర్ 60% భరిస్తున్నందున, భూ సేకరణ సహా మిగిలిన 40% కేంద్రం భరించేలా ఒత్తిడి తీసుకురావాలి. 2 రాష్ట్రాల మధ్య ఆస్తుల విభజన పెండింగ్‌లో ఉంది. దీనికోసం ఒత్తిడి తీసుకురావాలి. పలు బ్యాంకు ఖాతాల్లో ఉన్న ఉమ్మడి ఆస్తుల విభజనపై కూడా దృష్టిపెట్టాలి.

మూడు ప్రాంతాల అభివృద్ధికి సాయాన్ని కోరాలి

అధికార వికేంద్రీకరణ, సమగ్రాభివృద్ధిలో భాగంగా మూడు రాజధానులను ప్రకటించాం. ఈ ప్రాంతాల మధ్య సమతుల్యమైన, సమగ్రమైన అభివృద్ధి మన బాధ్యత. మూడు ప్రాంతాలను అనుసంధానిస్తూ రవాణా వ్యవస్థ అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే పలు రోడ్ల నిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. భవిష్యత్తులో కూడా వీటిని మరింత విస్తరించాల్సిన అవసరం ఉంది. ఈ కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి సమగ్రమైన సహకారం, సహాయం అవసరం. దీనికోసం సమావేశంలో కేంద్రాన్ని గట్టిగా కోరాలి.

గౌతమీ జలాల్లో నేవీ బార్జ్ ప్రవేశం

క్షిపణులను, ఆయుధ సామగ్రిని మోసుకెళ్లే సామర్థ్యం



బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ. పోలవరం మండలం గుత్తెనదీవి వద్ద గౌతమీ నదిలో బార్జిని జల ప్రవేశం చేయిస్తున్న నేవీ అధికారులు

సాక్షి, అమలాపురం/ఐ.పోలవరం: భారత నౌకాదళం కోసం క్షిపణులను, ఆయుధ సామగ్రిని మోసుకెళ్లే బార్జ్ ఎల్ఎస్ఏఎం 10 సోమవారం గోదావరి నదీ ప్రధాన పాయ గౌతమీలో జలప్రవేశం చేసింది. 08 ఎక్స్ క్షిపణి, ఆయుధ సామగ్రి బార్జ్ ప్రాజెక్టులో నాలుగోదైన దీనిని విశాఖపట్నానికి చెందిన సెకాన్ ఇంజినీరింగ్ ప్రాజెక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ (ఎస్ఈపీపీఎల్) అనే ఎంఎస్ఎంఈ సంస్థ తయారు చేసింది. ఆ సంస్థ లాంచ్ సైట్ అయిన ఐ.పోలవరం మండలం గుత్తెనదీవిలో దీనిని నిర్మించారు. ఇక్కడే తూర్పు సీఆర్‌వో కమోడోర్ షణ్ముగం సబేషన్ నేతృత్వంలో జలప్రవేశం కార్యక్రమం నిర్వహించినట్లు నేవీ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ బార్జ్ నది నుంచి సముద్రంలోకి వెళ్లి, అక్కడి నుంచి విశాఖ చేరుకుంటుంది. ఈ ప్రాజెక్టును 2021 ఫిబ్రవరి 19న నౌకాదళం సెకాన్ కంపెనీకి అప్పగించింది. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా దీనిని స్థానికంగా నిర్మించినట్టు నేవీ అధికారులు తెలిపారు. డిజైన్ దశలోనే విశాఖపట్నంలోని నేవల్ సైన్స్ అండ్ టెక్నలాజికల్ లేబొరేటరీ (ఎన్ఎస్‌టీఎల్) అధికారులు దీనిని పరీక్షించినట్టు నేవీ ప్రకటించింది.

ఉపాధి కూలీలకు వ్యక్తిగత ఆస్తి

- ఆ తరహా పనులకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చేలా గ్రామీణాభివృద్ధి శాఖ కసరత్తు
- నేడు ఏపీడీ స్థాయి అధికారులతో సమావేశం



సాక్షి, అమరావతి: ఉపాధి కూలీలు సొంత ఆస్తులు సైతం కూడబెట్టుకునే దిశగా ప్రభుత్వం మరిన్ని ప్రోత్సాహకర చర్యలు చేపట్టింది. ఇందుకు గాను ఏయే పనులను కొత్తగా గుర్తించాలన్న దానిపై చర్చించేందుకు గ్రామీణాభివృద్ధి శాఖ తాడేపల్లిలో శాఖ కమిషనర్ కార్యాలయంలో మంగళవారం ఏపీడీలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు దొరకని సమయంలో సైతం రాష్ట్రంలో ఏటా 46 లక్షల నుంచి 48 లక్షల కుటుంబాలు ఉపాధి పనులు చేసుకుంటున్నాయి. రాష్ట్రంలో 2019 నుంచి ఇప్పటి వరకు ఆయా కుటుంబాలు ఇప్పటి వరకు ప్రత్యక్షంగా రూ.25,653 కోట్ల మేర కూలి రూపంలో లబ్ధిపొందారు. ఇంత పెద్ద మొత్తంతో చేపట్టిన పనులు.. కూలీలకు వ్యక్తిగత ఆస్తిని కూడబెట్టేలా ఉండాలని రాష్ట్ర స్థాయి అధికారులు కొంతకాలంగా జిల్లా, మండల, గ్రామ స్థాయి ఉపాధి హామీ పథకం సిబ్బందికి ఆదేశాలిస్తున్నారు. ఈ నేపథ్యంలో రానున్న రోజుల్లో పేదలకు ప్రయోజనకరంగా ఉండే పనులకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చే అంశంపై మంగళవారం గ్రామీణాభివృద్ధి శాఖ నిర్వహించే ఏపీడీల సమావేశంలో సమగ్రంగా చర్చించనున్నారు.

కులగణనతో భావితరాలకు మరింత మేలు

బీసీ సంక్షేమ మంత్రి చెల్లుబోయిన వేణు


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ

సాక్షి, అమరావతి/బీచ్‌రోడ్డు(విశాఖ తూర్పు): ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహిస్తున్న సమగ్ర కుల గణన చరిత్రాత్మకమని, గొప్ప మనస్సుతో ఈ నిర్ణయం తీసుకున్న సీఎం వైఎస్ జగన్.. దేశానికే ఆదర్శంగా నిలిచారని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ కొనియాడారు. ఏపీలో కుల గణన–2023పై ఆయా వర్గాల అభిప్రాయాల సేకరణకు ప్రభుత్వం రాష్ట్రంలోని ఐదు ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ నెల 17న రాజమండ్రి, కర్నూలులో ప్రాంతీయ సమావేశాలు జరిగాయి. సోమవారం విశాఖ, విజయవాడలో నిర్వహించారు. ఈ నెల 24న తిరుపతిలో నిర్వహిస్తారు. విజయవాడ సమావేశంలో ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు, కుల సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి వేణు మాట్లాడుతూ రాష్ట్రంలో కుల గణన చేపట్టాలని ఏడాది కిందట సీఎం జగన్ నిర్ణయం తీసుకుని దాన్ని అమలు చేసి చూపిస్తున్నారని, ప్రతిపక్షాలు దీనిని రాజకీయ కోణంలో చూడటం సరికాదన్నారు. ఇది సామాజిక కోణంలో తీసుకున్న నిర్ణయమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 723 కులాల సమగ్ర లెక్కలు తేల్చేందుకు కుల గణన ప్రక్రియ జరుగుతుందని వెల్లడించారు. కుల గణనతో అందరి తలరాతలు మారతాయని, భావితరాలకు మరింత మేలు జరుగుతుందని మంత్రి వేణు వివరించారు. ఈ సందర్భంగా పలువురు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

బడుగుల కోసం పుట్టిన కారణ జన్ముడు సీఎం జగన్

కర్నూలు ఎంపీ సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ కుల గణన ప్రక్రియ పూర్తయితే జనాభా శాతం ప్రకారం అన్ని కులాలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. ఏపీ ఎస్సీ కమిషన్ చైర్‌పర్సన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ అంబేడ్కర్, పూలే ఆలోచనా విధానంతో సీఎం జగన్ అట్టడుగు వర్గాలకు మేలు చేస్తున్నారని, రిజర్వేషన్‌లతో నిమిత్తం లేకుండా నామినేటెడ్ నుంచి కేబినెట్ పదవుల వరకు అట్టడుగు వర్గాలకు అగ్రపీఠం వేస్తున్నారని కొనియాడారు. పీడీఎఫ్ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణనకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్టు చెప్పారు. ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ కుల గణన పూర్తయితే అనేక సామాజిక మార్పులకు శ్రీకారం చుట్టినట్లవుతుందని చెప్పారు. ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి మాట్లాడుతూ 92 ఏళ్ల తర్వాత జరుగుతున్న ఈ కుల గణన సామాజిక మార్పులకు నాంది పలుకుతూ అరుదైన రికార్డు సృష్టిస్తుందన్నారు. కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషగిరి మాట్లాడుతూ కుల గణన ప్రక్రియలో కుల సంఘాల పెద్దలను, ప్రతినిధులను భాగస్వామ్యం చేసి నూరు శాతం విజయవంతమయ్యేలా చూడాలన్నారు. ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేశన శంకరరావు మాట్లాడుతూ ఈ ప్రక్రియ వేగంగా పూర్తి చేసేందుకు ఆయా కుల నాయకులను కూడా అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర యాదవ మహాసభ అధ్యక్షుడు లాకా వెంగళరావు మాట్లాడుతూ కుల గణన జాబితాలను స్థానిక సచివాలయాల వద్ద ప్రదర్శనకు పెట్టి అభ్యంతరాలను కూడా స్వీకరించాలని చెప్పారు.

సమాచార గోప్యతకు అధిక ప్రాధాన్యం

విశాఖలో జరిగిన ఉత్తరాంధ్ర కుల గణన ప్రాంతీయ సదస్సులో జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్ మాట్లాడుతూ కులగణన సర్వే కారణంగా పాత కుల ధ్రువీకరణ పత్రాల నిలుపుదల గానీ, సంక్షేమ పథకాల నిలుపుదలగానీ జరగదన్నారు. యాప్ ద్వారా నిర్వహించే ఈ సర్వేలో సమాచార గోప్యతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు తెలిపారు. ఈబీసీ కార్పొరేషన్ అదనపు ఎండీ మల్లికార్జునరావు మాట్లాడుతూ సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు వారి సందేహాలను నివృత్తి చేయడం కోసం ఈ సదస్సులు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. 1931 తర్వాత కుల గణన చేపట్టాలని సీఎం జగన్ తీసుకున్న నిర్ణయం సాహసోపేతమని పలు కార్పొరేషన్ల చైర్‌పర్సన్లు కొనియాడారు. ఉప కులాలకు కూడా వేర్వేరుగా గణన చేపట్టాలని పలు కుల సంఘాల ప్రతినిధులు సూచించారు. కుల గణన సమయంలో ధ్రువీకరణ పత్రాలను పరిశీలించాలని, అలాగే స్కూల్స్ నుంచి పొందిన పత్రాలను సమర్పించాలని.. లేకుంటే కొంత మంది స్వార్థంతో తప్పుడు సమాచారం ఇచ్చే అవకాశం ఉందన్నారు. ఎస్టీ కులంలో చాలా మంది తప్పుడు ధ్రువీకరణ పత్రాలను పొందుతున్నారని.. ముఖ్యంగా ఒడిశా నుంచి వచ్చిన వారు ఎస్టీలుగా చెలామణి అవుతున్నారని పలువురు ఎస్టీ కులాల నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్‌పర్సన్‌లు జాన్ వెస్లీ, సూరిబాబు, పిల్లా సుజాత, సుజాత, రమాదేవి, అమ్మాజీ, మధుసూదనరావు, అనూష, అప్పలకొండ పాల్గొన్నారు.

తిరుపతిలో వేడుకగా కార్తీక దీపోత్సవం

గోవిందనామస్మరణతో మారుమోగిన టీటీడీ భవన మైదానం


కార్తీక దీపోత్సవంలో పాల్గొన్న భక్తులు

తిరుపతి కల్చరల్: కార్తీక మాసంలో దైవ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వందల రెట్లు అధికంగా ఫలితం కలుగుతుందని కుర్తాళం పీఠాధిపతి సిద్ధేశ్వరానంద భారతీతీర్థ స్వామి ఉద్ఘాటించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం మైదానంలో సోమవారం వైభవంగా కార్తీక మహాదీపోత్సవం చేపట్టారు. అశేషంగా భక్తులు పాల్గొని సామూహిక దీపారాధన చేశారు. దీనికి విచ్చేసిన సిద్ధేశ్వరానంద అనుగ్రహభాషణం చేస్తూ దీపాన్ని వెలిగిస్తే అజ్ఞానం అనే అంధకారం తొలగి జ్ఞానం అనే వెలుగు ప్రకాశిస్తుందన్నారు. కార్తీక మాసంలో టీటీడీ ఆధ్వర్యంలో దీపోత్సవం నిర్వహించడం సంతోషకరమన్నారు. టీటీడీ చైర్మన్ భూమన మాట్లాడుతూ..2021 నుంచి కార్తీక మాసంలో ఏపీలోని పలు ప్రాంతాల్లో కార్తీక మహా దీపోత్సవాలను టీటీడీ చేపడుతున్నట్లు తెలిపారు. ఎస్వీ వేద వర్సిటీ వేద పండితులు వేద స్వస్తి చేపట్టి దీప ప్రాశస్త్యాన్ని తెలియజేశారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి చతుర్భుజ మహాలక్ష్మి అమ్మవారికి, శ్రీవారి ఆలయ అర్చకులు విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, శ్రీనివాసార్చన నిర్వహించారు.

వైకుంఠ ద్వార దర్శనం.. సామాన్యులకే ప్రాధాన్యం

- డిసెంబర్ 23 నుంచి జనవరి ఒకటి వరకు దర్శనం ఏర్పాటు
- అధికారుల సమావేశంలో టీటీడీ ఈవో వైవీ ధర్మారెడ్డి


మాట్లాడుతున్న టీటీడీ ఈవో ధర్మారెడ్డి

తిరుమల: వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా డిసెంబర్ 23 నుంచి జనవరి ఒకటో తేదీ వరకు పది రోజుల పాటు భక్తులకు కల్పించనున్న వైకుంఠ ద్వార దర్శనంలో సామాన్య భక్తులకే ప్రాధాన్యం ఇస్తామని టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి అన్నారు. వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాట్లపై సోమవారం తిరుమల అన్నమయ్య భవనంలో సీనియర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ శ్రీవారి దర్శనార్థం వచ్చే సామాన్య భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు. తిరుమలలోని ముఖ్యమైన ప్రాంతాలతో పాటు, తిరుపతిలోని తొమ్మిది ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న సర్వదర్శనం కౌంటర్ల వద్ద భద్రత, భక్తుల రద్దీ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలని సూచించారు. చంటి పిల్లల తల్లిదండ్రులతో పాటు వృద్ధులు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ, రక్షణ సిబ్బందికి ప్రత్యేక దర్శనాలను ఈ పది రోజులపాటు రద్దు చేసినట్లు తెలిపారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారు మినహా ఇతరుల నుంచి ఈ పది రోజులపాటు వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవని వెల్లడించారు. భక్తులు క్యూల్లో ఎక్కువ సమయం వేచి ఉండడాన్ని నివారించేందుకు టైంస్లాట్ టోకెన్లు జారీ చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా 2.25 లక్షల రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు నవంబర్ 10న విడుదల చేశామన్నారు. తిరుపతిలోని సర్వదర్శనం కౌంటర్లలో డిసెంబర్ 22 నుంచి మొత్తం 4,23,500 టోకెన్లు మంజూరు చేస్తామని తెలిపారు. భక్తుల కోసం రోజుకు ఏడు లక్షల లడ్డూలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో ఉదయం 6 నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు అన్నప్రసాదాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

టీబీకి టాటా..

పెద్దలకు వ్యాక్సిన్ వేసేందుకు వైద్య శాఖ సన్నాహాలు

- రాష్ట్రంలోని 12 జిల్లాల్లో 50 లక్షల మందికి టీకాలు
- 59 లక్షల డోసుల టీకాలు, సిరంజ్‌ల కొనుగోలు



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో క్షయ వ్యాధి (టీబీ) కట్టడికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపడుతోంది. ఒకరి నుంచి మరొకరికి సోకే ప్రమాదకర వ్యాధి వ్యాప్తిని నిరోధించే చర్యల్లో భాగంగా పెద్దలకు టీకా పంపిణీకి వైద్య శాఖ సన్నాహాలు చేస్తోంది. కరోనా వ్యాప్తి సమయంలో అవలంబించిన టీటీటీ (ట్రేసింగ్, టెస్టింగ్, ట్రీట్‌మెంట్) విధానాన్ని టీబీ నియంత్రణలోనూ వినియోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఈ క్రమంలో కరోనా నిర్ధారణ పరీక్షల తరహాలో వీలైనంత ఎక్కువ మందికి టీబీ పరీక్షలు చేస్తున్నారు. ప్రతి లక్ష మంది జనాభాకు 1,522 మందికి పరీక్షలు నిర్వహిస్తూ ప్రస్తుతం దేశంలోనే తొలి మూడు స్థానాల్లో ఏపీ ఒకటిగా ఉంది. ఇదిలా ఉండగా మరింతగా దేశంలో పెద్దలకు టీబీ నుంచి రక్షణ కోసం బాసిల్లస్ కాల్మెట్-గ్వెరిన్ (బీసీజీ) వ్యాక్సిన్ పంపిణీ చేయాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ నిర్ణయించింది. దీంతో మన రాష్ట్రంలో 12 జిల్లాల్లో వచ్చే నెలలో వ్యాక్సిన్ పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు.

ఆరు అంశాల ప్రాతిపదికగా..

ఆరు అంశాల ప్రాతిపదికగా వివిధ వర్గాల వ్యక్తులకు తొలుత టీకా పంపిణీ చేపడతారు. 60 ఏళ్లు పైబడిన వృద్ధులు, టీబీతో బాధపడుతున్న వ్యక్తుల కుటుంబ సభ్యులు, టీబీ చరిత్ర కలిగిన వారితోపాటు, ధూమపానం చేసేవారు, మధుమేహ వ్యాధిగ్రస్తులు, చ.మీ.కు 18 కిలోల కంటే తక్కువ బాడీ మాస్ ఇండెక్స్ కలిగిన వ్యక్తులు ఇలా ఈ ఆరు వర్గాలకు చెందిన వారికి తొలుత టీకాలు వేస్తారు. టీకా పంపిణీకి ఎంపిక చేసిన 12 జిల్లాల్లో ఈ వర్గాలకు చెందిన వారు 50 లక్షల మంది వరకూ ఉన్నట్టు వైద్య శాఖ ప్రాథమికంగా నిర్ధారించింది. క్షేత్ర స్థాయిలో సర్వే చేపట్టి టీకా పంపిణీకి అర్హులైన వారి ఎంపిక చేపడుతున్నారు. కాగా, ఇప్పటికే వైద్య శాఖ పిల్లలకు టీకా పంపిణీ చేస్తోంది. గత ఏడాది నుంచి వైద్య శాఖ ఉచితంగా టీకా పంపిణీ ప్రారంభించింది. తొమ్మిది నెలలలోపు పిల్లలకు మూడు డోసులుగా టీకాను వేస్తున్నారు. పుట్టిన ఆరు వారాల వయసులో ఒక డోసు, 14 వారాల్లోపు రెండో డోసు, చివరిగా 9 నెలల వయసులోగా మూడో డోసు వేస్తున్నారు. మూడు డోసుల టీకా వేసుకున్న పిల్లలకు న్యుమోనియా నుంచి రక్షణ లభిస్తుందని వైద్యవర్గాలు చెబుతున్నాయి. ఇదే తరహాలోనే నిర్దేశించిన పరిమాణంలో పెద్దలకు టీకాలు పంపిణీ చేయనున్నారు. టీకా పంపిణీకి అల్లూరి, అన్నమయ్య, చిత్తూరు, గుంటూరు, కృష్ణా, నంద్యాల, పల్నాడు, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు, శ్రీసత్యసాయి, విశాఖపట్నం, విజయనగరం, వైఎస్సార్ జిల్లాలను ఎంపిక చేశారు.

వచ్చే నెల 15వ తేదీ తర్వాత పంపిణీ

వ్యాక్సిన్ వెయిల్స్, సిరంజ్‌లు ఎంపిక చేసిన 12 జిల్లాలకు సరఫరా చేస్తున్నాం. 59 లక్షల డోసుల వ్యాక్సిన్ పంపిణీ చేపట్టాలని ప్రణాళిక సిద్ధం చేశాం. కేంద్ర వైద్య శాఖ 2025 నాటికి దేశంలో టీబీ నిర్మూలనే లక్ష్యంగా పెట్టుకుంది. అంతకన్నా ముందే మన రాష్ట్రంలో టీబీని నిర్మూలించేలా చర్యలు తీసుకుంటున్నాం.
– జె.నివాస్, కమిషనర్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ

శ్రీసిటీలో 'టీహెచ్‌కే ఇండియా' ఓపెన్ హౌస్


అకిహిరో తెరామాచికి పుష్పగుచ్ఛం అందిస్తున్న రవీంద్ర సన్నారెడ్డి

సత్యవేడు(తిరుపతి జిల్లా): దేశంలో తమ మార్కెట్ విస్తరణ, కొత్త అవకాశాల పెంపు ధ్యేయంగా శ్రీసిటీలోని టీహెచ్‌కే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సోమవారం తమ ప్లాంట్ ఆవరణలో 'ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించింది. ఈ పరిశ్రమ జపాన్‌కు చెందిన ప్రముఖ టీహెచ్‌కే కంపెనీ లిమిటెడ్ అనుబంధ సంస్థ. తొలుత టీహెచ్‌కే కంపెనీ సీఈవో, ఇండియా చైర్మన్ అకిహిరో తెరామాచి, జపాన్ మాజీ రాయబారి యసుకుని ఇనోకి, కాన్సుల్ జనరల్ మసయుకిటాగా, ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల శాఖ కమిషనర్ సీహెచ్ రాజేశ్వరరెడ్డి, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తదితరులు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా అకిహిరో తెరామాచి మాట్లాడుతూ శ్రీసిటీ డీటీజెడ్‌లో 50 ఎకరాల్లో రూ.600 కోట్ల పెట్టుబడితో పరిశ్రమ నెలకొల్పామన్నారు. సుమారు 400 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి లభిస్తుందని తెలిపారు. దేశంలో తమ మొదటి ఉత్పత్తి యూనిట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, శ్రీసిటీ సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ ప్రెసిషన్ ఇంజినీరింగ్ విభాగంలో మరో ప్రముఖ పరిశ్రమ శ్రీసిటీలో కొలువు తీరినందుకు సంతోషంగా ఉందన్నారు. దేశంలోనే ఇది టీహెచ్‌కేకు చెందిన ఏకైక తయారీ కేంద్రం అన్నారు.

శ్రీశైలంలో లక్ష దీపోత్సవం



శ్రీశైలం టెంపుల్: శ్రీశైల మహాక్షేత్రంలో కార్తీక మాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకుని లోక కల్యాణార్థం పుష్కరిణి వద్ద లక్ష దీపోత్సవం, పుష్కరిణి హారతి కనుల పండువగా నిర్వహించారు. పుష్కరిణి ప్రాంగణమంతా లక్ష దీపాలను వెలిగించారు. సాయంత్రం 6.30 గంటలకు శ్రీస్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను పుష్కరిణి వద్ద ఆశీనులను చేసి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీస్వామి, అమ్మవార్లకు, పుష్కరిణికి దశవిధ హారతులను ఉభయ దేవాలయాల ప్రధాన అర్చకులు వీరన్నస్వామి, మార్కండేయశాస్త్రి ఇచ్చారు. భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. దీపాలను వెలిగించారు.

తిరుపతి ప్యాసింజర్‌లో సాంకేతిక లోపం

నాలుగు గంటలకుపైగా ఆలస్యం


ఇమాంపురం రైల్వేస్టేషన్‌లో నిలిచిపోయిన తిరుపతి ప్యాసింజర్

గుంతకల్లు: గుంతకల్లు–తిరుపతి (07655) స్పెషల్ ప్యాసింజర్ రైల్లోని విద్యుత్ లోకో ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. ఈ కారణంగా రైలు నాలుగు గంటలకు పైగా ఆలస్యంగా నడిచింది. డివిజన్ కేంద్రం వారి సమాచారం మేరకు... గుంతకల్లు–తిరుపతి స్పెషల్ ప్యాసింజర్ రైలు ఉదయం గుంతకల్లు జంక్షన్ నుంచి 7.47 గంటలకు బయలుదేరి.. ఇమాంపురం రైల్వేస్టేషన్‌కు 8.23 గంటలకు చేరుకుంది. ఆ సమయంలో విద్యుత్ లోకో ఇంజిన్‌లో తలెత్తిన సాంకేతిక లోపం కారణంగా ముందుకు కదల్లేకపోయింది. ఈ విషయాన్ని లోకో పైలట్ గుంతకల్లులోని కంట్రోల్ ఆఫీసుకు చేరవేశాడు. వారు వెంటనే ఆపరేటింగ్ విభాగం సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న సిబ్బంది మరమ్మతులు పూర్తి చేశారు. రైలు ఇమాపురం రైల్వేస్టేషన్ నుంచి ఉదయం 11.05 గంటలకు బయలుదేరి.. అనంతపురం స్టేషన్‌కు మధ్యాహ్నం 12.23 గంటలకు చేరింది. ఈ రైలు నాలుగు గంటలకు పైగా ఆలస్యంగా నడిచింది. ప్రయాణికులు, సకాలంలో కార్యాలయాలకు చేరుకోవాల్సిన ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొందరు ప్రత్యామ్నాయంగా ఆటోలను ఆశ్రయించి వారి గమ్యస్థానాలకు చేరుకోగా..మరికొందరు చేసేదేమీ లేక రైలు కదిలేవరకు ఓపికగా కూర్చొన్నారు.



తేనెపట్టుకు మంచిది కానిది, తేనెటీగకు కూడా మంచిది కాదు.
– మార్కస్ అరీలియస్

సాక్షి

మంగళవారం, 21 నవంబర్ 2023

శతకోటి జనుల స్వప్నభంగం

పరమపద సోపానపటంలో చివరి దాకా వెళ్ళి, మరొక్క గడిలో లక్ష్యాన్ని అందుకుంటామనగా పెద్ద పాము నోటిలో పడితే ఎలా ఉంటుంది? విజయం అంచుల దాకా వెళ్ళి, ఓటమి కోరల పాలబడితే ఎవరి మానసిక పరిస్థితి అయినా ఏమవుతుంది? వరల్డ్ కప్‌లో అప్రతిహతంగా దూసుకెళ్ళి, తీరా ఆదివారం ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో చిత్తయిన భారత క్రికెట్ జట్టు పరిస్థితీ, 140 కోట్ల మంది భారతీయుల మనఃస్థితీ అంతే. లక్షా 32 వేల మంది జనంతో క్రిక్కిరిసిన అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియమ్‌లో నిశ్శబ్దం తాండవించగా, ఆస్ట్రేలియా జట్టు 6 వికెట్ల తేడాతో గెలిచి, ఆరో ఐసీసీ పురుషుల క్రికెట్ వరల్డ్ కప్‌ను ఎగరేసుకుపోయింది. శత కోటి భారతీయుల స్వప్నం భంగమైంది.

ఆసీస్‌కు ఇది ఆరో వరల్డ్ కప్ టైటిలైతే, ఆ దేశంతో ఇరవై ఏళ్ళ క్రితం దక్షిణాఫ్రికాలో ప్రపంచ కప్ ఫైనల్స్‌లో తలపడినప్పటి లానే భారత్‌కు మళ్ళీ చేదు అనుభవమే ఎదురైంది. నిజానికి, ఈసారి భారత జట్టు టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగకపోయినా, టోర్నీ ఆరంభం నుంచి ఆటలో ఆధిక్యాన్ని కనబరుస్తూ వచ్చింది. పది జట్లు పాల్గొన్న ఈ టోర్నీలో గ్రూప్ దశ నుంచి ఎదురన్నది లేకుండా సాగింది. 2019 సెమీస్‌లో తమను ఓడించిన న్యూజిలాండ్‌ను ఈసారి సెమీస్‌లో తాను మట్టికరిపించి, ఫైనల్‌కు చేరింది. వరుస విజయాలతో కప్పు భారత్‌దే అన్న నమ్మకం కలిగించింది. తీరా ఆఖరి మహా సంగ్రామంలో తడబడింది. ఇక, తడబడుతూ ఈ టోర్నీని మొదలుపెట్టి, ఆఖరికి అఫ్గానిస్తాన్ చేతిలో సైతం ఓటమి కోరల నుంచి మ్యాక్స్‌వెల్ అసాధారణ డబుల్ సెంచరీతో బయటపడ్డ ఆసీస్ ఆఖరికి విజేత అయింది. తనదైన రోజున మన జట్టు మెడలు వంచి, టైటిల్‌ను సొంతం చేసుకుంది.

టోర్నీలో అత్యధిక పరుగులు (కోహ్లీ – 765 రన్స్), అత్యధిక వికెట్లు (షమీ– 7 మ్యాచ్‌లలో 24 వికెట్లు), అత్యుత్తమ విజయ శాతం (90.9) లాంటి ఘనతలు సాధించిన భారత జట్టు ఆఖరి మెట్టుపైకి చేరకుండానే ఆగిపోయింది. అలాగని మునుపెన్నడూ లేనంత బలంగా కనిపిస్తున్న ఈ జట్టును తప్పుబట్టాల్సిన పని లేదు. అప్రతిహత విజయాలతో, అసాధారణ ప్రతిభా ప్రదర్శనతో, గత నెలన్నర పైగా కోట్లాది అభిమానులకు ఆనందోద్వేగాల్ని పంచిన భారత జట్టును తక్కువ చేయలేం. అసలు ప్రపంచ కప్‌లో ఫైనల్స్ దాకా చేరడమే గొప్ప. అలాగే, ఆటలో గెలుపోటములు సహజమనీ, విజేత ఒకరే ఉంటారనీ గుర్తెరగాలి. కాకపోతే, లోటుపాట్లేమిటన్నది కూడా సమీక్షించుకోవాలి. పేరున్న వేదికల్ని సైతం పక్కకునెట్టి, పాలకపక్ష పెద్దలు, బీసీసీఐ సారథుల స్వస్థలం లాంటి ఇతరేతర కారణాలతో అహ్మదాబాద్‌ను ఫైనల్స్‌కు వేదిక చేయడం మన కురచబుద్ధి రాజకీయాల తప్పు. ఇరుజట్లకూ సమాన విజయావకాశాలు కల్పించకుండా, టాస్‌ను కీలకం చేసి, మ్యాచ్‌ను లాటరీగా మార్చేసే పిచ్‌ను తుదిపోరుకు సిద్ధం చేయడం మరో తప్పు. ఇవన్నీ కొంప ముంచాయి.

ప్రపంచ టోర్నీల్లో విజేతగా నిలిచే విషయంలో భారత్ వెనుకబడే ఉంది. ఈసారీ ఆ లోటు తీరలేదు. 2013 ఛాంపియన్స్ ట్రోఫీని సాధించిన తర్వాత దశాబ్ద కాలంగా మరో ప్రపంచ టైటిల్ ఏదీ మనం గెలవలేదు. పదేళ్ళ లెక్క తీస్తే, సెమీస్‌లో 3 సార్లు, ఫైనల్స్‌లో 5 సార్లు... మొత్తం 8 కీలక మ్యాచ్‌లలో మనం చతికిలపడ్డాం. భారీ గేమ్స్ తాలూకు ఒత్తిడి, ఓటమి భయం, జట్టు ఆలోచనా దృక్పథం... ఇలా అనేకం అందుకు కారణాలు కావచ్చు. అంతర్జాతీయ వేదికపై జెండా ఎగరేసేందుకు మనలోని ఈ అంతర్గత ప్రత్యర్థులపై ముందు విజయం సాధించాలి. అందుకెలాంటి ప్రయత్నం, శ్రమ, శిక్షణ అవసరమన్న దానిపై క్రికెట్ యంత్రాంగం దృష్టి పెట్టాలి. కలబడి ఆడడమే కాదు... ఒత్తిడిలోనూ నిలబడి గెలవడమూ కీలకమేనని ఐపీఎల్ అలవాటైన నవతరానికి నూరిపోయాలి.

టాస్ మొదలు ఏదీ కలసిరాని చావో రేవో మ్యాచ్‌లో పదో ఓవర్ నుంచి యాభయ్యో ఓవర్ మధ్య 40 ఓవర్లలో 4 బౌండరీలే భారత బ్యాట్స్‌మన్లు కొట్టారన్న లెక్క ఆశ్చర్యపరుస్తుంది. బ్యాటింగ్‌లో అవతల వికెట్లు టపటపా పడుతుంటే ఒక్కో పరుగుతో, భాగస్వామ్యం, తద్వారా భారీ ఇన్నింగ్స్ నిర్మించే ఓర్పు కావాలి. బంతిని బలంగా బాదడం కన్నా ప్రత్యర్థి ఫీల్డర్ల మధ్య ఖాళీల్లో కొట్టే నేర్పు రావాలి. అన్నీ తెలిసిన భారత్ ఆఖరి రోజున ఆ పనిలో విఫలమైంది. బలంగా కనిపించే జట్టులో తొలి అయిదుగురి తర్వాత బ్యాటింగ్ బలహీనతలూ బయటపడ్డాయి. కనీసం మరో 40 – 50 పరుగులు చేసివుంటే, బౌలింగ్‌లో, ఫీల్డింగ్‌లో మరింత రాణించివుంటే కథ మరోలా ఉండేదన్న మాటలు వినిపిస్తున్నది అందుకే! అలాగని, ఆసీస్ తాజా విజయాన్ని తక్కువ చేయలేం. ప్రతి కీలక సందర్భంలో సర్వశక్తులూ ఒడ్డే ఆ జట్టు పోరాటస్ఫూర్తిని అలవరచుకోవడమే ఎప్పటికైనా మనకు ముఖ్యం. ఆటలను పిచ్చిగా ప్రేమించే, కేవలం 2.5 కోట్ల జనాభా గల ఆ దేశం తరగని ప్రేరణ.

మన జట్టు గెలవాలనుకోవడం సబబే కానీ, అన్ని రోజులూ, అన్ని మ్యాచ్‌లూ మనమే గెలవాలనుకోవడం అత్యాశ. అంచనాలు, అనవసర ఒత్తిళ్ళు పెంచేయడం మన లోపమే. కొమ్ములు తిరిగిన ఆటగాళ్ళకైనా కలసిరాని రోజులూ కొన్ని ఉంటాయి. భారత క్రికెట్‌లో మొన్న ఆదివారం అలాంటిదే. ప్రత్యర్థి ఆటగాడు సెంచరీ కొట్టినా, ఆ జట్టు కెప్టెన్ కప్ అందుకున్నా అభినందించలేనంత సంకుచిత ధోరణి క్రీడాస్ఫూర్తి కానేరదు. అహ్మదాబాద్ సాక్షిగా అందరం ముందు అది తెలుసుకోవాలి. అత్యుత్తమ బౌలింగ్ దాడి, కోహ్లీ అపూర్వ ఫామ్, రోహిత్ ఘనసారథ్యం లాంటి గొప్పలెన్నో ఈ టోర్నీ మిగిల్చిందని గుర్తుంచుకోవాలి. ఇప్పుడిక ప్రతిభకు పదును పెట్టుకుంటూనే, మనదైన మరో రోజు కోసం ఆగుదాం. వచ్చే వరల్డ్‌కప్‌ను ముద్దాడేందుకు నాలుగేళ్ళు నిరీక్షిద్దాం. శారీరకంగా, మానసికంగా మన జట్టు అందుకు సన్నద్ధమయ్యేందుకు సహకరిద్దాం. నెక్స్ట్ టైమ్ బెటర్ లక్... టీమిండియా!

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్‌నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు
కార్తీక మాసం, **తిథి:** శు.నవమి రా.12.52 వరకు, తదుపరి దశమి,
నక్షత్రం: శతభిషం రా.8.34 వరకు, తదుపరి పూర్వాభాద్ర.
వర్జ్యం: రా.2.32 నుండి 4.02 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.8.23 నుండి 9.11 వరకు, తదుపరి రా.10.30 నుండి 11.18 వరకు,
అమృతఘడియలు: ప.1.55 నుండి 3.22 వరకు

సూర్యోదయం : 6.10
సూర్యాస్తమయం : 5.21
రాహుకాలం : ప.3.00 నుండి 4.30 వరకు
యమగండం : ఉ.9.00 నుండి 10.30 వరకు

స్త్రీ సాధికారతతోనే దేశ పురోగమనం

అభిప్రాయం



డా॥ కత్తి సృజన

ప్రపంచంలో వేగంగా వస్తున్న మార్పులను అనుసరించి భారతీయ సమాజం కూడా ఆధునికీకరణ చెందుతోంది. విద్య, వైద్యం, ఆరోగ్య, వాణిజ్య, పారిశ్రామిక, పర్యావరణ, సాంకేతిక రంగాల్లో స్త్రీలు దూసుకుపోతున్నారు. సమాజంలో వస్తున్న మార్పులకు స్త్రీలు అంకురార్పణ చేస్తున్నారు. సుమారు వందమంది మహిళా శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు చంద్రయాన్–3 మిషన్‌లో కీలక సేవల్ని అందించారు. ప్రపంచంలో జరుగుతున్న ప్రతి పరిణామంలోనూ స్త్రీలు వారి ప్రతిభను చూపుతూనే వున్నారు. ఇది వారి వ్యక్తిత్వంలోని ఔన్నత్యం. వివక్ష, అణిచివేత వారిని నిలువరించలేక పోతున్నాయి. అయితే స్త్రీల రాజకీయ ప్రాతినిధ్యం కూడా పెరిగినప్పుడే సమానత్వం పునాదిగా కలిగిన సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది.

అన్ని రంగాల్లో ప్రాముఖ్యతను సాధించేందుకు, వివక్షకు వ్యతిరేకంగా స్త్రీలు యుద్ధం చేస్తూనే ఉన్నారు. గత రెండు సంవత్సరాల్లో ప్రకటించిన శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డులలో స్త్రీలకు ఒక్కటి కూడా లభించలేదు. వీటిని ప్రతి సంవత్సరం 45 ఏళ్ళ లోపు వయసున్న 12 మంది అసాధారణ యువ శాస్త్రవేత్తలకు ఇస్తున్నారు. ఈ అంశంపై పలువురు మహిళా శాస్త్రవేత్తలు తమ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఏ రంగంలో అయినా సామర్థ్యాలను అంచనా వేసేటప్పుడు హేతుబద్ధత అవసరం. 1958 నుండి ఆరు దశాబ్దాలుగా 592 మంది భట్నాగర్ పురస్కారాన్ని స్వీకరించారు. ఇప్పటి వరకు 20 మంది మహిళా శాస్త్రవేత్తలకు మాత్రమే ఈ అవార్డు లభించింది. మహిళలు తమ కుటుంబ, సమాజ బాధ్యతలు పూరించేందుకుగానూ కోల్పోయిన కెరీర్ సంవత్సరాలను వారి జీవ సంబంధ వయస్సుతో నిర్ణయించకుండా, 'అకడమిక్' వయసుతో పరిగణించాలని పలువురు విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

నోబెల్ బహుమతి గ్రహీతల్లో స్త్రీకి ప్రాధాన్యం లేకపోవడంపై 2019లో 'నేచర్'లో ఒక వ్యాసం ప్రచురితమైంది. ఈ వివక్షను వారు సైద్ధాంతికంగా అధ్యయనం చేసినపుడు పలు ఆసక్తికర విషయాలు వెల్లడైనాయి. మహిళలకు అందుబాటులో వున్న వనరులు తక్కువగా ఉండటంతో, వారి ప్రచురణలు పురుషులతో పోల్చినప్పుడు తక్కువగా వుంటున్నాయి. అధ్యాపక రంగంలో వున్న మహిళలు పురుషులతో సమానంగా వారి ప్రచురణార్థం ఖర్చు చేసుకోలేక ప్రచురణలో వెనుకబడుతున్నారు. అసంఘటిత కార్మిక రంగంలో స్త్రీల ఉత్పాదకతపై పరిశోధన గావించిన క్లాడియా గోల్డిన్‌కు ఆర్థిక శాస్త్రంలో 2023లో నోబెల్ బహుమతి లభించిన నేపథ్యంలో ఈ చర్చ ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే ఈ సంవత్సరం వివిధ రంగాల్లో నోబెల్ బహుమతి పొందినవారిలో మహిళా ప్రాతినిధ్యం పెరిగింది.

మానవ నాగరికతను పరిశీలించినపుడు, ప్రతి కీలకమైన పరిణామంలో స్త్రీ ప్రధాన భూమిక పోషించింది. బ్రిటీష్ వారి అణచివేతను ఎదుర్కోవలసినప్పుడు ముందుండి పోరాటాన్ని నడిపించిన ధీర వనితలు ఎందరో దేశం కోసం అసువులు బాశారు. ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్రం నుంచి కుల మతాలకు తావులేకుండా కొల్లిపర సీతమ్మ, కొత్రపాటి అంతమ్మ, నాదెళ్ళ రంగమ్మ, మల్లంపాటి రత్నమాణిక్యమ్మ, దోనేపూడి బాలమ్మ, గొత్రెపాటి సరస్వతమ్మ, మానేపల్లి సరళాదేవి, సూరపనేని వెంకట సుబ్బమ్మ, మిక్కిలినేని వరలక్ష్మమ్మ మొదలుగు మహిళామణులు స్వాతంత్ర్యోద్యమ సమరాన్ని ముందుండి నడిపారు. పోరాటాలను భారతీయ మహిళలకు కొత్తగా నేర్పించాల్సిన పనిలేదు. వారి మాతృత్వం, కరుణ, సమానత్వం వారి వ్యక్తిత్వ వికాసానికి పునాది.

ఇటీవలే నూతన పార్లమెంటు భవనంలో చట్ట సభల్లో మహిళలకు



33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తొలి బిల్లును ప్రవేశపెట్టారు. ఇది చారిత్రాత్మక నిర్ణయం. అసలు చట్ట సభల్లో 33 శాతం మహిళలకు కేటాయించాల్సిన ఆవశ్యకత భారతదేశానికి ఎందుకు కలిగిందో ఆలోచించాలి. 1970లో లోక్‌సభలో వీరి ప్రాధాన్యం 5 శాతంగా వుండగా, 2009లో అత్యధికంగా 15 శాతం మంది మహిళా ప్రతినిధులు లోక్‌సభలో ప్రవేశించారు. 12.7 శాతం ప్రతినిధులు రాజ్యసభలో సభ్యత్వం పొందగలిగారు. ఈ గణాంకాలు భారతీయ సమాజం సమానత్వానికి ఎంత దూరంలో వుందో స్పష్టం చేస్తున్నాయి. ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతోంది. అయినా రాజకీయ రంగంలోని లింగవివక్షను రూపుమాపాలంటే, సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక అసమానతలను రూపుమాపాల్సి ఉంటుందని గుర్తించాలి.

డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ అన్నట్లు ఆర్థిక స్వావలంబన భారతీయ సమాజంలో స్త్రీకి యింకా పూర్తిగా లభించలేదు. అందుకే వారి రాజకీయ ప్రాతినిధ్యం పది నుండి పదిహేను శాతానికి పరిమితమైంది. నూతన నారీ శక్తి వందన చట్టం అమలులోకి వస్తే లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లోని మొత్తం సీట్లలో 33 శాతం మహిళలకు రిజర్వ్ అవుతాయి. ఎక్కువమంది స్త్రీలు నాయకులుగా ఈ దేశానికి అవసరం. స్త్రీ నాయకురాలైనపుడు వ్యవస్థలో నీతి, నిజాయితీ, నిస్వార్థ సేవ, మాతృస్వామ్య గుణం వర్ధిల్లుతాయి. వీరి సారథ్యంలో దేశం నిష్పాక్షికంగా పురోగతి సాధిస్తుంది.

స్త్రీ సాధికారికతను వారి సుస్థిత ఆర్థిక ప్రగతి, పురోగతి నిర్దేశిస్తాయి. బహిరంగ ప్రదేశాల్లో భద్రత, సమానత్వం పెంపొందించడం ద్వారా మరింత మహిళా భాగస్వామ్యం మెరుగుపరచడానికి అవకాశం వుంటుంది. అదే విధంగా అసంఘటిత స్త్రీలు, విద్యాధికులతో పోల్చినపుడు ఓటు హక్కును వినియోగించుకోవడంలో స్వేచ్ఛగా వ్యవహరిస్తున్నట్లు పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. విద్యావంతులైన స్త్రీలు రాజకీయ నాయకురాళ్ళుగా మరింత ఉత్సాహంగా భాగస్వాములు కావాల్సి వుంది.

ఈ లక్ష్యాలు నెరవేరడానికి స్త్రీపై పెట్రేగిపోతున్న దమనకాండను నిలువరించాలి. విద్యార్జన కొరకు స్కూళ్ళకు, కాలేజీలకు వెళ్తున్న వారిపై జరుగుతున్న లైంగిక దాడుల నుండి సమాజం రక్షణ కల్పించాలి. ఆనాడే వారు అభివృద్ధిలో కీలక భాగస్వాములు కాగలుగుతారు. వారి జీవన గమనాన్ని నిర్దేశించే చట్టాల రూపకల్పనలో వారి వాణి బలంగా వినిపించాల్సి వుంది.

రాజకీయాల్లో స్త్రీ పాత్రపై విశ్లేషించినపుడు పలు ఆసక్తికర అంశాలు ముందుకు వస్తున్నాయి. కేవలం ప్రాతినిధ్యం వలన రాజకీయ సమానత్వం సాధ్యమేనా? క్రియాశీలక నిర్ణయాధికారానికి స్త్రీలు ఆయా రాజకీయ పార్టీల్లో సమర్థులుగా పరిగణింపబడుతున్నారా? మహిళల నేతృత్వంతో అభివృద్ధి ఆకాంక్షిస్తున్న వేళ కేవలం రాజకీయ ప్రాతినిధ్యం సరిపోదు. ఆయా పార్టీలు రాజకీయ అవగాహనా తరగతులు నిర్వహించి వారిని ప్రోత్సహించవలసి వుంది.

అనేక సందర్భాల్లో డిబేట్స్‌లో గానీ, సోషల్ మీడియాలో గానీ నాయకమణులుగా గొంతు విప్పుతున్న స్త్రీలు టార్గెట్ అవుతున్నారు. ఇది రాజకీయ చైతన్యవంతులుగా ముందుకు వస్తున్న వారిని నీరు గార్చుతుంది. వ్యక్తిగత దూషణలు శృతిమించుతున్నాయి. ఒక పార్టీకి ప్రతినిధులుగా ఎదిగిన స్త్రీలు కూడా అవతలి పార్టీలలో వున్న మహిళా నాయకురాళ్ళను దారుణంగా దుర్భాషలాడుతుండడం గమనిస్తున్నాము. ఆయా రాజకీయ పార్టీల వేదికను గౌరవిస్తూనే, పార్టీలకతీతంగా స్త్రీలందరూ ఐక్యంగా నైతిక విలువలు పెంపొందించాలి. వ్యక్తిగత పోరు వల్ల రాజకీయాలలో వున్న స్త్రీ గౌరవం ఇనుమడించే అవకాశం లేదు. నేటి స్త్రీలు ఆయా రాజకీయ పార్టీల ఎజెండాలకు తలాడించే వారుగా వున్నారో లేదా స్వతంత్ర భావవ్యక్తీకరణ ద్వారా స్ఫూర్తిదాయకంగా వుండదల్చుకున్నారో నిర్ణయించుకోవాల్సిన సందర్భం యిది. రాజకీయ ప్రవేశం స్త్రీ ఔన్నత్యాన్ని, వ్యక్తిత్వాన్ని ఇనుమడింప జేసేదిగా వుంటే మరింత మంది మహిళా మణులు ఈ రంగంలో కదంతొక్కే అవకాశం వుంటుంది.

మహిళా మణులు పురుషాధిక్య సమాజం చేతిలో పావులుగా మిగిలిపోతున్నారనే బాధ కలుగుతుంది. ఈ పరిస్థితి మారాలి. పార్టీలకు అతీతంగా మహిళా నాయకురాళ్ళు ఎదుర్కొంటున్న అణచివేతకు వ్యతిరేకంగా గొంతెత్తాలి. అదే విధంగా అణగారిన మహిళలను ముందుకు నడిపించాలి. చట్టాల్ని రూపొందించే ప్రక్రియలో భాగస్వామ్యమే అసమానతల్ని రూపుమాపే కార్యాచరణకు పునాది. సమానత్వం పునాదిగా కలిగిన సమాజాన్ని నిర్మిద్దాం.

వ్యాసకర్త అసిస్టెంట్ ప్రొఫెసర్, పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీ

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

సోషల్ మీడియా

మొదలెట్టొద్దు బాబోయ్...



ఓ రెండు రోజుల పాటు లింక్డ్ఇన్ ఓపెన్ చేయబోవట్లేదు. ఓటమి నుంచి జీవిత పాఠాలను నేను నేర్చుకోవాలని అనుకోవడం లేదు.

– నివేదిత, వ్యాఖ్యాత

ఎదిగినతనం



ప్రపంచ కప్ ఫైనల్ మీద చివరి ఆలోచన. క్రీడాకారులు, మీడియా, మద్దతుదారులు (ఓటమి) ఫలితాన్ని హుందాగా అంగీకరించడం; ఆస్ట్రేలియా బాగా ఆడిందని ఒప్పుకోవడం నచ్చింది. అది ప్రతి ఒక్కరిలోని పరిపక్వతను సూచిస్తుంది. ఇది ఇలాగే కొనసాగాలి.

– హర్ష భోగ్లే, క్రికెట్ వ్యాఖ్యాత

వాళ్ల ఇష్టం



ప్రపంచ కప్ మీద ఆస్ట్రేలియా క్రికెటర్లు రెండు కాళ్లను పెట్టిన ఫొటోలను గురించి భారతీయులు ఎందుకు అంతగా పట్టించుకుంటున్నారు? అది వాళ్ల ట్రోఫీ. పూర్తి నిజాయితీతో గెలుచుకున్నారు. దాన్ని ఏం చేసుకుంటారన్నది వాళ్ల సమస్య. సోషల్ మీడియాలో గగ్గోలు పెడితే ప్రయోజనమేంటి?

– శేఫాలీ వైద్య, జర్నలిస్ట్

ఆరోగ్య సూత్రాలు



ఈ నిర్విషీకరణ మంత్రాలను ఎప్పుడూ గుర్తుంచుకోండి: ఏ సమయమైనా వ్యాయామానికి మంచిదే; అసలంటూ పూర్తిచేసింది అత్యుత్తమ వ్యాయామం. ఆర్డర్లు తక్కువ పెట్టి, ఇంట్లో ఎక్కువ వండండి. త్వరగా నిద్రపోండి. స్క్రీన్‌ను దూరంగా ఉంచండి. సమయానికి నిద్ర లేచి రోజును ప్రారంభించండి. హ్యాష్‌టాగ్స్ అనేవి ఆర్భాటానికి పనికొస్తాయేమోగానీ ఆరోగ్యానికి కాదు.

– రుజుతా దివేకర్, పోషక నిపుణురాలు

చిల్లరతనం



ప్రధానిని ట్రోల్ చేయడానికి కుదించిన వీడియోలను వాడటం చిల్లర గుణం. ఆయన్నీ, ఆయన ప్రభుత్వాన్నీ సమస్యల మీద నిలదీయండి. అవి పుష్కలంగా ఉన్నాయి కూడా! మెదడు వాడకుండా ట్రోల్ చేసే వారిలో చేరిపోవద్దు. (కప్ బహూకరించాక, స్టేజీ మీద ఆస్ట్రేలియా కెప్టెన్‌ను ఇబ్బందికరంగా వదిలేసి మోదీ వెళ్లిపోయారన్నది ట్రోలింగ్. దిగి మిగిలిన ఆస్ట్రేలియా ఆటగాళ్లతో కరచాలనం చేశారు.)

– రమణ్‌దీప్ సింగ్ మాన్, రైతు ఇంజినీర్

కరుణ ముఖ్యం



నేను ఇజ్రాయెల్‌ను సందర్శిస్తాను అని చెప్పినప్పటి నుంచీ, వందలాది మంది ఇజ్రాయెలీలు నన్ను దేశం తిప్పి చూపుతామనీ, భోజనానికి రమ్మనీ ఎక్స్, టిక్‌టాక్‌లలో మెసేజ్‌లు పంపారు. మనం వాళ్లపట్ల విరోధం కాకుండా కారుణ్యం చూపితే, అరబ్బులను ఇజ్రాయెలీలు ద్వేషించరని తెలుస్తోంది. దయాగుణం చాలాదూరం తీసుకెళ్తుంది.

– లుయీ అహ్మద్, కాలమిస్ట్

ఇంత వాయింపా?



నిన్న (నవంబర్ 19) 2:45 నుంచి 6:45 మధ్య, దేశమంతా క్రికెట్ మ్యాచ్‌కు అతుక్కుపోయిన సమయంలో, మోదీ ప్రభుత్వ బాజాబజంత్రీలైన మంత్రులు, ప్రధానికి నచ్చిన వ్యాపారవేత్తలు దేశ జీడీపీ 4 ట్రిలియన్ డాలర్ల మార్కును దాటిందని ట్వీట్ చేశారు. మరింత ఉల్లాసస్థితిని పుట్టించే, ప్రధాన శీర్షికలను నియంత్రించడానికి చేసిన అసహ్యకరమైన యత్నంలో భాగంగా వచ్చిన తప్పుడు వార్త అది.

– జైరామ్ రమేశ్, కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి. ఈ-మెయిల్: editpage@sakshi.com

ఇన్ బాక్స్

ఆయనే ఎందుకుండాలంటే...

మా చిన్నప్పటి నుంచీ చూస్తున్నాం, గెలిచిన ఎమ్మెల్యేలు (కాంగ్రెస్ అయినా, టీడీపీ అయినా) ఐదేళ్లూ కనిపించేవారు కాదు. మరలా ఎలక్షన్లు వచ్చినపుడే 'నమస్కారాలు' పెడుతూ కనిపించేవారు. అదే వైసీపీ గెలిచిన దగ్గర్నుంచీ ప్రజలతోనే ఎమ్మెల్యేలు ఉంటున్నారు. 'గడప గడపకీ మన ప్రభుత్వం' వంటి కార్యక్రమాలతో నియోజక వర్గ ప్రజలతో మమేకమవుతున్నారు.

అధికారంలోకి రాగానే దాదాపు 'ఒకటిన్నర లక్ష' గవర్నమెంటు ఉద్యోగాలను, అదీ ఎవరి ఊరికి దగ్గరగా, వారికి ఇవ్వడం ఎంత గొప్ప విషయమో కదా! పెన్షన్ల కోసం, ఇతర సహాయాల కోసం తాలూకా ఆఫీసులు, బ్యాంకుల చుట్టూ తిరిగే వృద్ధులకూ, వికలాంగులకూ, ఇంటికే డబ్బులు తీసుకొచ్చే 'వాలంటీర్' వ్యవస్థ ఒక అద్భుతం. రేషన్ షాపుల దగ్గర క్యూలు కట్టకుండా, ఇంటి దగ్గరకే రేషన్ తీసుకురావడం ఎక్కడైనా చూశామా? సర్కారు బడుల దగ్గర 'సీట్లు లేవు' అనే బోర్డులు పెట్టే స్థాయికి ప్రభుత్వ పాఠశాలలు 'ఎదుగుతాయని' ఎప్పుడైనా ఊహించామా? 'నాడు–నేడు'తో అది సాధ్యమయింది. వీధి బడుల్లో 'ఇంగ్లీషు మీడియం' ప్రతిధ్వనిస్తోంది. బడికి పిల్లలను పంపించే తల్లుల అకౌంట్లలో క్రమం తప్పకుండా డబ్బులు పడుతున్నాయి. అన్నింటికంటే ముఖ్యమైంది 'ఆరోగ్యశ్రీ'. ఇది కాక ఇంటికే డాక్టర్ వచ్చే 'ఫ్యామిలీ డాక్టర్' పథకం! 'జూనియర్ లాయర్ల'కు కూడా డబ్బులియ్యడం మరో ముఖ్య పథకం. ఇతరులకు మేలు చెయ్యాలంటే 'మంచి మనసు' ఉండాలి. ఎదుటి మనిషి కష్టాలను అర్థం చేసుకునే 'దయార్ద్ర హృదయం' ఉండాలి. అది మన ముఖ్యమంత్రికి పుష్కలంగా ఉంది. ఏపీకి ఎప్పటికీ జగనే ముఖ్యమంత్రిగా ఉండాలి. అంతే!

– ఎ. చంద్రశేఖరరావు
ఇంజినీరింగ్ కాలేజీ ప్రొఫెసర్, నెల్లూరు

మత్స్యకారుల జీవితానికి చుక్కానిగా...


సందర్భం



బందన పూర్ణచంద్రరావు

చేపల వేటే జీవనాధారంగా బతికే మత్స్యకారులు సామాజికంగానూ, ఆర్థికంగానూ అత్యంత వెనుకబడి ఉన్నారు. ఆటువంటి వారిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నివిధాలా ఆదుకొంటున్నారు. రాజ్యాధికారంలో వాటాను పంచారు. ఆర్థికంగా చేయూత నిచ్చారు. పార్లమెంటు మెట్లే ఎక్కని మత్స్యకార వర్గం నుంచి తెలుగు రాష్ట్రాల్లో తొలిసారిగా ఆ వర్గానికి చెందిన మోపిదేవి వెంకటరమణను రాజ్యసభకు పంపారు. దేశ అత్యున్నత చట్ట సభలో మత్స్యకారుడికి అవకాశం కల్పించిన ఘనత జగన్‌కే దక్కింది. ఎప్పుడూ లేని విధంగా మత్స్యకార వర్గానికి 4 ఎమ్మెల్సీ పదవులు కట్టబెట్టారు. మత్స్యకార సామాజికవర్గంలోని 14 ఉప కులాలను విభజించి ఐదు కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు. జగన్ సీఎం అయ్యే వరకు టీటీడీ బోర్డులో మత్స్యకారులకు చోటే దక్కలేదు. తొలిసారిగా మొదట మల్లాడి కృష్ణారావుకూ, రెండవసారి ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్‌కూ టీటీడీ సభ్యులుగా అవకాశం కల్పించారు. నామినేటెడ్ పోస్టుల్లో మత్స్యకారుల సామాజిక వర్గానికి అత్యధిక పదవులు ఇచ్చారు.

రాష్ట్రంలో సముద్రంపై వేటకు వెళ్లే 1.23 లక్షల మత్స్యకార కుటుంబాలు ఉన్నాయి. వేట నిషేధ సమయం అయిన ఏప్రిల్ 15– జూన్ 14 మధ్య కాలంలో ఈ కుటుంబాలవారు ఇబ్బంది పడకూడదని ఒక్కొక్క కుటుంబానికి రూ.10 వేల చొప్పున రూ. 123.52 కోట్ల ఆర్థిక సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించింది. అలాగే ఓఎన్‌జీసీ సంస్థ పైప్ లైన్ పనుల కారణంగా జీవనోపాధి కోల్పోయిన కోనసీమ, కాకినాడ జిల్లాలలోని 23.45 వేల మత్స్యకార కుటుంబాలకు దాదాపు రూ. 108 కోట్ల సాయాన్ని సీఎం జగన్ ఇచ్చారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు 'వైఎస్సార్ మత్స్యకార భరోసా' పథకం ద్వారా అందించిన సాయం రూ. 538 కోట్లుగా



ఉంది. ఏటా రూ. 10 వేల చొప్పున మత్స్యకార భరోసా పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి ఇప్పటికే రూ. 50 వేల లబ్ధి చేకూరింది.

సముద్రంపై వేటకు వెళ్లే మత్స్యకారుల స్థితిగతులను బాగు చేయడంతో పాటు వలసలను అరికట్టే లక్ష్యంతో రూ. 3.7 వేల కోట్లతో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ లాండింగ్ కేంద్రాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మత్స్య ఉత్పత్తుల ఎగుమతులకు మరింత ఊతమిచ్చేందుకు 4 ఏళ్ళలోనే సుమారు రూ. 16 వేల కోట్ల వ్యయంతో 4 పోర్టుల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అర్హత, నైపుణ్యం గల మానవ వనరులను తయారు చేసేందుకు తద్వారా మెరుగైన ఫిషింగ్ చేసుకునే పరిజ్ఞానం పెరిగేలా పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో 'ఆంధ్రప్రదేశ్ ఫిషరీష్ విశ్వ విద్యాలయం' ఏర్పాటు చేసింది ప్రభుత్వం. ఆర్బీకేలలో ఫిషరీస్ అసిస్టెంట్స్ నియామకాన్ని చేపట్టారు. మత్స్యకారులు, మత్స్య రైతులకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలపై శిక్షణ ఇస్తున్నారు. నాణ్యమైన సీడ్, ఫీడ్ సప్లిమెంట్స్, మందులు, వలలు, ఇతర ఇన్‌పుట్స్ కూడా ఆర్బీకేల ద్వారా సరఫరా చేస్తున్నారు. మత్స్య సాగుబడి కేంద్రాల ద్వారా ఆక్వా రైతులకు విస్తరణ సేవలు, పంట సలహాలు అందిస్తున్నారు. ఆక్వా రైతులకు యూనిట్ రూ. 1.50లకే సబ్సిడీపై విద్యుత్ సరఫరా చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఫిష్ ఫీడ్ (క్వాలిటీ కంట్రోల్) యాక్ట్ 2020 అమలు చేస్తోంది ప్రభుత్వం. ఇన్‌పుట్ టెస్టింగ్, వ్యాధి నిర్ధారణ సౌకర్యాలు అందించడానికి తీర ప్రాంత జిల్లాల్లో 35 ఇంటిగ్రేటెడ్ ఆక్వా ల్యాబ్స్ ఏర్పాటు చేశారు.

ఇలా ఇప్పటివరకూ ఎవరూ చేయని విధంగా జగన్ మత్స్యకారులను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చేస్తూ వారి బతుకు నావకు చుక్కాని అయ్యారు. అందుకే ఆయన రుణం తీర్చుకోవడానికి వారంతా ఎదురుచూస్తున్నారు.

వ్యాసకర్త జాతీయ మత్స్యకార సంఘం వైస్ ఛైర్మన్
మొబైల్: 90102 01616
(నేడు ప్రపంచ మత్స్య దినోత్సవం)

మంచి దారిని విడువరాదు

పాచికలాట ఆడడానికి ఎవరైనా ఆహ్వానిస్తే నిరాకరించలేని నియమం ధర్మరాజుకు ఉంది. ఆ నియమాన్ని అనువుగా చేసుకుని శకుని తన మాయా పాచికల బలంతో పాండవులను ఓడించి, రాజ్యభ్రష్టులను చేసి అడవుల పాల్జేసే పన్నాగానికి దుర్యోధనుడిని పురికొల్పి అనుకున్నది సాధిస్తాడు. అది మొదలుగా, తమ కష్టాలన్నింటికీ పాచికలాటపై ధర్మరాజుకు ఉన్న ఆ నియమమే కారణమని సందర్భం వచ్చినపుడల్లా భీమార్జునులు, ద్రౌపది దాపరికంలేని మాటలతో నిందించినా మౌనంగా భరించేవాడు ధర్మరాజు. 13 ఏండ్ల అరణ్యవాసంలో అడవి జంతువుల నుండి, అంతకంటె ముఖ్యంగా కౌరవుల కుతంత్రాల నుండి తమను తాము రక్షించుకుంటూ అరణ్యవాస, అజ్ఞాతవాస కాలాలను పూర్తి చేయడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించిన సంభాషణలు ఎన్నో వారిమధ్య జరిగాయి. అలాంటి సందర్భాలలో తమ మనసులోని మాటలను నిర్మొహమాటంగా భీమార్జునులు, ద్రౌపది మాత్రమే చెప్పేవారు తప్ప, నకుల సహదేవులు పెద్దగా కలగ జేసుకునేవారు కాదు.

జ్యోతిర్మయం

అలా అరణ్యవాసం గడిచి, పెట్టుకున్న నియమం ప్రకారం అజ్ఞాతవాసం కూడా సమాప్తమైన తరువాత, రాజ్యంలో వారికి రావలసిన అర్ధభాగం కోసం ప్రయత్నాలు మొదలు పెడతారు పాండవులు. ఆ సందర్భంలో అందరితో పాటుగా నకులుడి అభిప్రాయం గురించి కృష్ణుడు అడిగినపుడు ఋజుస్వభావుడైన నకులుడు చెప్పిన గొప్ప మాటలు ఈ కింది పద్యంలోనివి:

కడవ నొకళ్ళు పసరము / నడిచిన నొక్కరులు బెయ్య నడువ వలయునే? /చెడుతెరు వా కౌరవ్యుల / కడ నిలుచుంగాక మనకు గ్రౌర్యం బేలా? అవును కొడితే, ఆ వెనుక ఉన్నవాడు దాని పెయ్యను కొట్టాలా? చెడు దారిలో వెళ్ళడం కౌరవుల స్వభావం అయితే కావచ్చును, మనం ఎందుకు మంచి దారిని విడిచిపెట్టడం?' అన్నది నకులుడి మనసులోని మాట. 'సంధితో సమకూరగలిగే అవకాశం ఉన్నప్పుడు సమరం గురించిన ఆలోచన చేయడం సరైనది కాదని' ఈ సన్నివేశంలో నకులుడు వెలిబుచ్చిన అభిప్రాయం. ఆంధ్రమహాభారతంలో తిక్కన మహాకవి రచించిన ఉద్యోగపర్వం, తృతీయాశ్వాసం లోనిది పై పద్యం.

– భట్టు వెంకటరావు

కులగణన ఖర్చులకు రూ.10.19 కోట్లు

ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ జవహర్‌రెడ్డి



సాక్షి, అమరావతి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిం చతలపెట్టిన కులగణన కోసం రూ.10.19 కోట్లు కేటాయించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కులగణన ప్రక్రియలో ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించేందుకు ఎన్యుమరేటర్లుగా వ్యవహరించే ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణతోపాటు ఇతర కార్యక్రమాల ఖర్చులకు గాను ఈ మొత్తాన్ని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. కులగణన ప్రక్రియ ముగిసే వరకు ఈ కార్యక్రమంలో కీలకంగా పనిచేసే ఉద్యోగులందరికీ ఆరోగ్య సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో మినహా సెలవులు ఉండవని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కులగణన ప్రక్రియలో గ్రామ, వార్డు సచివాలయాల శాఖ నోడల్ డిపార్ట్‌మెంట్‌గా వ్యవహరిస్తుందని తెలిపారు. కులగణన రోజువారీ కార్యక్రమాల పర్యవేక్షణ కోసం సాంఘిక సంక్షేమ, గ్రామ, వార్డు సచివాలయాలు, బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనార్టీ సంక్షేమ, పంచాయతీరాజ్, మున్సిపల్, ప్లానింగ్ శాఖల అధిపతులతో ప్రత్యేకంగా రాష్ట్ర స్థాయి పర్యవేక్షణ కమిటీ(ఎస్‌ఎల్‌ఎంసీ)ని ఏర్పాటు చేస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు ఈ కార్యక్రమ ఇన్‌చార్జిలుగా వ్యవహరిస్తారని తెలిపారు.

విదేశీ సాయంతో చేపట్టిన ప్రాజెక్టుల పనులను పూర్తిచేయండి: సీఎస్

రాష్ట్రంలో విదేశీ సాయంతో చేపట్టిన 11 ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసి నిర్ణీత వ్యవధిలో పూర్తిచేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సీఎస్ సోమవారం విజయవాడలోని తమ నివాస బంగ్లాలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై విదేశీ సాయంతో చేపట్టిన 11 ప్రాజెక్టుల పనుల ప్రగతిని సమీక్షించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి రోడ్లు-భవనాలు, పురపాలక, పట్టణాభివృద్ధి, జలవనరులు, పాఠశాల విద్య, పరిశ్రమలు, ఆరోగ్య శాఖలకు సంబంధించి రూ.27,259.52 కోట్లతో చేపట్టిన 11 ప్రాజెక్టుల్లో ఇప్పటి వరకు రూ.5,996.97 కోట్ల విలువైన పనులను మాత్రమే నిర్వహించినట్లు సీఎస్ తెలిపారు. మిగిలిన పనులను కూడా త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఆర్థికశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎస్ఎస్ రావత్, పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అసైన్డ్ భూములకు హక్కుల కల్పనపై 21న వర్క్‌షాప్

సాక్షి, అమరావతి: అసైన్‌మెంట్ జరిగి 20 సంవత్సరాలు పూర్తయిన భూములకు యాజమాన్య హక్కులు కల్పించే అంశంపై పలు జిల్లాల అధికారులతో ఈ నెల 21వ తేదీన రెవెన్యూ శాఖ వర్క్‌షాప్ నిర్వహించనుంది. తిరుపతి, సత్యసాయి, ప్రకాశం, కర్నూలు, ఏలూరు జిల్లాల జాయింట్ కలెక్టర్లు, నంద్యాల, మదనపల్లి, బాపట్ల, నర్సాపురం, రాజమహేంద్రవరం ఆర్డీవోలు, తాడిపత్రి, కదిరి, రాయచోటి, గూడూరు, సీకే దిన్నె, ఏర్పేడు, నరసరావుపేట, జగ్గయ్యపేట, రామచంద్రాపురం, భోగాపురం మండలాల తహసీల్దార్లను ఈ వర్క్‌షాప్‌కు ఎంపిక చేశారు. ఈ మేరకు సీసీఎల్ఏ ఆదేశాలు జారీ చేసింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

స్పెషల్ కలెక్టర్ (భూ సేకరణ) వారి కార్యాలయం, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref. C1/200/2023 Dt : 18-11-2023

ఫారమ్ నెం.VII

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్ రూల్ (1) ననుసరించి)

రూఢి ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం, టేకూరు గ్రామము నందలి ప్రజా ప్రయోజనముకై అనగా కాంటూర్ + 41.15 పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే ఇల్లు మరియు చెట్లు, కట్టడములు, తదితరములను సేకరించవలెనని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ భాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరముల పై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఇళ్లు తదితరములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2017-18 నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013వ సంవత్సరం 30 వ చట్టంలోని 19(1)విభాగంననుసరించి చేయబడినది.

రూఢి ప్రకటన

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013 వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా ఇల్లు మరియు కట్టడములు, చెట్లు తదితరములను ప్రజా ప్రయోజనముకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కొరకు అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూల్

గ్రామం: టేకూరు మండలం: వేలేరుపాడు

వరుస సంఖ్య	ఆ.సర్వే నెం.	విస్తీర్ణం (Sq.ft)	డోర్ నెం.	రైతు పేరు, తండ్రి/భర్త పేరు	భూమి తరగతి	ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	అందుగల కట్టడములు	అందుగల చెట్ల వివరములు
1	గ్రామ కంఠం	---	7-72	కొర్సరాజులు తండ్రి బుర్రయ్య	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఫారెస్ట్	కోర్సా లచ్చమ్మ	తాటాకుఇల్లు పశువులపాలక	సీతాఫలం, తాటి చెట్లు-6,
2	గ్రామ కంఠం	---	7-71	కొర్స లక్ష్మమ్మ భర్త బుర్రయ్య	పుంజ	ఖాళీ స్థలం	మిరియాల జోగరావు	కోర్సా రాజులు	రోడ్డు	తాటాకు ఇలు	మామిడి చెట్లు, నిమ్మ చెట్లు, కరివేపాకు చెట్లు
3	గ్రామ కంఠం	---	7-55	మిరియాల జోగయ్య తండ్రి రాములు	పుంజ	కోర్సా లక్ష్మమ్మ	కోర్సా రంగమ్మ	ఖాళీ స్థలం	కోర్సా రంగమ్మ	తాటాకు ఇల్లు, బాత్ రూమ్	చింత చెట్టు, సీతా ఫలం, మామిడి చెట్టు, జామ చెట్లు -2, తాడి చెట్లు -6
4	గ్రామ కంఠం	---	7-73	కొర్స జనార్ధన్ తండ్రి ధర్మయ్య	పుంజ	మిరియాల జోగరావు	మిరియాల కన్నయ్య	ఖాళీ స్థలం	రోడ్డు	తాటాకు ఇల్లు,బాత్ రూమ్,పశువులపాక	జామచెట్టు, నిమ్మ చెట్టు, తాడి చెట్లు -3, కరివేపాకు చెట్లు.
5	గ్రామ కంఠం	---	7-59	మిరియాల కన్నయ్య తండ్రి చిన్నయ్య	పుంజ	కోర్సా రంగమ్మ భర్త జనార్ధన్	మిరియాల చిన్న నాగమ్మ	ఖాళీ స్థలం	కోర్సా సావిత్రి	తాటాకు ఇల్లు, మేకలపాక, పశువుల పాక	మామిడి చెట్లు, కొబ్బరి చెట్లు, సీతాఫలం-2, బొప్పాయి-2,కరివేపాకు -1
6	గ్రామ కంఠం	---	7-70	కొర్స సావిత్రి భర్త నాగేశ్వర రావు	పుంజ	మిరియాల కన్నయ్య	మిరియాల చిన్న రాజులు	ఖాళీ స్థలం	మిరియాల సింగయ్య	తాటాకు ఇల్లు, సిమెంట్ గచ్చు, బాత్ రూమ్, పశువుల పాక	నిమ్మ చెట్లు -2 జామ చెట్లు, కొబ్బరి చెట్లు, చింత చెట్లు -5
7	గ్రామ కంఠం	---	7-70	కొర్స సావిత్రి భర్త నాగేశ్వర రావు	పుంజ	ఖాళీ స్థలం	మిరియాల సింగమ్మ	మిరియాల కన్నయ్య	రోడ్డు	తాటాకు ఇల్లు, సిమెంట్ గచ్చు, పశువుల పాక	కొబ్బరి చెట్టు, తాడి చెట్లు 3, బాదముడి చెట్టు -1
8	గ్రామ కంఠం	---	7-61	మిరియాల వెంకమ్మ భర్త పెంటయ్య	పుంజ	మిరియాల నాగమ్మ	మిరియాల లక్ష్మణ రావు	మిరియాల చిన్న రాజులు	కోర్సా సుబ్బారావు	తాటాకు ఇల్లు, వంట పాక	తాడి చెట్లు -6
9	గ్రామ కంఠం	---	7-57	మిరియాల సింగమ్మ D/o వెంకయ్య	పుంజ	కోర్సా సావిత్రి	మిరియాల వెంకయ్య	మిరియాల చిన నాగయ్య	రోడ్డు	తాటాకు ఇల్లు, బాత్ రూమ్	తాడి చెట్లు -6
10	గ్రామ కంఠం	---	7-51	కొర్స సుబ్బారావు తండ్రి బుర్రయ్య	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	మిరియాల వెంకమ్మ	రోడు ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, పశువుల పాక	నిమ్మ చెట్లు, జామ చెట్లు, మామిడి మొక్క
11	గ్రామ కంఠం	---	7-52	పూరేం చిన్న రాజులు తండ్రి బొజ్జి	పుంజ	మిరియాల చిన నాగయ్య	మిరియాల నాగయ్య	ఖాళీ స్థలం	మిరియాల వెంకమ్మ	తాటాకు ఇలు చెరుకు మట్టిగోడలు,	నిమ్మ చెట్లు -2,మామిడి -4, సీతాఫలం -4, తాడి చెట్లు -1 కరివేపాకు -1, చింత చెట్లు -2
12	గ్రామ కంఠం	---	8-73	పూరేం సీతయ్య తండ్రి బొజ్జి	పుంజ	ఖాళీ స్థలం	పూరెం అర్జయ్య	ఖాళీ స్థలం	మిరియాల పెద్ద	తాటాకు ఇలు పశువుల పాక	తాడి చెట్లు -3, జామ చెట్లు -1, నిమ్మ -1, మామిడి చెట్లు -1
13	గ్రామ కంఠం	---	7-40/a	పూరేం అర్జయ్య తండ్రి సీతయ్య	పుంజ	పూరెం సీతయ్య	పూరెం మహేష్	ఖాళీ స్థలం	ముల్ల బోయిన దుర్గయ్య	తాటాకు ఇల్లు, పశువుల పాక	మామిడి చెట్లు
14	గ్రామ కంఠం	---	7-49	మిరియాల పెద్ద నాగేశ్వరరావు తండ్రి పెంటయ్య	పుంజ	పూరేం చిన్న రాజులు	ముల్ల బోయిన దుర్గమ్మ	పూరెం సీతయ్య	ముల్ల బోయిన జోగయ్య	తాటాకు ఇల్లు, పశువుల పాక వంట పాక	జామ చెట్లు, కుంకుడు చెట్లు, మామిడి చెట్లు
15	గ్రామ కంఠం	---	7-50	మిరియాల సీతరాముడు తండ్రి పెద్ద నాగయ్య	పుంజ	మేకల పాక	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	పూరెం చిన్న రాజులు	తాటాకు ఇల్లు, పశువుల పాక	సీతాఫలం, తాడి చెట్లు -1, మామిడి -1
16	గ్రామ కంఠం	---	7-44	మాయబోయిన జోగమ్మ భర్త నాగరాజు	పుంజ	మిరియాల లక్ష్మణ రావు	ఖాళీ స్థలం	మిరియాల పెదనాగేశ్వరరావు	బీర నాగరాజు	తాటాకు ఇల్లు, సిమెంట్ గచ్చు, పశువుల పాక	నిమ్మ చెట్లు, మామిడి -2, జామ చెట్లు, చింత చెట్లు
17	గ్రామ కంఠం	---	7-42	బీర నాగరాజు తండ్రి పోసయ్య	పుంజ	మిరియాల లక్ష్మణ	ఖాళీ స్థలం	ముల్ల బోయిన జోగమ్మ	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	నిమ్మ చెట్లు, జామ చెట్లు
18	గ్రామ కంఠం	---	7-60	మిరియాల లక్ష్మణరావు తండ్రి పెద నాగేశ్వరావు	పుంజ	ఖాళీ స్థలం	ముల్ల బోయిన జోగమ్మ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, ఇటుకల గోడ, సిమెంట్ గచ్చు,బాత్ రూమ్, పశువుల పాక	జామ చెట్లు., మామిడి, చింత చెట్లు
19	గ్రామ కంఠం	---	7-43	మాయబోయిన దుర్గయ్య తండ్రి కొల్లప్ప	పుంజ	మిరియాల పెదనాగేశ్వరరావు	పూరెం నర్సయ్య	పూరెం అర్జయ్య	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, సిమెంట్ గచ్చు	నిమ్మ చెట్లు, మామిడి చెట్లు -2
20	గ్రామ కంఠం	---	7-62	పూరేం మహేష్ తండ్రి సీతయ్య	పుంజ	పూరెం అర్జయ్య	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	పూరెం నర్సయ్య	తాటాకు ఇల్లు,వంట పాక,పశువుల పాక,	జామ చెట్లు, నిమ్మ చెట్లు, తాడి చెట్లు, మామిడి చెట్లు
21	గ్రామ కంఠం	---	7-56	పూరేం నరసయ్య తండ్రి రాములు	పుంజ	ముల్లబోయిన దుర్గయ్య	పూరెం బొండు	పూరెం మహేష్	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, సిమెంట్ గచ్చు పశువులపాక, వంట పాక	రామ ఫలం -1, నిమ్మ చెట్లు -1, జామ చెట్లు -1, తాడి చెట్లు -5
22	గ్రామ కంఠం	---	7-58	పూరేం బొండు తండ్రి రాముడు	పుంజ	పూరెం నర్సయ్య	కొట్టే సీతా రాములు	ఖాళీ స్థలం	పూరెం వెంకటేశ్వర్లు	తాటాకు ఇల్లు, ఏసి షీట్,సిమెంట్ ఇటుకల గోడ, సిమెంట్ గచ్చు, పశువులపాక, వంటపాక, బాత్‌రూమ్	నిమ్మచెట్లు, జామచెట్లు తాడిచెట్లు1, మామిడిచెట్లు 1.
23	గ్రామ కంఠం	---	7-39	పూరం వెంకటేశ్వర్లు తండ్రి బొండు	పుంజ	ఖాళీ స్థలం	కట్టి లక్ష్మమ్మ	పూరెం బొండు	మిరియాల ఎర్ర ముత్యాలు	తాటాకుఇల్లు, సిమెంట్ గచ్చు,బాత్ రూమ్,మేకలపాక	తాడిచెట్లు-5, బొప్పాయి-2, జామ చెట్లు-2
23	గ్రామ కంఠం	---	7-39	పూరం వెంకటేశ్వర్లు తండ్రి బొండు	పుంజ	ఖాళీ స్థలం	కట్టి లక్ష్మమ్మ	పూరెం బొండు	మిరియాల ఎర్ర ముత్యాలమ్మ	తాటాకుఇల్లు, సిమెంట్ గచ్చు,బాత్ రూమ్,మేకలపాక	తాడిచెట్లు-5, బొప్పాయి-2, జామ చెట్లు-2
24	గ్రామ కంఠం	---	7-75	మిరియాల ఎర్ర ముత్యాలు తండ్రి వెంకయ్య	పుంజ	ఖాళీ స్థలం	పూరెం దుర్గయ్య	పూరెం వెంకటేశ్వర్లు	జి.వి. రోడ్	తాటాకు ఇల్లు, బాత్ రూమ్, పశువుల పాక	నిమ్మ చెట్లు, తాడి చెట్లు -6
25	గ్రామ కంఠం	---	8-18	నూప ముత్తయ్య తండ్రి చిన్న రాజులు	పుంజ	బందారి కళావతి	పూరెం పోశయ్య	ఖాళీ స్థలం	జి.వి రోడ్డు	తాటాకు ఇల్లు, సిమెంట్ గచ్చు	తాడి చెట్లు -5, జామ మొక్క -1
26	గ్రామ కంఠం	---	2-28	పూరేం లక్ష్మయ్య తండ్రి మల్లయ్య	పుంజ	దారి	నూపా పోషి	పూరెం వీరయ్య	రోడ్డు	పూరిల్లు	మామిడి-1, జామ-1, కరివేపాకు-1
27	గ్రామ కంఠం	--	7-67	కుంజ బాబురావు తండ్రి ముత్యాలు	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	బందారి కళావతి	రోడ్డు	తాటాకు ఇల్లు	తాడి చెట్లు -2
28	గ్రామ కంఠం	---	7-46	పెద్దిటి గంగరాజు తండ్రి సుబ్బారావు	పుంజ	కుంజా పుల్లయ్య	నూపా గంగరాజు	ఖాళీ స్థలం	రోడ్డు	తాటాకుఇల్లు, సిమెంట్ గచ్చు	తాడి చెట్లు -8, మామిడి చెట్లు -1
29	గ్రామ కంఠం	---	7-45	నూప గంగరాజు తండ్రి ముత్యాలు	పుంజ	పెద్దిటి గంగరాజు	ఖాళీ స్థలం	పూరేం పోశయ్య	తార్ రోడ్డు	తాటాకుఇల్లు, సిమెంట్ గచ్చు, వంట పాక పశువుల పాక	తాడి చెట్లు -6, మామిడి చెట్లు -1, కొబ్బరి చెట్లు -1
30	గ్రామ కంఠం	---	7-74	పూరేం పెద్ద కన్నమ్మ భర్త రాజులు	పుంజ	నూపా ముత్తయ్య	పూరేం పోశయ్య	జి.వి రోడ్డు	నూపా గంగరాజు	తాటాకుఇల్లు, సిమెంట్ గచ్చు, వంట పాక బాత్ రూమ్	తాడి చెట్లు -10 మామిడి చెట్లు -1,
31	గ్రామ కంఠం	---	7-74	పూరేం పోసయ్య తండ్రి పెద కన్నయ్య	పుంజ	పూరెం పెద్ద కన్నయ్య	ఖాళీ స్థలం	జి.వి రోడ్డు	నూపా గంగ రాజు	తాటాకు ఇల్లు	పనస చెట్లు -1, తాడి చెట్లు -10
32	గ్రామ కంఠం	---	7-38	పూరేం దుర్గయ్య తండ్రి రాజులు	పుంజ	మిరియాల ఎర్ర ముత్యాలు	మిరియాల వెంకయ్య	కట్టి లక్ష్మమ్మ	జి.వి రోడ్డు	తాటాకు ఇల్లు, సిమెంట్ గచ్చు, పశువుల పాక	ఎర్రచందనం -1, తాడి చెట్లు -7, మామిడి చెట్లు -1, జామ చెట్లు-2, కొబ్బరి చెట్లు-2,బొప్పాయి-4 నిమ్మ చెట్లు -1
33	గ్రామ కంఠం	---	7-29	మిరియాల వెంకయ్య తండ్రి చిన్నయ్య	పుంజ	పూరెం దుర్గయ్య	కోర్సా ఆది నారాయణ	ఖాళీ స్థలం	జి.వి రోడ్డు	తాటాకు ఇల్లు, సిమెంట్ గచ్చు వంటపాక, పశువుల పాక	తాడి చెట్లు-1 జామ చెట్లు-1 కుంకుడు -1
34	గ్రామ కంఠం	---	7-30	కట్టి లక్ష్మమ్మ భర్త వాలప్పా	పుంజ	పూరెం వెంకటేశ్వర్లు	మిరియాల వెంకయ్య	కొట్టే సీతారాములు	పూరెం దుర్గయ్య	తాటాకు ఇల్లు	జామ చెట్లు నిమ్మ చెట్లు, తాడి చెట్లు-3
35	గ్రామ కంఠం	---	7-37	కన్ని సీతారామయ్య భర్త నీలప్పా	పుంజ	పూరెం బొండు	ఖాళీ స్థలం	పూరెం బొజ్జి	కట్టి లక్ష్మమ్మ పూరెం రత్తమ్మ	తాటాకు ఇల్లు	జామ చెట్లు మామిడి చెట్లు, చింత చెట్లు
36	గ్రామ కంఠం	---	7-36	పూరేం బొజ్జి తండ్రి జోగయ్య	పుంజ	ఖాళీ స్థలం	పూరెం బుర్రమ్మ	ఖాళీ స్థలం	కొట్టే సీతా రాములు	తాటాకు ఇల్లు పశువుల పాక, వంట పాక,	నిమ్మ చెట్లు అరటి చెట్లు, మామిడి -2,తాడి -2, బొప్పాయి చెట్లు -1
37	గ్రామ కంఠం	---	7-35	పూరేం బుర్రమ్మ తండ్రి జోగయ్య	పుంజ	పూరెం బొజ్జి	కట్టి రాజులు	ఖాళీ స్థలం	మిరియాల వెంకయ్య	తాటాకు ఇల్లు	సీతాఫలం 4
38	గ్రామ కంఠం	---	7-68	కన్ని రాజులు తండ్రి జోగయ్య	పుంజ	పూరెం బుర్రమ్మ	పూరెం సుబ్బా రావు	ఖాళీ స్థలం	కోర్సా ముత్తయ్య	తాటాకు ఇల్లు సిమెంట్ గచ్చు, వంట పాక,	చింత చెట్లు-2, తాడి చెట్లు-5, సీతాఫలం-2,బొప్పాయి-1 వేప చెట్లు -1
39	గ్రామ కంఠం	---	7-28	పరిపూర్ణ కుమారి భర్త రాజు	పుంజ	మిరియాల వెంకయ్య	పూరెం లక్ష్మణ రావు	పూరెం బుర్రమ్మ	కోర్సా ముత్తయ్య	తాటాకు ఇల్లు సిమెంట్ గచ్చు,	సీతాఫలం -1
40	గ్రామ కంఠం	---	7-27	కొర్స ముత్తమ్మ భర్త మల్లయ్య	పుంజ	మిరియాల వెంకయ్య	పూరెం లక్ష్మణ రావు	కొట్టే రాజులు	జి.వి రోడ్డు	తాటాకు ఇల్లు పశువులపాక,	చింతచెట్లు -1, మామిడిచెట్లు-1
41	గ్రామ కంఠం	---	7-23	పూరేం లక్ష్మణ రావు తండ్రి గోదారయ్య	పుంజ	కోర్సా ముత్తమ్మ	ఖాళీ స్థలం	కొట్ట రాజులు	జి.వి. రోడ్	తాటాకు ఇల్లు, వంట పాక, మేకలపాక	మామిడి చెట్లు -1, నిమ్మ చెట్లు -1, చిరు నిమ్మ చెట్లు -1
42	గ్రామ కంఠం	---	7-26	పూరేం బుచ్చయ్య తండ్రి గోపయ్య	పుంజ	రోడ్డు	ఖాళీ స్థలం	పూరెం రాజమ్మ	పూరెం కన్నయ్య	పూరిల్లు, మరుగు దొడ్డి	చింత-1, అరటి-1
43	గ్రామ కంఠం	---	7-26	పూరేం రాజారావు తండ్రి బుచ్చయ్య	పుంజ	రోడ్డు	ఖాళీ స్థలం	పూరెం రాజమ్మ	పూరెం కన్నయ్య	తాటాకు ఇల్లు	చింత చెట్లు -2, మామిడి చెట్లు -2
44	గ్రామ కంఠం	---	7-28	పూరేం మంగమ్మ D/o బుచ్చయ్య	పుంజ	పూరెం నాగేశ్వర రావు	పూరెం సావిత్రి	పూరెం లక్ష్మణ రావు	కారం భీమమ్మ	తాటాకు ఇల్లు	మామిడి చెట్లు -1
45	గ్రామ కంఠం	---	7-48	నూప అర్జయ్య తండ్రి రాముడు	పుంజ	పూరెం పోసమ్మ	కారం బాయమ్మ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు యర్ర పాక	మామిడి చెట్లు -2, జమ్మి చెట్లు -2,తాటి -2
46	గ్రామ కంఠం	---	7-47	కారం బాయమ్మ భర్త వెంకయ్య	పుంజ	నూప వీరమ్మ	పరిపూర్ణ కుమారి	పూరెం నాగేశ్వరరావు	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు,	మామిడి చెట్లు -3, నిమ్మ చెట్లు -2, తాడి చెట్లు
47	గ్రామ కంఠం	---	3-5	పూరేం సుబ్బారావు తండ్రి గోదారయ్య	పుంజ	కట్టి రాజులు	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	పూరెం లక్ష్మణ రావు జి.వి.రోడ్డు	తాటాకు ఇల్లు, పశువుల పాక	చింత చెట్లు -1,మామిడి చెట్లు -1, కుంకుడు చెట్లు -2, అరటి చెట్లు-2 సీతాఫలం -2,తాడి చెట్లు -3
48	గ్రామ కంఠం	---	7-18	నూప క్రిష్ణయ్య తండ్రి రాముడు	పుంజ	ఖాళీ స్థలం	కొర్స రామమ్మ	కొర్స చంద్రమ్మ	రోడ్డు	తాటాకు ఇల్లు యర్ర పాక, బాత్ రూమ్	తాడి చెట్లు -3, నిమ్మ చెట్లు -2
49	గ్రామ కంఠం	---	7-18	నూప మల్లేష్ తండ్రి క్రిష్ణయ్య	పుంజ	ఖాళీ స్థలం	కొర్స రామమ్మ	కొర్స చంద్రమ్మ	రోడ్డు	తాటాకు ఇల్లు	మామిడి చెట్లు -1, వేప చెట్లు -2, బొప్పాయి చెట్లు -1
50	గ్రామ కంఠం	---	7-19	నూప రాంబాబు తండ్రి రాముడు	పుంజ	ఖాళీ స్థలం	నూప జనార్ధన్	ఖాళీ స్థలం ఫారెస్ట్	చింత చెట్లు	తాటాకు ఇల్లు, యర్ర పాక, కోళ్ళ పాక -1	బొప్పాయి చెట్లు -1, తాటి చెట్లు -2
51	గ్రామ కంఠం	---	7-13	కొర్స సోమరాజు తండ్రి మల్లయ్య	పుంజ	ఖాళీ స్థలం	పూరెం బాబు రావు	నూప జనార్ధన్	కోర్సా రామమ్మ	తాటాకు ఇల్లు, యర్ర పాక, బాత్ రూమ్	చింత చెట్లు -1, సపోట
52	గ్రామ కంఠం	---	7-12	నూప సహదేవ్ తండ్రి రాముడు	పుంజ	నూప రాంబాబు	మడకం లక్ష్మణ్ రావు	ఖాళీ స్థలం	నూప జనార్ధన్	తాటాకు ఇల్లు, యర్ర పాక, బాత్ రూమ్	చింత చెట్లు
53	గ్రామ కంఠం	---	7-12	నూప జనార్ధన్ తండ్రి సహదేవ్	పుంజ	నూప రాంబాబు	మడకం లక్ష్మణ్ రావు	నూప సహదేవ్	కొర్స సోమ రాజు	తాటాకు ఇల్లు	---
54	గ్రామ కంఠం	---	7-3	పూరేం భీమయ్య తండ్రి రాజులు	పుంజ	రోడ్డు	ఖాళీ స్థలం	పూరెం రాజమ్మ	ఖాళీ స్థలం	రేకులఇల్లు	జామ-1, తాడి చెట్లు -3
55	గ్రామ కంఠం	---	7-27	కొర్స రామమ్మ భర్త పెద మల్లయ్య	పుంజ	నూప క్రిష్ణయ్య	నూప భీమమ్మ	కొర్స చంద్రమ్మ	మడకం లక్ష్మణ్ రావు	తాటాకుల ఇల్లు, యర్ర పాక, బాత్ రూమ్	నిమ్మ చెట్లు -1,మామిడి చెట్లు -1,సీతా ఫలం -1,జామ చెట్లు -1
56	గ్రామ కంఠం	---	----	మడకం లక్ష్మణ్ రావు తండ్రి కన్నయ్య	పుంజ	ఖాళీ స్థలం	పూరెం కాంత	కొర్స రామమ్మ	రోడ్డు	తాటాకుల ఇల్లు,గచ్చు ఇల్లు,బాత్ రూమ్	జామ చెట్లు -1
57	గ్రామ కంఠం	---	7-15	నూప శ్రీనివాసరావు తండ్రి కన్నయ్య	పుంజ	కొర్స రామమ్మ	నూప ముత్యాలు	చంద్రమ్మ	రోడ్డు	తాటాకుల ఇల్లు, గచ్చు ఇల్లు, కోళ్ళ పాక	నిమ్మ చెట్లు -3,మామిడి చెట్లు-5, చింత చెట్లు -1, పనస చెట్లు -3, సీతాఫలం-5, వేప చెట్లు-5, జమ్మి చెట్లు -1
58	గ్రామ కంఠం	---	7-16	నూప వెంకటేశ్వరరావు తండ్రి కన్నయ్య	పుంజ	కొర్స రామమ్మ	నూప ముత్యాలు	కొర్స చంద్రమ్మ	రోడ్డు	తాటాకుల ఇల్లు, యర్రపాక, కోళ్ళ పాక -2	వేప-6,నిమ్మ చెట్లు-5,జమ్మి చెట్లు-2,మామిడి చెట్లు-10, చింత చెట్లు-2, ఖర్జూరం-2, కరివేపాకు చెట్లు-2, సీతాఫలం-5
59	గ్రామ కంఠం	---	7-33	పూరేం రాముడు తండ్రి మల్లయ్య తండ్రి నాగేశ్వరరావు	పుంజ	మడకం లక్ష్మణ్ రావు	పూరేం బాబు రావు	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, యర్ర పాక , కోళ్ళ పాక -1	ఎర్ర చందనం -3, మామిడి చెట్లు -6, ఖర్జూరం చెట్లు -1
60	గ్రామ కంఠం	---	7-9	పూరేం బాబురావు తండ్రి రాజులు	పుంజ	నూప బుచ్చి రాజు	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	రేకులఇల్లు,వంట	నేరేడు చెట్లు-1, జామ-1, చింత-1, మెల్ల చెట్లు-1, సీతా ఫలం-15, కుంకుడు చెట్లు-1,వేప-1
61	గ్రామ కంఠం	---	7-14	నూప పెద ముత్యాలు తండ్రి కొలప్ప	పుంజ	రోడ్డు	ఖాళీ స్థలం	నూప కన్నయ్య దారి	నూప బుచ్చి రాజు	పూరిల్లు	చింత-2, మామిడి-1 తాటి చెట్లు-2
62	గ్రామ కంఠం	---	7-8	నూప బుచ్చిరాజు తండ్రి సీతయ్య	పుంజ	రోడ్డు	పూరేం బాబు రావు	నూప ముత్యాలు	నూప సుధాకర్	పెంకుటిల్లు, పశువుల పాక	మామిడి-2, చింత -3, జామ-2, నిమ్మ-2, ఎర్ర చందనం-3, బొప్పాయి-1, సీతాఫలం-6
63	గ్రామ కంఠం	---	7-8	నూప సుధాకర్ తండ్రి బుచ్చిరాజు	పుంజ	రోడ్డు	పూరేం బాబు రావు	నూప బుచ్చి రాజు	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	కుంకుడు చెట్లు -1, తాటి చెట్లు-2
64	గ్రామ కంఠం	---	7-5	నూప బొజ్జి తండ్రి ముత్యాలు	పుంజ	రోడ్డు	ఖాళీ స్థలం	నూప ముత్తమ్మ	నూప దుర్గయ్య	పూరిల్లు, పశువుల పాక	మామిడి-1, జామ-1, తాటి చెట్లు-1, సీతాఫలం-1
65	గ్రామ కంఠం	---	7-6	నూప దుర్గయ్య తండ్రి తమ్మయ్య	పుంజ	రోడ్డు	ఖాళీ స్థలం	నూప బాబ్జి	ఖాళీ స్థలం	పూరిల్లు, మరుగుదొడ్డి	అరటి-1, నిమ్మ--1, చింత-1, తాటి చెట్లు-1, సీతాఫలం-1
66	గ్రామ కంఠం	---	7-4	పూరేం కన్నయ్య తండ్రి భీమయ్య	పుంజ	రోడ్డు	పూరెం సీతయ్య	పూరెం బుచ్చయ్య	ఖాళీ స్థలం	రేకుల ఇల్లు, పశువుల పాక, మరుగుదొడ్డి	జామ-1
67	గ్రామ కంఠం	---	7-2	పూరేం రాజమ్మ భర్త గోపయ్య	పుంజ	రోడ్డు	ఖాళీ స్థలం	పూరెం బుచ్చయ్య	పూరెం భీమయ్య	పూరిల్లు	----
68	గ్రామ కంఠం	---	2-04	పూరేం నాగమ్మ భర్త రాజులు	పుంజ	నూప లక్ష్మమ్మ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	పూరెం బాబ్జి	పూరిల్లు	----
69	గ్రామ కంఠం	---	8-60	పూరేం చంద్రయ్య తండ్రి రాజులు	పుంజ	పూరెం కన్నయ్య	పూరెం సీతయ్య	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	పూరిల్లు, మరుగుదొడ్డి	తాటిచెట్లు-6 చింత-1
70	గ్రామ కంఠం	---	8-37/2	పూరేం నారాయణ తండ్రి రాజులు	పుంజ	నూప లక్ష్మమ్మ	ఖాళీ స్థలం	దారి	పూరెం బాబ్జి	తాటాకు ఇల్లు	సీతాఫలం-1, కుంకుడు చెట్లు-1
71	గ్రామ కంఠం	---	8-43	పోడియం జోగారావు తండ్రి రాముడు	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	నూప మల్లయ్య	పూరిల్లు, బాత్‌రూమ్	కుంకుడు చెట్లు-1, తాటి చెట్లు-2
72	గ్రామ కంఠం	---	8-31	వాసం శెట్టి రామవమ్మ భర్త బుచ్చన్న	పుంజ	రోడ్డు	నూప నర్సయ్య	చర్చి	రోడ్డు	రేకుల ఇల్లు	----
73	గ్రామ కంఠం	---	8-33	నూప నర్సయ్య తండ్రి సీతయ్య	పుంజ	వాసం శెట్టి రాఘవమ్మ	ఖాళీ స్థలం	కారం నాగమ్మ	రోడ్డు	పెంకుటిల్లు, బాత్‌రూమ్, పశువుల పాక	కుంకుడు చెట్లు-1,
74	గ్రామ కంఠం	---	8-22	కారం నాగమ్మ భర్త సంకురు	పుంజ	చర్చి	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	నూప నర్సయ్య	పూరిల్లు	జామ-1, తాటి చెట్లు-1, చింత-1 మామిడి-1
75	గ్రామ కంఠం	---	8-40	నూప లక్ష్మయ్య తండ్రి బొండు	పుంజ	నూప నర్సయ్య	నూప తమయ్య	రోడ్డు	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	---
76	గ్రామ కంఠం	---	8-20	నూప కన్నయ్య తండ్రి బొండు	పుంజ	ఖాళీ స్థలం	పూరెం దుర్గయ్య	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	పూరిల్లు	చింత-1, జన్నే చెట్లు-1
77	గ్రామ కంఠం	---	8-45	నూప తమ్మయ్య తండ్రి ముత్యాలు	పుంజ	నూప నర్సయ్య	నూప పాపా రావు	పూరెం దుర్గయ్య	రోడ్డు	తాటాకు ఇల్లు, బాత్‌రూమ్, పశువులపాక	మామిడి-1, అరటి-9
78	గ్రామ కంఠం	---	8-45	నూప రవి తండ్రి తమ్మయ్య	పుంజ	నూప మల్లయ్య	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	పూరెం దుర్గయ్య	పూరిల్లు	---
79	గ్రామ కంఠం	---	8-34 /ఎ	నూప పాపారావు తండ్రి సీతయ్య	పుంజ	నూప తమయ్య	పూరెం సరోజిని	ఖాళీ స్థలం	రోడ్డు	తాటాకు ఇల్లు, పశువుల పాక, బాత్‌రూమ్, వంటపాక	చింత-2 అరటి-6
80	గ్రామ కంఠం	---	8-39	పూరేం అర్జయ్య తండ్రి దానమయ్య	పుంజ	నూప పాపా రావు	నూప చిన్న రాజులు	పూరెం తమ్మయ్య	రోడ్డు	తాటాకు ఇల్లు, వంటపాక, బాత్‌రూమ్	చింత-1 నిమ్మ-2
81	గ్రామ కంఠం	---	8-37	పూరేం తమ్మయ్య తండ్రి దానమయ్య	పుంజ	పూరెం మల్లయ్య	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	పూరెం సరోజిని	తాటాకు ఇల్లు, బాత్‌రూమ్	చింత-1 మామిడి-3 తాటిచెట్లు-1
82	గ్రామ కంఠం	---	7-37	పూరేం మల్లయ్య తండ్రి దానమయ్య	పుంజ	చెట్లు	పూరెం తమ్మయ్య	ఖాళీ స్థలం	పూరెం సరోజిని	పూరిల్లు	----
83	గ్రామ కంఠం	---	8-39	నూప చినరాజులు తండ్రి ముత్యాలు	పుంజ	పూరెం సరోజిని	పూరెం నారాయణ	ఖాళీ స్థలం	నూప సీతమ్మ	పూరిల్లు, బాత్‌రూమ్	నిమ్మ-1, మామిడి -1, జీన్ని చెట్లు-1, తాటిచెట్లు-3, చింత చెట్లు-1, మందార చెట్లు-1
84	గ్రామ కంఠం	---	8-39	నూప చిన్నబాబు తండ్రి చిన్న రాజులు	పుంజ	రోడ్డు	నూప నర్సయ్య	చర్చి	రోడ్డు	రేకుల ఇల్లు, పశువుల పాక, వంట పాక	జామ-2, నిమ్మ-1, అరటి-2
85	గ్రామ కంఠం	---	8-20	పూరెం బోజి తండ్రి మల్లయ్య	పుంజ	నూప సీతమ్మ	పూరెం రామ్‌శెట్టి	పూరెం నారాయణ	నూప అర్జున్	పెంకుటిల్లు	---
86	గ్రామ కంఠం	---	8-19	పోడియం చంద్రమ్మ భర్త కన్నయ్య	పుంజ	నూప సీతమ్మ	పూరెం రామ్‌శెట్టి	పూరెం నారాయణ	నూప అర్జున్	పెంకుటిల్లు	---
87	గ్రామ కంఠం	---	8-21	పూరెం రామిశెట్టి తండ్రి బుజ్జి	పుంజ	పూరెం బొజ్జి	ఖాళీ స్థలం	దారి	నూప ముత్యాలు	పూరిల్లు	మామిడి-4, జామ--1, నిమ్మ-1, బొప్పాయి-1, చింత-2
88	గ్రామ కంఠం	---	8-16	పూరెం వీరయ్య తండ్రి మల్లయ్య	పుంజ	పూరెం చిన్న ముత్యాలు	నూప సీతమ్మ	రోడ్డు	పూరెం రాజులు	పూరిల్లు, పశువుల పాక	మామిడి-1
89	గ్రామ కంఠం	---	8-16	పూరెం రాజు తండ్రి వీరయ్య	పుంజ	పూరెం చిన్న ముత్యాలు	చెట్లు	పూరెం వీరయ్య	పూరెం లక్ష్మయ్య	తాటాకు ఇల్లు, బాత్‌రూమ్	పనస-1, కొబ్బరి-1
90	గ్రామ కంఠం	---	8-15	పూరెం చినముత్యాలు తండ్రి బాబ్జి	పుంజ	నూప సీతా రాములు	పూరెం వీరయ్య	రోడ్డు	నూప బుచ్చయ్య	తాటాకు ఇల్లు, బాత్‌రూమ్, పశువుల పాక, వంట పాక	జామ-1, మామిడి-1

మిగతాది 7వ పేజీలో

భయపడుతున్నంతా అవుతోంది. మితిమీరిన కాలుష్యం, ఇంధన వాడకం, అడ్డూ అదుపూ లేని పారిశ్రామికీకరణ, విచ్చలవిడిగా అడవుల నరికివేత భూమిని శరవేగంగా వినాశనం వైపు నెడుతున్నాయి. వీటివల్ల భూతాపోన్నతి అతి త్వరలో '2 డిగ్రీ'ల అంతిమ హద్దును దాటుతుందని, అదే జరిగితే సర్వనాశనమేనని పర్యావరణప్రియులు, శాస్త్రవేత్తలు కొన్ని దశాబ్దాలుగా హెచ్చరిస్తుండటం తెలిసిందే. ఈ పెను విపత్కర పరిస్థితిని నివారించడమే ఏకైక లక్ష్యంగా చిన్నా పెద్దా దేశాలన్నీ దశాబ్దాలుగా మేధోమథనం చేస్తున్నాయి. గ్లోబల్ వార్మింగ్‌కు అడ్డుకట్ట వేసేందుకు భారీ లక్ష్యాలు నిర్దేశించుకుంటూ వస్తున్నాయి. అందుకు వందల కోట్ల డాలర్లను కేటాయిస్తున్నట్టు ప్రకటనలు చేస్తున్నాయి. అవన్నీ కాగితాలకే పరిమితమవుతున్నాయని, ఆ లక్ష్యాల సాధనకు క్షేత్ర స్థాయిలో చేస్తున్నదేమీ లేదని తేలిపోయింది. నవంబర్ 17న అంతటి విపత్కర పరిస్థితిని భూమి తొలిసారిగా రుచిచూసింది. భూతాపంలో గత శుక్రవారం తొలిసారి ఏకంగా 2 డిగ్రీల పెరుగుదల నమోదైంది! భూగోళాన్ని మనం శరవేగంగా వినాశనం దిశగా నెడుతున్నామనేందుకు ఇది తాజా హెచ్చరిక సంకేతమేనని సైంటిస్టులు ఆందోళన చెందుతున్నారు...!

గ్లోబల్ వార్మింగ్‌తో ఎదురయ్యే ప్రమాదాన్ని కళ్లకు కట్టేందుకు పర్యావరణవేత్తలు భూతాపాన్ని పారిశ్రామికీకరణకు ముందు నాళ్లతో, అంటే 1850–1900 మధ్య కాలంతో పోల్చి చెబుతుంటారు. అప్పటితో పోలిస్తే భూతాపం ఇప్పటికే 1.5 డిగ్రీ సెంటీగ్రేడ్ దాకా పెరిగిపోయింది. దానికే కొన్నేళ్లుగా కనీవినీ ఎరగని ఉత్పాతాలతో ప్రపంచమంతా అతలాకుతలమైపోతోంది. అలాంటిది, నవంబర్ 17న సగటు భూతాపంలో పెరుగుదల కొద్దిసేపు ఏకంగా 2.06 డిగ్రీలుగా నమోదైందని యూరప్‌లోని కోపర్నికస్ వాతావరణ మార్పుల సంస్థ సోమవారం ప్రకటించింది! 1991–2020 మధ్య నమోదైన భూతాప సగటుతో పోల్చినా ఇది ఏకంగా 1.17 డిగ్రీలు ఎక్కువని సంస్థ డిప్యూటీ డైరెక్టర్ సమంతా బర్గెస్ ఆందోళన వెలిబుచ్చారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆమె చేసిన పోస్టు పర్యావరణవేత్తల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ''గ్లోబల్ వార్మింగ్‌కు అడ్డుకట్ట వేయకుంటే సర్వనాశనం తప్పదన్న హెచ్చరికలను సంపన్న దేశాలు పెడచెవిన పెడుతున్నాయని తేలిపోయింది. భూమిపై జీవజాలాన్ని తుడిచిపెట్టగల ఈ ప్రమాదానికి అడ్డుకట్ట వేసేందుకు కృషి చేస్తున్నామన్న మాటలు నీటి మూటలేనని రుజువైంది'' అంటూ వారు మండిపడుతున్నారు. మానవాళి చరిత్రలో నవంబర్ 17 దుర్దినమేనని సైంటిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

డేంజర్ మార్క్ దాటేశాం



2 డిగ్రీలు పెరిగిన భూతాపం | **ఇంతటి పెరుగుదల ఇదే తొలిసారి**

- పెను వినాశనానికి సూచనే: సైంటిస్టులు
- కట్టడి చర్యలేవీ ఫలించడం లేదు
- పర్యావరణవేత్తల తీవ్ర ఆందోళన

వినాశనమే...?

ఉష్ణోగ్రతలో ఒకట్రెండు డిగ్రీల పెరుగుదలతో ఏమవుతుంది లెమ్మనుకుంటే చాలా పొరపాటు. భూమి సగటు ఉష్ణోగ్రత అతి తక్కువగా పెరిగినా తీవ్ర పర్యవసానాలుంటాయి. అలాంటిది ఒక డిగ్రీ పెరిగిందంటే అది తీవ్ర ప్రభావమే చూపుతుంది. పారిశ్రామికీకరణకు ముందు నాటితో పోలిస్తే అదే జరుగుతోంది! గత వందేళ్లలో భూతాపం విపరీతంగా పెరుగుతూ వస్తోంది. ఇప్పటికే సగటున ఒకటిన్నర డిగ్రీల మేరకు పెరిగిపోయింది. దాంతో నానారకాల పర్యావరణ ఉత్పాతాలతో మానవాళి అతలాకుతలం అవుతోంది. అదే ఉష్ణోగ్రతలో పెరుగుదల గనక 2 డిగ్రీలకు చేరితే కనీవినీ ఎరగని వినాశనం, కష్టనష్టాలు తప్పవని పర్యావరణవేత్తలు ఎప్పట్నుంచో నెత్తీనోరూ బాదుకుంటున్నారు. భూతాపోన్నతి 1.5 డిగ్రీలను దాటిన కొద్దీ దారుణాలు జరుగుతాయి. అదే 2 డిగ్రీలు పెరిగిందంటే...

- పెను తుఫాన్లు, తీవ్ర దుర్భిక్షం వంటి అతి దారుణ పరిస్థితులు తలెత్తుతాయి.
- పర్యావరణ సంతులనాన్ని కాపాడటంలో అతి కీలకమైన కోరల్ రీఫ్‌లు, ధ్రువ ప్రాంతపు మంచు పొరలు సమూలంగా తుడిచిపెట్టుకుపోతాయి.
- పర్యావరణ వ్యవస్థ మరింకెప్పటికీ ఎన్నటికీ బాగుచేయలేనంతగా పాడైపోతుంది.
- క్రమంగా భూమి నివాసయోగ్యం కాకుండా పోతుంది.
- జీవ, జంతు జాలాల మనుగడ ప్రమాదంలో పడుతుంది.
- అత్యుష్ణ పరిస్థితులు స్థిరంగా కొనసాగితే జీవజాలం పూర్తిగా తుడిచిపెట్టుకుపోయినా ఆశ్చర్యం లేదు.
- గత 12 నెలలు ఆధునిక ప్రపంచ చరిత్రలోనే అత్యంత వేడి నెలలుగా రికార్డుకెక్కాయి. గత ఏడాది కాలంలో పాకిస్తాన్, ఉత్తర అమెరికాలో తీవ్ర వరదలు, ఆ్రస్టేలియా, అమెరికాల్లో కార్చిచ్చులు, మంచు తుఫాన్ల వంటి వైపరీత్యాలతో ప్రపంచం అల్లాడింది.
- మన దేశంలో చూసుకుంటే పారిశ్రామికీకరణకు ముందు చెన్నై సగటు ఉష్ణోగ్రత 28 డిగ్రీలుండేది. ఇప్పుడది 29.5 డిగ్రీలు దాటేసింది! ఇదే ధోరణి దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లోనూ ప్రతిఫలిస్తోంది.
- ఇటీవలే ఉత్తరాఖండ్‌లో భూమి బీటలుబారడం తెలిసిందే.

'కాప్' లక్ష్యాలన్నీ గాలికి...

గ్లోబల్ వార్మింగ్‌ను 2 డిగ్రీల కంటే తక్కువ స్థాయికి, సరిగ్గా చెప్పాలంటే 1.5 డిగ్రీలకు పరిమితం చేసి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని పారిస్ పర్యావరణ సదస్సులో ప్రపంచ దేశాలు ప్రతినబూనాయి. దాని సాధనే ప్రధాన లక్ష్యంగా ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఏటా కాప్ సదస్సులు నిర్వహించుకుంటూ వస్తున్నాయి. కాప్–27 పర్యావరణ సదస్సు గతేడాది నవంబర్లో జరిగింది. పర్యావారణ లక్ష్యాల సాధనకు ఆర్థిక వనరుల్లేని పేద దేశాలకు వందలాది కోట్ల డాలర్లు గ్రాంట్‌గా అందజేసేందుకు సంపన్న దేశాలన్నీ అంగీకరించాయి. గ్లోబల్ వార్మింగ్‌కు అడ్డుకట్ట వేసేందుకు తామంతా కూడా చిత్తశుద్ధితో కృషి చేస్తామని ప్రకటించాయి. ముఖ్యంగా శిలాజ ఇంధనాల వాడకాన్ని దాదాపుగా తగ్గించేస్తామని చెప్పుకొచ్చాయి. కానీ వాస్తవంలో జరుగుతున్నది వేరు...

- చాలా దేశాలు శిలాజ ఇంధనోత్పత్తిని 2030కల్లా రెట్టింపు, అంతకంటే ఎక్కువ చేయనున్నాయని ఐరాస గత వారం విడుదల చేసిన నివేదిక స్పష్టం చేసింది!
- గ్లోబల్ వార్మింగ్ 1.5 శాతానికి పెరగకుండా ఉండాలంటే కర్బన ఉద్గారాలను 2030కల్లా 45 శాతం తగ్గించాల్సి ఉంది. గత కాప్ సదస్సులో దేశాలన్నీ నిర్దేశించుకున్న లక్ష్యం కూడా అదే. కానీ అన్ని దేశాలూ తమ తమ పర్యావరణ లక్ష్యాలను సాధించినా కర్బన ఉద్గారాలు 2030కల్లా 9 శాతం పెరుగుతాయని హెచ్చరించింది.
- గ్లోబల్ వార్మింగ్ ఉత్పాతానికి అడ్డుకట్ట వేసేందుకు దేశాలు చేయాల్సినంత ప్రయత్నం చేయడం లేదని పలు అంతర్జాతీయ పర్యావరణ నివేదికలు కూడా ముక్త కంఠంతో ఘోషిస్తున్నాయి.
- ముఖ్యంగా గ్రీన్‌హౌజ్ వాయువుల ఉద్గారాన్ని తగ్గించేందుకు కూడా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టడం చాలా అవసరమని బ్రిటన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ రీడింగ్‌లో క్లైమేట్ సైన్స్ ప్రొఫెసర్ రిచర్డ్ అలన్ స్పష్టం చేస్తున్నారు.
- గత సదస్సుల వాగ్దానాలేవీ ఆచరణలోకి రాలేదన్న పెదవి విరుపుల మధ్య మరో రెండు వారాల్లో దుబాయ్‌లో కాప్–28 సదస్సు జరగనుంది. అందులో ఏమేం చర్చిస్తారో, ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో చూడాలి!


- సాక్షి, నేషనల్ డెస్క్

స్టయిల్ మారింది!

విధేయత, ఓపికే అస్త్రాలు • గహ్లోత్‌తో ప్రస్తుతానికి సంధి

రెచ్చగొడుతున్నా మౌనమే • 'ముఖ్య' పదవి దిశగా సచిన్ పైలట్ అడుగులు

మూడేళ్ల నాటి విఫల తిరుగుబాటు. సీఎం కుర్చీలో ఉన్న ప్రత్యర్థి నుంచి చీటికీ మాటికీ సూటిపోటి మాటలు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అన్నీ తానై వ్యవహరించినా ఈసారి మాత్రం ప్రచారంతో సహా ఎందులోనూ పెద్దగా ప్రాధాన్యం దక్కని వైనం. అన్నింటినీ ఓపికగా సహిస్తూ సాగుతున్నారు రాజస్తాన్ కాంగ్రెస్ నేత సచిన్ పైలట్. అసమ్మతి నేతగా ముద్ర తప్ప తిరుగుబాటుతో సాధించిందేమీ లేకపోవడంతో ఈ యువ నేత తెలివిగా రూటు మార్చారు. అసమ్మతి రాగాలకు, సొంత ప్రభుత్వంపై విమర్శలకు ఫుల్‌స్టాప్ పెట్టారు. అవకాశం చిక్కినప్పడల్లా అధిష్టానానికి విధేయతను చాటుకుంటూ వస్తున్నారు. విధేయత, వెయిటింగ్ గేమ్ అంతిమంగా తనను అందల మెక్కిస్తాయని ఆశిస్తున్నారు...



రాజస్తాన్‌లో 2018 అసెంబ్లీ ఎన్నికల వేళ పీసీసీ చీఫ్‌గా పార్టీ బరువు బాధ్యతలన్నింటినీ తన భుజాలపై మోశారు పైలట్. అన్నీ తానై వ్యవహరించి పార్టీని విజయ తీరాలకు చేర్చారు. ఆయనే సీఎం అని అంతా భావించారు. కానీ అధిష్టానం మాత్రం అనూహ్యంగా సీనియర్ అశోక్ గహ్లోత్‌కే పట్టం కట్టింది. కొంతకాలం తర్వాత చాన్సిస్తామన్న అధిష్టానం మాట తప్పడంతో పైలట్ ఆగ్రహించి 21 మంది ఎమ్మెల్యేలతో పైలట్ తిరుగుబాటుకు దిగడం, అగ్ర నేత రాహుల్‌గాంధీ జోక్యంతో వెనక్కు తగ్గడం చకచకా జరిగిపోయాయి. డిప్యూటీ సీఎం గిరీ, పీసీసీ చీఫ్ పదవి రెండూ ఊడటం మినహా ఆయన సాధించిందంటూ ఏమీ లేకపోయింది. అయినా వెనక్కు తగ్గలేదాయన. గహ్లోత్ ప్రభుత్వంపై బాహాటంగానే విమర్శలు ఎక్కుపెట్టడం, ధిక్కార స్వరం విన్పించడం వంటివి చేస్తూనే వచ్చారు. ఈ ఏడాది మొదట్లో ఏకంగా సొంత ప్రభుత్వ పనితీరునే విమర్శిస్తూ ధర్నాకు దిగడమే గాక పాదయాత్ర తలపెట్టి సంచలనం సృష్టించారు.

తీరు మారింది...

కానీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ పైలట్ తీరే పూర్తిగా మారిపోయింది. ఒక్కమాటలో చెప్పాలంటే సహనమూర్తిగా మారారు. ప్రచారంలో తనకు ముఖ్య బాధ్యతలేవీ అప్పగించకపోయినా పెద్దగా పట్టించుకోలేదు. పైగా గహ్లోత్ సర్కారుపై బీజేపీ విమర్శలను పైలట్ దీటుగా తిప్పికొడుతూ కాంగ్రెస్ నేతలనే ఆశ్చర్యపరుస్తున్నారు! అంతేగాక ఇటీవల గహ్లోత్ కుమారుడికి ఈడీ సమన్లను, పీసీసీ చీఫ్ గోవింద్‌సింగ్ నివాసంపై ఈడీ దాడులను కూడా పైలట్ తీవ్రంగా ఖండించారు. గహ్లోత్‌పై విమర్శలు, ఆరోపణలకు పూర్తిగా ఫుల్‌స్టాపే పెట్టడమే గాక ఆయనతో కలిసి పని చేసేందుకు సిద్ధమని సంకేతాలిచ్చారు. వాటిని గహ్లోత్ పట్టించుకోకపోయినా, చాన్స్ దొరికినప్పుడల్లా తనకు చురకలు వేస్తున్నా, పార్టీ పట్ల తన చిత్తశుద్ధిని పదేపదే ప్రశ్నిస్తున్నా వ్యూహాత్మక మౌనాన్నే ఆశ్రయిస్తున్నారు. ఎన్నికల ప్రచారమంతా గహ్లోత్ వన్ మ్యాన్ షోగానే సాగుతున్నా ఇదేమని ప్రశ్నించడం లేదు. పార్టీ గెలిస్తే సీఎం పదవి డిమాండ్ చేస్తారా అని ప్రశ్నించినా అది అధిష్టానం తీసుకోవాల్సిన నిర్ణయమని ఆచితూచి బదులిస్తున్నారు. అదే సమయంలో, వ్యక్తిగత ప్రతిష్ట కోసం సీఎం కావాలన్న దుగ్ధ తనకు లేదంటూ నర్మగర్భ వ్యాఖ్యలు చేస్తున్నారు. తద్వారా ఇటు గహ్లోత్‌కు, అటు అధిష్టానానికి ఇవ్వాల్సిన సంకేతాలు స్పష్టంగానే ఇస్తున్నారన్నది పరిశీలకుల అభిప్రాయం.

ఫలిస్తున్న వ్యూహం!

పైలట్ విధేయత వ్యూహం బాగానే ఫలిస్తోందంటున్నారు. గాంధీ త్రయం సోనియా, రాహుల్, ప్రియాంక కొద్ది రోజులుగా ఆయన అభిప్రాయానికి బాగా విలువ ఇస్తున్నారని పీసీసీ వర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి. పైలట్ విధేయత, గహ్లోత్ గతేడాది చూపిన అవిధేయత రెండింటినీ అధిష్టానం బేరీజు వేసుకుంటోందని కూడా ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. సీఎంగిరీ వదులుకోవాల్సి వస్తుందనే కారణంతో కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీ చేయాలన్న సోనియా ఆదేశాలను గహ్లోత్ బేఖాతరు చేయడం తెలిసిందే. ఆయన కోసం మెజారిటీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గత సెప్టెంబర్లో ఏకంగా తిరుగుబాటుకు సిద్ధపడటం అధిష్టానానికి తలవంపులుగా మారింది. ఈ నేపథ్యంలో ఐదేళ్లకోసారి అధికార పార్టీని మార్చేసే రాజస్థాన్‌లో ఈసారి కాంగ్రెస్ ఓడితే రాష్ట్ర పార్టీ పైలట్ చేతుల్లోకి రావచ్చు. నెగ్గితే మాత్రం సీఎం పీఠం కోసం గహ్లోత్, పైలట్ మధ్య పెనుగులాట తప్పకపోవచ్చు. అప్పుడు అధిష్టానం ఏ నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరం!

- సాక్షి, నేషనల్ డెస్క్

మైక్రోసాఫ్ట్‌లోకి సామ్ ఆల్ట్‌మ్యాన్

వాషింగ్టన్: కృత్రిమ మేధ(ఏఐ) రంగంలో చర్చనీయాంశంగా మారిన సామ్ ఆల్ట్‌మ్యాన్ ఉద్వాసన పర్వం కొత్త మలుపు తీసుకుంది. ఓపెన్‌ఏఐ సంస్థ సీఈవో పదవి నుంచి తీసేశాక సామ్ ఆల్ట్‌మ్యాన్ తాజాగా మైక్రోసాఫ్ట్‌లో చేరిపోయారు. ఈ విషయాన్ని స్వయంగా మైక్రోసాఫ్ట్ చైర్మన్, సీఈవో సత్య నాదెళ్ల సోమవారం ట్వీట్ చేశారు. ఆల్ట్‌మ్యాన్‌ను తొలగించిన కొద్దిసేపటికే ఓపెన్‌ఏఐ సహవ్యవస్థాపకుడు, అధ్యక్షుడు గ్రెగ్ బ్రోక్‌మ్యాన్ సైతం ఓపెన్‌ఏఐ నుంచి వైదొలగారు. ''ఆల్ట్‌మ్యాన్, బ్రోక్‌మ్యాన్ ఇద్దరూ మైక్రోసాఫ్ట్ నూతన అడ్వాన్స్‌డ్ ఏఐ రీసెర్చ్ బృందంలో కలిసి పనిచేస్తారు'' అని నాదెళ్ల ట్వీట్‌చేశారు.

అర్జెంటీనా అధ్యక్ష ఎన్నికల్లో జేవియర్ ఘన విజయం



బ్యూనోస్ ఎయిరీస్ (అర్జెంటీనా): అర్జెంటీనా అధ్యక్ష ఎన్నికల్లో మాజీ ఆర్థికవేత్త, టీవీ విశ్లేషకుడు జేవియర్ మిలే ఘన విజయం సాధించారు. ఆర్థిక మంత్రి సెర్గియో మస్సాను మట్టికరిపిస్తూ 55.7 శాతం ఓట్లతో అధికారాన్ని కైవసం చేసుకున్నారు. 99.4 శాతం ఓట్లను లెక్కించగా ప్రత్యర్థి సెర్గియోకు 44.3 శాతం ఓట్లు పడ్డాయి. ఈ దక్షిణ అమెరికా దేశంలో 1983లో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి చూస్తే ఒక నేతకు అధిక మెజారిటీ రావడం ఇదే తొలిసారి.

రోసాలిన్ కార్టర్ కన్నుమూత



అట్లాంటా(అమెరికా): మానసిక వైద్య సంస్కరణల కోసం అహర్నిశలు కృషిచేసిన మాజీ అమెరికా అధ్యక్షుడి భార్య, మానవతావాది రోసాలిన్ కార్టర్ కన్నుమూశారు. కొన్ని నెలలుగా తీవ్ర అనారోగ్యం, మతిమరుపు సమస్యలతో బాధపడుతున్న 96 ఏళ్ల రోసాలిన్ ఆదివారం జార్జియా రాష్ట్రంలోని ప్లేన్స్ నగరంలో స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. 'నాకు అత్యవసరమైన ప్రతిసారీ సరైన సలహాలిచ్చింది. చక్కని మార్గదర్శిగా ఉంటూ జీవితాంతం తోడుగా నిలిచింది' అని 99 ఏళ్ల భర్త జిమ్మీ కార్టర్ పేర్కొన్నారు.

అయోధ్య రామాలయ పూజారుల పోస్టులకు 3,000 దరఖాస్తులు

అయోధ్య(యూపీ): అయోధ్యలో నిర్మాణం తుది దశకు చేరుకున్న రామమందిరంలో పూజారుల నియామక క్రతువు కొనసాగుతోంది. ఇందుకు సంబంధించి 3,000 దరఖాస్తులు అందినట్లు రామ మందిర్ తీర్థ్ క్షేత్ర ట్రస్ట్ ఉన్నతాధికారి సోమవారం చెప్పారు. ''ప్రతిభ ఆధారంగా వీరిలో 200 మందిని ఇంటర్వ్యూలకు ఎంపికచేశారు. అయోధ్యలోని కరసేవక్ పురంలో ఇంటర్వ్యూ చేయనున్నారు. వీరిలో 20 మందిని మాత్రమే ఎంపిక చేసి ఉద్యోగాలు ఇస్తారు'' అని చెప్పారు.



అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై దాడి సందర్భంగా బందీలుగా పట్టుకున్న వారిలో ఇద్దరిని అల్ షిఫా ఆస్పత్రిలోకి లాక్కెళ్తున్న హమాస్ మిలిటెంట్లు. సంబంధిత వీడియోను ఇజ్రాయెల్ తాజాగా బయటపెట్టింది.

మరో ఆసుపత్రిపై దాడి

- ఇండోనేసియన్ ఆసుపత్రిపై ఇజ్రాయెల్ క్షిపణి ప్రయోగం
- 12 మంది మృతి
- చుట్టూ మోహరించిన యుద్ధ ట్యాంకులు
- గాజాలో 13,000కు చేరిన మృతులు

ఖాన్ యూనిస్: గాజా స్ట్రిప్‌లో అతిపెద్దదైన అల్–షిఫా ఆసుపత్రిని దిగ్బంధించి, రోజుల తరబడి తనిఖీలు చేస్తూ హమాస్ ఆయుధాలు, సొరంగాల ఫొటోలు విడుదల చేస్తున్న ఇజ్రాయెల్ సైన్యం ఇప్పుడు ఉత్తర గాజాలోని ఇండోనేసియన్ హాస్పిటల్‌ను లక్ష్యంగా చేసుకుంది. ఇక్కడ పెద్ద సంఖ్యలో రోగులు, క్షతగాత్రులు, వేలాది మంది సామాన్య పాలస్తీనియన్లు ఆశ్రయం పొందుతున్నారు. సోమవారం క్షిపణులు ఇజ్రాయెల్ సైన్యం హఠాత్తుగా ఇండోనేసియన్ ఆసుపత్రిపై క్షిపణులు ప్రయోగించింది. ఈ దాడిలో ఆసుపత్రి రెండో అంతస్తు ధ్వంసమైంది. కనీసం 12 మంది మరణించారని గాజా ఆరోగ్య శాఖ వెల్లడించింది. ఇండోనేసియన్ హాస్పిటల్‌కు 200 మీటర్ల దూరంలో ఇజ్రాయెల్ యుద్ధ ట్యాంకులు మోహరించాయి. సమీపంలోని భవనాలపై ఇజ్రాయెల్ షార్ప్ షూటర్లు మాటు వేశారు. ఆసుపత్రులపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు ఉధృతం చేయడం ఆందోళన కలిగిస్తోంది. ఆసుపత్రుల్లో హమాస్ స్థావరాలు, ఆయుధ నిల్వలు ఉన్నాయని, వాటిని ధ్వంసం చేయక తప్పదని ఇజ్రాయెల్ తేల్చిచెబుతోంది. ఇజ్రాయెల్ దాడుల్లో గాజాలో మృతుల సంఖ్య 13,000కు చేరిందని గాజా ఆరోగ్య శాఖ వెల్లడించింది.

ఈజిప్టుకు 28 మంది శిశువులు

అల్–షిఫా నుంచి దక్షిణ గాజాలోని అల్–అహ్లీ ఎమిరేట్స్ హాస్పిటల్‌కు ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌ఓ) తరలించిన 31 మంది శిశువుల్లో 28 మందిని సోమవారం అంబులెన్స్‌ల్లో ఈజిప్టుకు చేర్చారు. వారికి ఈజిప్టు వైద్యులు సాదర స్వాగతం పలికారు. శిశువుల కోసం ఇంక్యుబేటర్లు సిద్ధంగా ఉంచారు. ఈజిప్టులో వారికి మెరుగైన చికిత్స అందించనున్నారు. శిశువుల్లో కొందరిని గాజా సరిహద్దుకు 40 కిలోమీటర్ల దూరంలోని అల్–అరిష్ ఆసుపత్రిలో చేర్చారు. ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్న మరికొందరిని ఈజిప్టు రాజధాని కైరోకు తరలించారు. వీరంతా అల్–షిఫాలోనెలలు నిండక ముందు జన్మించి, చికిత్స అందక ప్రాణాపాయ స్థితికి చేరుకున్నవారే. 31 మందిలో 28 మందిని ఈజిప్టుకు తరలించారు. మిగతా ముగ్గురు గాజాలోనే ఉండిపోయారు. ఒక శిశువు తల్లిదండ్రులు ఎవరన్నది గుర్తించలేదు. మరో ఇద్దరు శిశువుల తల్లిదండ్రులు వారిని ఈజిప్టుకు తరలించేందుకు అంగీకరించలేదు.

అల్–షిఫాలో బందీలను దాచిపెట్టిన హమాస్!

అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై దాడి చేసిన హమాస్ మిలిటెంట్లు 240 మందిని బందీలుగా పట్టుకొని గాజాకు తరలించారు. వారిలో చాలామందిని అల్–షిఫా ఆసుపత్రి కింది భాగంలోని సొరంగాల్లో మిలిటెంట్లు దాచిపెట్టారని ఇజ్రాయెల్ ఆరోపిస్తోంది. ఇందుకు సంబంధించిన సాక్ష్యాధారలను తాజాగా బయటపెట్టింది. అల్–షిఫాలో అక్టోబర్ 7న నిఘా కెమెరా చిత్రీకరించిన ఒక వీడియోను ఇజ్రాయెల్ తాజాగా బహిర్గతం చేసింది. ఇందులో ఇద్దరు బందీలను అల్–షిఫాలోకి మిలిటెంట్లు బలవంతంగా లాక్కెళ్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. వారిద్దరూ థాయ్‌లాండ్, నేపాల్ జాతీయులు. ప్రస్తుతం వారు ఎక్కడున్నారన్నది తెలియరాలేదు. ఇదిలా ఉండగా, బందీలను విడిపించేందుకు ప్రయత్నాలు ఊపందుకున్నాయి. వారిని విడుదల చేసేలా హమాస్‌ను ఒప్పించేందుకు అమెరికా అభ్యర్థన మేరకు అరబ్ దేశాలు రంగంలోకి దిగాయి. మిలిటెంట్ నేతలతో సంప్రదింపులు జరుగుతున్నాయి. నాలుగైదు రోజులపాటు గాజాపై దాడులు ఆపితే తొలుత 50 మందిని విడుదల చేసేందుకు మిలిటెంట్లు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

కాంగ్రెస్‌కు అవినీతే పరమావధి

- 'అహంకార కూటమి'కి మహిళా సాధికారత ఇష్టం లేదు
- రాజస్తాన్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ ధ్వజం



జైపూర్: కాంగ్రెస్ పార్టీకి వారసత్వ రాజకీయాలు, అవినీతి మాత్రమే పరమావధి అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలతో కూడిన 'అహంకార కూటమి'కి మహిళా సాధికారత అంటే ఎంతమాత్రం ఇష్టం లేదని అన్నారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందడాన్ని ఆ పార్టీలు జీర్ణించుకోలేకపోయాయని, మహిళా సాధికారితకు వ్యతిరేకంగా ప్రచారం ప్రారంభించాయని మండిపడ్డారు. మన తల్లులు, సోదరీమణులు గురించి విపక్ష నాయకులు అభ్యంతకర వ్యాఖ్యలు చేశారని ఆక్షేపించారు. బిహార్ అసెంబ్లీలో సాక్షాత్తూ ముఖ్యమంత్రి మహిళలను కించపర్చేలా మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ నోరెత్తలేదని విమర్శించారు. కాంగ్రెస్ అసలు రంగును రాజస్తాన్ ప్రజలు గుర్తించారని తెలిపారు. సోమవారం రాజస్తాన్‌లోని పాలీ, హనుమాన్‌గఢ్ జిల్లాలో ప్రధాని మోదీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. బహిరంగ సభల్లో ప్రసంగించారు. రాజస్తాన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం బుజ్జగింపు రాజకీయాలు చేసిందని, సనాతన ధర్మాన్ని నిర్మూలించడానికి కుట్రలు పన్నిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్‌ను చిత్తుచిత్తుగా ఓడించాలని, బీజేపీని ఆశీర్వదించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చే ప్రభుత్వమే రాష్ట్రానికి ఇప్పుడు అవసరమని చెప్పారు.

కాంగ్రెస్ పాలనలో ప్రజల సొమ్ము లూటీ

రాజస్తాన్‌లో దళితులపై అరాచకాలు, వేధింపులు జరిగితే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ప్రధాని మోదీ తప్పుపట్టారు. కళ్ల ముందు ఘోరాలు జరుగుతున్నా స్పందించలేదని అన్నారు. రాష్ట్రంలో గత ఐదేళ్లలో అల్లర్లు, ఉగ్రవాదం పెచ్చరిల్లాయని ఆరోపించారు. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలన్న ఆలోచన తప్ప ప్రజల సంక్షేమం గురించి ఏనాడూ ఆలోచించలేదన్నారు. సనాతన ధర్మాన్ని నిర్మూలించడం అంటే రాజస్తాన్ సంస్కృతిని నిర్మూలించడమే అవుతుందని తేల్చిచెప్పారు. దేశంలో కాంగ్రెస్ ఎప్పుడు, ఎక్కడ అధికారంలో ఉన్నా సరే అవినీతి, బంధుప్రీతికే అత్యధిక ప్రాధాన్యం దక్కుతుందని అన్నారు. కేంద్రంలో 2014 కంటే ముందు కాంగ్రెస్ పాలనలో లెక్కలేనన్ని కుంభకోణాలు జరిగాయని గుర్తుచేశారు. ప్రజల సొమ్మును విచ్చలవిడిగా లూటీ చేశారని దుయ్యబట్టారు.

కొలీజియం సిఫార్సుల అమలేదీ?

కేంద్రం తీరుపై సుప్రీం అభ్యంతరం

న్యూఢిల్లీ: హైకోర్టు న్యాయమూర్తుల బదిలీల విషయంలో సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం, నచ్చిన జడ్జిలనే బదిలీ చేయడం, ఇతరులను పెండింగ్‌లో పెట్టడంపై సుప్రీంకోర్టు ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇలాంటి వైఖరి తప్పుడు సంకేతాలను పంపిస్తుందని వెల్లడించింది. 11 మంది జడ్జిలను బదిలీ చేయాలని కొలీజియం సిఫార్సు చేయగా, ఐదుగురిని కేంద్ర ప్రభుత్వం బదిలీ చేసింది. మరో ఆరుగురి బదిలీ వ్యవహారం పెండింగ్‌లో ఉంది. వీరిలో నలుగురు జడ్జిలు గుజరాత్ హైకోర్టుకు, ఒకరు అలహాబాద్ హైకోర్టుకు, మరొకరు ఢిల్లీ హైకోర్టుకు చెందినవారు ఉన్నారు. కొలీజియం సిఫార్సుల అమలు విషయంలో 2021 నాటి సుప్రీంకోర్టు తీర్పునకు కేంద్ర న్యాయ శాఖ కట్టుబడటం లేదని, కోర్టు ధిక్కరణ కింద చర్యలు చేపట్టాలని కోరుతూ బెంగళూరు అడ్వొకేట్స్ అసోసియేషన్‌తోపాటు మరికొందరు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై న్యాయమూర్తులు జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సుధాంశు ధూలియా ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. హైకోర్టు జడ్జిలుగా పలువురి పేర్లను కొలీజియం ఇటీవల సిఫార్సు చేయగా, 8 మంది పేర్లకు కేంద్రం ఇంకా ఆమోదం తెలియజేయాలని గుర్తుచేసింది. కేంద్రం జడ్జిలుగా నియమించిన వారికంటే వీరిలో కొందరు సీనియర్లు ఉన్నారని వెల్లడించింది.

మూడేళ్లు ఏం చేసినట్లు?

తమిళనాడు గవర్నర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం

న్యూఢిల్లీ: ఆమోదముద్ర కోసం తన వద్దకు వచ్చిన బిల్లులకు మూడేళ్లుగా ఇంకా ఏ నిర్ణయమూ వెల్లడించని తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవిపై సర్వోన్నత న్యాయస్థానం సోమవారం ఆగ్రహం వ్యక్తంచేసింది. డీఎంకే సర్కార్ అసెంబ్లీలో ఆమోదింపజేసిన బిల్లులను గవర్నర్ ఉద్దేశపూర్వకంగా తొక్కిపెడుతున్నారంటూ తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం దాఖలుచేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు పై విధంగా స్పందించింది. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాల ధర్మాసనం విచారించింది. 'పంజాబ్ ప్రభుత్వ కేసులో మేం ఆదేశాలు జారీచేసేదాకా తమిళనాడు గవర్నర్ మేలుకోలేదు. 2020 జనవరి నుంచి తన వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులకు ఆమోదముద్ర వేయలేదు. మూడేళ్లు ఆయన ఏం చేసినట్లు? ఇదే తరహా పంజాబ్ ప్రభుత్వ కేసులో నవంబర్ 10న మేం ఆదేశాలిచ్చాకే అది చూసి ఆర్‌ఎన్ రవి పాత బిల్లులపై నిర్ణయం తీసుకున్నారు. ఇంతటి తీవ్ర నిర్లక్ష్య వైఖరి ప్రమాదకరం' అని ధర్మాసనం ఆగ్రహం వ్యక్తంచేసింది.

ఐదే ఉన్నాయి

కోర్టు వ్యాఖ్యానాలపై గవర్నర్ తరఫున హాజరైన అటార్నీ జనరల్(ఏజీ) ఆర్. వెంకటరమణి వాదనలు వినిపించారు. 'ఈ బిల్లుల్లో ఎన్నో సంక్లిష్టమైన అంశాలున్నాయి. అయినా ఇవి పాత బిల్లులు. ప్రస్తుత గవర్నర్ 2021 నవంబర్ 18న బాధ్యతలు స్వీకరించకముందు నాటివి. బిల్లుల ఆమోదం ఆలస్యాన్ని ఈ గవర్నర్‌కు ఆపాదించొద్దు. ప్రస్తుతం గవర్నర్ వద్ద కేవలం ఐదు బిల్లులే పెండింగ్‌లో ఉన్నాయి. మిగతా 10 బిల్లులను శనివారమే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో మళ్లీ ఆమోదించింది' అని వాదించారు. 'అసెంబ్లీ మళ్లీ ఆమోదించిన 10 బిల్లులపై గవర్నర్ నిర్ణయం వెలువడేదాకా వేచిచూద్దాం' అని రాష్ట్ర ప్రభుత్వానికి కోర్టు సూచించింది.

కేరళ గవర్నర్, కేంద్రానికి నోటీసులు

పెండింగ్ బిల్లులకు ఆమోదం తెలపకుండా ఆలస్యం చేస్తున్నారని కేరళ గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్‌పై ఆ రాష్ట్ర సర్కార్ వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. దీనిపై స్పందన తెలపాలని కేరళ గవర్నర్, కేంద్ర ప్రభుత్వాలను ఆదేశించింది. 'గవర్నర్ రాష్ట్రానికి అతీతులుగా వ్యవహరిస్తున్నారు. వాస్తవానికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 161 ప్రకారం గవర్నర్ కూడా శాసనసభలో అంతర్భాగమే. ఆరిఫ్ వద్ద 7–21 నెలలుగా ఎనిమిది బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి' అని సీనియర్ అడ్వొకేట్ కేకే వేణుగోపాల్ వాదించారు. కేసు తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదావేసింది.

క్వాడ్రాంగ్యులర్ క్రికెట్ టోర్నీలో

భారత్ ఏ గెలుపు

మరో మ్యాచ్‌లో ఇంగ్లండ్ విజయం

మూలపాడు (ఇబ్రహీంపట్నం): క్వాడ్రాంగ్యులర్ అండర్–19 అంతర్జాతీయ మెన్స్ క్రికెట్ పోటీలు మూలపాడు టిస్స్ అంతర్జాతీయ క్రీడా మైదానాల్లో కొనసాగుతున్నాయి. భారత్ ఏ, బంగ్లాదేశ్ జట్ల మధ్య సోమవారం జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన భారత్ ఏ జట్టు 50 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 317 పరుగులు చేసింది. భారత్ బ్యాటర్ ఆదర్శసింగ్ 92 పరుగులు చేశాడు. లక్ష్య చేదనలో తడబడిన బంగ్లాదేశ్ 47.2 ఓవర్లలో 225 రన్స్‌కు ఆలవుటై 92 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. భారత్ బౌలర్ ముషీర్‌ఖాన్ 4 వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. మరో మ్యాచ్‌లో భారత్ తొలుత బ్యాటింగ్ చేసి 50 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 319 పరుగులు చేసింది.



ఇంగ్లండ్‌పై బ్యాటింగ్ చేస్తున్న భారత్ బి క్రికెటర్

ఇంగ్లండ్ జట్టు 49.2 ఓవర్లలో 320 పరుగులు చేసి 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 118 పరుగులు చేసిన ఇంగ్లండ్ క్రీడాకారుడు థియోవైలీ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

బాబుతో బహుజనులకు ప్రమాదం

1,149వ రోజు రిలే దీక్షలో బహుజన నాయకులు

తాడికొండ: చంద్రబాబుకు కండిషన్ బెయిల్ ఇవ్వకపోతే బహుజనులకు ప్రమాదం పొంచి ఉంటుందని బహుజన పరిరక్షణ సమితి నాయకులు భయాందోళన వ్యక్తం చేశారు. తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 1,149వ రోజుకు చేరాయి. రిలే నిరాహార దీక్షల శిబిరంలో పలువురు మాట్లాడారు. 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో మోసాలే లక్ష్యంగా బాబు చేసిన అవినీతి, అక్రమాలు ఎట్టకేలకు బయటకొచ్చాయని.. ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్న సమయంలో దొడ్డిదారి రాజకీయాలతో బెయిల్ తెచ్చుకున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో బహుజనులకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలతోపాటు సంక్షేమంలో కొత్త ఒరవడి తెస్తూ అన్ని రకాల చర్యలు తీసుకోవడం చూసి రాష్ట్రంలో కులవాదులు ఓర్చుకోలేకపోతున్నారన్నారు. అవినీతి పరుడైన బాబుకు మద్దతు పలుకుతూ అమరావతి ఉద్యమం పేరుతో డ్రామా కంపెనీ పెట్టి ఎల్లో మీడియాతో కలసి కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో ఎంతమంది కులవాదులు ఏకమైనా బహుజనులకు న్యాయం చేసిన వారికే తమ మద్దతు ఉంటుందన్నారు. పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న చంద్రబాబుపై ఉన్న కేసులన్నింటిలో స్టేలు తొలగించి సీబీఐ విచారణ చేస్తే రూ.లక్షల కోట్ల ప్రజాధనం బయట పడుతుందని చెప్పారు. త్వరలో మూడు రాజధానులు సాధించి తమ సత్తా ఏంటో చూపిస్తామన్నారు. నాయకులు మాదిగాని గురునాథం, పెరికే వరప్రసాద్, ఈపూరి ఆదాం తదితరులు పాల్గొన్నారు.



రిలే దీక్షలో పాల్గొన్న బహుజన నేతలు

91	గ్రామ కంఠం	---	8-14	నూప సీతారాములు తండ్రి మల్లయ్య	పుంజ	ట్యాంకు	పూరెం చిన్న ముత్యాలు	రోడ్డు	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, బాత్‌రూమ్, వంట పాక,	తాటి చెట్టు-2, అరటి-12, మామిడి -1, జామ-1
92	గ్రామ కంఠం	---	8-12	నూప అప్పారావు తండ్రి కన్నయ్య	పుంజ	నూప నాగయ్య	నూప పెంటయ్య	రోడ్డు	నూప వెంకయ్య	తాటాకు ఇల్లు, బాత్‌రూమ్	మామిడి-4, బాదం-2, చింత-1
93	గ్రామ కంఠం	---	8-11	నూప నాగయ్య తండ్రి మల్లయ్య	పుంజ	ఖాళీ స్థలం	నూప అప్పారావు	రోడ్డు	నూప సురేష్	తాటాకు ఇల్లు, పశువుల పాక	జీన్నేచెట్టు-1, వేప-1 ఎర్రచందనం-1, మామిడి-1
94	గ్రామ కంఠం	---	8-11	నూప సురేష్ తండ్రి నాగయ్య	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	నూప నాగయ్య	పూరిల్లు, బాత్ రూమ్	----
95	గ్రామ కంఠం	---	8-2/1	నూప సీతయ్య తండ్రి బొజ్జి	పుంజ	నూప రాజమ్మ	నూప వెంకమ్మ	రోడ్డు	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, పశువుల పాక	సీతాఫలం-3, జామ-1
96	గ్రామ కంఠం	---	8-2	నూప ముత్యాలరావు తండ్రి గంగరాజు	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, పశువుల పాక	జీన్నెచెట్టు-1, జామ-1, నిమ్మ-2, సీతాఫలం-2
97	గ్రామ కంఠం	---	8-8/ఎ	కారం లక్ష్మమ్మ భర్త రాజులు	పుంజ	నూప వెంకయ్య	నూప బుచ్చయ్య	నూప పెంటయ్య	రోడ్డు	పూరిల్లు, బాత్ రూమ్	మామిడి-1, తాటిచెట్టు-1
98	గ్రామ కంఠం	---	8-9	నూప పెద్ద బుచ్చయ్య తండ్రి మల్లయ్య	పుంజ	కారం లక్ష్మమ్మ	ఖాళీ స్థలం	రోడ్డు	చిన్న ముత్యాలు	తాటాకు ఇల్లు పశువుల పాక	చింత-1, జామ-1
99	గ్రామ కంఠం	---	8-9	నూప రమేష్ తండ్రి బుచ్చయ్య	పుంజ	కారం లక్ష్మమ్మ	ఖాళీ స్థలం	రోడ్డు	పూరెం చిన్న ముత్యాలు	రేకుల ఇల్లు	మామిడి-1, అరటి-4, జామ-1
100	గ్రామ కంఠం	---	8-6	నూప పోసి తండ్రి చిన్నరాజులు	పుంజ	పూరెం లక్ష్మయ్య	నూప ముత్యాలు	రోడ్డు	నూప సీతమ్మ	తాటాకు ఇల్లు, వంటపాక, పశువుల పాక, మరుగు దొడ్డి	జామ-1
101	గ్రామ కంఠం	---	8-10	నూప అర్జున్ తండ్రి ముత్యాలు	పుంజ	నూప పోషి	ఖాళీ స్థలం	పూరెం బొజ్జి	నూప సుబ్బారావు	పూరిల్లు	---
102	గ్రామ కంఠం	---	8-10	నూప సుబ్బారావు తండ్రి ముత్యాలు	పుంజ	నూప ముత్యాలు	ఖాళీ స్థలం	నూప అర్జున్	ఖాళీ స్థలం	పూరిల్లు	---
103	గ్రామ కంఠం	---	8-19	నూప వెంకమ్మ భర్త మల్లయ్య	పుంజ	ఖాళీ స్థలం	కారం లక్ష్మమ్మ	నూప అప్పారావు	రోడ్డు	తాటాకుఇల్లు, బాత్‌రూమ్, వంట పాక, పశువులపాక	బొప్పాయి-1
104	గ్రామ కంఠం	---	8-8	నూప రాజమ్మ భర్త రాముడు	పుంజ	ఖాళీ స్థలం	నూప సీతయ్య	ఖాళీ స్థలం	రోడ్డు	పూరిల్లు	మామిడి-1
105	గ్రామ కంఠం	---	8-8	నూప లక్ష్మణరావు తండ్రి గంగరాజు	పుంజ	దారి	నూప బొందు	ఖాళీ స్థలం	నూప బాబ్జి	పెంకుటిల్లు, బాత్‌రూమ్	మామిడి-6, జామ-2 బొప్పాయి-2, కొబ్బరి-1, చింత-1, తాటిచెట్టు-1, ఖర్జూరం చెట్టు-1
106	గ్రామ కంఠం	---	8-7	నూప బొందు తండ్రి సీతయ్య	పుంజ	నూప లక్ష్మణ్ రావు	ఖాళీ స్థలం	రోడ్డు	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, బాత్‌రూమ్	జామ-1, నిమ్మ-2, చింత-1, కొబ్బరి-1, బొప్పాయి-1
107	గ్రామ కంఠం	---	8-7	నూప లక్ష్మమ్మ భర్త సీతయ్య	పుంజ	దారి	ఖాళీ స్థలం	రోడ్డు	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	సీతాఫలం-2
108	గ్రామ కంఠం	---	8-3	నూప బొజ్జి తండ్రి సీతయ్య	పుంజ	దారి	నూప లక్ష్మమ్మ	నూప లక్ష్మణ్ రావు	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, బాత్‌రూమ్, పశువుల పాక	కుంకుడు చెట్టు-1, వేప-1, సీతాఫలం-2, కొబ్బరి చెట్టు-1, చింత-1
109	గ్రామ కంఠం	---	8-1	నూప పెద లక్ష్మయ్య తండ్రి గంగరాజు	పుంజ	ఖాళీ స్థలం	నూప బాబ్జి	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	పెంకుటిల్లు, బాత్‌రూమ్, పశువుల పాక, మేకల పాక	వేప-1, కుంకుడు చెట్టు-1, తాటిచెట్టు-30
110	గ్రామ కంఠం	---	8-28	నూప ముత్యాలు తండ్రి ముత్యాలు	పుంజ	నూప వెంకమ్మ	ఖాళీ స్థలం	నూప అర్జున్	ఖాళీ స్థలం	పూరిల్లు, మేకల పాక, మరుగుదొడ్డి	నిమ్మ-1, మామిడి-1 బొప్పాయి-1
111	గ్రామ కంఠం	---	7-24	పూరేం నాగేశ్వరరావు తండ్రి గోదావరయ్య	పుంజ	నూప వీరమ్మ	పూరెం రాజారావు	కొర్స ముత్తమ్మ	పూరెం పోసయ్య	తాటాకు ఇల్లు	నిమ్మ చెట్టు-1, మామిడి చెట్టు-2
112	గ్రామ కంఠం	---	7-53	బందారి కళావతి భర్త సురేష్	పుంజ	ఖాళీ స్థలం	నూపా ముత్తయ్య	సిసి రోడ్డు	కుంజా పుల్లయ్య	తాటాకు ఇల్లు	తాటి చెట్టు-2, జామ చెట్టు-1
113	గ్రామ కంఠం	---	2-115	గుంజి సల్మాన్ తండ్రి వెంకటేష్	పుంజ	రోడ్డు	కారం నాగమ్మ	ఖాళీ స్థలం	చర్చ్	రేకుల షెడ్	రేగు-1, నిమ్మ-1
114	గ్రామ కంఠం	---	8-54	నూపా ముత్తమ్మ భర్త ఎర్ర ముత్యాలు	పుంజ	రోడ్డు	ఖాళీ స్థలం	నూపా బొజ్జి	నూపా బుచ్చి రాజు	పూరిల్లు	---
115	గ్రామ కంఠం	---	2-92	నూపా పెంటయ్య తండ్రి రాజులు	పుంజ	నూపా అప్పారావు	ట్యాంక్	కారం లక్ష్మమ్మ	రోడ్డు	పూరిల్లు	---
116	గ్రామ కంఠం	---	2-117	నూపా మల్లయ్య తండ్రి బొందు	పుంజ	ఖాళీ స్థలం	చెట్లు	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	మామిడి-3, జీడి-1, కుంకుడు-1, జామ-2, అరటి-1
117	గ్రామ కంఠం	---	2-123	పూరేం సీతయ్య తండ్రి రాజులు	పుంజ	పూరేం చంద్రయ్య	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	పూరిల్లు, కిచెన్ షెడ్, పశువుల పాక	చింత-1, బందారు-1 వేప-2, తాటి-3, సీతాఫలం-1
118	గ్రామ కంఠం	---	2-86	నూపా వెంకయ్య తండ్రి మల్లయ్య	పుంజ	నూపా సీతయ్య	నూపా ముత్యాలు	ఖాళీ స్థలం	రోడ్డు	తాటాకు ఇల్లు	
119	గ్రామ కంఠం	---	2-135	పూరేం దుర్గయ్య తండ్రి భీమయ్య	పుంజ	నూపా మల్లయ్య	ఖాళీ స్థలం	నూపా తమ్మయ్య	ఖాళీ స్థలం	పూరిల్లు	జామ-2, నిమ్మ-1
120	గ్రామ కంఠం	---	3-4	పూరేం సావిత్రి భర్త బాబు	పుంజ	పూరేం సుబ్బారావు	పరిశ కుమారి	పూరేం రాజారావు	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	జామ-2, తాటి-2
121	గ్రామ కంఠం	---	8-46	నూపా లక్ష్మయ్య తండ్రి ముత్యాలు	పుంజ	ఖాళీ స్థలం	నూపా జనార్ధన్	నూపా రాంబాబు	నూపా సహదేవ్	తాటాకు ఇల్లు	తాటి-1, చింత-2, సీతాఫలం-2
122	గ్రామ కంఠం	---	2-142	నూపా భీమమ్మ భర్త కన్నయ్య	పుంజ	కొర్సా చంద్రమ్మ	రోడ్డు	కొర్సా రామమ్మ	నూపా ముత్యాలు	పెంకిటిల్లు, బాత్‌రూమ్, పశువుల షెడ్	అరటి-4, చింత-2, వేప-5, జామ-3, సీతాఫలం-5
123	గ్రామ కంఠం	---	8-69	పూరేం రత్తమ్మ భర్త బొందు	పుంజ	కొట్టె లక్ష్మమ్మ	మిరియాల వెంకయ్య	పూరేం దుర్గయ్య	కొట్టె సీతా రాములు	తాటాకు ఇల్లు	---
124	గ్రామ కంఠం	---	2-99	పాడియం లక్ష్మమ్మ భర్త రాముడు	పుంజ	పూరేం వీరయ్య	పూరేం బొజ్జి	నూప పోషి	నూప లక్ష్మమ్మ	పూరిల్లు, పశువుల పాక, బాత్‌రూమ్	చింత-2
125	గ్రామ కంఠం	---	2-98	నూపా సీతమ్మ భర్త సింగయ్య	పుంజ	పూరేం రాజులు	ఖాళీ స్థలం	నూప పోషి	దారి	పూరిల్లు	---

బొగ్గు గనులు, ఇనుప రాయి, పలక రాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భూమిలో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూ భాగములను మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- **ఎస్.సరళ వందనం** స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ),
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

రేపు రిజిస్టర్డ్ ఆయుష్ ప్రాక్టీషనర్స్‌కు శిక్షణ

సాక్షి, అమరావతి: రిజిస్టర్డ్ ఆయుష్ ప్రాక్టీషనర్స్‌కు శిక్షణ కార్యక్రమం విజయవాడలో బుధవారం నిర్వహించనున్నట్టు ఆయుష్ కమిషనర్ డాక్టర్ రాజేంద్ర కుమార్ సోమవారం ప్రకటించారు. ఆయుష్ విభాగానికి చెందిన నిపుణులతో ప్రాక్టీస్‌కు సాంకేతిక పరిజ్ఞానం, సలహాలు ఇవ్వడంతో పాటు సందేహాలు నివృత్తి చేయడం జరుగుతుందని తెలిపారు. రిజిస్టర్ అయిన బీఏఎంఎస్, బీయూఎంఎస్, బీహెచ్‌ఎంఎస్, బీఎన్‌వైఎస్ డిగ్రీ ఉన్న వారిని కనీస అర్హులుగా నిర్ణయించామన్నారు. పూర్తి వివరాల కోసం https://forms.gle/ వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరారు.

విద్యార్థులు కాలేజీకి రాకుంటే తల్లిదండ్రులకు కాల్ చేయండి..

ఆర్జేడీలు, డీవీఈవోలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఆదేశం

సాక్షి, అమరావతి : విద్యార్థులు కళాశాలకు రాకుంటే తొలి గంట తర్వాత వారి తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం అందించే ఏర్పాటు చేయాలని ఆర్జేడీలు, డీవీఈవోలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ ఆదేశాలిచ్చారు. నెల్లూరు జిల్లా ఉలవపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత శనివారం తనిఖీలు నిర్వహించిన తనకు అక్కడ 125 మంది విద్యార్థులకు గానూ 60 మందే హాజరైన విషయం తెలిసిందని తెలిపారు. దాదాపు 50 శాతం మంది కళాశాలకు రాలేదని, కానీ 8 మంది జూనియర్ లెక్చరర్లున్నారని పేర్కొన్నారు.

పర్యాటక రంగంలో ఉపాధి అవకాశాలపై ఉచిత శిక్షణ



ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.రమణప్రసాద్

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులకు రెస్టారెంట్ కెప్టెన్ కోర్సుల్లో ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ కేటరింగ్ టెక్నాలజీ అండ్ అప్లైడ్ న్యూట్రిషన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.రమణ ప్రసాద్ చెప్పారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. భారత పర్యాటక శాఖ, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ సంయుక్తంగా తిరుపతిలో తమ కళాశాలను స్థాపించి నిర్వహిస్తున్నాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ), సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (సీడాప్) కలిసి దీనదయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజనలో భాగంగా ఈ ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. ఇంటర్ లేదా ఐటీఐ ఉత్తీర్ణులై, 18 నుంచి 28 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న వారు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు. మూడు నెలల శిక్షణ కాలంలో భోజనం, వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 30వ తేదీలోగా ఏపీఎస్ఎస్‌డీసీ.ఇన్ లేదా సీడాప్.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 91609 12690, 97013 43846 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

కార్గో సేవలు మరింత విస్తృతం

ఆర్టీసీ ఎండీ సీహెచ్.ద్వారకా తిరుమలరావు

సాక్షి, అమరావతి: ఆర్టీసీ కార్గో సేవలను మరింతగా విస్తృతం చేసే ప్రక్రియలో ఉద్యోగులు భాగస్వాములు కావాలని ఆ సంస్థ ఎండీ సీహెచ్. ద్వారకా తిరుమలరావు సూచించారు. కార్గో సేవల మాసోత్సవాల్లో భాగంగా ఆయన విజయవాడ పీఎన్‌బీ బస్‌స్టేషన్ నుంచి రాష్ట్రంలోని 26 జిల్లాల ప్రజా రవాణా విభాగం (పీటీడీ) అధికారులకు 'అన్ పోస్టెడ్ లెటర్'అనే పుస్తకం కాపీలను సోమవారం పార్సిల్ ద్వారా పంపించారు. ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ.. ఇతర సంస్థల కంటే తక్కువ ధరకు ఆర్టీసీ మెరుగైన కార్గో సేవలందిస్తోందన్నారు. గతేడాది రూ.102.08కోట్ల ఆదాయం రాగా.. ఈ ఏడాది ఇప్పటికే రూ.118.48కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు. ప్రతి ఉద్యోగి తన వంతు బాధ్యతగా ఒక పార్సిల్ బుక్ చేయాలన్నారు. ఆర్టీసీ ఈడీలు గోపీనాథ్ రెడ్డి, ఓఎస్డీ జీవీ రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వ్యవస్థ ఒడిదుడుకులకు గురికాకుండా చూడాలి

కేంద్ర హోం శాఖ నోట్‌పై ఏపీ మహిళా కమిషన్ అభిప్రాయం

సాక్షి, అమరావతి: మహిళకు తన శరీరంపై హక్కు ఉందని, ఆమెకు ఇష్టం లేకుండా భర్త అయినా లైంగిక చర్యకు పాల్పడితే రేప్ కేసు నమోదు చేయడం ఆహ్వానించదగిన పరిణామమని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ అన్నారు. అదే సమయంలో స్త్రీల హక్కులను పరిరక్షిస్తూ వివాహ వ్యవస్థ ఒడిదుడుకులకు గురికాకుండా అవగాహన కల్పించి కొత్త చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. భార్యకు ఇష్టం లేకుండా లైంగిక చర్యకు పాల్పడిన భర్తపై మారిటల్ రేప్ కేసులు నమోదు చేసే విషయంలో సుప్రీం కోర్టు సూచనల మేరకు కేంద్ర హోంశాఖ అభిప్రాయ సేకరణ చేపట్టింది. ఈ విషయమై తమ అభిప్రాయం వెల్లడించాలని ఏపీ మహిళా కమిషన్‌కు రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ ద్వారా కేంద్ర హోంశాఖ లేఖ పంపింది. దానిపై మహిళా కమిషన్ రాష్ట్ర కార్యాలయంలో చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సమావేశంలో కమిషన్ సభ్యులు గజ్జల వెంకటలక్ష్మి, బూసి వినీత, గెడ్డం ఉమ, రోకియాబేగం చర్చించారు. వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ భర్తలపై రేప్ కేసులు నమోదు చేసే విషయం చాలా సున్నితమైన అంశమైనందున తగిన జాగ్రత్తలతో వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. మహిళా కమిషన్ లీగల్ కౌన్సిలర్‌లు ఎ.పూజిత యాదవ్, ఎస్‌వీఎస్ శైలజ, బి.సంధ్య, జి.దేవి పలు అంశాలను వివరించారు.

మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా అసిఫ్ కొనసాగింపు



సాక్షి, అమరావతి/లబ్బీపేట(విజయవాడ తూర్పు): ఆంధ్రప్రదేశ్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా షేక్ అసిఫ్ పదవీ కాలాన్ని ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఏఎండీ ఇంతియాజ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఏడాది జూలైతో ఆయన పదవీ కాలం ముగియడంతో పదవీ కాలాన్ని పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో ఆయన లబ్బీపేటలోని స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యాలయంలో వీసీ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్ షిరీన్ బేగం సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం షేక్ అసిఫ్ మాట్లాడుతూ తనకు రెండో సారి ఈ పదవి ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో మైనార్టీల అభివృద్ధికి తోడ్పడతానని పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం.

Ref. No.C1/167/2023 Dt.18-11-2023.

ఫారం నెం. VII

(2013 వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 25, సబ్ రూల్ (1) ననుసరించి)

రూఢి ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం, సిద్దారం గ్రామము నందలి ప్రజా ప్రయోజనమునకై అనగా కాంటూర్ + 41.15 పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే ఇల్లు మరియు చెట్లు, కట్టడములు, తదితరములను సేకరించవలెనని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఇళ్లు తదితరములను ప్రజాప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2017–18 నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

రూఢి ప్రకటన

స్పెషల్ కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా కట్టడములు, చెట్లు తదితరములను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కొరకు అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూల్

గ్రామం: సిద్దారం — మండలం: వేలేరుపాడు

వరుస సంఖ్య	టి.సర్వే. నెం.	విస్తీర్ణం (Sq.ft)	డోర్ నెం.	రైతు పేరు, తండ్రి/భర్త పేరు	భూమి తరగతి	ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	అందు గల కట్టడము	అందు గల చెట్ల వివరములు
1	గ్రామ కంఠం	---	6-9	దంజ ముత్యాలు తండ్రి లింగయ్య	పుంజ	కుంజ గాంగులు	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	గ్రావెల్ రోడ్డు	తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలతో	జామ -1
2	గ్రామ కంఠం	---	6-4	దంజ లింగయ్య తండ్రి మల్లయ్య	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	గ్రావెల్ రోడ్డు	ఖాళీ స్థలం	పెంకుటిల్లు, వెదురుగోడలతో	అరటి-1, తాటి -1, జామ -1, మామిడి -4, చింత -1, బొప్పాయి -2, జమాయిల్ -1
3	గ్రామ కంఠం	---	6-1	కుంజ గంగులు తండ్రి మల్లయ్య	పుంజ	ఆసీ రాములమ్మ	కుంజ ముత్యాలు	దారి	దారి (గ్రావెల్ రోడ్డు)	పెంకుటిల్లు, వెదురు గోడలు, సి సి ఫ్లోరింగ్, కోళ్ళ పాక	చింత -1, కొబ్బరి -1, అరటి -3, ములగ -1
4	గ్రామ కంఠం	---	2/35	ఆసీ రాములమ్మ భర్త వెంకయ్య	పుంజ	పొడియం బుల్లెమ్మ	కుంజ గాంగులు	దారి(కుంజ గాంగులు)	గ్రావెల్ రోడ్డు	తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలతో	మామిడి -1
5	గ్రామ కంఠం	---	6/4	వంజం ముత్యాలు తండ్రి ముక్కయ్య	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	వంజం శ్రీను	తాటాకు ఇల్లు, వెదురుగోడలతో, సి సి ఫ్లోరింగ్, వంట పాక	నిమ్మ -1, కొబ్బరి -2, అరటి -5, మామిడి -1, చింత -1
6	గ్రామ కంఠం	---	6-57	కొవ్వాసి కన్నమ్మ భర్త ముత్యాలు	పుంజ	వంజం రామయ్య	కనుముల రంగమ్మ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలతో	---
7	గ్రామ కంఠం	---	6-18	మడివి మల్లమ్మ భర్త సింగరాజు	పుంజ	కబ్బడి సహదేవ్	దారి	దారి	పొడియం బుల్లెమ్మ	ఐరెన్ షీట్ షెడ్ సిమెంట్‌వాల్‌తో సి సి ఫ్లోరింగ్	తాటి -3, సీతాఫలం -1
8	గ్రామ కంఠం	---	6-8	కబ్బడి మంగమ్మ భర్త భీముడు	పుంజ	కబ్బడి ఎర్రయ్య	దారి	గ్రావెల్ రోడ్డు	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు , వెదురు మట్టి గోడలతో	సీతాఫలం -4, చింత -1
9	గ్రామ కంఠం	---	6-6	కబ్బడి ఎర్రయ్య తండ్రి భీముడు	పుంజ	పల్లెల మల్లమ్మ	కబ్బడి మంగమ్మ	గ్రావెల్ రోడ్డు	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలతో	నిమ్మ -1, జామ -1, అరటి -2
10	గ్రామ కంఠం	---	6-15	కబ్బడి సహదేవ్ తండ్రి భీముడు	పుంజ	దారి	పొడియం బుల్లెమ్మ	ఖాళీ స్థలం	గ్రావెల్ రోడ్డు	తాటాకు ఇల్లు తడికల గోడతో, సి సి ఫ్లోరింగ్	నిమ్మ -1, సీతాఫలం
11	గ్రామ కంఠం	---	6-12	పల్లెల మల్లమ్మ భర్త కిరమయ్య	పుంజ	దారి	కబ్బడి ఎర్రయ్య	గ్రావెల్ రోడ్డు	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలతో	జీడి మామిడి -1, చింత -3
12	గ్రామ కంఠం	---	6-58	జి.పి.యస్.స్కూల్	పుంజ	ఖాళీ స్థలం	దారి	ఖాళీ స్థలం	ఫారెస్ట్ బిల్డింగ్	ఆర్ సి సి స్లాబ్, టాయిలెట్స్	---
13	గ్రామ కంఠం	---	6-14	వంజం రామయ్య తండ్రి ముక్కయ్య	పుంజ	వంజం కుమారి	కొవ్వాసి కన్నమ్మ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలతో, వంట పాక, కోళ్ళపాక, మేకల పాక	చింత -3, తాటి -6, అరటి -3
14	గ్రామ కంఠం	---	6-14	వంజం శ్రీను తండ్రి రామయ్య	పుంజ	కుంజ గాంగులు	ఖాళీ స్థలం	వంజం ముత్యాలు	కుంజ ముత్యాలు	తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలతో	---
15	గ్రామ కంఠం	---	2-33	వంజం కుమారి G/o. ముక్కయ్య	పుంజ	దారి (గ్రావెల్ రోడ్డు)	వంజం రామయ్య	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలతో	---
16	గ్రామ కంఠం	---	6-16	కనుముల రంగమ్మ భర్త రాజులు	పుంజ	కొవ్వాసి రంగమ్మ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలతో	తాటి-3, మల్బరి -1
17	గ్రామ కంఠం	---	6-55	మడకం లక్ష్మణరావు తండ్రి కన్నయ్య	పుంజ	ఖాళీ స్థలం	పొడియం లక్ష్మణ్ రావు	దారి	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలతో	---
18	గ్రామ కంఠం	---	6-13	పొడియం లక్ష్మయ్య తండ్రి పోచయ్య	పుంజ	మడకం లక్ష్మణ్ రావు	దారి	దారి	ఖాళీ స్థలం	ఐరెన్ షీట్ షెడ్, సిమెంట్ గోడలతో, సిసి ఫ్లోరింగ్, వంట పాక,మేకలపాక	జామ -1, సీతాఫలం -1, తాటి -5
19	గ్రామ కంఠం	---	6-65	గురుగుంట్ల చిన్నం రెడ్డి తండ్రి పండా రెడ్డి	పుంజ	ఫారెస్ట్	దారి	ఖాళీ స్థలం	ఫారెస్ట్	తాటాకుల ఇల్లు, వంటపాక, పందిరి	జామ - 4
20	గ్రామ కంఠం	---	9-69	గురుగుంట్ల బుల్లెమ్మ భర్త పండా రెడ్డి	పుంజ	దారి	ఫారెస్ట్	ఫారెస్ట్	ఫారెస్ట్	తాటాకుల ఇల్లు	----
21	గ్రామ కంఠం	---	9-57	మంద్రు రమేష్ తండ్రి చిన్నం రెడ్డి	పుంజ	ఫారెస్ట్	దారి	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ట్రైబల్ హౌస్, వంట పాక, కోళ్ళ పాక	జామ -1, మామిడి -3, నిమ్మ -1, అరటి -6, గోజేటి -1, తాటి -1, వేప చెట్టు -1, బొప్పాయి -1, ఉసిరిచెట్టు -1
22	గ్రామ కంఠం	---	6-62	మంద్రు పండమ్మ భర్త కన్నం రెడ్డి	పుంజ	దారి	ఫారెస్ట్	ఫారెస్ట్	ఖాళీ స్థలం	పెంకుటిల్లు	చింత చెట్టు -2, జామ -2, సీతాఫలం-3, జీడిమామిడి -15, నిమ్మ -1, మామిడి -5
23	గ్రామ కంఠం	---	9-68	మంద్రు గంగి రెడ్డి తండ్రి రామిరెడ్డి	పుంజ	దారి	ఫారెస్ట్	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	తాటాకులఇల్లు, వంట పాక	జామ -1, బొప్పాయి -1, అరటి -2, నిమ్మ -1
24	గ్రామ కంఠం	---	1-35	పొడియం బుల్లెమ్మ భర్త పొదయ్య	పుంజ	దారి	మడివి మల్లమ్మ	కబ్బడి సహదేవ్	ఖాళీ స్థలం	తాటాకుల ఇల్లు, వెదురు మట్టి గోడలు	జామ -1, అరటి -5, సీతాఫలం -1

బొగ్గు గనులు , ఇనుప రాయి , పలక రాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూ భాగములను మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- **ఎస్.సరళ వందనం,** స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము,
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

రిఫ్ నెం.సి1/196/2023 | **ఫారమ్ నెం.VII** | తేది : 18-11-2023

(2013వ, సంవత్సరము 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్ రూల్ (1) ననుసరించి)

రూఢి ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన పశ్చిమగోదావరి జిల్లా వేలేరుపాడు మండలం, పేరంటాలపల్లి గ్రామము నందలి ప్రజా ప్రయోజనమునకై అనగా కాంటూర్ + 41.15 పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే ఇల్లు మరియు చెట్లు, కట్టడములు, తదితరములను సేకరించవలెనని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుండి వచ్చిన అభ్యంతరముల పై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఇళ్లు తదితరములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2017-18 నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013 వ సంవత్సరం 30 వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

రూఢి ప్రకటన

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013 వ సంవత్సరం 30 వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా ఇల్లు మరియు కట్టడములు, చెట్లు తదితరములను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కొరకు అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేయుచున్నారు.

షెడ్యూలు

గ్రామం : పేరంటాలపల్లి | మండలం : వేలేరుపాడు

వరుస సంఖ్య	రి.సర్వే నెం.	విస్తీర్ణం (Sq.ft)	డోర్ నెం.	రైతు పేరు, తండ్రి/భర్త పేరు	భూమి తరగతి	ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	అందుగల కట్టడము	అందుగల చెట్ల వివరములు
1	గ్రామ కంఠం	---	6-42	వెట్ల శారద భర్త మంగి రెడ్డి	పుంజ	గోదావరి	ఖాళీ స్థలం	సి సి రోడ్	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	---
2	గ్రామ కంఠం	---	6-61	కోపల బుల్లబ్బాయిరెడ్డి తండ్రి లచ్చి రెడ్డి	పుంజ	సోలార్	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	కోపాల లక్ష్మి	ఐరాన్ షెడ్ షెడ్, వెదురు గోడలు	సీతా ఫలం-1, టేకు-1
3	గ్రామ కంఠం	---	6-46	వెట్ల మురళి రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	వెట్ల గౌరమ్మ	కమ్యూని టీ హాల్	సిసిరోడ్	తాటాకు ఇల్లు	---
4	గ్రామ కంఠం	---	6-60	వెట్ల గౌరమ్మ భర్త లచ్చి రెడ్డి	పుంజ	వెట్లమురళి రెడ్డి	సిసి రోడ్	కమ్యూనిటి బిల్డింగ్	సిసిరోడ్	తాటాకు ఇల్లు	---
5	గ్రామ కంఠం	---	6-24	వెట్ల నారాయణ రెడ్డి తండ్రి కన్నారెడ్డి	పుంజ	సి సి రోడ్	ఖాళీ స్థలం	కోపాల శారమ్మ	సోలార్ పవర్ ప్లాంట్	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్, సిసి ఫ్లోరింగ్	చింత-2, మామిడి-3, నిమ్మ-2, జామ-1, సీతాఫలం-3, బత్తాయి-1
6	గ్రామ కంఠం	---	6-25	వెట్ల భీమలమ్మ భర్త కన్నం రెడ్డి	పుంజ	సి సి రోడ్	ఖాళీ స్థలం	వెట్ల నారాయణ రెడ్డి	సోలార్ పవర్ ప్లాంట్	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్	---
7	గ్రామ కంఠం	---	7-66	వెట్ల నరేష్ రెడ్డి తండ్రి రామకృష్ణరెడ్డి	పుంజ	సి సి రోడ్	వెట్ల సీతమ్మ	వెట్ల గోపాల రెడ్డి	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	సీతాఫలం-10, మామిడి-2, జామ-3
8	గ్రామ కంఠం	---	6-44	వెట్ల సీతమ్మ భర్త తమ్మి రెడ్డి	పుంజ	వెట్ల నరేష్	వెట్ల రామ కృష్ణరెడ్డి	కోపాల అంజనే యుల రెడ్డి	కమ్యూ నిటి	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్	తాడి-1, నిమ్మ-1, సీతా ఫలం-10, బొప్పాయి-1, వెలగ-1
9	గ్రామ కంఠం	---	6-50	వెట్ల రామకృష్ణరెడ్డి తండ్రి తమ్మి రెడ్డి	పుంజ	వెట్ల సీతమ్మ	సి సి రోడ్	కోపాల అంజనే యులరెడ్డి	కమ్యూ నిటిహాల్	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్	---
10	గ్రామ కంఠం	---	6-23	కోపల అంజనేయరెడ్డి తండ్రి రాజా రెడ్డి	పుంజ	వెట్ల శరత్ కుమార్ రెడ్డి	సిసి రోడ్	కోపాల భీమిరెడ్డి	వెట్ల రామ కృష్ణరెడ్డి	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్, బాత్ రూమ్	సీతా ఫలం-14, ఖర్జూరం-1
11	గ్రామ కంఠం	---	6-14	వెట్ల శరత్‌కుమార్‌రెడ్డి తండ్రి గోపాలరెడ్డి	పుంజ	వెట్ల గోపాల రెడ్డి	కోపాల అంజనే యులరెడ్డి	కోపాల సుందర రెడ్డి	వెట్ల నరేష్ రెడ్డి	పెంకిటిల్లు, వంట పాక	---
12	గ్రామ కంఠం	---	6-15	వెట్ల గోపాలరెడ్డి తండ్రి లచ్చి రెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	వెట్ల శరత్ కుమార్ రెడ్డి	కోపాల సుందర రెడ్డి	వెట్లనరేష్ రెడ్డి	ఆర్ సిసి బిల్డింగ్, మేకల పాక	సీతా ఫలం-10, రావి-1, బొప్పాయి-1
13	గ్రామ కంఠం	---	6-13	కోపల భూమిరెడ్డి తండ్రి రాజా రెడ్డి	పుంజ	కోపాల సుందర రెడ్డి	సిసి రెడ్డి	కోపాల వివేక నందరెడ్డి	కోపాల అంజనే యులరెడ్డి	ఆర్ సిసి బిల్డింగ్, వంటపాక	---
14	గ్రామ కంఠం	---	6-54	కోపల సుందరరెడ్డి తండ్రి రాజా రెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	కోపాల భీమి రెడ్డి	వెట్ల కమల	వెట్ల గోపాల్ రెడ్డి	ఆర్ సిసి బిల్డింగ్, మేకల పాక, షాప్	కొబ్బరి-1, జామ-1, సీతా ఫలం-5, బత్తాయి-1
15	గ్రామ కంఠం	---	6-26	వెట్ల కమల భర్త సత్యనారాయణ రెడ్డి	పుంజ	కోపాల యశోద	కోపాల వివేక నంద రెడ్డి	వెన్నెల దేవి రెడ్డి	కోపాల సుందర రెడ్డి	ఐరాన్ షీట్ షెడ్, వంట పాక	సీతా ఫలం-2
16	గ్రామ కంఠం	---	6-34	కోపల వివేకానందరెడ్డి తండ్రి సుందరరెడ్డి	పుంజ	వెట్ల కమల	సిసి రోడ్	వెన్నెల దేవిరెడ్డి	కోపాల భీమిరెడ్డి	పెంకిటిల్లు, మేకల పాక వంట పాక,	---
17	గ్రామ కంఠం	---	6-8	కోపల భరత్‌కుమార్‌రెడ్డి తండ్రి దశరథరెడ్డి	పుంజ	సిసి రోడ్	ఖాళీ స్థలం ఫారెస్ట్	కోపాల దశరథ రెడ్డి	కోపాల శారదమ్మ	పెంకిటిల్లు, వెదురు మట్టి గోడలు	చింత-7, ఆరే -8
18	గ్రామ కంఠం	---	6-7	కోపల దశరథరెడ్డి తండ్రి పొత్తు రెడ్డి	పుంజ	సిసి రోడ్	ఫారెస్ట్	వెట్ల విశా లక్ష్మి	కోపాల భరత్ కుమార్‌రెడ్డి	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్, సిసి ఫ్లోరింగ్, పూర్తి కాని బాత్ రూమ్	సీతా ఫలం-7
19	గ్రామ కంఠం	---	6-11	వల్ల దేవమ్మ భర్త సూరప్ప రెడ్డి	పుంజ	సిసి రోడ్	కోపాల చిన్న శివాజీరెడ్డి	కోపాల విశ్వనాధ రెడ్డి	కోపాల విశాలక్ష్మి	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్, సిసి ఫ్లోరింగ్, పూర్తి కాని బాత్ రూమ్	కుంకుడు -1, సీతా ఫలం-2
20	గ్రామ కంఠం	---	6-22	కోపల దివాకరాజీరెడ్డి తండ్రి తమ్మి రెడ్డి	పుంజ	వాళ్ళ దేవమ్మ	ఖాళీ స్థలం	కోపాలపెద్ద విశ్వనాధ రెడ్డి	కోపాల విశాలక్ష్మి	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్, సిసి ఫ్లోరింగ్	---
21	గ్రామ కంఠం	---	6-16	వెట్ల విశాలాక్షి భర్త ఆది రెడ్డి	పుంజ	సిసి రోడ్	వాళ్ళ రామ్ కుమార్ రెడ్డి	వాళ్ళ దేవమ్మ	కోపాల దశరథ రెడ్డి	ఏసి షీట్ షెడ్, వెదురు గోడలు	సీతా ఫలం-2, మామిడి-1
22	గ్రామ కంఠం	---	6-12	వెట్ల రామ్‌కుమార్‌రెడ్డి తండ్రి సూరప్పరెడ్డి	పుంజ	వెట్ల	ఫారెస్ట్ విశాలక్ష్మి	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఏసి షీట్ షెడ్	సీతా ఫలం-4, కుంకుడు-1
23	గ్రామ కంఠం	---	6-6	వెన్నెల దేవిరెడ్డి తండ్రి నరప్ప రెడ్డి	పుంజ	వెట్ల రమ ణమ్మ	సిసి రోడ్	కోపాల అర్జున్ రెడ్డి	కోపాల వివేకనం ద రెడ్డి	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్, పెంకిటిల్లు, బాత్ రూమ్	మామిడి-2
24	గ్రామ కంఠం	---	6-3	వెన్నెల మురళీరెడ్డి తండ్రి దేవి రెడ్డి	పుంజ	వెట్ల రమ ణమ్మ	వెన్నెల దేవి రెడ్డి	కోపాల అర్జున్ రెడ్డి	వెట్ల కమల	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్, పెంకిటిల్లు	సీతా ఫలం-2
25	గ్రామ కంఠం	---	6-41	కోపల యశోద భర్త కృష్ణ రెడ్డి	పుంజ	కోపాల చైతన్య రెడ్డి	కోపాల సుందర రెడ్డి	వెట్ల కమల	కోపాల మధాకర్ రెడ్డి	ఆర్ సిసి బిల్డింగ్ హౌస్	చింత-2,బొప్పాయి-1, సీతాఫలం-10,అరటి-2, మునగ-1, వెలగ-1
26	గ్రామ కంఠం	---	6-43	కోపల సుధాకర్‌రెడ్డి తండ్రి కృష్ణ రెడ్డి	పుంజ	కోపాల చైతన్య రెడ్డి	కోపాల సుందర రెడ్డి	కోపాల యశోద	ఖాళీ స్థలం	ఆర్ సిసి బిల్డింగ్ హౌస్	---
27	గ్రామ కంఠం	---	6-19	వెట్ల రమణమ్మ భర్త మహేష్ రెడ్డి	పుంజ	వెట్ల తులసి రెడ్డి	వెన్నెల మురళీ రెడ్డి	వెట్ల మహేష్	కోపాల చైతన్య రెడ్డి	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్ హౌస్, వంటపాక	మునగ-1,మామిడి-1, సీతాఫలం-5, బొప్పాయి -1
28	గ్రామ కంఠం	---	6-35	వెట్ల తులసిరెడ్డి భర్త పొత్తు రెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	వెట్ల రమణమ్మ	వెట్ల మహేష్ రెడ్డి	కోపాల చైతన్య రెడ్డి	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్	సీతా ఫలం-2
29	గ్రామ కంఠం	---	6-20	వెట్ల మహేష్‌రెడ్డి తండ్రి తులసి రెడ్డి	పుంజ	సిసి రోడ్	కోపాల అరవింద రెడ్డి	కోపాల గోవింద రెడ్డి	వెట్ల తులసి రెడ్డి	పెంకిటిల్లు	సీతా ఫలం-2, జామ-2
30	గ్రామ కంఠం	---	6-27	కోపల అర్జున్‌రెడ్డి తండ్రి రాజా రెడ్డి	పుంజ	కోపాల అరవింద రెడ్డి	సిసి రోడ్	కోపాల రాంబాబు రెడ్డి	వెన్నెల దేవి రెడ్డి	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్, మేకలపాక,పశువులపాక వంట పాక, బాత్ రూమ్,	సీతాఫలం-4
31	గ్రామ కంఠం	---	6-28	కోపల అరవింద్‌రెడ్డి తండ్రి రాజా రెడ్డి	పుంజ	వెట్ల మహేష్ రెడ్డి	సిసి రోడ్	కోపాల రాంబాబు రెడ్డి	వెన్నెల మురళీ రెడ్డి	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్, వంట పాక	సీతా ఫలం-4
32	గ్రామ కంఠం	---	6-29	కోపల పెద్దవిశ్వనాథ్‌రెడ్డి తండ్రి పొత్తు రెడ్డి	పుంజ	సిసి రోడ్	ఖాళీ స్థలం	కోపాల చిన్నవిశ్వ నాథరెడ్డి	వాళ్ళ దేవమ్మ	పెంకిటిల్లు, వెదురు మట్టి గోడలు, వంట పాక	సీతా ఫలం-20, చింత-1, బొప్పాయి-3, టేకు-1, నిమ్మ-1
33	గ్రామ కంఠం	---	6-30	కోపల విశ్వనాథ్‌రెడ్డి తండ్రి రాజా రెడ్డి	పుంజ	సిసి రోడ్	ఖాళీ స్థలం	కోపాలపెద్ద శివాజీ రెడ్డి	కోపాల పెద్దవిశ్వ నాథ రెడ్డి	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, ఏసి షీట్‌షెడ్, వంటపాక, మేకలపాక, కిరాణా షాప్	తాడి-2, జామ-1, చింత-1, కరివేపాకు-1
34	గ్రామ కంఠం	---	6-9	కోపల పెదశివాజీరెడ్డి తండ్రి రాజా రెడ్డి	పుంజ	సిసి రోడ్	కోపాల బుచ్చమ్మ	వాళ్ళ లక్ష్మమ్మ	కోపాలపెద్ద విశ్వనా థ రెడ్డి	పెంకిటిల్లు,సిమెంట్‌గోడలు, సిసిఫ్లోరింగ్, మేకలపాక, పశువుల పాక	జామ-1, సీతాఫలం-2, మామిడి-1
35	గ్రామ కంఠం	---	6-56	కోపల రాంబాబురెడ్డి తండ్రి మంగి రెడ్డి	పుంజ	కోపాల గోవింద రెడ్డి	సిసి రోడ్	ఖాళీ స్థలం	కోపాల అర్జున్ రెడ్డి	పెంకిటిల్లు, సిసిఫ్లోరింగ్, వంటపాక,మేకలపాక, పశువుల పాక	సీతాఫలం-10, మామిడి-2, చింత-1, బొప్పాయి -2
36	గ్రామ కంఠం	---	6-4	వెన్నెల భానుమతి భర్త మాధవరెడ్డి	పుంజ	కొట్నేటి కుసుమ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	కోపాల గోవింద రెడ్డి	ఆర్ సిసి స్లాబ్‌బిల్డింగ్, వంట పాక	జామ-1,సీతాఫలం-2, మామిడి-1
37	గ్రామ కంఠం	---	6-45	కొట్నేటి కుసుమ భర్త సత్యనారాయణరెడ్డి	పుంజ	వెన్నెల రామిరెడ్డి	వెన్నెల భానుమతి	ఖాళీ స్థలం	కోపాల గోవిందరెడ్డి	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్	సీతా ఫలం-1
38	గ్రామ కంఠం	---	6-32	వెన్నెలమారుతిరెడ్డి భర్త లచ్చి రెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	వెన్నెల వెంకటే శ్వరరెడ్డి	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్	సీతా ఫలం -4, మామిడి-1, పనస-1, బత్తాయి-1
39	గ్రామ కంఠం	---	6-53	కోపల చైతన్యరెడ్డి తండ్రి కృష్ణ రెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	వెట్ల కమల	వెట్ల రమణమ్మ	కోపాల యశోద	పెంకిటిల్లు	---
40	గ్రామ కంఠం	---	6/63	కోపల చిన్నరాంబాబురెడ్డి తండ్రి సోమిరెడ్డి	పుంజ	సిసి రోడ్	ఖాళీ స్థలం	కిరణం కొట్టు (కోపాల చిన్న విశ్వ నాధరెడ్డి)	దారి	ఏసి షీట్‌షెడ్, సిసిఫ్లోరింగ్	రావి-1
41	గ్రామ కంఠం	---	6-49	కోపల రవికుమార్‌రెడ్డి తండ్రి రాంబాబురెడ్డి	పుంజ	సిసి రోడ్	కొట్ల విమల	కోపాల చిన్న రాంబాబు	గవర్న మెంట్ స్కూల్(ఐరన్ షీట్ షెడ్)	ఏసి షీట్ షెడ్, ఇటుకల సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, వంటపాక, షాప్	చింత-2, మామిడి-2, సీతా ఫలం-5
42	గ్రామ కంఠం	---	6-48	వల్ల బాలకృష్ణరెడ్డి తండ్రి లచ్చి రెడ్డి	పుంజ	సిసి రోడ్	ఖాళీ స్థలం	గవర్న మెంట్ ఐరన్‌షీట్ షెడ్	కిరణం కొట్టు (కోపాల చిన్నవిశ్వ నాధరెడ్డి)	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్, కిరాణా షాప్	చింత-12,కుంకుడు-6, మామిడి-6, పనస-2, సీతా ఫలం-12

వరుస సంఖ్య	రి.సర్వే నెం.	విస్తీర్ణం (Sq.ft)	డోర్ నెం.	రైతు పేరు, తండ్రి/భర్త పేరు	భూమి తరగతి	ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	అందుగల కట్టడము	అందుగల చెట్ల వివరములు
43	గ్రామ కంఠం	---	6-37	కోపల సావిత్రి భర్త బజారు రెడ్డి	పుంజ	సిసి రోడ్	వెట్ల చిరంజీవి రెడ్డి	వెట్ల రాజేశ్వరి	కోపాల దమ యంతి	పెంకిటిల్లు	---
44	గ్రామ కంఠం	---	6-56	కోపల జగదంబా D/o బజారు రెడ్డి	పుంజ	సిసి రోడ్	ఫారెస్ట్	ఖాళీ స్థలం ఫారెస్ట్	కేచ్చేల బాబు రావురెడ్డి	పెంకిటిల్లు	జేడి మామిడి-6
45	గ్రామ కంఠం	---	6-18	వెట్ల నరసింహారెడ్డి తండ్రి దేవి రెడ్డి	పుంజ	వెట్ల చిరంజీవి రెడ్డి	సిసి రోడ్	సిసి రోడ్	వల్ల జానకి	తాటాకు ఇల్లు	మామిడి-1, నిమ్మ-1
46	గ్రామ కంఠం	---	6-39	వెట్ల చిరంజీవిరెడ్డి తండ్రి దేవి రెడ్డి	పుంజ	వెట్ల రాజమ్మ	వెట్ల నరసిం హారెడ్డి	సిసిరోడ్	వల్ల శివాజీ రెడ్డి	పెంకిటిల్లు	మునగ-2,నిమ్మ/దబ్బా -1,చింత-1, గులాబీ జామ -1, నారింజ-1
47	గ్రామ కంఠం	---	6-16	కోపల కిరిరెడ్డి తండ్రి రామి రెడ్డి	పుంజ	సిసి రోడ్	వెట్ల చిరంజీవి రెడ్డి	సిసి రోడ్	వెట్ల రాజేశ్వరి	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్, సిమెంట్ గోడలు, సిసిఫ్లోరింగ్ ఏసిషీట్ వంటపాక, పశువుల పాక	జామ-1, ఎర్రచందనం -3, మామిడి-2, చింత-2, పనస-2
48	గ్రామ కంఠం	---	6-52	వెన్నెల లచ్చిరెడ్డి తండ్రి మంగిరెడ్డి	పుంజ	సిసి రోడ్	దారి ఫారెస్ట్	ఫారెస్ట్	కోపాల కాసిరెడ్డి (వంటపాక)	పెంకిటిల్లు	జేడి మామిడి-6, సీతాఫలం-4, దబ్బా-1, నారింజ-1
49	గ్రామ కంఠం	---	10-30	కచ్చేల బాబురావురెడ్డి తండ్రి రామి రెడ్డి	పుంజ	సిసిరోడ్	ఫారెస్ట్	ఫారెస్ట్	కోపాల యశోద	ఏసి షీట్ షెడ్స్-2, వెదురు మట్టి గోడలు, వంటపాక	మామిడి-1, బొప్పాయి-2
50	గ్రామ కంఠం	---	6-22	కోపల యశోద భర్త ముత్యాలురెడ్డి	పుంజ	సిసి రోడ్	ఫారెస్ట్ (జేడి మామిడి తోట)	కేచ్చేల బాబురా వు రెడ్డి	కేచ్చేల సరోజినీ	పెంకిటిల్లు, వంట పాక	చింత-1, టేకు-1, జేడి మామిడి-2
51	గ్రామ కంఠం	---	6-2	కెచ్చెల సరోజినీ భర్త శ్రీనివాస రెడ్డి	పుంజ	సిసిరోడ్	ఫారెస్ట్	కోపాల యశోద	కేచ్చేల హరిబా బు రెడ్డి	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్ ,బాత్ రూమ్	చింత-1, సీతా ఫలం-2, జేడి మామిడి-3
52	గ్రామ కంఠం	---	6-1	కెచ్చెల హరిబాబురెడ్డి తండ్రి గంగి రెడ్డి	పుంజ	సిసి రోడ్	ఫారెస్ట్	కేచ్చేల సరోజినీ	వాళ్ళ లక్ష్మమ్మ	పెంకిటిల్లు, వంట పాక, బాత్ రూమ్, కిరాణా షాప్	మునగ-2, నిమ్మ-3, మామిడి-1, చింత-1, సీతాఫలం-4, తాడి-2
53	గ్రామ కంఠం	---	6-55	కోట్ల చంద్రశేఖర్‌రెడ్డి తండ్రి భీమి రెడ్డి	పుంజ	సిసి రోడ్	ఫారెస్ట్	కేచ్చేల హరిబాబు రెడ్డి	కోపాలపెద్ద శివాజీ రెడ్డి	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, కిరాణాషాప్	సీతా ఫలం-2
54	గ్రామ కంఠం	---	6-47	వల్ల లక్ష్మమ్మ భర్త వీరప్ప రెడ్డి	పుంజ	సిసి రోడ్	ఫారెస్ట్	కేచ్చేల హరిబాబు రెడ్డి	కోపాల పెద్దశివాజీ రెడ్డి	ఆర్ సిసి స్లాబ్ బిల్డింగ్, సిమెంట్ గోడలు, సిసి ఫ్లోరింగ్, పెంకిటిల్లు, బాత్ రూమ్	కొబ్బరి-1, తాడి-1, పాల చెట్టు -1, సీతా ఫలం-3, కరివేపాకు-1
55	గ్రామ కంఠం	---	6-5	వెన్నెల బాలనందరెడ్డి తండ్రి వేంకటేశ్వరరెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	సిసి రోడ్	వెన్నెల వెంకటేశ్వర రెడ్డి	ఖాళీ స్థలం	పెంకిటిల్లు	సీతా ఫలం-5
56	గ్రామ కంఠం	---	6-33	కోపల శారదమ్మ భర్త బాబురావురెడ్డి	పుంజ	సిసి రోడ్	ఖాళీ స్థలం	కోపాల భరత్ కు మార్ రెడ్డి	వెట్ల నారాయ ణ రెడ్డి	తాటాకు ఇల్లు	---
57	గ్రామ కంఠం	---	7-55	వెట్ల రాజేశ్వరి భర్త దేవిరెడ్డి	పుంజ	సిసి రోడ్	వెట్ల చిరంజీవి రెడ్డి	కోపాల దమ యంతి	కోపాల కాశిరెడ్డి	RCC బిల్డింగ్ సిమెంట్ గోడలు, సి.సి. ఫ్లోరింగ్	సీతాఫలం-1, జామ-4, పాల చెట్టు -1
58	గ్రామ కంఠం	---	7-37	వెన్నెల జయశ్రీ భర్త రామిరెడ్డి	పుంజ	రోడ్	కొట్నేటి కుసుమ	వెన్నెల గోవింద రెడ్డి	ఖాళీ స్థలం	RCC శ్లాబ్ బిల్డింగ్	సీతాఫలం-4
59	గ్రామ కంఠం	---	7-6	కోపల లక్ష్మి భర్త చిన్న రవికుమార్‌రెడ్డి	పుంజ	స్కూల్	ఖాళీ స్థలం	గోదావరి	కోపాల బుల్లబ్బా యి రెడ్డి	తాటాకు ఇల్లు	---
60	గ్రామ కంఠం	---	7-15	వెన్నెల ప్రతాప్‌రెడ్డి తండ్రి వేంకటేశ్వరరెడ్డి	పుంజ	వెన్నెల మూర్తిరెడ్డి	సి.సి.రోడ్	వెన్నెల బాలానం దరెడ్డి	ఖాళీ స్థలం	RCC శ్లాబ్ బిల్డింగ్	మామిడి-1, చింత-2, సీతాఫలం-10
61	గ్రామ కంఠం	---	7-4	కొండ్ల విమల భర్త ప్రసాద్‌రెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	AC షీట్ షెడ్	సీతాఫలం-2
62	గ్రామ కంఠం	---	7-52	వల్ల జానకి భర్తబాలకృష్ణరెడ్డి	పుంజ	వల్ల శివాజీ రెడ్డి	సి.సి.రోడ్	ఖాళీ స్థలం	వెట్ల నరసింహ రెడ్డి	RCC శ్లాబ్ బిల్డింగ్	సీతాఫలం-12, చింత-6, మామిడి-5, జేడి -3, పనస-1
63	గ్రామ	---	7-58	కోపల గోవిందారెడ్డి తండ్రి మంగిరెడ్డి	పుంజ	దారి	కోపాల రాంబా బురెడ్డి	వెట్ల మహే ష్రెడ్డి	వెన్నెల భాను మతి	RCC శ్లాబ్ బిల్డింగ్	సీతాఫలం -4, జామ-2
64	గ్రామ కంఠం	---	7-35	కోపాల బుచ్చమ్మ భర్త రాజిరెడ్డి	పుంజ	కోపాలపెద్ద శివాజీ రెడ్డి	ఖాళీ స్థలం	కోపాలపెద విశ్వనా థరెడ్డి	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు మట్టి గోడలతో	బొప్పాయి-2
65	గ్రామ కంఠం	---	7-60	వల్ల శివాజీరెడ్డి తండ్రి లచ్చిరెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	వల్ల జానకి	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	AC షీట్ షెడ్	మామిడి-5, సీతాఫలం -5,పనస-1, వెలగ-1
66	గ్రామ కంఠం	---	7-57	కోపాల దమయంతి భర్త బజార్‌రెడ్డి	పుంజ	సిసి రోడ్	వెట్ల చిరంజీవి రెడ్డి	గవర్న మెంట్ బాయిషెడ్	కోపాల సావిత్రి	RCC శ్లాబ్ బిల్డింగ్, సిమెంట్ గోడలు, సి.సి. ఫ్లోరింగ్	బొప్పాయి-1, సీతాఫలం -2, మామిడి-2
67	గ్రామ కంఠం	---	---	M.P.U.P.స్కూల్	పుంజ	సిసిరోడ్	కోపాల లక్ష్మి	గోదావరి	సోలార్	RCC శ్లాబ్ బిల్డింగ్	---
68	గ్రామ కంఠం	---	---	సోలార్ పవర్ ప్లాంట్	పుంజ	సిసి రోడ్	కోపాల బుల్లబ్బా యిరెడ్డి	స్కూల్	వెట్ల నారాయ ణరెడ్డి	ఐరన్ షీట్ షెడ్ విత్ ఐరన్ వాల్స్	---
69	గ్రామ కంఠం	---	---	శ్రీ రామకృష్ణముని మఠం(శివాలయం)	పుంజ	కాలువ	కాలువ	ఖాళీ స్థలం	కాలువ	గుడి	మామిడి-500, పనస-500, కొబ్బరి -6, రావి-1, చింత-1,బత్తాయి-10, సపోటా-20, నిమ్మ-10, జామ-10,నాగమల్లి-3, మందార-2, రామాఫలం-4

బొగ్గు గనులు, ఇనుప రాయి, పలక రాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భూమిలో గాని వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూ భాగములను మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- **ఎస్.సరళ వందనం,**
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

విశాఖకు ఉజ్వల భవిష్యత్

- సమ్మిళిత ఆర్థిక విధానాలు, మిషన్ మోడ్ ప్రాజెక్టుల ద్వారా మరిన్ని ప్రయోజనాలు
- గ్రోత్ హబ్ ప్రాంతీయ సదస్సులో నీతి ఆయోగ్ ప్రత్యేక కార్యదర్శి అనారాయ్



దొండపర్తి (విశాఖ దక్షిణ): దేశంలోనే అత్యుత్తమ నగరాల్లో విశాఖ ఒకటని, అన్నిరకాల వనరులూ కేంద్రీకృతమైన ఈ నగరానికి ఉజ్వల భవిష్యత్ ఉందని నీతి ఆయోగ్ ప్రత్యేక కార్యదర్శి అనారాయ్ పేర్కొన్నారు. నీతి ఆయోగ్ గ్రోత్ హబ్ ప్రాంతీయ సమావేశాన్ని సోమవారం వీఎంఆర్డీఏ సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రణాళికా విభాగం కార్యదర్శి గిరిజా శంకర్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి విశాఖలో ఉన్న అభివృద్ధి అవకాశాలు, సువిశాలమైన సముద్ర తీరం, పర్యాటక ప్రాజెక్టులపై కలెక్టర్ మల్లికార్జున పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనారాయ్ మాట్లాడుతూ.. సమ్మిళిత ఆర్థిక విధానాలు, మిషన్ మోడ్ ప్రాజెక్టుల అమలు ద్వారా మరిన్ని ప్రయోజనాలు పొందేందుకు పుష్కలమైన అవకాశాలు విశాఖకు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. బీచ్ టూరిజం, టెంపుల్ టూరిజంపై మరింత దృష్టి సారించాలని సూచించారు. విదేశీ పర్యాటకులను మరింత ఆకర్షించేలా, వారు ఇక్కడ ఎక్కువ రోజులు బస చేసేలా వినూత్న రీతిలో పర్యాటక ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని చెప్పారు.

2047 నాటికి గ్రోత్ హబ్‌లుగా 20 నగరాలు

2030, 2047 ఆర్థిక సంవత్సరాల నాటికి దేశంలో 20 నగరాలను గ్రోత్ హబ్‌లుగా గుర్తించి అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని అనారాయ్ తెలిపారు. ముందుగా దేశంలో నాలుగు గ్రోత్ హబ్‌లు గుర్తించామని వెల్లడించారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా ముంబై, సూరత్, వారణాసితోపాటు విశాఖ నగరాన్ని కూడా గ్రోత్ హబ్‌గా ఎంపిక చేశామని చెప్పారు. విశాఖ వంటి మహానగరాలు దేశ అభివృద్ధికి చోదక శక్తిగా నిలుస్తాయన్నారు. విశాఖ జిల్లాకు అనుబంధంగా ఉన్న కోస్తా ప్రాంతంలోని మిగిలిన జిల్లాల్లో మౌలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రణాళికా విభాగం సెక్రటరీ గిరిజా శంకర్ కోస్తా జిల్లాల్లో అవలంబిస్తున్న ఆర్థిక విధానాలు, చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టులను వివరించారు. కలెక్టర్ ఎ.మల్లికార్జున, నీతి ఆయోగ్ నేషనల్ అడ్వైజర్ పార్థసారథిరెడ్డి, మికెన్సీ సంస్థ ప్రతినిధి అఖిలేశ్ బాబెల్, విజయనగరం, అనకాపల్లి కలెక్టర్లు ఎస్.నాగలక్ష్మి, రవి పట్టన్‌శెట్టి, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, సీతంపేట ఐటీడీఏ పీవో కల్పనా కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో జాతీయ ఉపకార పరీక్ష హాల్‌టికెట్లు

సాక్షి, అమరావతి: ఈ విద్యా సంవత్సరానికి (2023-24) నిర్వహించే జాతీయ ఉపకార పరీక్ష (ఎన్ఎంఎంఎస్) హాల్ టికెట్లను ఆన్‌లైన్‌లో ఉంచినట్లు పాఠశాల విద్యా శాఖ పరీక్షల విభాగం డైరెక్టర్ దేవానందరెడ్డి చెప్పారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్లను www.bse.ap.gov.in వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. డిసెంబర్ 3న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ పరీక్ష ఉంటుందన్నారు. జాతీయ ఉపకార పరీక్షకు గతేడాది ఎనిమిదో తరగతి చదివే 78 వేల మంది దరఖాస్తు చేసుకోగా, ఈ విద్యా సంవత్సరం 81,000 మంది దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు. ప్రతిభ గల విద్యార్థులకు ఆర్థికంగా చేయూత అందించేందుకు ఈ పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో ఎంపికైనవారికి ఇంటర్ వరకు ఏడాదికి రూ.12 వేల చొప్పున ఉపకార వేతనం అందుకుంటారు. ఈ పరీక్ష ద్వారా దేశ వ్యాప్తంగా లక్ష మంది విద్యార్థులను ఎంపిక చేయగా, ఏపీ నుంచి 4,078 మందికి స్కాలర్‌షిప్ ఇస్తారు.

విజయవాడ మీదుగా వెళ్లే పలు రైళ్ల రద్దు



రైల్వేస్టేషన్ (విజయవాడ పశ్చిమ): దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌లో జరుగుతోన్న నిర్వహణ పనుల కారణంగా పలు రైళ్లను పూర్తిగానూ, పాక్షికంగా రద్దు చేయడంతో పాటు మరికొన్నింటిని దారి మళ్లించినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈ నెల 20 నుంచి 26 వరకు కాకినాడ పోర్టు-విశాఖ(17267/17268), రాజమండ్రి-విశాఖ (07466/07467), మచిలీపట్నం-విశాఖ (17220/17219), గుంటూరు-రాయగడ (17243/17244), గుంటూరు-విశాఖ (17239/17240), బిట్రగుంట-విజయవాడ (07977/07978), బిట్రగుంట-చెన్నై సెంట్రల్ (17237/17238), విజయవాడ-తెనాలి (07279/07575), విజయవాడ-ఒంగోలు (07461/07576), విజయవాడ-గూడూరు (07500/07458) రైళ్లను పూర్తిగా రద్దు చేశారు.

పాక్షికంగా రద్దైనవి: ఈ నెల 20 నుంచి 26 వరకు మచిలీపట్నం-విజయవాడ (07896), విజయవాడ-మచిలీపట్నం (07769), నర్సాపూర్-విజయవాడ (07863), విజయవాడ-మచిలీపట్నం (07866), మచిలీపట్నం-విజయవాడ (07770), విజయవాడ-భీమవరం (07283), మచిలీపట్నం-విజయవాడ (07870), విజయవాడ-నర్సాపూర్ (07861) రైళ్లను విజయవాడ-రామవరప్పాడు మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

దారి మళ్లించిన రైళ్లు: ఈ నెల 25న భావ్‌నగర్-కాకినాడ పోర్టు (12756), ఈ నెల 22, 24 తేదీల్లో బెంగళూరు-గౌహతి (12509), ఈ నెల 22, 24, 25 తేదీల్లో ఛత్రపతి శివాజీ టర్మినల్-భువనేశ్వర్ (11019), ఈ నెల 21 నుంచి 26 వరకు ధన్‌బాద్-అలిప్పి (13351), ఈ నెల 25న హతియా-బెంగళూరు (18637) 26న హతియా-బెంగళూరు (12835), 24న టాటా-బెంగళూరు (12889), ఈ నెల 23న టాటా-యశ్వంత్‌పూర్ (18111) రైళ్లు విజయవాడ, గుడివాడ, భీమవరం జంక్షన్, నిడదవోలు స్టేషన్‌ల మీదుగా దారి మళ్లించారు.

శబరిమలకు ప్రత్యేక రైళ్లు: శబరిమలకు ఈ నెల 26, డిసెంబర్ 3న సికింద్రాబాద్-కొల్లం (07129), ఈ నెల 28, డిసెంబర్ 5న కొల్లం-సికింద్రాబాద్ (07130), ఈ నెల 26, డిసెంబర్ 3న నర్సాపూర్-కొట్టాయం (07119), ఈ నెల 27, డిసెంబర్ 4న కొట్టాయం-నర్సాపూర్ (07120), ఈ నెల 22, 29, డిసెంబర్ 6న కాచిగూడ-కొల్లం (07123), ఈ నెల 24, డిసెంబర్ 1, 8 తేదీల్లో కొల్లం-కాచిగూడ (07124), ఈ నెల 23, 30న కాకినాడ టౌన్-కొట్టాయం (07125), ఈ నెల 25, డిసెంబర్ 2న కొట్టాయం-కాకినాడ టౌన్ (07126), ఈ నెల 24, డిసెంబర్ 1న సికింద్రాబాద్-కొల్లం (07127), ఈ నెల 25, డిసెంబర్ 2న కొల్లం-సికింద్రాబాద్ (07128) రైళ్లను నడపనున్నారు.

విద్యుత్ చార్జీలపై 'ఈనాడు' దుష్ప్రచారం

- ఇంధన సర్దుబాటు చార్జీలు మాత్రమే ప్రజల నుంచి వసూలు
- విద్యుత్ పంపిణీ సంస్థల నష్టాల భర్తీ కోసం బిల్లులు పెంచట్లేదు
- ఈ చార్జీలు కూడా చంద్రబాబు హయాంలోనివే
- విద్యుత్ చార్జీలను టెలిస్కోపిక్ విధానంలో లెక్కిస్తారు
- గృహ విద్యుత్ చార్జీలు యూనిట్‌కు రూ.1.90 పైసలు నుంచి మొదలు
- ఈ మాత్రం కూడా తెలుసుకోలేని స్థితిలో ఈనాడు
- స్పష్టం చేసిన ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పద్మాజనార్దనరెడ్డి



సాక్షి, అమరావతి: విద్యుత్ సర్వీస్ నంబర్ ఉండదు.. ఏ వినియోగదారుడికి ఏ సమస్య వచ్చిందో రాయరు.. ఎలాంటి ఆధారాలు ఉండవు.. ఎక్కడా వాస్తవాలు కనపడవు.. కేవలం రాష్ట్ర ప్రభుత్వంపై బురదజల్లడం, విద్యుత్ సంస్థల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడమే లక్ష్యంగా రామోజీరావు తప్పుడు కథనాలను ఈనాడులో అచ్చేస్తున్నారు. ఆ క్రమంలోనే 'తక్కువ వాడినా.. వడ్డనే' అనే శీర్షికతో అర్థంలేని ఓ కథనం అచ్చేశారని సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీసీపీడీసీఎల్) సీఎండీ జె. పద్మాజనార్దనరెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వాస్తవాలిలా ఉన్నాయి.. విద్యుత్ సర్దుబాటు, ట్రూ అప్, ఇంధన కొనుగోలు చార్జీలు, ఏ ఇతర చార్జీలయినా ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) నిబంధనలకు లోబడే విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)లు వసూలు చేస్తున్నాయి. కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా ఆర్థిక సంవత్సరం కాలానికి ఇంధన సర్దుబాటు చార్జీలు మాత్రమే ప్రజల నుండి సేకరిస్తున్నాయి. అంతేగానీ డిస్కంల నష్టాలు భర్తీ చేసుకోవడానికి, వినియోగదారుడిని ఆందోళనలోకి నెట్టి వేయడానికి కాదు. డిస్కంలు విద్యుత్ టారిఫ్ ప్రకారమే చార్జీలు విధిస్తాయి. గృహ విద్యుత్ వినియోగదారులకు రూ.6.34 అని ఈనాడు ఓ కొత్త రేటు రాసుకొచ్చింది. అది పచ్చి అబద్ధం. విద్యుత్ చార్జీలు టెలిస్కోపిక్ విధానంలో లెక్కిస్తారు. అంటే గృహ విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ చార్జీలు యూనిట్‌కు రూ.1.90 పైసలు నుంచి మొదలవుతుంది. ఈ మాత్రం కూడా తెలుసుకోలేని స్థితిలో ఉన్న ఈనాడు గాలి వార్తను అచ్చేసింది. గత ప్రభుత్వ హయాంలో నిబంధనల మేరకు చెల్లించని ఇంధన సర్దుబాటు ఛార్జీలు ఏపీఈఆర్సీ నిబంధనల మేరకు ఇప్పుడు వసూలు చేస్తున్నాం. టీడీపీ హయాంలో ఇవన్నీ సక్రమంగా వసూలు చేసి ఉంటే ఇప్పుడు ఈ అవసరం వచ్చేది కాదు. అయినప్పటికీ గృహ, వాణిజ్య విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ టారిఫ్ ఆర్డర్స్ ప్రకారమే చార్జీలు ఉంటాయి. తప్పుడు వార్తలు రాస్తున్న ఈనాడు రామోజీరావు ఇప్పటికైనా వాస్తవాలను గమనించాలి. ప్రజలకు నిజాలను వివరించాలి.

క్లుప్తంగా...

ఏపీ వైద్య శాఖకు రెండు అవార్డులు



కమిషనర్ నివాస్‌కు కేంద్రం అందించిన అవార్డును అందజేస్తున్న అధికారుల బృందం

సాక్షి, అమరావతి: శిశువులు, చిన్న పిల్లలకు అత్యంత నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వైద్యసేవలు అందిస్తున్న ఆంధ్రప్రదేశ్ వైద్య శాఖకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అవార్డు వరించింది. దేశంలోనే అత్యధిక ఆస్పత్రులకు ముస్కాన్ గుర్తింపు కలిగిన రాష్ట్రాల విభాగంలో ఏపీకి మొదటి అవార్డు దక్కింది. పిల్లల్లో డయేరియా నియంత్రణకు చేపట్టే ఇంటెన్సిఫైడ్ డయేరియా కంట్రోల్ ఫోర్ట్‌నైట్ (ఐడీసీఎఫ్)–2022లో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు మరో అవార్డు లభించింది. ఈ రెండు అవార్డులను ఢిల్లీలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ శోభనా గుప్తా చేతుల మీదుగా మన అధికారులు అందుకున్నారు. కేంద్రం అందించిన అవార్డులను చైల్డ్ హెల్త్ ప్రోగ్రామ్ మేనేజర్ అర్జునరావు, ఎన్‌హెచ్‌ఎం ఎస్పీఎం డాక్టర్ వి.రవికిరణ్ బృందం సోమవారం ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ నివాస్‌కు అందజేశారు.

పదో తరగతి పరీక్ష ఫీజు గడువు పెంపు

డిసెంబర్ 14 వరకూ అవకాశం

సాక్షి, అమరావతి: ఎస్ఎస్‌సీ–2024 పబ్లిక్ పరీక్షలకు సంబంధించి పరీక్ష ఫీజు చెల్లించడానికి, ఆన్‌లైన్ అప్లికేషన్స్ సబ్మిట్ చేసే గడువును పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆలస్య రుసుము లేకుండా ఈ నెల 30 వరకు, రూ.50 ఆలస్య రుసుముతో డిసెంబర్ 1 నుంచి 4 వరకు, రూ.200 ఆలస్య రుసుముతో 5 నుంచి 9 వరకు, రూ.500 ఆలస్య రుసుముతో 10 నుంచి 14 వరకు ఫీజు చెల్లించవచ్చు.

ఏపీ 'పీఎస్పీ' ప్రాజెక్టులు భేష్

రూర్కీ ప్రొఫెసర్ అరుణ్ కుమార్ ప్రశంసలు



సాక్షి, అమరావతి: పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి, వినియోగానికి ప్రాధాన్యమిస్తూ ఏపీ ప్రభుత్వం చేపడుతున్న పంప్డ్ స్టోరేజ్ పవర్ (పీఎస్పీ) ప్రాజెక్టులకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తోంది. ఈ ప్రాజెక్టులపై ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (రూర్కీ) ప్రొఫెసర్ అరుణ్ కుమార్ ప్రశంసలు కురిపించారు. ఈ ఏడాది జూలై నుంచి కేంద్ర విద్యుత్ శాఖ హైడ్రో రీసెర్చ్ కమిటీ చైర్మన్‌గా కూడా వ్యవహరిస్తున్న ఆయన ఏపీలో పీఎస్పీ ప్రాజెక్టులకు నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తున్న ఏపీ నూతన పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (ఎన్ఆర్ఈడీసీఏపీ) వీసీ అండ్ ఎండీ ఎస్.రమణారెడ్డికి సోమవారం ఈ–మెయిల్ పంపించారు. రాష్ట్రంలోని పీఎస్పీ ప్రాజెక్టులను పరిశీలించి, వాటి కోసం గుర్తించిన స్థలాలను సందర్శించిన అనంతరం ఆయన ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని, నెడ్‌క్యాప్‌ను అభినందించారు.

పాలకొల్లులో జనసేన, టీడీపీ మధ్య మాటల తూటాలు

పాలకొల్లు సెంట్రల్ : పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం చందపర్రులో సోమవారం నిర్వహించిన టీడీపీ, జనసేన నియోజకవర్గ ఆత్మీయ సమావేశం ఇష్టం లేని కాపురంలా సాగింది. ఉదయం 9.30 గంటలకు జరగాల్సిన సమావేశం.. 11.30 గంటలకు ప్రారంభమైంది. స్థానిక టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ తమ టీడీపీ నాయకులు చాలా క్రమశిక్షణగా ఉంటారని, తమవాళ్లు తొందరగా ఫేక్ వార్తల జోలికెళ్లరంటూ జనసైనికులకు చురకలంటించారు. జనసేన నేత, సినీ నిర్మాత బన్నీ వాసు మాట్లాడుతూ జనసైనికులు చాకుల్లాంటి కుర్రాళ్లని, చాలా షార్ప్‌గా ఉంటారన్నారు. తమవాళ్ల కత్తికి రెండు వైపులా పదునుంటుందంటూ హెచ్చరించారు. 'మా వాళ్లతో జాగ్రత్త.. లేదంటే తెగుతుంది' అంటూ హెచ్చరించారు. ఇక సమావేశం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో చంద్రబాబు బొమ్మ పెద్దదిగా, పవన్ బొమ్మ చిన్నదిగా వేయడం జనసైనికులు అవమానంగా భావించారు. దీంతో కొందరు నాయకులు వేదిక పైకి కూడా ఎక్కలేదు.

జనసేనతోనే మా ప్రయాణం

దగ్గుబాటి పురందేశ్వరి

ఒంగోలు సెంట్రల్: ఎన్డీఏ మిత్రపక్షంగా ఉన్నందున ఆంధ్రప్రదేశ్‌లో జనసేనతోనే బీజేపీ ప్రయాణం కొనసాగుతుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేశారు. ఆ మేరకు రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఒంగోలులోని విష్ణుప్రియ కన్వెన్షన్ సెంటర్లో సోమవారం నిర్వహించారు. పురందేశ్వరి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక, అవినీతి, విధ్వంసకర పాలనపై బీజేపీ ఉద్యమం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో చర్చించిన పలువిషయాలను బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, అధికార ప్రతినిధి లంకా దినకర్, పాతూరి నాగభూషణం వివరించారు. పార్టీ నేతలు బీఎల్ సంతోష్, శివప్రకాశ్, వై.సత్యకుమార్, జీవీఎల్ నరసింహారావు, సీఎం రమేష్, సోము వీర్రాజు పాల్గొన్నారు.

మత్స్యకారులకు మరింత మేలు..

రూ.94.75 కోట్లతో పులికాట్ ముఖద్వారం పునరుద్ధరణ

- రాయదరువు వద్ద రూ.23.93 కోట్లతో ఫిష్‌ల్యాండింగ్ సెంటర్
- నేడు సీఎం వైఎస్ జగన్ చేతుల మీదుగా శంకుస్థాపన
- ఓఎన్‌జీసీ పైపులైన్ బాధిత మత్స్యకారులకు రూ.161.86 కోట్లు
- బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు జమ చేయనున్న సీఎం జగన్

సాక్షి, అమరావతి: మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేస్తోంది. మంగళవారం ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా మత్స్యకారులకు మరింత మేలు చేసేందుకు వీలుగా మరో మూడు ప్రతిష్టాత్మక కార్యక్రమాలకు సీఎం వైఎస్ జగన్ శ్రీకారం చుట్టనున్నారు. తిరుపతి జిల్లా రాయదరువు వద్దగల మాంబట్టు ఎస్ఈజెడ్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభ ప్రాంగణం వద్ద నుంచే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు.

ఎఫ్ఎల్‌సీ ఏర్పాటుతో 500 బోట్లు నిలుపుకొనే అవకాశం

తిరుపతి జిల్లా వాకాడు మండలం రాయదరువు వద్ద రూ.23.93 కోట్లతో నిర్మించతలపెట్టిన ఫిష్ ల్యాండింగ్ సెంటర్(ఎఫ్ఎల్‌సీ)కు సీఎం జగన్ శంకుస్థాపన చేస్తారు. ఈ సెంటర్ ఏర్పాటుతో ఒకేసారి సురక్షితంగా 500 మోటరైజ్డ్, మెకనైజ్డ్ బోట్లు నిలుపుకొనే అవకాశం ఏర్పడుతుంది. దెబ్బతిన్న బోట్లకు ఫిష్ ల్యాండ్ సెంటర్ వద్ద మరమ్మతులు చేసుకునే వెసులుబాటు కలుగుతుంది. తద్వారా 20 వేల మత్స్యకార కుటుంబాలు లబ్ధి పొందనున్నారు. ఈ సెంటర్ కోసం 5 ఎకరాల స్థలాన్ని కేటాయించారు.



సిద్ధమైన సభా ప్రాంగణం

54 నెలల్లో రూ.4,485.98 కోట్ల మేర లబ్ధి

ఈ 54 నెలల్లో మత్స్యకారుల సంక్షేమం కోసం సీఎం జగన్ ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా 2,18,153 మంది మత్స్యకార కుటుంబాలకు అక్షరాల రూ.4,485.98 కోట్ల మేర లబ్ధి చేకూర్చింది. మరో వైపు వేటకు వెళ్లే మత్స్యకారుల స్థితిగతులను మెరుగుపరిచి వలసలను అరికట్టే లక్ష్యంతో రూ.3,793 కోట్లతో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ కేంద్రాలను నిర్మిస్తోంది. రూ.11 వేల కోట్లతో రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట, కాకినాడ గేట్ పోర్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.

పులికాట్ ముఖ ద్వారం పునరుద్ధరణ


మరోవైపు దశాబ్దాలుగా నెలకొన్న పులికాట్ సమస్యకు మోక్షం కలగనుంది. ఏపీ పరిధిలో 400 చదరపు కిలో మీటర్లు, తమిళనాడు వైపు మరో 61 చదరపు కిలోమీటర్ల మేర ఈ సరస్సు విస్తరించి ఉంది. మూసుకు పోయిన సరస్సు ముఖ ద్వారం పునరుద్ధరణ పనులను రూ.94.75 కోట్లతో శ్రీకారం చుడుతున్నారు. తద్వారా 20 వేలకు పైగా మత్స్యకార కుటుంబాలకు లబ్ధి చేకూరుతుంది.

ఓఎన్జీసీ పైపులైన్ బాధితులకు నాల్గో విడత సాయం

అలాగే ఓఎన్‌జీసీ, జీఎస్పీసీ సంస్థల పైప్‌లైన్ పనుల కారణంగా 40,012 మంది జీవనోపాధి కోల్పోగా.. జీఎస్పీసీ పైపులైన్ వల్ల ఉపాధి దెబ్బతిన్న 16,554 మందికి రూ.78.22 కోట్ల సాయాన్ని ఇప్పటికే చెల్లించారు. అదే విధంగా ఓఎన్‌జీసీ పైపులైన్ వల్ల ఉపాధి కోల్పోయిన 23,458 మందికి ఇప్పటికే మూడు విడతల్లో రూ.323.72 కోట్ల పరిహారాన్ని జమ చేశారు. తాజాగా నాల్గో విడతగా ఒక్కొక్కరికి రూ.11,500 చొప్పున.. ఆర్నెల్లకు రూ.69 వేల చొప్పున రూ.161.86 కోట్ల సాయాన్ని సీఎం జగన్ బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు జమ చేయనున్నారు. ఈ మొత్తంతో కలిపి మొత్తం ఓఎన్‌జీసీ పైపులైన్ నిర్మాణం వల్ల ఉపాధి కోల్పోయిన 23,458 మందికి రూ.485.58 కోట్ల పరిహారం చెల్లించినట్టవుతుంది.

అక్కడకంటే.. ఇక్కడే తక్కువ

- స్పిన్నింగ్ మిల్లులపై విద్యుత్ భారమంటూ ఈనాడు అసత్య కథనం
- రాష్ట్రంలో స్పిన్నింగ్ మిల్లులకు యూనిట్ రూ.5.85కు విద్యుత్ సరఫరా





సాక్షి, అమరావతి: తెలంగాణతో పోల్చుతూ ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ చార్జీలు ఎక్కువగా ఉన్నాయని నమ్మించబోయిన 'ఈనాడు' అడ్డంగా దొరికిపోయింది. మన రాష్ట్రంలో స్పినింగ్ మిల్లులకు తెలంగాణకంటే తక్కువకు విద్యుత్ సరఫరా చేస్తున్నా, అక్కడే తక్కువంటూ ఓ తప్పుడు కథనం ఇచ్చింది. 'చిక్కుల్లో దారం.. సర్కారు చోద్యం' శీర్షికన సోమవారం ఈనాడు ప్రచురించిన కథనం పచ్చి అబద్ధమని సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీసీపీడీసీఎల్) సీఎండీ జె. పద్మాజనార్దనరెడ్డి చెప్పారు. 'స్పిన్నింగ్ మిల్లులకు గతంలో యూనిట్ రేటు రూ.5.85 పైసలు ఉండేది. ఇప్పుడూ అదే రేటు వసూలు చేస్తున్నాం. యూనిట్‌కి రూ.8.35 వసూలు చేస్తున్నారని ఈనాడు రాసింది పూర్తిగా అవాస్తవం. ఇది ఈనాడు పత్రిక అవగాహన లేమికి నిదర్శనం. ఇలాంటి అసత్య కథనాలు విద్యుత్ సంస్థలు, పారిశ్రామిక వినియోగదారుల మధ్య సత్సంబంధాలను దెబ్బతీస్తాయి. నిజానికి రాష్ట్రంలో యూనిట్ రేటు రూ.5.85 పైసలు ఉండగా తెలంగాణలో యూనిట్‌కు రూ.7.15 పైసలు వసూలు చేస్తున్నారు. ఇది తెలంగాణకంటే తక్కువకు సరఫరా చేస్తున్నట్లా? ఎక్కువకా? ఇలా తప్పుడు కథనాలతో ప్రజలను ఎందుకు తప్పుదోవ పట్టిస్తున్నారు? కేవలం స్పిన్నింగ్ మిల్లులకు ఊతమివ్వాలనే ఉద్దేశంతో ఆ పరిశ్రమలపై ఏమాత్రం భారం లేకుండా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రూ.5.85 పైసలు మాత్రమే వసూలు చేస్తోంది. అలాగే విద్యుత్ సర్దుబాటు చార్జీలు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి నిబంధనలు, ఆదేశాల మేరకు వసూలు చేస్తాము. స్పిన్నింగ్ మిల్లులు మూతపడటానికి విద్యుత్ చార్జీల భారమే కారణమనడం కూడా సత్యదూరం. వాస్తవానికి ముడిసరుకు అందుబాటులో లేకపోవడం, మార్కెట్ దెబ్బతినడం, ఇతర దేశాల్లో యుద్ధ, అనిశ్చితి పరిస్థితులు, ఆర్థిక ఇబ్బందులు వంటి కారణాలు స్పిన్నింగ్ పరిశ్రమల మనుగడపై ప్రభావం చూపి ఉండవచ్చు. దీనికి కరెంటు బిల్లులను ముడిపెట్టి రామోజీ తన పత్రికలో అర్థం లేని కథనం ప్రచురించారు' అని ఆయన తెలిపారు.

రైతు పథకాలకు కోతలంటూ కారుకూతలా?

భరోసా ఎగ్గొట్టారంటూ రామోజీరావు తప్పుడు రాతలు



సాక్షి, అమరావతి: సంతృప్తస్థాయిలో అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నా రామోజీరావు మాత్రం రాష్ట్ర ప్రభుత్వంపై విషం చిమ్మడం ఆపడంలేదు. వాస్తవాలను కప్పిపుచ్చుతూ 'రైతు పథకాలకు కోత పెట్టడం.. విప్లవాత్మక పాలనా?' అంటూ అబద్ధాలను అచ్చేసి ప్రభుత్వంపై సోమవారం తన 'ఈనాడు' పత్రికలో బురద జల్లే ప్రయత్నం చేశారు. అసలు కోతలంటే ఏమిటో మీ చంద్రబాబును అడిగితే.. రైతుల రుణాలను బేషరతుగా మాఫీ చేస్తామని, వడ్డీలేని రుణాలు అందిస్తామని చేసిన వాగ్దానాలను తుంగలో తొక్కిన విధానాన్ని వివరిస్తాడు. అలాగే రైతులకు సున్నావడ్డీలో పెట్టిన బకాయిల వివరాలు చెబుతాడు. అంతేగానీ అర్హతే కొలమానంగా పార్టీలు, ప్రాంతాలు, కులమతాలకతీతంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్న ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తే ఆ రైతులే మీ పనిపడతారు. రైతులకు అన్ని విధాల అండగా ఉంటూ చేయిపట్టుకుని ముందుకు నడిపిస్తోంది ఈ ప్రభుత్వం. రైతులకు పథకాలను పంపిణీ చేసే ముందు అర్హుల జాబితాలను ఆర్బీకేల్లో సామాజిక తనిఖీల్లో ప్రదర్శిస్తున్నారు. అర్హత ఉండి జాబితాల్లో చోటుదక్కని వారికి మరో అవకాశం కల్పించడమే కాదు.. వారికి ఏటా రెండు విడతల్లో అదనంగా సంక్షేమ ఫలాలు దక్కేలా చేస్తున్నారు. నిజంగా కోతలు పెట్టే ఉద్దేశం ఉంటే ఇలా బూతద్దం పెట్టి మరీ వెతికి ఇవ్వాల్సిన అవసరం లేదు. చంద్రబాబు మాదిరిగా ఏదో సాకుతో కోతలు పెట్టొచ్చు.

ఏటా పెరుగుతున్న లబ్ధిదారులు కన్పించలేదా?

వైఎస్సార్ రైతు భరోసా కింద రైతులకు ఏటా రూ. 12,500 కోట్ల పెట్టుబడి సాయం అందిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీకి మిన్నగా ఏటా మూడు విడతల్లో రూ. 13,500 చొప్పున ప్రభుత్వం అందిస్తోంది. పైగా దేశంలో మరెక్కడా లేని విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కౌలురైతు కుటుంబాలతోపాటు అటవీ భూముల సాగుదారులకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా రూ.13,500 చొప్పున జమ చేస్తోంది. ఇప్పటి వరకు 53.53 లక్షల మందికి రూ.33,209.81 కోట్ల పెట్టుబడి సాయం అందించారు. ఈ లెక్కన చూస్తే 2019–20తో పోలిస్తే 2023–24 నాటికి 6,83,530 మంది భూ యజమానులు అదనంగా లబ్ధిపొందారు. వీరిలో 5,88,811 మంది భూ యజమానులు ఉండగా, 51,418 మంది కౌలుదారులు, 43,301 మంది అటవీ భూసాగుదారులకు అదనంగా లబ్ధి చేకూరింది. నిజంగా కోత పెట్టే ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటే ఇలా ఏటా లక్షలాది మందికి అదనంగా లబ్ధి ఏ విధంగా కలిగిందో 'ఈనాడు'కే తెలియాలి.

బీమాతో ధీమా ఇదీ..

రైతులపై పైసా భారం పడకుండా ఈ–క్రాప్ నమోదే ప్రామాణికంగా నోటిఫైడ్ పంటలన్నింటికీ వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం ద్వారా రక్షణ కల్పిస్తోంది ప్రభుత్వం. టీడీపీ హయాంలో 30.85 లక్షల మందికి రూ.3,411.20 కోట్ల బీమా పరిహారం ఇస్తే.. ఈ నాలుగున్నరేళ్లలో 54.48 లక్షల మందికి రూ.7,802.05 కోట్ల బీమా పరిహారం ఇచ్చారు. ఖరీఫ్–21 సీజన్‌లో 15.61 లక్షల మందికి రూ.2,977.82 కోట్ల పరిహారం జమ చేయగా, ఇదే సీజన్‌లో అర్హత ఉండి సాంకేతిక కారణాల వల్ల లబ్ధిపొందని 28,010 మంది రైతులను జల్లెడ పట్టి మరీ రూ. 187.18 కోట్ల మేర బీమా పరిహారం జమ చేశారు.

పారదర్శకంగా ఇన్‌పుట్ సబ్సిడీ, సున్నా వడ్డీ రాయితీ

విపత్తులవేళ నష్ట పోయిన రైతులకు అత్యంత పారదర్శకంగా పంట నష్ట పరిహారం(ఇన్‌పుట్ సబ్సిడీ) ప్రభుత్వం జమ చేస్తోంది. ఇలా 2019 నుంచి ఇప్పటి వరకు 22.85 లక్షల మంది రైతులకు రూ. 1,976.55 కోట్ల పెట్టుబడి రాయితీని విడుదల చేసింది. గతేడాది అర్హత ఉండి పరిహారం దక్కని 65,851 మందికి రూ. 63.25 కోట్ల పరిహారాన్ని జమ చేశారు. రూ. లక్షలోపు రుణం తీసుకొని సకాలంలో చెల్లించిన రైతులకు సున్నావడ్డీ పంట రుణాల పథకం కింద వడ్డీ రాయితీని వారి ఖాతాల్లోనే జమచేస్తోంది. 2014–18 మధ్య 39.07 లక్షల మందికి చంద్రబాబు ప్రభుత్వం ఎగ్గొట్టిన రూ. 1,180.66 కోట్ల బకాయిల సొమ్మును జమ చేసింది. గడిచిన నాలుగున్నర ఏళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 73.88 లక్షల మందికి రూ. 1,834.55 కోట్లు చెల్లించింది. అర్హత ఉండి రాయితీ పొందని 85,499 మందికి సామాజిక తనిఖీల్లో గుర్తించి, రూ. 18.32 కోట్ల వడ్డీ రాయితీని అందించింది. నిజంగా కోత పెట్టే ఆలోచనే ఉంటే.. గత ప్రభుత్వం ఎగ్గొట్టిన బకాయిలను చెల్లించేదా?.

రైతుల నిరంతర సేవలో ఆర్బీకేలు

విత్తనం నుంచి పంట విక్రయం వరకు రైతులను చేయిపట్టి నడిపించేందుకు గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకే) ప్రపంచ స్థాయి ఖ్యాతిని గడించాయి. రాష్ట్రంలో 10,778 ఆర్బీకేల్లో వ్యవసాయ, ఉద్యాన, పట్టు, పశుసంవర్ధక, మత్స్యసహాయకులు సేవలందిస్తున్నారు. ఆర్బీకేల ద్వారా నాణ్యమైన సర్టిఫై చేసిన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు, పశుగ్రాసం, దాణా, ఆక్వా ఫీడ్, సీడ్‌లను రైతులకు సరఫరా చేస్తోంది. తక్కువ అద్దెకే సన్న, చిన్నకారు రైతులకు యంత్రాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. 10,444 గ్రామ స్థాయి, 492 క్లస్టర్ స్థాయి యంత్రసేవ కేంద్రాల్లో యంత్ర పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. వీటి కోసం రూ.366.25 కోట్ల రాయితీని ప్రభుత్వం భరించింది. ఇప్పటి వరకు 4.67 లక్షల మంది రైతులు 13.28 లక్షల ఎకరాలలో వ్యవసాయ పనులకు యంత్రాలను వినియోగించుకున్నారు. మరోవైపు ఆర్బీకే సేవలకు అంతరాయం కలుగకుండా ఉండేందుకు అద్దెల చెల్లింపు కోసం ఇటీవల రూ.32.97 కోట్ల నిధులు విడుదల చేశారు. ఇవన్నీ తెలిసి కూడా ప్రజలను మభ్యపెట్టేందుకు 'ఈనాడు' రోతరాతలు కొనసాగిస్తోంది.

పెట్టుబడి సాయం అందింది ఇలా..

- 2019-20లో 46,69,375 మందికి రూ. 6,173 కోట్లు,
- 2020-21లో 51,59,045 మందికి రూ. 6,928 కోట్లు,
- 2021-22లో 52,38,517 మందికి రూ. 7,016.59 కోట్లు,
- 2022-23లో 51,40,943 మందికి రూ. 6,944.50 కోట్లు,
- 2023-24లో రెండు విడతల్లో 53,52,905 మందికి రూ. 6,147.72 కోట్లు

అసత్యం.. నిత్యావసరం

▶ మొదటి పేజీ తరువాయి

కేంద్రం నియంత్రణలోనే ఉంటాయి. కొన్నేళ్లుగా వీటి ధరలు అటు అంతర్జాతీయంగా... ఇటు దేశీయంగా పెరుగుతూనే వస్తుండటంతో వీటి ప్రభావం వల్ల నిత్యావసరాల ధరలూ పెరుగుతున్నాయి. ఇది దేశవ్యాప్తంగా కనిపిస్తున్న పరిణామం. ఇవన్నీ రామోజీరావుకు తెలియక కాదు. ఆయన అజెండా వేరు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై జనంలో ఏదో ఒకరకంగా వ్యతిరేకత పెంచేసి... అర్జెంటుగా చంద్రబాబును గద్దెనెక్కించేయాలన్నది ఆయన ముప్పొద్దులా కంటున్న కల. దానికోసమే ఈ ప్రయాస అంతా. వాస్తవానికి దేశంలోని ఏ ఇతర రాష్ట్రంతో పోల్చినా చాలా సరుకుల ధరలు మన రాష్ట్రంలోనే తక్కువ. పొరుగున ఉన్న తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకలతో పోల్చినా అదే పరిస్థితి. కాకపోతే బాబును గద్దెనెక్కించటమే లక్ష్యంగా రోజూ 'ఈనాడు'లో ప్రతి పేజీలోనూ విషం కక్కుతున్న రామోజీరావుకు వాస్తవాలతో పనే లేదు. ధరల విషయంలోనూ అదే చేశారు.

ప్రజాదరణలో 'ఈనాడు'దీ బాబు పరిస్థితే!

అబద్ధాల చంద్రబాబును గత ఎన్నికల్లో జనమంతా ఛీకొట్టి ఓడించినట్లే రామోజీరావు పత్రిక 'ఈనాడు'నూ పాఠకులు ఛీకొడుతున్నారు. ఈ ప్రభుత్వంపై గుడ్డి వ్యతిరేకతతో ప్రజలకు మేలు జరుగుతున్న పనులను కూడా వక్రీకరిస్తూ కాలకూట విషం చిమ్మటాన్ని జనం సహించటం లేదు. దీంతో చంద్రబాబు మాదిరిగానే 'ఈనాడు' ప్రజాదరణ కూడా దారుణంగా పడిపోయింది. పత్రికను కొనుక్కుని చదివేవారు చాలామంది దాన్ని మానేశారు. ఎన్నికల వేళ పాఠకులు తగ్గిపోతే ఎలాగని మథనపడ్డ రామోజీరావు... చివరకు రాష్ట్రంలో ఇంటింటికీ 'ఈనాడు'ను ఫ్రీగా పంచిపెట్టడం మొదలెట్టారు. పత్రికను కొనుక్కుని చదివేవారికి ఈ సంగతి తెలిసి... ఎలాగూ ఫ్రీగా ఇస్తున్నారు కదా అని సబ్‌స్క్రిప్షన్లకు ఫుల్‌స్టాప్ పెడుతున్నారు. ఈ పరిస్థితి అంతకంతకూ పెరుగుతోందని, కొనుక్కుని చదివేవారంతా మానేసి ఫ్రీగా అడుగుతున్నారని, దీన్ని తట్టుకోవటం కష్టమవుతోందని 'ఈనాడు' వర్గాలే వాపోతుండటం గమనార్హం.

దేశ సగటు ధరలతో పోలిస్తే ఏపీలోనే తక్కువ..

నిత్యావసర సరుకుల ధరలకు వస్తే... దేశ వ్యాప్తంగా సగటు ధరలతో ఆంధ్రప్రదేశ్‌లోనే రేట్లు తక్కువగా ఉన్నాయి. పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, తెలంగాణలోనూ ఒకటి రెండు మినహా నిత్యావసరాల రేట్లు అధికంగానే ఉన్నాయి. జాతీయ స్థాయిలో కిలో సాధారణ బియ్యం రూ.43.17 ఉంటే ఏపీలో స్థానికంగా 39.84గా ఉంది. జాతీయంగా ధరలు ఏపీ కంటే సన్‌ఫ్లవర్ నూనెపై రూ.11.61, వేరుశనగ రూ.20, పామాయిల్ రూ.10, ఉల్లి రూ.6, టమాటా రూ.10 ఎక్కువగా ఉన్నాయి. తెలంగాణలో చూసినా కందిపప్పుపై రూ.14.65, మినపప్పు రూ.11, పెసరపప్పు రూ.5.33, శనగపప్పు రూ.5.42, ఉల్లి రూ.6.74 రేటు ఎక్కువే. కానీ, రామోజీరావు ఈ ప్రభుత్వం వచ్చాకే రేట్లు పెరిగిపోతున్నట్టు తప్పుడు కథనాన్ని రక్తికట్టించే ప్రయత్నం చేశారు. అంతర్జాతీయంగా నెలకొన్న ఒడిదుడుకులు, ద్రవ్యోల్బణం, డిమాండ్, సప్లై ఆధారంగా మార్కెట్‌లో రేట్ల హెచ్చుతగ్గులు సహజం. దీనికి తోడు ఏటా పంటలకు మద్దతు ధర పెరుగుతోంది. ఆ ప్రభావం కూడా మార్కెట్‌పై పడుతోంది. ఈ వాస్తవాలను దాచిపెట్టి 'ఈనాడు' సోమవారం నాడు 'నిప్పుల్లా నిత్యావసరాలు' అంటూ ప్రజలను మభ్యపెట్టే కథనాన్ని వండివార్చటం వెనక పెద్ద కథే ఉంది. ఎందుకంటే 'ఈనాడు' కథనానికి ముందే టీడీపీ డైరెక్షన్లో ఆ పార్టీ కార్యకర్తలు పలు ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి వారికి అందుతున్న సంక్షేమ కార్యక్రమాల వివరాలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. దాదాపు జనమంతా తమకు అందుతున్న పథకాలపై సంతృప్తిని వ్యక్తం చేయటంతో... పథకాల ద్వారా అందిన మొత్తం కంటే ఎక్కువ మొత్తాన్ని నిత్యావసర సరుకుల ధరలు పెరగటం వల్ల కోల్పోతున్నారంటూ వారి మెదళ్లలో విషం నింపే ప్రయత్నం చేశారు ఎల్లో బ్యాచ్. దీన్ని సహించలేక చాలాచోట్ల జనం ఎదురుతిరిగారు. అలాంటి సంఘటనే ఆదివారం అన్నమయ్య జిల్లా రాజంపేటలోనూ చోటు చేసుకుంది. దీంతో తమ కుట్రలో భాగంగా సోమవారం 'ఈనాడు'లో కథనాన్ని రాయించింది ఎల్లో ముఠా. దీన్నే సోషల్ మీడియాలోనూ వైరల్ చేయటం గమనార్హం. అన్ని రాష్ట్రాల్లోనూ ధరలు పెరిగాయనే వాస్తవాన్ని కావాలని మరుగునపరిచి వైఎస్సార్‌సీపీ విధానాల వల్లే పెరుగుతున్నాయని ప్రచారం చేస్తుండటంపై టీడీపీలోనే పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు చెప్పుకునేందుకు తమ పార్టీ తరఫున ఏ అంశాలు దొరక్క చివరికి ఇలాంటి అపోహలపైనే తమవారు ఆధారపడ్డారంటూ ఓ టీడీపీ కార్యకర్తే అసహనం వ్యక్తం చేయటం గమనార్హం.

కిలో రూ.67కే కందిపప్పు..

పేదలకు నాణ్యమైన ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీలో ఏపీ దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది. ఎండీయూ వాహనాల ద్వారా ఇంటింటికీ నిత్యావసరాలు అందిస్తోంది. రాష్ట్రంలో 1.48కోట్ల రైస్ కార్డులుంటే రేషన్ తీసుకునే వారి శాతం 90కిపైగా చేరింది. మార్కెట్‌లో లభించే సన్నబియ్యం మాదిరే రేషన్ బియ్యం ఉండటంతో ఎక్కువ మంది వాటిని ఆహారంగా వినియోగిస్తున్నారు. దీనికి తోడు కందిపప్పు సైతం సబ్సిడీపై కిలో రూ.67కు పంపిణీ చేస్తోంది. నాలుగు నెలలుగా సరుకు అందుబాటులో లేకపోవడంతో సరఫరాకు అవరోధం ఏర్పడింది. తాజాగా హైదరాబాద్ అగ్రికల్చర్ కో ఆపరేటివ్ అసోసియేషన్ ద్వారా పౌరసరఫరాల శాఖ సుమారు 10వేల టన్నుల కందిపప్పు కొనుగోలుకు ఆర్డర్ ఇచ్చింది. దశల వారీ సరఫరాలో భాగంగా నవంబర్ నుంచే సరుకును అందించడంతో కార్డుదారులకు ఊరట లభించింది. డిసెంబర్ నుంచి పూర్తి స్థాయిలో కార్డుదారులందరికీ పంపిణీ చేయనుంది. ఇకపై కందిపప్పు సరఫరాలో జాప్యం లేకుండా డిసెంబర్ చివరినాటికి నుంచి స్థానిక రైతుల ద్వారా కందులు కొనుగోలు చేయడంతో పాటు ప్రాసెసింగ్ చేసి అందించనుంది. కేంద్రం కంటే మిన్నగా గత 3 నెలల నుంచి పౌరసరఫరాల శాఖ ఫోర్టిఫైడ్ గోధుమ పిండిని సరఫరా చేస్తోంది. కేంద్రం తాజాగా భారత్ బ్రాండ్ పేరుతో కిలో గోధుమ పిండిని రూ.27.50 ఇస్తున్నట్టు ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం కిలో రూ.16కే అందిస్తోంది. ఇప్పటి వరకు 10,625 టన్నులు పంపిణీ చేయగా డిసెంబర్‌లోనూ 4వేల టన్నులకు పైగా ఫోర్టిఫైడ్ గోధుమ పిండిని ఇచ్చేందుకు సిద్ధంగా ఉంది.

రూ.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి

ఏ వస్తువు ధరలైనా దెబ్బతింటే రైతును ఆదుకోవటంలోను, ధరలు పెరిగితే వినియోగదారుకు సాంత్వన కలిగించటంలోను దేశంలో అన్ని రాష్ట్రాలకన్నా ఏపీ ముందుంటోంది. ఇందు కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని వైఎస్ జగన్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నిర్దేశిత పంటలకు గనక ధర పడిపోతే, మార్కెట్‌లో జోక్యం చేసుకుని ఈ నిధితో వాటిని కనీస గిట్టుబాటు ధరకు కొనుగోలు చేస్తోంది. ఉక్రెయిన్ యుద్ధ సమయంలో వంటనూనెల ధరలు కొండెక్కిన పరిస్థితుల్లో వాటిని రైతు బజార్ల ద్వారా అందుబాటు ధరలకే విక్రయించింది. ఇక రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడానికి సీఎం యాప్ ద్వారా ప్రతిరోజు గ్రామ స్థాయిలో మార్కెట్ ధరలను పర్యవేక్షిస్తోంది. ఇప్పటి వరకు రూ.7,712 కోట్ల విలువైన 21.55 లక్షల టన్నుల పంట ఉత్పత్తులను కొనుగోలు చేశారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ.139.90 కోట్ల విలువైన పొగాకుతో పాటు రూ.1,789 కోట్ల విలువైన పత్తిని సైతం రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసింది. నిజానికి టీడీపీ తన ఐదేళ్ల పాలనలో ఇలా ధరలు పతనమైన సమయంలో రైతుల కోసం వెచ్చించింది కేవలం రూ.3,322 కోట్లు. ధరల నియంత్రణలో భాగంగా తాజాగా రైతు బజార్లలో సూపర్‌ఫైన్ బియ్యం, కందిపప్పు విక్రయాలకు జగన్ ప్రభుత్వం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసింది. వీటి ద్వారా 8,990 క్వింటాళ్ల బియ్యం, 1,206 క్వింటాళ్ల కందిపప్పును విక్రయించారు. మూడేళ్లలో రూ.69.10కోట్లు విలువైన 9,462.49 టన్నుల ఉల్లిపాయలను విక్రయించారు.

నిత్యావసరాల ధరలు ఇలా (కిలో/లీటర్)..

నిత్యావసరం	ఏపీ	దేశంలో సగటున	తెలంగాణ	తమిళనాడు	కర్ణాటక
బియ్యం (సాధారణం)	39.84	43.17	50	55	62
సన్‌ఫ్లవర్ ఆయిల్	112.86	123.61	115	111	120
వేరుశనగ	172.77	192.69	150	190	185
పామాయిల్	89.19	99.37	95	88	95
పంచదార	43.48	44.69	45	41	50
కందిపప్పు	166.65	155.04	180	172	210
మినప్పప్పు	129.17	122.90	140	140	150
పెసరపప్పు	124.77	116.49	130	120	150
శనగ పప్పు	84.58	83.83	90	80	118
ఉల్లిపాయలు గ్రేడ్-2	53.26	59.72	60	60	72
బంగాళదుంప	29.04	25.39	30	40	45
టమాటా	33.23	43.34	25	45	40

దేశం కంటే మిన్నగా.. ఏపీలోనే మిల్లెట్ల పంపిణీ

ప్రస్తుతం రాగులు, కొర్రలు వంటి చిరుధాన్యాలకు ఎమ్మెస్పీ కంటే మార్కెట్ రేటు ఎక్కువగా ఉంది. ఆరోగ్య రీత్యా ఉన్నత, మధ్య తరగతి కుటుంబాలు చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడంతో డిమాండ్ పెరిగింది. పేదలకు పౌష్టికాహారం అందించడంలో భాగంగా దేశంలో తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం పీడీఎస్ ద్వారా జొన్నలు, రాగులు పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఈ ఏడాది మే నుంచి రాయలసీమ, ఉత్తరాంధ్రలో పైలట్ ప్రాజెక్టుగా కార్డుదారులకు గరిష్టంగా రెండు కిలోల చొప్పున జొన్నలు, రాగులను సరఫరా చేస్తోంది. ఇప్పటివరకు 3,303 టన్నుల జొన్నలు, 13,052 టన్నుల రాగులను అందించింది. మరోవైపు రైతులను చిరుధాన్యాల వైపు మళ్లేలా ప్రోత్సహిస్తోంది. రైతులు పండించిన పంటను పౌరసరఫరాల సంస్థ ద్వారా కొనుగోలు చేసి వాటిని పీడీఎస్‌లో ప్రజలకు అందించేలా కార్యాచరణ రూపొందించింది. ఈ ఖరీఫ్‌లో జనవరి నుంచి జొన్నలు, రాగులను రైతుల నుంచి సేకరించనుంది. కేంద్ర ప్రభుత్వ మద్దతు ధరల జాబితాలో లేని కొర్రలను సైతం రాష్ట్రంలో రైతుల నుంచి సేకరించేలా ప్రత్యేక అనుమతులు తీసుకుంది. తొలిసారిగా కొర్రలను మద్దతు ధరకు, అవసరమైతే మార్కెట్ ధరకు కొనుగోలు చేయనుంది.

క్లుప్తంగా...

నర్సింగ్ తుది దశ కౌన్సెలింగ్ వెబ్ ఆప్షన్లకు నోటిఫికేషన్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో 2023–24 విద్యా సంవత్సరానికి బీఎస్సీ నర్సింగ్ నాలుగేళ్ల డిగ్రీ కోర్సులో కాంపిటెంట్ అథారిటీ కోటా సీట్ల భర్తీ కోసం చివరి విడత వెబ్ కౌన్సెలింగ్‌కు వెబ్ ఆప్షన్స్ నమోదుకు సోమవారం డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం నోటిఫికేషన్ జారీ చేసింది. https:// ugnursing-.ysruhs.com/ వెబ్‌సైట్ ద్వారా విద్యార్థులు మంగళవారం ఉదయం 10 గంటల నుంచి గురువారం సాయంత్రం నాలుగు గంటల్లోగా ఆప్షన్‌లు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.

ఫైబర్‌నెట్ కేసు విచారణ నేటికి వాయిదా

సాక్షి, అమరావతి: టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఫైబర్‌నెట్ కుంభకోణం కేసు దర్యాప్తులో నిందితుల ఆస్తులను అటాచ్ చేయాలన్న సీఐడీ పిటిషన్‌పై విచారణను విజయవాడ ఏసీబీ కోర్టు మంగళవారానికి వాయిదా వేసింది. చంద్రబాబు ఏ–25గా ఉన్న ఈ కేసులో.. నిందితులైన ఆయన సన్నిహితులు వేమూరి హరికృష్ణ(ఏ–1), తుమ్మల గోపీచంద్(ఏ–11)లకు ఏపీ, తెలంగాణలో ఉన్న ఏడు స్థిరాస్తులను అటాచ్ చేయాలని సీఐడీ పిటిషన్ దాఖలు చేసింది. ఆ జాబితాలో గుంటూరులో ఒక ఇంటి స్థలం, విశాఖలో ఒక ఫ్లాట్, హైదరాబాద్‌లో నాలుగు ఫ్లాట్లు, తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాలో వ్యవసాయ భూమి ఉన్నాయి. ఈ పిటిషన్‌ను సోమవారం విచారించిన విజయవాడ ఏసీబీ న్యాయస్థానం తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.


తెలంగాణ

ఆమ్వే కేసులో కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లైంట్

- రూ.757.77 కోట్ల విలువైన ఆస్తులు జప్తు చేసిన ఈడీ

సాక్షి, హైదరాబాద్: అధిక కమీషన్లు, ప్రోత్సాహకాల ఆశ చూపి కోట్ల రూపాయల్లో మల్టీలెవెల్ మార్కెటింగ్ మోసానికి తెరతీసిన ఆరోపణలపై ఆమ్వే ఇండియా ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సోమవారం ప్రాసిక్యూషన్ కంప్లైంట్‌ను పీఎంఎల్ కేసుల ప్రత్యేక కోర్టులో సమర్పించింది. దీన్ని కోర్టు విచారణకు స్వీకరించింది. ఆమ్వే ఉత్పత్తుల అమ్మకం పేరిట మనీ సర్క్యులేషన్ స్కీంను ప్రారంభించిన ఆరోపణలపై తెలంగాణ వ్యాప్తంగా పలు ఐపీసీ సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. ఇందులో మనీల్యాండరింగ్‌పై 2011లో ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. అధిక లాభాల ఆశ చూపి చందాదారుల నుంచి మొత్తం రూ.4,050.21 కోట్ల మేర మోసానికి పాల్పడినట్లు ఈడీ అధికారులు ప్రాసిక్యూషన్ కంప్లైంట్‌లో పేర్కొన్నారు. చందాదారుల నుంచి సేకరించిన రూ.2,859 కోట్ల డివిడెండ్లు, రాయల్టీ, ఇతర ఖర్చుల కోసం చెల్లింపుల పేరిట పలు బ్యాంకు ఖాతాల్లోకి అక్రమంగా మళ్లించినట్లు తమ దర్యాప్తులో గుర్తించినట్లు ఈడీ వెల్లడించింది. సేకరించిన ఆధారాల మేరకు రూ.757.77 కోట్ల విలువైన స్థిర, చరాస్తులు జప్తు చేసినట్లు తెలిపింది.

పోస్టల్ బ్యాలెట్‌లో ఓటేసిన 106 ఏళ్ల వృద్ధురాలు


ఓటు వేసిన గండవ్వ

దౌల్తాబాద్ (దుబ్బాక): సిద్దిపేట జిల్లా దుబ్బాక అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని దౌల్తాబాద్ మండలం సూరంపల్లిలో 106 ఏళ్ల వృద్ధురాలు ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగించుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా 80 ఏళ్లకుపైబడిన వృద్ధులకు అధికారులు పోస్టల్ బ్యాలెట్ ఇచ్చి ముందస్తుగా స్వీకరిస్తున్నారు. సోమవారం మండలంలోని 40 మంది వృద్ధులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సూరంపల్లిలో 106 ఏళ్ల గండవ్వ అనే వృద్ధురాలు ఓటుహక్కు వినియోగించుకుంది.

లైట్ తీసుకోవద్దు.. మాకు సమాచారం ఇవ్వండి


- అనుమానాస్పద మెసేజ్‌లపై సైబర్ బ్యూరో

సాక్షి, హైదరాబాద్: బ్యాంకు ఖాతా వివరాల అప్‌డేషన్ అని, లక్కీ డ్రా వచ్చిందని, బెస్ట్ ఆఫర్ మీరు గెలుచుకున్నారని, ఇలా సైబర్ నేరగాళ్లు ఇటీవల కాలంలో మనకు సందేశాలు, ఈ–మెయిల్స్‌లో వెబ్‌లింక్‌లు పంపడం సర్వసాధారణంగా మారింది. అలాంటి అనుమానాస్పద మెసేజ్‌లు, ఈ–మెయిల్స్ వస్తే వాటిని తేలికగా తీసుకోవద్దని, వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని తెలంగాణ రాష్ట్ర సైబర్ బ్యూరో సూచించింది. ఇలాంటి మోసాలపై అవగాహన ఉన్న వారు సైబర్ నేరగాళ్ల వలలో చిక్కకుండా జాగ్రత్త పడొచ్చని తెలిపింది. అలాంటివి దృష్టికి వస్తే టీఎస్ సైబర్ బ్యూరో http://wa.me/918712672222 నంబర్‌కు వాట్సాప్ చేయాలని సూచించింది. అనుమానాస్పద వెబ్‌లింక్‌లు, ఈ–మెయిల్స్‌ను బ్లాక్ చేయడం వల్ల భవిష్యత్‌లో మరికొందరు మోసపోకుండా కాపాడవచ్చని సైబర్ బ్యూరో అధికారులు పేర్కొంటున్నారు. వాట్సాప్‌లో ఫిర్యాదు చేయలేని వారు టోల్‌ఫ్రీ నంబర్ 1930 ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు.

స్కిల్ స్కాంలో చంద్రబాబు పాత్రకు ఆధారాలున్నాయి

ఆయన కార్యాలయమే అంతా చేసింది

- కేబినెట్ ఆమోదం లేకుండా స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు
- స్కిల్ డెవలప్‌మెంట్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ – ఇన్నోవేషన్ శాఖల ఏర్పాటూ నిబంధనలకు విరుద్ధమే
- జీవోకు విరుద్ధంగా ఒప్పందం
- ప్రాజెక్టు వ్యయంలో 90% సీమెన్స్ – డిజైన్ టెక్ భరిస్తాయన్న జీవో
- ఈ అంశం ఆ కంపెనీలతో కుదుర్చుకున్న ఒప్పందంలో లేదు
- కంపెనీలు నిధులివ్వనందున ప్రభుత్వ వాటా విడుదల చేయొద్దన్న అధికారులు
- ఆ అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ నిధుల విడుదల
- షెల్ కంపెనీల ద్వారా తరలింపు
- స్పష్టం చేసిన విజయవాడ ఏసీబీ న్యాయస్థానం
- గత నెల చంద్రబాబు బెయిల్ పిటిషన్ తిరస్కరిస్తూ కీలక వ్యాఖ్యలు



సాక్షి, అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కుంభకోణంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యాలయం కీలక పాత్ర పోషించిందనడానికి స్పష్టమైన ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని విజయవాడ ఏసీబీ న్యాయస్థానం విస్పష్టంగా ప్రకటించింది. ఈ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను తిరస్కరిస్తూ అక్టోబరు 9న ఇచ్చిన తీర్పులో ఈ విషయాన్ని అంశాలవారీగా వివరించింది. బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించడానికి కారణాలను వివరిస్తూ న్యాయస్థానం ప్రస్తావించిన అంశాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. స్కిల్ ప్రాజెక్టుకు సంబంధించి అందుబాటులో ఉన్న రికార్డులు, వివిధ జీవోలు, ఎంవోయూ (ఒప్పందం), నిధుల చెల్లింపు, సీఆర్‌పీసీ 161 వాంగ్మూలాలు, సీఆర్‌పీసీ 164 వాంగ్మూలాలు, నోట్ ఫైళ్లు, జీవోలు, అధికారిక ఉత్తర ప్రత్యుత్తరాలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, జీఎస్టీ, ఐటీ అధికారుల దర్యాప్తులో సేకరించిన వివిధ ఆధారాలను పరిశీలించిన అనంతరం ఈ విషయాన్ని నిర్ధారిస్తున్నట్టు కూడా కోర్టు వివరించింది. కేబినెట్‌కు తెలియకుండా స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం నుంచి ప్రైవేటు వ్యక్తులకు ఒకటికి మించి పోస్టులు కట్టబెట్టడం, ఆర్థిక శాఖ అధికారుల అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా నిధులు విడుదల, షెల్ కంపెనీల ద్వారా నిధుల తరలింపు.. ఇలా పలు అక్రమాలకు ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని ఏసీబీ కోర్టు న్యాయమూర్తి స్పష్టం చేశారు. ఈ కుంభకోణంలో చంద్రబాబు కార్యాలయం పాత్రను వివరిస్తూ తన 44 పేజీల తీర్పులో పేర్కొన్న అంశాలు ఇలా ఉన్నాయి..

- సీమెన్స్ కంపెనీ, డిజైన్‌టెక్ కంపెనీలతో అప్పటి సీఎం చంద్రబాబు కార్యాలయం ఉత్తరప్రత్యుత్తరాలు జరిపినట్టు స్పష్టమైన ప్రాథమిక ఆధారాలు ఉన్నాయి. ఆయన చొరవతోనే గంటా సుబ్బారావు (ఏ–1)ను స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌లోకి తీసుకున్నారని తెలుస్తోంది.
- స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడానికి ముందు నుంచే ఆ సంస్థ ఎండీ, సీఈవోగా గంటా సుబ్బారావు, డైరెక్టర్‌గా కె.లక్ష్మీనారాయణలను నియమించాలని అప్పటి సీఎం కార్యాలయం నుంచి కరస్పాండెన్స్ నడిచింది.
- ప్రైవేటు వ్యక్తి అయిన గంటా సుబ్బారావును కార్పొరేషన్ ఎండీ, సీఈవో పోస్టులతో పాటు ఉన్నత విద్యా శాఖ ఎక్స్ అఫీషియో కార్యదర్శి, రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ – ఇన్నోవేషన్ శాఖ కార్యదర్శి, ముఖ్యమంత్రి కార్యాలయం ఎక్స్ అఫీషియో కార్యదర్శిగా నియమించారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నిర్వహించిన సమావేశాల్లోనే ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్టు ఆ మీటింగ్ మినిట్స్ వెల్లడిస్తున్నాయి.
- కేబినెట్ ఆమోదం లేకుండానే నిబంధనలకు విరుద్ధంగా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యాలయం స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, స్కిల్ డెవలప్‌మెంట్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ – ఇన్నోవేషన్ శాఖలను ఏర్పాటు చేసింది.
- స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ వ్యయంలో 90 శాతం నిధులను గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద సీమెన్స్ – డిజైన్ టెక్ కంపెనీలు భరిస్తాయని జీవోలో పేర్కొన్న అంశం ఆ రెండు కంపెనీలతో కుదుర్చుకున్న ఒప్పందం(ఎంవోయూ)లో లేదు. అంతేకాదు.. బ్యాంకు గ్యారెంటీ గురించి కూడా ప్రస్తావించలేదు. ప్రభుత్వం, సీమెన్స్ – డిజైన్‌టెక్ కంపెనీలు సమకూర్చాల్సిన నిధుల వాటా గురించి ప్రస్తావించకుండానే ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆ ఒప్పందం ఫైల్‌ను అప్పటి సీఎం చంద్రబాబు కార్యాలయానికి పంపారు. ఆయన కార్యాలయమే ఆ ఫైల్‌ను ఆమోదించింది.
- సీమెన్స్ – డిజైన్‌టెక్ కంపెనీల వాటా 90 శాతం నిధులను సమకూర్చనందున ప్రభుత్వం వాటా 10 శాతం నిధులను విడుదల చేయడంపై ఆర్థిక శాఖ అధికారులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. కానీ ఆ అభ్యంతరాలను పట్టించుకోకుండా ప్రభుత్వం తన వాటా 10 శాతం నిధులను డిజైన్‌టెక్ కంపెనీకి చెల్లించింది. ఇది నిబంధనలకు విరుద్ధమైనప్పటికీ, అప్పటి సీఎం చంద్రబాబు నిర్వహించిన సమావేశాల్లోనే ఈ నిధులు చెల్లించాలని ఆదేశించారు. ఈ విషయాన్ని నోట్‌ఫైళ్లు స్పష్టం చేస్తున్నాయి.
- డిజైన్‌టెక్ కంపెనీకి ప్రభుత్వం చెల్లించిన నిధుల్లో రూ.241 కోట్లను బోగస్ ఇన్వాయిస్‌లు సృష్టించి షెల్ కంపెనీల ద్వారా మళ్లించారనడానికి ప్రాథమిక ఆధారాలు ఉన్నాయి. డిజైన్ టెక్ కంపెనీ సమర్పించిన ఇన్వాయిస్‌లలో పేర్కొన్న మొత్తానికి, ప్రాజెక్టు అసలు వ్యయానికి మధ్య పొంతన లేదు.
- ఏపీఎస్‌ఎస్‌డీసీ ప్రాజెక్టులో భాగస్వాములైన సీమెన్స్ – డిజైన్‌టెక్ కంపెనీలకు చెల్లించిన నిధుల దుర్వినియోగంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలు కూడా సమాంతరంగా దర్యాప్తు చేస్తున్నాయి.

స్కిల్ స్కాంలో చంద్రబాబుకు శిక్షపడటం ఖాయం

- మెడికల్ బెయిల్‌ను రెగ్యులర్ బెయిల్‌గా మార్చితే సత్యం గెలిచినట్లా?
- స్కిల్ స్కాం కేసులో బెయిల్ వచ్చినంతమాత్రాన చంద్రబాబు నిర్దోషి కాదు
- చంద్రబాబు స్కాం చేసినట్టు ఆధారాలు ఉన్నాయి.. సూత్రధారి ఆయనే
- బెయిలిస్తేనే కేసు కొట్టేసినట్లుగా సంబరాలు చేసుకుంటారా?
- టీడీపీ నేతలు, ఎల్లో మీడియాపై వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల ధ్వజం

సాక్షి, అమరావతి: స్కిల్ స్కాంలో ప్రభుత్వ ఖజానాను దోచేసి అడ్డంగా దొరికిపోయిన దొంగ టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబుకు ఇచ్చిన మెడికల్ బెయిల్‌ను రెగ్యులర్ బెయిల్‌గా హైకోర్టు మార్చితే సత్యం గెలిచినట్లా? అంటూ టీడీపీ నేతలు, ఎల్లో మీడియాను వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. బెయిల్ వచ్చినంత మాత్రాన చంద్రబాబు నిర్దోషి అవుతాడా? అంటూ నిలదీశారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబుకు బెయిల్ రావడంపై తాము ఊహించినట్లుగానే టీడీపీ నేతలు, మేధావుల ముసుగేసుకున్న చంద్రబాబు భజనపరులు, ఎల్లో మీడియా సంబరాలు చేసుకుంటున్నారంటూ విమర్శించారు. బెయిల్ ఇస్తేనే చంద్రబాబుపై కేసును కొట్టేసినట్లుగా ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. స్కిల్ స్కాం కేసులో ప్రభుత్వ ఖజానా నుంచి రూ. 371 కోట్లు దోచేసి.. అందులో రూ. 241 కోట్లను షెల్ కంపెనీలకు మళ్లించి.. జేబులో వేసుకున్న చంద్రబాబుకు న్యాయస్థానాల్లో శిక్షపడటం ఖాయమని స్పష్టం చేశారు. మీడియాతో మాట్లాడుతూ సజ్జల రామకృష్ణారెడ్డి ఇంకా ఏమన్నారంటే..

పక్కా ఆధారాలతోనే చంద్రబాబు అరెస్టు

చంద్రబాబు దోపిడీని ఆయన అధికారంలో ఉన్నప్పుడే 2018లో జీఎస్టీ విజిలెన్స్ అధికారులు స్పష్టంగా చెప్పారు. బయటకు వెళ్లిన రూ. 241 కోట్లు ఎక్కడకు వెళ్లాయన్నది సీఐడీ తెలుసుకునే ప్రక్రియలో.. ఆగస్టులో చంద్రబాబుకి ఐటీ శాఖ నోటీసు ఇచ్చినప్పుడు స్పష్టత వచ్చింది. టిడ్కో ఇళ్లు, అమరావతి సెక్రటేరియట్ నిర్మాణంలో అంచనా వ్యయాన్ని విపరీతంగా పెంచి.. దానిలో కొంత భాగం అంటే రూ. 118 కోట్లను చంద్రబాబుకు ఇచ్చినట్లు మనోజ్ వాసుదేవ్ పార్థసాని అనే వ్యక్తి ఐటీ శాఖకు ఇచ్చిన వాగ్మూలంలో చెప్పారు. మనోజ్ వాసుదేవ్ పార్థసానిని చంద్రబాబుకు ఆయన పీఏ పెండ్యాల శ్రీనివాస్ పరిచయం చేయడం, ఎన్నికలు వస్తున్నాయి.. డబ్బు డ్రా చేసి మాకివ్వాలని పీఏ శ్రీనివాస్ చెప్పడాన్ని వాంగ్మూలంలో మనోజ్ వాసుదేవ్ పార్థసాని స్పష్టం చేశారు. కిలారు రాజేశ్, పెండ్యాల శ్రీనివాస్ ద్వారా ఆ డబ్బంతా ఇచ్చానని మనోజ్ పార్థసాని స్పష్టంగా తన వాగ్మూలంలో చెప్పాడు. ఐటీ నోటీసులను పరిశీలించాక.. పెండ్యాల శ్రీనివాస్, మనోజ్ పార్థసాని, కిలారు రాజేశ్‌లను విచారణకు హాజరుకావాలని సీఐడీ పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఆ వెంటనే ఒకరు దుబాయికి, మరొకరు అమెరికాకు వెళ్లారు. కిలారు రాజేశ్ పరారీలో ఉన్నాడు. దీన్ని చూసిన తర్వాత స్కిల్ స్కాంలో పెద్ద తలకాయ ఉందని.. అది చంద్రబాబేనని ప్రాథమిక సాక్ష్యాధారాలు దొరకడంతో ఆయనను సెప్టెంబర్ 9న సీఐడీ పోలీసులు అరెస్టు చేశారు. ఆ తర్వాత ఏసీబీ కోర్టు చంద్రబాబును జ్యుడిషియల్ కస్టడీకి పంపింది. అప్పటి నుంచి చంద్రబాబు న్యాయవాదులు స్కాం గురించి కాకుండా.. సాంకేతిక కారణాలను చూపుతూ కేసును కొట్టేయాలని, చర్మ వ్యాధులే ప్రాణాంతకమైనట్లుగా చిత్రీకరిస్తూ మెడికల్ బెయిల్ కోసం నాటకాలాడారు. ఇంత జరిగినా అది స్కాం కాదు అంటారా? ఈ స్కాంతో సంబంధం లేదని నిరూపించుకోవాల్సిన బాధ్యత చంద్రబాబుదే.

చంద్రబాబు జైల్లో ఉన్నా బయట ఉన్నా ఒకటే

ఎక్కడ మొదలు పెట్టి ఎక్కడకు వచ్చారు? ముందు క్వాష్ అన్నారు.. అది సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది. ఆ తర్వాత రోగాలొచ్చాయి.. తాత్కాలిక బెయిల్ ఇవ్వండి అని అడిగారు. మొన్న వాళ్లిచ్చిన మెడికల్ రిపోర్టులను చూస్తే అతను కదలకూడదు. సర్జరీ చేయించుకోవాలి.. కేన్సర్ కూడా ఉందో లేదో తేలాలంటున్నారు. మరీ ఇంత అబద్ధమా? ఇప్పుడు అదంతా తూచ్ అంటారా? స్కిల్ స్కాం ఒక్కటే కాదు.. ఫైబర్ నెట్ కేసు, ఓఆర్ఆర్ కేసు, అసైన్డ్ భూముల కుంభకోణం, లిక్కర్ కేసు, ఇసుక కేసు ఇలా అనేక కేసులు ఉన్నాయి. వైఎస్సార్‌సీపీకి సంబంధించినంత వరకూ చంద్రబాబు లోపలున్నా.. బయట ఉన్నా ఒకటే. బాబు జనంలోకి వస్తే 2014–19 మధ్య ఆయన ఏం చేశాడో ప్రజలకు సంజాయిషీ ఇచ్చుకోవాల్సి వస్తుంది. ఆయనేదో లోపలుంటే మాకేదో రాజకీయంగా మేలు జరుగుతుందనుకోవడం లేదు. చేసిన తప్పుకు బాబు శిక్ష అనుభవించక తప్పదు.

చంద్రబాబుకు బెయిల్



సాక్షి, అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో నిందితుడైన మాజీ సీఎం చంద్రబాబునాయుడికి హైకోర్టు పూర్తిస్థాయి బెయిల్ మంజూరు చేసింది. కంటి శస్త్ర చికిత్స నిమిత్తం మంజూరు చేసిన తాత్కాలిక బెయిల్‌ను పూర్తిస్థాయి బెయిల్‌గా మారుస్తున్నట్లు హైకోర్టు తెలిపింది. తాత్కాలిక బెయిల్ సందర్భంగా జారీచేసిన బెయిల్ బాండ్ ఆధారంగా చంద్రబాబును విడుదల చేయాలని ఆదేశించింది. ర్యాలీలు, సమావేశాలు నిర్వహించడం గానీ, అందులో పాల్గొనడంగానీ చేయరాదంటూ అప్పట్లో విధించిన షరతులను హైకోర్టు సడలించింది. ఈ నెల 29 నుంచి (మధ్యంతర బెయిల్ గడువు ముగిసిన తరువాత) షరతుల సడలింపు ఉంటుందని తెలిపింది. మిగిలిన షరతులన్నీ యథాతథంగా ఉంటాయని స్పష్టంచేసింది. వైద్య నివేదికలను ఈ నెల 28లోపు రాజమండ్రి సెంట్రల్ జైలు సూపరింటెండెంట్‌కు కాకుండా విజయవాడ ఏసీబీ కోర్టుకు సమర్పించాలని చంద్రబాబును ఆదేశించింది. అదే సమయంలో రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం తనపై స్కిల్ కుంభకోణం కేసు నమోదు చేసిందంటూ చంద్రబాబు చేసిన వాదనను హైకోర్టు తోసిపుచ్చింది. ఇది రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా నమోదు చేసిన కేసు కాదని వ్యాఖ్యానించింది. ఈ విషయంలో చంద్రబాబు వాదనను ఆమోదించలేకున్నామని తేల్చిచెప్పింది. గత ప్రభుత్వ హయాంలోనే ఓ వ్యక్తి ఇచ్చిన సమాచారం ఆధారంగా స్కిల్ కుంభకోణం కేసు తెరపైకి వచ్చిందన్న రాష్ట్ర ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ (ఏఏజీ) పొన్నవోలు సుధాకర్‌రెడ్డి చేసిన వాదనను హైకోర్టు ఈ సందర్భంగా గుర్తుచేసింది. ఈ తీర్పులో వెలువరించిన అభిప్రాయాలన్నీ కూడా ఈ బెయిల్ పిటిషన్‌కే పరిమితమని హైకోర్టు స్పష్టంచేసింది. తదుపరి జరిగే విచారణపై తమ వ్యాఖ్యల ప్రభావం ఉండబోదని పరోక్షంగా తేల్చిచెప్పింది. ''మేం కేసు పూర్వాపరాల్లోకి వెళ్లి ఈ అభిప్రాయాలను వ్యక్తం చేసినట్లుగా భావించకూడదు. మేమేమీ ఈ దశలో ఈ కేసులో మినీ ట్రయల్ నిర్వహించాలని అనుకోవటం లేదు'' అని వ్యాఖ్యానిస్తూ న్యాయమూర్తి జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావు సోమవారం మధ్యాహ్నం తీర్పు వెలువరించారు. ఇందులో.. స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణానికి సంబంధించి ప్రభుత్వం తరఫున చంద్రబాబు 10 శాతం నిధులను విడుదల చేసినంత మాత్రాన నేరం చేసినట్లు కాదని పేర్కొనటం విశేషం. కానీ, 90 శాతం పెట్టుబడులు పెట్టనున్నదంటూ సీమెన్స్ పేరిట అగ్రిమెంట్ జరగటం గానీ... సీమెన్స్ ఒక్క రూపాయి కూడా పెట్టుబడి పెట్టకముందే చంద్రబాబు ప్రభుత్వం మొత్తం నిధులను విడుదల చేసి, వాటిని రకరకాల కంపెనీల్లోకి మళ్లించి విత్‌డ్రా చేయటాన్ని గానీ న్యాయమూర్తి ప్రస్తావించలేదు. పైపెచ్చు మినీ ట్రయల్ నిర్వహించటం లేదంటూనే... పూర్తి స్థాయి విచారణ నిర్వహించినట్లుగా బాబు పాత్రకు సంబంధించి న్యాయమూర్తి కొన్ని వ్యాఖ్యలు చేయటంపై న్యాయవర్గాలు విస్మయం వ్యక్తం చేశాయి. ఈ తీర్పులోని వ్యాఖ్యల ద్వారా హైకోర్టు తన పరిధిని అతిక్రమించిందని, సుప్రీం కోర్టు నిర్దేశించిన సూత్రాలకు భిన్నంగా వ్యవహరించిందని ప్రభుత్వం అభిప్రాయపడింది. అందుకే ఈ తీర్పును సవాల్ చేస్తూ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని సీఐడీ నిర్ణయించింది. దీనిపై స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయనుంది.

బెయిలుపై విచారణ జరుపుతూ కేసుపై వ్యాఖ్యలా?

వాస్తవానికి చంద్రబాబుకు తీవ్రమైన అనారోగ్య సమస్యలున్నాయని, కంటికి చికిత్స చేయాలని ఆయన తరఫు న్యాయవాదులు కోరటంతో కోర్టు గతనెలాఖర్లో తాత్కాలిక బెయిలు మంజూరు చేసింది. పలు షరతులతో మంజూరు చేసిన ఈ బెయిలు ప్రకారం చంద్రబాబు హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఆ ఆసుపత్రి వైద్యులిచ్చిన నివేదిక ఆధారంగా ఇపుడు ఆయన లాయర్లు రెగ్యులర్ బెయిలు ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయమూర్తి... తాను కేసు మెరిట్స్ జోలికి వెళ్లటం లేదంటూనే... తన వ్యాఖ్యలు ఈ విచారణ వరకే పరిమితమని చెబుతూనే... కుంభకోణంలో చంద్రబాబు ప్రమేయానికి సంబంధించి కీలక వ్యాఖ్యలు చేయటం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. న్యాయమూర్తి ఈ వ్యాఖ్యలు చేసిన వెంటనే టీడీపీ నేత లోకేశ్ సైతం... 'న్యాయం గెలిచింది' అంటూ ట్వీట్ చేయటం.. టీడీపీ వర్గాలు తాము కేసు గెలిచేసినట్లుగా సంబరాలు చేసుకోవటం గమనార్హం. వాస్తవానికి రిమాండ్ కోసం సీఐడీ అడిగినపుడు ఏసీబీ కోర్టులో కేసు మెరిట్స్‌పై విస్తృతంగా వాదనలు జరిగాయి. సీఐడీ తనవద్ద నున్న సాక్ష్యాలను అందజేసింది. అవన్నీ చూసిన మీదట... బాబు పాత్రపై తగిన ఆధారాలున్నాయని నిర్ధారిస్తూ ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. కానీ హైకోర్టులో మినీ ట్రయల్ కాదంటూనే న్యాయమూర్తి ఈ వ్యాఖ్యలు చేయటంపై న్యాయవర్గాలే విస్మయం వ్యక్తంచేశాయి.

లిస్ట్ కాకుండానే అకస్మాత్తుగా తీర్పు

ఈ నేపథ్యంలో.. సోమవారం నాటి కేసు విచారణ జాబితాలో చంద్రబాబు బెయిల్ పిటిషన్ లిస్ట్ కాలేదు. అకస్మాత్తుగా ఉ.11 గంటల సమయంలో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై మ.2.15 గంటలకు తీర్పునిస్తున్నట్లు జస్టిస్ మల్లికార్జునరావు పేషీ నుంచి రిజిస్ట్రీకి సమాచారం అందింది. దీంతో రిజిస్ట్రీ ఈ విషయాన్ని సీఐడీ న్యాయవాదులకు అధికారికంగా తెలియజేసింది. అనంతరం, ఆన్‌లైన్‌లో కూడా స్క్రోల్ చేసింది. ఆ తరువాత మ.2.15 గంటలకు చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేస్తూ న్యాయమూర్తి జస్టిస్ మల్లికార్జునరావు తీర్పు వెలువరించారు. తీర్పులో ప్రధాన పాఠాన్ని ఆయన కోర్టులో చదివి వినిపించారు. న్యాయమూర్తి తన తీర్పులో కేసు పూర్వాపరాల్లోకి వెళ్లలేదని, మినీ ట్రయల్ నిర్వహించలేదని పేర్కొన్నప్పటికీ, తీర్పు మాత్రం అందుకు భిన్నంగా సాగింది. తీర్పులోని ముఖ్యాంశాలివీ...

పూర్తిస్థాయి పరిశీలన అవసరంలేదు

బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా పూర్తిస్థాయి సాక్ష్యాన్ని పరిశీలించాల్సిన అవసరంలేదు. ఆరోపణలకు ప్రాథమిక ఆధారాలున్నాయా లేదా అన్నది మాత్రమే చూడాలి. మళ్లించిన రూ.370 కోట్లను చంద్రబాబు నగదు రూపంలో తీసుకున్నారనేందుకు ఎలాంటి ఆధారాలను చూపలేదు. 1-6-2014 నుంచి 31-12-2018 వరకు తెలుగుదేశం పార్టీ బ్యాంకు ఖాతాల లావాదేవీల వివరాలను యూనియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడాల నుంచి తీసుకున్నట్లు సీఐడీ చెప్పింది. చంద్రబాబు మాజీ ముఖ్యమంత్రి. పైగా ఆయన ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు. సీఐడీ విశ్లేషణ, అభిప్రాయాల ఆధారంగా మళ్లించిన నిధులు తిరిగి టీడీపీ ఖాతాలకు చేరాయనేందుకు నిర్దిష్టంగా ఓ ముగింపునకు రాలేం. నిధుల మళ్లింపు విషయంలో సీఐడీ ప్రాథమిక ఆధారాలను సమర్పించలేకపోయింది. సీమెన్స్‌కు చెందిన సుమన్ బోస్, డిజైన్ టెక్‌కు చెందిన ఖన్విల్కర్ మధ్య పలు వాట్సాప్, ఎస్ఎంఎస్ మెసేజ్‌లు నడిచాయని సీఐడీ చెప్పింది. అందులో పేర్కొన్న కరెన్సీ నోట్ల నెంబర్లు ఈ కేసుకు సంబంధించినవే అని అనేందుకు ఎలాంటి ఆధారాల్లేవు.

సబ్ కాంట్రాక్టర్ల ఎగవేతకు చంద్రబాబుని బాధ్యుడిగా చేయలేరు

ఇక సీమెన్స్‌కు నిధుల విడుదలపై ఆర్థిక శాఖ అభ్యంతరం చెప్పినప్పటికీ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిధులు విడుదల చేసినట్లు సీఐడీ చెప్పింది. అభ్యంతరాలు వ్యక్తమైనప్పుడు నిధులు విడుదల చేసే అధికారం ముఖ్యమంత్రికి లేదని సీఐడీ వాదించలేదు. నిధుల విడుదలకు చంద్రబాబు మొగ్గు చూపినంత మాత్రాన, నేరంలో ఆయన పాత్ర ఉన్నట్లు కాదు. నిధులు మళ్లించినట్లు ఎలాంటి ఆధారాల్లేవు. సబ్ కాంట్రాక్టర్ల ఎగవేతకు చంద్రబాబును బాధ్యుడిగా చేయలేరన్న ఆయన తరఫు సీనియర్ న్యాయవాదితో ఈ కోర్టు ఏకీభవిస్తోంది. ఉల్లంఘనల గురించి అధికారులు చంద్రబాబుకు తెలియజేశారనేందుకూ ఎలాంటి ఆధారాల్లేవు. షౌజయత్ ఖాన్ అనే వ్యక్తి సీఐడీ ముందు ఇచ్చిన వాంగ్మూలం, సీమెన్స్ ఎండీ మాథ్యూ థామస్ ఈడీ ముందు ఇచ్చిన వాంగ్మూలాల్లో ఎక్కడా కూడా నేరంలో చంద్రబాబు పాత్రకు ప్రాథమిక ఆధారాలను చూపలేదు. అయితే, ఈ దశలో ఈ వాంగ్మూలాలు సరైనవా? కావా? అన్న అంశాల జోలికి ఈ కోర్టు వెళ్లడంలేదు. బెయిల్ పిటిషన్ విషయంలో కేసు లోతుల్లోకి వెళ్లి మినీ ట్రయల్ నిర్వహించాల్సిన అవసరంలేదు. బెయిల్ మంజూరు సమయంలో సుదీర్ఘ కారణాలను సైతం తెలియజేయడం అనవసరం. అంతిమంగా అన్నీ అంశాలను ట్రయల్ కోర్టు జడ్జి తేలుస్తారు.

నిధులు కొల్లగొట్టడంపై పూర్తి వివరాలు సమర్పణ

చంద్రబాబు మొదట తన తాత్కాలిక బెయిల్ పిటిషన్‌పై వాదనలు వినిపించారు. కంటి శస్త్ర చికిత్సను కారణంగా చూపారు. దీంతో జస్టిస్ మల్లికార్జునరావు కంటి శస్త్రచికిత్స నిమిత్తం ఈ నెల 28 వరకు చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ మంజూరు చేశారు.

అనంతరం.. ప్రధాన బెయిల్‌పైనా ఆయనే విచారణ జరిపారు. సీఐడీ తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ (ఏఏజీ) పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, అదనపు పీపీ శెట్టిపల్లి దుష్యంత్‌రెడ్డి, స్పెషల్ పీపీ యడవల్లి నాగ వివేకానందలు సుదీర్ఘ వాదనలు వినిపించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో చంద్రబాబు అండ్ కో ఎలా నిధులను కొల్లగొట్టింది, వాటిని ఎలా మళ్లించింది, హవాలా మార్గంలో ఆ నిధులు తిరిగి ఎలా టీడీపీ బ్యాంకు ఖాతాల్లోకి చేరాయో వివరించారు. ఈ కుంభకోణం ద్వారా చంద్రబాబు పొందిన ఆర్థిక లబ్ధిని ఆధారాలతో సహా కోర్టు ముందుంచారు. నోట్ల రద్దు సమయంలో టీడీపీ బ్యాంకు ఖాతాల్లోకి వచ్చిన నిధుల వివరాలను కోర్టుకు సమర్పించారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ మల్లికార్జునరావు ఈ నెల 16న తీర్పును రిజర్వ్ చేసిన విషయం తెలిసిందే.

చంద్రబాబు పార్టీ ప్రణాళికలను ప్రభావితం చేసినట్లవుతుంది..

బెయిల్ మంజూరు చేయడం, తిరస్కరించడం పూర్తిగా కోర్టు విచక్షణపై ఆధారపడి ఉంటుంది. అయితే, ఈ విచక్షణాధికారాన్ని న్యాయబద్ధంగా, మానవత్వ, కారుణ్య దృష్టితో ఉపయోగించాల్సి ఉంటుంది. ఈ కేసులో చంద్రబాబు మినహా మిగిలిన నిందితులందరూ ఇప్పటికే బెయిల్ లేదా ముందస్తు బెయిల్‌పై ఉన్నారు. 2021లో కేసు నమోదు చేయడానికి ముందు సీఐడీ 140 మందికి పైగా సాక్షులను విచారించి 4వేల పేజీల డాక్యుమెంట్లను సేకరించింది. దర్యాప్తు ముగింపు దశకు చేరిందనేందుకు ఇదే ఆధారమంటూ కేసు కొట్టివేత కోసం చంద్రబాబు దాఖలు చేసిన మరో వ్యాజ్యంలో ఇదే హైకోర్టు తన ఉత్తర్వుల్లో స్పష్టంగా చెప్పింది. అన్నీ డాక్యుమెంట్లు కూడా ప్రభుత్వ కస్టడీలోనే ఉన్నాయి. చంద్రబాబుకు కేంద్ర ప్రభుత్వం జెడ్ ప్లస్ భద్రత కల్పించింది. అందువల్ల ఆయన విదేశాలకు పారిపోయే అవకాశంలేదు. అంతేకాక.. సాక్షులను ప్రభావితం చేయడంగానీ, బెదిరించడంగానీ, సాక్ష్యాలను తారుమారు చేయడంగానీ జరగదు. చంద్రబాబు సాక్షులను ప్రభావితం చేస్తున్నట్లు, దర్యాప్తునకు ఆటంకం కలిగిస్తున్నారనేందుకు సీఐడీ ఆధారాలను చూపలేదు. చంద్రబాబు పీఏ పెండ్యాల శ్రీనివాస్ సీఐడీ ముందు హాజరుకాక పోవడమన్నది ఇక్కడ అంత ప్రాధాన్యత విషయం కాదు. మధ్యంతర బెయిల్ సందర్భంగా ర్యాలీలు, సమావేశాల్లో పాల్గొనడం, నిర్వహించడం చేయరాదని చంద్రబాబును ఆదేశించడం జరిగింది. ఇప్పుడు పూర్తిస్థాయి బెయిల్ మంజూరు చేసే సమయంలో కూడా అలాంటి షరతులు విధిస్తే అది చంద్రబాబు రాజకీయ పార్టీ ప్రణాళికలను ప్రభావితం చేస్తుంది.

పది నిమిషాల్లోనే టీడీపీకి తీర్పు కాపీ..

మరోవైపు.. హైకోర్టు తీర్పు వెలువరించిన 10 నిమిషాల్లోనే తీర్పు కాపీ తెలుగుదేశం వర్గాలకు చేరిపోవడం గమనార్హం. దీంతో ఈ తీర్పు కాపీని వారు విస్తృతంగా వాట్సాప్ గ్రూపుల్లో ప్రచారం చేశారు. టీడీపీ న్యాయవాదులు స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు.

పరిధి దాటినట్లనిపిస్తోంది

'బెయిల్ విషయంలో సుప్రీంకోర్టు నిర్దేశించిన కొలమానాలకు విరుద్ధంగా హైకోర్టు వ్యవహరించింది. చంద్రబాబు నాయుడు లేవనెత్తని పలు అంశాల జోలికి హైకోర్టు వెళ్లింది. వాటిని హైకోర్టు పరిగణనలోకి తీసుకుని ఉండకూడదు. అందువల్ల హైకోర్టు తీర్పు లోపభూయిష్టం. బెయిల్ దశలో హైకోర్టు తన పరిధిని దాటి వ్యవహరించింది. ఆధారాల గురించి హైకోర్టు వ్యక్తంచేసిన అభిప్రాయాల విషయంలో పరిధి దాటింది. దర్యాప్తు కొనసాగుతుండగా దర్యాప్తులో లోపాలను ప్రస్తావించింది. బెయిల్ పిటిషన్ విచారణను అడ్డంపెట్టుకున్న తెలుగుదేశం పార్టీ వర్గాలు దర్యాప్తునకు అడ్డుగోడలా నిలిచాయి. సీఐడీ కోరిన వివరాలు ఏ మాత్రం అందజేయలేదు. కేసు పూర్వాపరాల్లోకి వెళ్లి తీర్పునివ్వడం ద్వారా కింది కోర్టు అధికారాల్లో హైకోర్టులో జోక్యం చేసుకున్నట్లయింది. వాస్తవానికి బెయిల్ కేసుల్లో కేసు పూర్వాపరాల్లోకి, లోతుల్లోకి వెళ్లకూడదు. బెయిల్ పిటిషన్‌పై వాదనలు జరిగే సమయంలో చంద్రబాబు న్యాయవాదులు తమ వాదనలను వినిపించలేదు. దీనిపై సీఐడీ అభ్యంతరం లేవనెత్తింది. ఈ అభ్యంతరాన్ని హైకోర్టు రికార్డ్ కూడా చేసింది. ఈ బెయిల్ పిటిషన్ విషయంలో హైకోర్టు తీరు అసాధారణం. ఆరోపణలు, దర్యాప్తుపై కింది కోర్టు చేయాల్సిన పూర్తిస్థాయి ట్రయల్‌ను హైకోర్టు నిర్వహించినట్లయింది.' అని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా

మంగళవారం । 21 । నవంబర్ । 2023




దుర్గమ్మ సేవలో...

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు.దుర్గాప్రసాద్‌రావు కుటుంబ సమేతంగా సోమవారం దుర్గమ్మను దర్శించుకున్నారు.



రైతుల సంక్షేమమే ధ్యేయం

కోడూరు: అఖిల భారత సహకార వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని మండలంలోని ఉల్లిపాలెం పీఏసీఎస్ వద్ద సోమవారం నిర్వహించారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం 524.50 అడుగుల వద్ద ఉంది. ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 27,440, ఎస్ఎల్‌బీసీకి 900 క్యూసెక్కులు విడుదలవుతోంది.

న్యూస్‌రీల్

దుర్గమ్మ సేవలో గిరిజన సంక్షేమశాఖ మంత్రి



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర కుటుంబ సమేతంగా సోమవారం దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చేసిన మంత్రిని ఆలయ అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్న అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందచేయగా, ఆలయ ఏఈవో చంద్రశేఖర్ అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలు అందచేశారు. వన్‌టౌన్ శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి(పాత శివాలయం) వార్ల దేవస్థానాన్ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాజన్నదొర సోమవారం సందర్శించుకున్నారు.

బీసీ కులగణన చారిత్రాత్మక ఘట్టం



లబ్బీపేట(విజయవాడతూర్పు): దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో బీసీల కుల గణన చేయడం ఒక చారిత్రాత్మక ఘట్టమని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ సోమవారం నగరంలోని ఓ హోటల్‌లో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణను కలిసి బీసీ ప్రతినిధులు సత్కరించారు. ఈ సందర్భంగా కేసన శంకరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ కులాల గణన చేయడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని చెప్పారు. బీసీ కులాల గణన చాలా పారదర్శకంగా నిర్వహించాలని, ప్రభుత్వానికి మంచిపేరు వచ్చేలా, ప్రజల హృదయాల్లో చిరస్థాయిలో నిలిచిపోయేలా చేయాలని కోరారు. సంచారజాతులు వంటి కులాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. మంత్రిని కలిసిన వారిలో బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు అన్నవరపు నాగమల్లేశ్వరరావు, షేక్ ముస్తాఫా, మేకా వెంకటేశ్వరరావు, కనకారావు, చెప్పాడ చందు తదితరులున్నారు.

సాహితీ వికాసానికి తెలుగు అకాడమీ కృషి



విజయవాడ కల్చరల్: తెలుగు సాహితీ వికాసానికి తెలుగు అకాడమీ కృషి చేస్తుందని తెలుగు సంస్కృత అకాడమీ చైర్‌పర్సన్ డాక్టర్ నందమూరి లక్ష్మీపార్వతి అన్నారు. 56 వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గాంధీనగర్ హనుమంతరాయ గ్రంథాలయంలో సోమవారం నిర్వహించిన ముగింపు వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలుగు సాహిత్యానికి అంతర్జాతీయ కీర్తి తెచ్చిన మహనీయుల సేవలను నిత్యం స్మరించుకోవాలని సూచించారు. తెలుగు అకాడమీ ప్రచురించిన అన్ని పుస్తకాలను గ్రంథాలయాలకు పంపిణీ చేస్తామని తెలిపారు. సర్వోత్తమ గ్రంథాలయ నిర్వాహకురాలు డాక్టర్ రావి శారద, హనుమంతరాయ గ్రంథాలయం అధ్యక్షుడు డోగిపర్తి శంకరావు, బహుగ్రంథ కర్త డాక్టర్ జీవీ పూర్ణచందు, గ్రంథాలయ కమిటీ సభ్యులు బెల్లపు బాబ్జీ, నీలం దుర్గారావు, ఆదాం, ఉద్యోగులు కృష్ణప్రియ, అరుణ పాల్గొన్నారు. నిర్వాహకులు డాక్టర్ నందమూరి లక్ష్మీపార్వతిని ఆత్మీయంగా సత్కరించారు.

యార్డుకు 29,271 బస్తాల మిర్చి రాక

కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు సోమవారం 26,681 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ-నామ్ విధానం ద్వారా 29,271 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్-5, 273, 341, 4884, సూపర్-10 రకాల మిర్చి సగటు ధర రూ.9,000 నుంచి రూ.23,500 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.8,500 నుంచి 24,000 వరకు లభించింది. ఏసీ కామన్ రకం క్వింటాలుకు రూ.8,500 నుంచి రూ.23,200 వరకు పలికింది. ఏసీ ప్రత్యేక రకాల మిర్చికి రూ.9,000 నుంచి 25,000 వరకు ధర లభించింది.

కార్తిక కాంతులు



కార్తికమాసం తొలి సోమవారం నేపథ్యంలో దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామునే పెద్ద సంఖ్యలో మహిళలు ఆలయాలకు చేరుకొని కార్తికదీపాలు వెలిగించారు. ప్రధానంగా శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. నందిగామంలోని శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. కృష్ణానదితో పాటు సముద్రతీరంలో పుణ్యస్నానాలు చేసేందుకు భక్తులు తరలివచ్చారు. విజయవాడలోని పలు శివాలయాల్లో కార్తిక దీపాలు వెలిగించి పూజలు చేశారు. – సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ



చిరు జల్లులతో రైతుల్లో గుబులు



కంకిపాడు: ఖరీఫ్ వరి పంట చేతికందే తరుణంలో వాతావరణంలో ఏర్పడుతున్న మార్పులు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. అల్పపీడన ప్రభావంతో సోమవారం మధ్యాహ్నం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై మబ్బులు కమ్మేసింది. పలు చోట్ల అక్కడక్కడా జల్లులు కురిశాయి. ఇప్పటికే రైతులు వరి పంట కోతకోసి బహిరంగ ప్రదేశాల్లో ఆరబోసుకున్నారు. మరికొన్ని చోట్ల కూలీలతో కోత కోయించటంతో పనలు పొలాల్లో ఉన్నాయి. వాతావరణం మబ్బులు కమ్మటంతో పాటుగా చిరుజల్లులు కురవటంతో ఆరబోసిన ధాన్యం రాశులుగా ఎత్తి తడిచిపోకుండా పరదాలు కప్పుకున్నారు. తడిచిన వరి పనలను ఆరబెట్టే ప్రయత్నం చేశారు. మబ్బులు, చలిగాలులు కొనసాగుతుండటంతో రైతుల్లో గుబులు రేగుతోంది.

కొండలమ్మకు రూ.26.17 లక్షల ఆదాయం



గుడ్లవల్లేరు: కొండలమ్మ అమ్మవారి ఆలయంలో భక్తులు వేసిన కానుకలను తనిఖీ అధికారి కె.వి. గోపాలరావు సమక్షంలో సోమవారం లెక్కించారు. 57 రోజులకు గాను రూ.26,17,186 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ కానూరి సురేష్, చైర్మన్ శేషం గోపి తెలిపారు. అలాగే ఐదు గ్రాముల బంగారంతో పాటు 193 గ్రాముల వెండి కానుకల కింద వచ్చాయన్నారు. కార్యక్రమంలో ధర్మకర్తలు పామర్తి వెంకటస్వామి, కొమ్మనబోయిన రవిశంకర్, వల్లూరు వెంకట్రావు పాల్గొన్నారు.

బాధ్యతగా భరోసా...

- విద్యా దీవెనకు ఉమ్మడి ఖాతా తప్పనిసరి
- ఎన్టీఆర్ జిల్లాలో 40 వేల మంది విద్యార్థులు
- ఉమ్మడి ఖాతా ఓపెన్ చేయాల్సిన వారు 22 వేలు
- సక్రమంగా ఫీజు చెల్లింపునకు మార్గం సుగమం



ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): జగనన్న విద్యా దీవెన పథకం మరింత పారదర్శకంగా అమలుజేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ పథకం కింద ఇంతవరకు విద్యార్థుల తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం నిధులు జమ చేస్తోంది. ఖాతాల్లో జమ య్యాక ఆ సొమ్మును వారు కాలేజీ యాజమాన్యాలకు ఫీజుగా అందజేస్తున్నారు. ఇలా ఖాతాల్లో నగదు జమయిన విషయం తల్లిదండ్రులు చెబితే తప్ప కొందరు విద్యార్థులకు తెలియడం లేదు. దీంతో కాలేజీ యాజమాన్యాలు ఒత్తిడి తీసుకురావటంతో విద్యార్థులు కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ అంశాన్ని గమనించిన ప్రభుత్వం తాజాగా విద్యార్థితో పాటుగా తల్లి పేరుతో ఉమ్మడి బ్యాంక్ ఖాతాలో జమ చేయాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో సాంఘిక సంక్షేమ శాఖ ఈ నెల 24లోగా ఉమ్మడి బ్యాంక్ ఖాతా ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ పథకం కింద ఈ నెల 28న ప్రభుత్వం నిధులు జమ చేయనుంది.

కోర్సును బట్టి ఫీజు అందజేత...

ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఇంజినీరింగ్, ఎంబీబీఎస్ తదితర కోర్సుల విద్యార్థులకు జగనన్న విద్యా దీవెన కింద కోర్సును బట్టి ప్రభుత్వం రూ.15 వేల నుంచి రూ.లక్ష వరకూ ఆర్థిక సాయం అందిస్తోంది. ఈ పథకం కింద ఎస్సీ, కోర్సు చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఉమ్మడి ఖాతాలు తెరవాల్సిన అవసరం లేదు. వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా విద్యాదీవెన సొమ్మును ఆధార్ కార్డుల ఆధారంగా ఆన్‌లైన్‌లో నేరుగా జమ చేస్తున్నాయి. ఇప్పటికే ఈ సొమ్ము జమ అయింది. చివరి సంవత్సరం మిగిలి ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటారనే ముందుచూపుతో ప్రభుత్వం ఇలా మినహాయించింది. బీసీ, ఇతర వర్గాల విద్యార్థులకు మాత్రం విద్యా దీవెనను రాష్ట్ర ప్రభుత్వమే జమ చేస్తోంది. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి మూడు విడతల సొమ్మును క్రమం తప్పకుండా ఇప్పటికే విడుదల చేసింది. నెలాఖరులోపు నాలుగో విడత విడుదల చేయనుంది.

ఎన్టీఆర్ జిల్లాలో.....

ఎన్టీఆర్ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ తదితర సామాజిక వర్గాలకు చెందిన సుమారు 40 వేల మంది విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన పథకాల ద్వారా మేలు జరుగుతుంది. అందులో ప్రభుత్వ తాజా ఆదేశాల మేరకు సుమారు 22 వేల మంది నూతనంగా ఉమ్మడి బ్యాంక్ ఖాతాలను తెరవాల్సి ఉంది. వాటిని తెరిపించేందుకు ఇప్పటికే అధికారులు కసరత్తు ప్రారంభించారు. బ్యాంక్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఉమ్మడి బ్యాంక్ ఖాతా తప్పనిసరి



జగనన్న విద్యాదీవెన, వసతి దీవెనకు అర్హులైన విద్యార్థులు తల్లితో కలిసి ఈ నెల 24లోపు ఉమ్మడి బ్యాంక్ ఖాతా తెరవాలి. ఎస్సీ విద్యార్థులు, చివరి సంవత్సరం చదివేవారు ఈ ఖాతా తెరవాల్సిన అవసరం లేదు. ఉమ్మడి ఖాతా తెరిచాక ఆ వివరాలను తమ పరిధిలోని సచివాలయాలకు తెలియజేయాలి. ఉమ్మడి బ్యాంకు ఖాతా అకౌంట్ పుస్తకంలోని మొదటి పేజీ కాపీని అందించాలి. నాలుగో విడత విద్యాదీవెన పథకం నగదు విడుదలకు ఈ ప్రక్రియ తప్పనిసరి. సచివాలయ సిబ్బంది ఉమ్మడి బ్యాంక్ ఖాతా వివరాలను నవశకం లాగిన్‌లో అప్‌డేట్ చేస్తారు. ఖాతాలు తెరిచే విషయంలో తల్లిదండ్రులు, కాలేజీల ప్రిన్సిపాళ్లు, సచివాలయ సిబ్బంది, బ్యాంక్ మేనేజర్లు సహకరించాలి.

బి.విజయభారతి, ఎస్సీ వెల్ఫేర్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆఫీసర్, ఎన్టీఆర్ జిల్లా

అందరికీ ఆధునిక వైద్యం



విజయవాడ ఏపీఐఐసీ కాలనీలో యూపీహెచ్‌సీ నూతన భవనం

వైద్య సేవల్లో యూపీహెచ్‌సీలు భేష్

- మెరుగైన వైద్య సేవలకు జాతీయ నాణ్యతా ప్రమాణాల గుర్తింపు
- 8 కేంద్రాల్లో గర్భిణులకు అల్ట్రాసౌండ్ స్కానింగ్ మిషన్‌లు
- జిల్లాలో 19 యూపీహెచ్‌సీలకు కొత్త భవనాల నిర్మాణం
- ఒక్కో భవనానికి రూ. కోటి వెచ్చించిన వైనం

లబ్బీపేట(విజయవాడతూర్పు): ఒకప్పుడు ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలుగా ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రాలు నేడు సంపూర్ణ వైద్య సేవలకు నిలయాలుగా మారాయి. వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పీహెచ్‌సీలను బలోపేతం చేయడంతో పాటు, గత ప్రభుత్వ నిర్లక్ష్యంగా కునారిల్లుతున్న అర్బన్ హెల్త్ సెంటర్లపై కూడా ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. అందులో భాగంగా పట్టణ ప్రాంతాల్లో ప్రతి 25 వేల మందికి ఒక వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి సమగ్ర సౌకర్యాలు కల్పించింది. దీంతో ప్రస్తుతం ఆధునిక వైద్య సేవలకు నిలయాలుగా మారాయి. వృద్ధులు, బాలింతలు, గర్భిణులు, పిల్లలు ఇలా అందరూ అక్కడ వైద్య సేవలు పొందుతున్నారు. ప్రభుత్వం పూర్తి స్థాయిలో వైద్య సిబ్బందిని నియమించింది. అంతేకాకుండా 63 రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు, 172 రకాల మందులు అందుబాటులో ఉంటున్నాయి.



వ్యాధి నిర్ధారణ పరీక్షల కోసం ఏర్పాటు చేసిన ల్యాబొరేటరీ

శాశ్వత భవనాల నిర్మాణం....

జిల్లాలో 48 వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉండగా, వాటిలో కొన్నింటికే శాశ్వత భవనాలు ఉన్నాయి. కొత్తగా 19 కేంద్రాల్లో శాశ్వత భవనాలను నిర్మాణం చేశారు. ఒక్కో భవనానికి రూ. కోటి చొప్పున వెచ్చించారు. విజయవాడలోని గుణదల, చుట్టుగుంట, కృష్ణలంక, అయోధ్యనగర్, నాగార్జుననగర్, భవానీపురం, రోటరీనగర్, చిట్టినగర్, దేవీనగర్, అజిత్‌సింగ్‌నగర్, కార్మికనగర్, రామలింగేశ్వరనగర్‌లతో పాటు, జగ్గయ్యపేట, కొండపల్లి, తిరువూరు, నందిగామ మున్సిపాలిటీల్లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నూతనంగా భవనాలు నిర్మించారు. ప్రతి యూపీహెచ్‌సీలో రూ. 50 లక్షలు విలువచేసే వ్యాధి నిర్ధారణ పరికరాలు అందజేశారు.

పెద్ద సంఖ్యలో రోగులు రాక....

ప్రస్తుతం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆధునిక వైద్య సేవలు అందిస్తున్నారు. అందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ నాణ్యతా ప్రమాణాల ధ్రువీకరణ గుర్తించి ఇవ్వడమే నిదర్శనంగా చెప్పవచ్చు. ఆయా కేంద్రాల్లో ప్రతిరోజూ 50 నుంచి 60 మందికి వైద్య పరీక్షలు చేస్తున్నారు. గైనకాలజీ, ఆర్థోపెడిక్ వంటి స్పెషాలిటీ వైద్యులు నిర్దేశించిన రోజుల్లో ఆయా కేంద్రాలను సందర్శిస్తున్నారు. 8 కేంద్రాల్లో అల్ట్రాసౌండ్ స్కానింగ్ మెషిన్‌లు అందుబాటులో ఉన్నాయి. వాటి ద్వారా గర్భిణులకు స్కానింగ్ చేసి హైరిస్క్ కేసులను గుర్తిస్తున్నారు. కొత్త భవనాల్లో లేబర్ రూమ్‌లు, పది పడకల వార్డులు కూడా ఏర్పాటు చేయడంతో త్వరలో ప్రసవాలు చేసేందుకు సైతం సిద్ధంగా ఉన్నారు.


నాణ్యమైన వైద్య సేవలు



ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేశాం. వాటిలో 63 రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు, 172 రకాల మందులు ఇస్తున్నాం. 8 సెంటర్లలో స్కానింగ్ మెషిన్‌లు ఏర్పాటు చేశాం. ప్రతి సోమ, గురువారాల్లో మధుమేహ రోగుల కోసం ఉదయం 8 గంటల నుంచే సేవలు ప్రారంభిస్తున్నాం. ఎలాంటి ఆరోగ్య సమస్యతో వచ్చినా తక్షణమే సేవలు అందిస్తున్నాం.

డాక్టర్ మాచర్ల సుహాసిని, డీఎంహెచ్‌ఓ, ఎన్టీఆర్‌జిల్లా

బాగా చూస్తున్నారు



లబ్బీపేటలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో రోగులను బాగా చూస్తున్నారు. అక్కడ అన్ని రకాల పరీక్షలు చేస్తున్నారు. జ్వరంతో వెళితే డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి వాటితో పాటు, ఇతర వ్యాధులకు ఇక్కడే నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. ఒకప్పుడు ఏదైనా పరీక్ష చేయించుకోవాలంటే, పెద్దాస్పత్రికి వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ అవసరం లేదు. కిడ్నీ, లివర్, కొలస్ట్రాల్ పరీక్షలు కూడా చేసి, రిపోర్టులు ఇస్తున్నారు. అక్కడ అందిస్తున్న వైద్య సేవలపై ప్రజలకు నమ్మకం పెరిగింది. దీంతో వైద్య పరీక్షల కోసం యూపీహెచ్‌సీలకు వెళ్తున్నారు.

చింతగుంట విజయ్, ఫకీరుగూడెం

స్పందన సమస్యలకు సత్వర పరిష్కారం

విజయవాడ సబ్ కలెక్టర్ అదితిసింగ్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందనలో నమోదవుతున్న అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని సబ్ కలెక్టర్ అదితి సింగ్ అన్నారు. కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. సబ్ కలెక్టర్ అదితిసింగ్, డీఆర్వో ఎస్వీ నాగేశ్వరరావు జెడ్పీ సీఈవో జ్యోతిబసు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. స్పందనకు వచ్చిన వారితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని అర్జీలను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అదితిసింగ్ మాట్లాడుతూ డివిజన్, మండల, గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమాల్లో నమోదవుతున్న అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని ఆదేశించారు. నిర్దేశించిన గడువు లోగా పరిష్కరిస్తే అర్జీదారులు సంతృప్తి చెందుతారని పేర్కొన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలని సూచించారు. స్పందనలో మొత్తం 112 అర్జీలు నమోదయ్యాయన్నారు. వీటిలో రెవెన్యూ 48, పోలీస్ శాఖ 22, పంచాయతీరాజ్ 5, విభిన్న ప్రతిభవంతులు 5, హెల్త్ 4, బీసీ వెల్ఫేర్ 4, ఐసిడిఎస్ 4, సర్వే అండ్ సెటిల్‌మెంట్ 3, అటవీ 2, దేవాదాయ శాఖ 2, డీఆర్డీఏ 2, పౌరసరఫరాలు 2, విద్య 1, మత్స్య 1, పశుసంవర్ధక శాఖ 1, వ్యవసాయ 1. గనులు భూగర్భ శాఖ 1, ఎక్సైజ్1, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ 1, రోడ్లు భవనాలు 1, హౌసింగ్ 1, యూత్ వెల్ఫేర్ 1, కార్పొరేషన్ 1, ఉపాధికల్పన 1 అర్జీలు నమోదు అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ డీఎం యం వెంకటేశ్వరర్లు,డీఆర్‌డీఏ పీడీ కె. శ్రీనివాసరావు, హౌసింగ్ ఏడీ రజినీకుమార్, వ్యవసాయ శాఖ అధికారి ఎస్. నాగమణెమ్మ, డ్వామా పీడీ జె. సునీత వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



స్పందన కార్యక్రమంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న సబ్ కలెక్టర్ అదితి సింగ్

పేదల ఆత్మ బంధువు జగనన్న



ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడ టౌన్: జగనన్న పేదల ఆత్మ బంధువు అని ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరారావు (నాని) అన్నారు. గుడివాడ 11వ వార్డులో సోమవారం ముస్లిం మైనార్టీ సంచార జాతులకు కుల ధ్రువీకరణ బీసీ (ఈ) సర్టిఫికెట్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలను గుర్తించి వారికి సమాజంలో మెరుగైన స్థానం కల్పించిన ఘనత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డికే దక్కుతుందని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముస్లిం మైనార్టీలు వెనుకబడి ఉన్నారని గుర్తించి నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటవేశారని చెప్పారు. ఆయన కుమారుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మరో అడుగు ముందుకు వేసి ముస్లింలలో ఒక వర్గమైన సంచారజాతులు (ఫకీరు) లను గుర్తించి వారికి కార్పొరేషన్ ఏర్పాటుచేయడంతో పాటు రాజకీయ గుర్తింపు తెచ్చి రిజర్వేషన్‌లో వాటా కల్పించారని పేర్కొన్నారు. అందులో భాగంగా వారిని బీసీఈ గా గుర్తించి కుల ధ్రువీకరణ పత్రాలు పొందే వెసులుబాటు కల్పించారన్నారు. 22 మంది ముస్లిం మైనార్టీలకు బీసీఈ సర్టిఫికెట్‌లు అందించామని వెల్లడించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి మంచినీటి సమస్య పరిష్కారానికి పట్టణంలో 100 ఎకరాలు కొంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నందివాడ మండలం జనార్ధనపురంలో 110 ఎకరాలు కొనుగోలు చేశారని వివరించారు. ఇవి కాక టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టి 74 ఎకరాలు, జగనన్న కాలనీ కోసం 180 ఎకరాలు, గుడ్లవల్లేరులో 30 ఎకరాలతో కలిపి మొత్తం నియోజకవర్గంలో ప్రజల అవసరాలకు 625 ఎకరాల భూమిని కొనుగోలు చేసిన ఘనత తండ్రీ కొడుకులకే దక్కుతుందన్నారు. త్వరలోనే అన్ని రోడ్లు మరమ్మతులు చేసి అవసరమైన చోట పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బందరు ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని), తహసీల్దార్ కె.ఆంజనేయులు, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, సీనియర్ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పాలేటి చంటి, పాలడుగు రామ్‌ప్రసాద్, ఎంవీ నారాయణరెడ్డి, సంచారజాతుల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ షేక్ సయ్యద్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

దుర్గాఘాట్‌లో పుణ్య స్నానాలకు అనుమతి

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గాఘాట్‌లో పుణ్యస్నానాలు ఆచరించేందుకు సోమవారం నుంచి భక్తులను అనుమతించారు. తెల్లవారుజామున పవిత్ర దుర్గాఘాట్‌లో కృష్ణమ్మకు ఆలయ స్థానాచార్య శివప్రసాద్ శర్మ, ఆలయ వైదిక కమిటీ సభ్యులు మారుతీ యజ్ఞనారాయణ శర్మ పూజలు నిర్వహించారు. కృష్ణమ్మకు పసుపు, కుంకుమ, పూజా సామగ్రిని సమర్పించారు. తొలుత ఆలయ స్థానాచార్య, అర్చకులు కుటుంబ సమేతంగా పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం ఘాట్‌లోకి స్నానాలు చేసేందుకు భక్తులను అనుమతించారు. కార్తీక మాసం నుంచి నదిలోకి దిగి పుణ్యస్నానాలు ఆచరించేలా ఏర్పాట్లు చేయాలని దుర్గగుడి పాలక మండలి సభ్యులు, చైర్మన్ కర్నాటి రాంబాబు పాలక మండలి సమావేశంలో తీర్మానించారు. గత రెండు నెలలుగా స్నానఘాట్‌లో పూడిక తీత పనులు చేపట్టారు. కార్తిక మాసం తొలి సోమవారం నేపథ్యంలో భక్తులను నదిలోకి స్నానాలకు అనుమతించామని ఈఈ ఎల్. రమాదేవి పేర్కొన్నారు.



రూ.38 లక్షలు ఆర్థిక సహాయం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): టీబీ రోగులకు పౌష్టికాహారం అందించేందుకు కోహాన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా రూ.38 లక్షలు ఆర్థిక సహాయం ప్రకటించింది. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఈమేరకు చెక్కును సంస్థ ప్రతినిధులతో కలిసి జగ్గయ్యపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావుకు అందజేశారు.

బాలలకు బంగారు భవిష్యత్తును అందిద్దాం

- బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో భాగస్వాములవుదాం
- రాష్ట్ర ప్రణాళికా బోర్డు ఉపాధ్యక్షుడు మల్లాది విష్ణువర్ధన్


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు

కృష్ణలంక(విజయవాడతూర్పు): బాలల హక్కులను పరిరక్షించి బంగారు భవిష్యత్తును అందించడంతో పాటు బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర ప్రణాళికా బోర్డు వైస్ చైర్మన్, ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్ పిలుపునిచ్చారు. గవర్నర్‌పేటలోని ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ (సీఆర్ఏఎఫ్), జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాల ముగింపు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధిద్దాం-బాలల హక్కులు రక్షిద్దాం, దత్తత ద్వారా తల్లిదండ్రులు-బాలల హక్కు పోస్టర్లను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే విష్ణు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న బాలల హక్కుల చట్టాలను సమర్థంగా అమలు చేసినప్పుడే చిన్నారులకు బంగారు భవిష్యత్తును అందించగలుగుతామన్నారు. బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. బాల్య వివాహాలపై ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నప్పటికీ ఇంకా అక్కడక్కడ కొన్ని ఘటనలు చోటుచేసుకుంటున్నాయని, వీటిని పూర్తిస్థాయిలో అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. బాలల హక్కులు, చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. అడిషనల్ డీసీపీ వెంకటరత్నం మాట్లాడుతూ బాలలతో పనిచేయించే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ జి.ఉమాదేవి మాట్లాడుతూ జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణపై ప్రత్యేకంగా దృష్టి పెట్టడంతో పాటు బాలల సంరక్షణపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్ అవుతు శైలజారెడ్డి, ఎస్సీపీసీఆర్ మెంబర్ రాజేంద్రప్రసాద్, దిశ ఏసీపీ వీవీ నాయక్, చైల్డ్‌రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ డైరెక్టర్ ఫ్రాన్సిస్, ఐసీడీఎస్ సీడీపీవోలు జి.మంగమ్మ, కె.నాగమణి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు, ఏపీఎస్ఆర్ఎంసీ హైస్కూల్, సీవీఆర్ హైస్కూల్, వీఎం రంగా బాలికల పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

23 నుంచి భవానీ మండల దీక్షలు

- 26న కోటి దీపోత్సవం
- డిసెంబర్ 13 నుంచి అర్ధమండల దీక్షలు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మ సన్నిధిలో ఈనెల 23వ తేదీ గురువారం నుంచి భవానీ మండల దీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇంద్రకీలాద్రిపై నిర్వహించే ఉత్సవాలలో రెండో అతి పెద్ద ఉత్సవమైన భవానీ దీక్షలకు ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివస్తారు. 23 నుంచి ఐదు రోజుల పాటు భక్తులు అమ్మవారి మండల దీక్షలను స్వీకరిస్తారు. దీక్ష స్వీకరణ కార్యక్రమాన్ని దేవస్థానం ఎంతో వైభవంగా నిర్వహిస్తుంది. గురువారం ఉదయం అమ్మవారి ప్రధాన ఆలయంలో మూలవిరాట్‌కు పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారికి పగడాలతో చేసిన దండను అలంకరిస్తారు. అమ్మవారి ఉత్సవ మూర్తిని ప్రధాన ఆలయం నుంచి మహా మండపం ఆరో అంతస్తుకు ఊరేగింపుగా తీసుకొస్తారు. అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై ఉత్సవ మూర్తిని ప్రతిష్టించి పూజా కార్యక్రమాలను నిర్వహిస్తారు. అఖండ జ్యోతి ప్రజ్వలనతో దీక్ష స్వీకరణ మహోత్సవం లాంఛనంగా ప్రారంభమవుతుంది. అమ్మవారి ఆలయంతో పాటు ఘాట్ రోడ్డులోని కామధేను అమ్మవారి ఆలయం వద్ద, గురు భవానీల పీఠంలోనూ భక్తులు అమ్మవారి దీక్షలను స్వీకరిస్తారు.

27న ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ

కార్తిక మాసాన్ని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో కోటి దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఈనెల 26వ తేదీ ఆదివారం సాయంత్రం అమ్మవారి పంచహారతుల సేవ అనంతరం కోటి దీపోత్సవం, జ్వాలా తోరణం వెలిగిస్తారు. 27వ తేదీ ఉదయం 5:55 గంటలకు ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ జరుగుతుంది.

డిసెంబర్ 26న అమ్మవారి కలశజ్యోతి మహోత్సవం

డిసెంబర్ 13వ తేదీ నుంచి 17వ తేదీ వరకు భక్తులు అమ్మవారి అర్ధమండల దీక్షలను స్వీకరిస్తారు. ఇక డిసెంబర్ 26వ తేదీ పౌర్ణమిని పురస్కరించుకుని అమ్మవారి కలశజ్యోతి మహోత్సవం విజయవాడ సత్యనారాయణపురంలోని శ్రీ శివరామకృష్ణ క్షేత్రం నుంచి ప్రారంభమవుతుంది. దీక్ష విరమణలు వచ్చే ఏడాది జనవరి 3వ తేదీన ప్రారంభమై జనవరి 7వ తేదీ వరకు కొనసాగుతాయి. 3వ తేదీ ఉదయం మహా మండపం వద్ద దేవస్థానం ఏర్పాటు చేసే హోమగుండాలలో అగ్నిప్రతిష్టాపనతో దీక్ష విరమణలు ప్రారంభమవుతాయి. జనవరి 7వ తేదీ ఉదయం 10:30 గంటలకు ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వర స్వామి వారి ఆలయం సమీపంలోని యాగశాలలో నిర్వహించే పూర్ణాహుతితో దీక్ష విరమణలు పరిసమాప్తమవుతాయి.

రేపటి నుంచి ఆల్ ఇండియా పోస్టల్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంటు


లోగో ఆవిష్కరిస్తున్న పోస్ట్ మాస్టర్ జనరల్ మూర్తి, డైరెక్టర్ ఆఫ్ పోస్టల్ సర్వీసెస్ సందేశ్

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): తమ శాఖలో పనిచేస్తున్న సిబ్బందిలో క్రీడా సంస్కృతిని ప్రోత్సహించేందుకు ఈ నెల 22 నుంచి 26వ తేదీ వరకు 39వ ఆల్ ఇండియా పోస్టల్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని విజయవాడ రీజియన్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ డీఎస్‌వీఆర్ మూర్తి చెప్పారు. కృష్ణలంకలోని చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ ఏపీ సర్కిల్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం టోర్నమెంట్ లోగోను ఆవిష్కరించారు. అనంతరం మూర్తి మాట్లాడుతూ ఈ నెల 22 వ తేదీ నుంచి పటమటలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో ఈ టోర్నమెంట్ జరుగుతుందన్నారు. పురుషులు, మహిళల సింగిల్స్, డబుల్స్‌తో పాటుగా వెటరన్ విభాగాల్లో పోటీలు జరుగుతాయని చెప్పారు. అసాం, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హరియాణ, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచి సుమారు 150 మంది ఈ పోటీల్లో పాల్గొంటారని తెలియజేశారు. విజేతలకు 26వ తేదీ బహుమతులను అందజేస్తామన్నారు. పోస్టల్ సర్వీసెస్ (హెడ్ క్వార్టర్) డైరెక్టర్ సందేశ్ మహదేవప్ప కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఏపీ స్కూల్స్ ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్


బహుమతులు సాధించిన విజేతలతో అతిథులు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): చెస్ ఆడటం వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత పెరగడమే కాకుండా శరీరంలోని మెదడు చురుకుగా పనిచేస్తుందని ఆదాయపు పన్ను శాఖ జాయింట్ కమిషనర్ వి.కోటేశ్వరమ్మ చెప్పారు. స్థానిక కానూరులోని స్కాట్ స్ప్రైన్ స్కూల్ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ స్కూల్స్ ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ విజేతలకు సోమవారం ఆమె బహుమతులు అందజేశారు. చెస్ టోర్నమెంట్‌లో 8 నుంచి 16 ఏళ్ల లోపు వయస్సు ఉన్న 450 మంది విద్యార్థులు పాల్గొన్నారు. డాక్టర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ కో-ఆర్డినేటర్ డాక్టర్ వెలగా జోషి, మెప్మా స్టేట్ మిషన్ మేనేజర్ ఎన్ఎస్ఆర్ శ్రీనివాస్, చెస్ కోచ్ ఎస్‌కే కాశీం, రవీంద్రభారతి స్కూల్ డైరెక్టర్ శాంతి, ఆంధ్రా చెస్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ అమ్మినేని ఉదయ్‌కుమార్, ఎస్ఆర్ఆర్ చెస్ కోచింగ్ అకాడమీ ప్రెసిడెంట్ జె.శైలజ, స్కాట్ స్ప్రైన్ స్కూల్ సీఈఓ కె.జాహ్నవి, కృష్ణా జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ ఎస్.ఎం.ఫణి కుమార్ పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచిన 120 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

కృష్ణా యూనివర్సిటీ అంతర కళాశాలల రెజ్లింగ్ పోటీలు


విజేతలతో ఎస్ఆర్ఆర్ కళాశాల సిబ్బంది

మధురానగర్(విజయవాడసెంట్రల్): మాచవరం ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాలల మహిళలు, పురుషుల రెజ్లింగ్ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. పోటీలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి ప్రారంభించారు. పోటీలలో ఎస్ఆర్ఆర్ కళాశాలతో పాటు పీబీ సిద్ధార్థ కళాశాల, వికాస్ కాలేజీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, నున్న, కేబీఎన్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ వెయిట్ కేటగిరీలలో ఎస్‌కే ఖాశిం బాషా, కె.హరిశంకర్, కె.అజయ్, సీఎస్ సాయి తేజ తదితరులు విజేతలుగా నిలిచారు. విజేతలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర కె.భాగ్యలక్ష్మి, వ్యాయామ విద్య విభాగాధిపతి మండవ కోటేశ్వరరావు, డాక్టర్ డి.యుగంధర్ అభినందించారు.

ప్రేమికుల ఆత్మహత్య


పావని, రాకేష్ (ఫైల్)

గూడూరురూరల్ (తిరుపతి జిల్లా): విజయవాడలోని కోచింగ్ సెంటర్లో కుదిరిన స్నేహం విడదీయరాని బంధంగా మారింది. పెద్దలు తమ పెళ్లికి అంగీకరించరన్న భయంతో ఆ జంట రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడింది. గుంటూరు జిల్లా శ్రీరుక్మిణిపురానికి చెందిన అన్నంగి పావని (19) పశ్చిమ గోదావరి జిల్లా సగిపాడుకు చెందిన దండే రాకేష్(23) విజయవాడలో హోటల్ మేనేజిమెంట్ కోర్సు చేశారు. వీరిరువురూ ఆదివారం గూడూరు రైల్వే స్టేషన్‌కు మూడు కి.మీ.దూరంలో రైలు పట్టాలపై పడుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు.

అంతర్జాతీయ కరాటే పోటీలకు జంక్షన్ క్రీడాకారులు


అంతర్జాతీయ కరాటే పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో కోచ్ కట్టా సుధాకర్

హనుమాన్‌జంక్షన్ రూరల్: విశాఖపట్టణంలో జరగనున్న 19వ డబ్ల్యూకేఐ ఇంటర్నేషనల్ కరాటే చాంపియన్‌షిప్- 2023 పోటీల్లో పాల్గొనేందుకు హనుమాన్‌జంక్షన్‌కు చెందిన టైగర్ పవర్ కిక్ బాక్సింగ్ అండ్ కరాటే స్కూల్ క్రీడాకారులు ఎంపికైనట్లు కోచ్ కట్టా సుధాకర్ సోమవారం తెలిపారు. ఈ నెల 24, 25, 26 తేదీల్లో విశాఖ పోర్టు స్టేడియంలో జరిగే ఈ కరాటే పోటీల్లో 15 దేశాల నుంచి క్రీడాకారులు హాజరుకానున్నారని చెప్పారు. బాలుర విభాగంలో శివ సాయి ఆశ్రిత్ (27 కేజీలు), కట్టా మనోజ్ (27 కేజీలు), నిమ్మల వృశాంక్ (30 కేజీలు), కత్తుల సుందర చైతన్య (31 కేజీలు), కాంచన శర్వానంద్ (43 కేజీలు), తమ్మిన సూర్య సత్య నాగ ఈశ్వర్, కొనకళ్ల లోకేష్ కుమార్ (48 కేజీలు), ఆది విష్ణు నీల మణికంఠ (59 కేజీలు) పాల్గొంటారని వివరించారు. బాలికల విభాగంలో మత్తి హర్షిత (31 కేజీలు), మాటూరి సాహిత్యలక్ష్మి (43 కేజీలు), గోలి గోపిక (41 కేజీలు), కొనకళ్ల హారిక ధనలక్ష్మి (66 కేజీలు) పాల్గొంటారని కోచ్ కట్టా సుధాకర్ చెప్పారు. అంతర్జాతీయ కరాటే పోటీలకు హాజరుకానున్న ఈ క్రీడాకారులను శేరినరసన్నపాలెంకు చెందిన కమ్మిలి సూర్యనారాయణ మూర్తి అభినందించి, ఆర్థికసాయాన్ని అందించారని తెలిపారు.

గన్నవరం-పుట్టగుంట రహదారి విస్తరణకు రంగం సిద్ధం



గన్నవరం-పుట్టగుంట రహదారి

గన్నవరం: వాహనాల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉండే గన్నవరం-పుట్టగుంట ఆర్ అండ్‌బీ రహదారి విస్తరణకు రంగం సిద్ధమైంది. సుమారు రూ.35 కోట్లు సీఆర్ఎఫ్ నిధులతో ప్రస్తుతం ఉన్న రహదారిని బలోపేతం చేయడంతో పాటు విస్తరించనున్నారు. ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తయి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ శంకుస్థాపన చేశారు. త్వరితగతిన పనులు ప్రారంభించేందుకు కాంట్రాక్ట్ సంస్థ సన్నద్ధమవుతోంది. గన్నవరం నుంచి వయా పుట్టగుంట మీదుగా గుడివాడ వెళ్లేందుకు ఈ రహదారే ప్రధాన మార్గం. గతంలో పోల్చితే ఈ రహదారిపై వాహనాల రాకపోకలు గణనీయంగా పెరిగాయి. దీంతో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు విస్తరణ పనులు చేపట్టనున్నారు.

20 కిలోమీటర్ల పొడవునా...

అధ్వానంగా ఉన్న ఈ రహదారిని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ చొరవతో 2022లో రూ.9.80 కోట్లతో గన్నవరం నుంచి ఉంగుటూరు వరకు అభివృద్ధి చేసింది. దావాజిగూడెం గ్రామంలో పటిష్టంగా సీసీ రోడ్డు నిర్మాణం చేశారు. ఈ నేపథ్యంలో గన్నవరంలోని జీరో పాయింట్ నుంచి పుట్టగుంట వరకు 20.690 కిలో మీటర్లు పొడవునా ఏడు మీటర్లు వెడల్పు ఉన్న ఈ రహదారిని పది మీటర్లకు విస్తరించనున్నారు. అంతే కాకుండా భారీ వాహనాల తాకిడిని తట్టుకుని నిలబడే విధంగా రోడ్డును బలోపేతం చేయనున్నారు. దావాజిగూడెం రామాలయం నుంచి గన్నవరంలోని నేషనల్ హైవే వరకు సీసీ రోడ్డును నిర్మించనున్నారు. ఈ నిర్మాణం పూర్తయితే గన్నవరం నుంచి పుట్టగుంట వరకు విశాలమైన డబుల్ లైన్ రోడ్డు అందుబాటులోకి రానుంది.

అనుమానాస్పద స్థితిలో విద్యార్థిని మృతి


మృతి చెందిన లెహన్య

పెనమలూరు: కానూరులో ఇంటర్ చదువుతున్న విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో మృతి చెందటంతో పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ రామారావు తెలిపిన వివరాల ప్రకారం కానూరు ఎస్‌బీఐ కాలనీకి చెందిన కొమ్మినేని సుబ్బారావుకు భార్య ఇద్దరు పిల్లలు. ఆయన ఖమ్మంలో ప్రైవేటు కంపెనీలో అకౌంటెంట్‌గా పని చేస్తాడు. కుమార్తె లెహన్య(16) విజయవాడలో నారాయణ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఆమె కుడి చేయి లాగటం వలన అనారోగ్యంతో సరిగా చదవలేక పోతోంది. ఈ నెల 17వ తేదీన కాలేజీలో ఉండగా జ్వరం రావటంతో టాబ్లెట్ వేశారు. మరల 18న కూడా అనారోగ్యంగా ఉండటంతో లెహన్యను కానూరులో ప్రైవేటు ఆస్పత్రిలో కుటుంబ సభ్యులు చూపించారు. అయితే ఆదివారం రాత్రి ఒక్కసారిగా ఆమె ఆరోగ్యం క్షీణించటంతో అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను విజయవాడ ప్రైవేటు ఆస్పత్రికి కుటుంబ సభ్యులు తీసుకు వెళ్లారు. అక్కడ లెహన్య మృతి చెందింది. ఆమె మరణంపై తండ్రి సుబ్బారావు పోలీసులకు ఫిర్యాదు ఇవ్వటంతో కేసు నమోదు చేశారు. ఆమె మరణానికి కారణం తెలియలేదు. పోస్టుమార్టం రిపోర్టు రావల్సి ఉంది.

క్లుప్తంగా

రామలింగేశ్వరుడి సేవలో దేవదాయ శాఖ కమిషనర్



పెనమలూరు: యనమలకుదురులో వేంచేసి ఉన్న పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామివారి ఆలయాన్ని దేవదాయ, ధర్మదాయ కమిషనర్ ఎస్.సత్యనారాయణ సందర్శించారు. కార్తికమాసం తొలి సోమవారం కావడంతో కమిషనర్ ఆలయానికి వచ్చి స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఏపీ ధార్మిక పరిషత్ సభ్యుడు సంగా నరసింహారావు కమిషనర్‌ను శేషవస్త్రంతో సత్కరించి దేవస్థానం ఫొటోను బహూకరించారు. కార్యక్రమంలో ఈవో ఎం.గంగాధరరావు, ఆలయ ప్రధాన అర్చకుడు సాగర్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆటోనగర్(విజయవాడతూర్పు): రామలింగేశ్వరనగర్ స్క్రూబిడ్జి సమీపంలోని విద్యుత్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు కార్యనిర్వాహక ఇంజినీర్ బీవీ సుధాకర్ తెలిపారు. పకీర్‌గూడెం, ప్రగతినగర్, శ్రీరాంనగర్, చంద్రమౌళీపురం, ఎంజీ రోడ్డు, బెంజిసర్కిల్, స్వీట్ మ్యాజిక్ నుంచి మైత్రేయ వీధి వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు గమనించి సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

నేడు శాతవాహన కళాశాలలో ఆర్చరీ పోటీలు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): విశాలాంధ్ర రోడ్డులోని శాతవాహన కళాశాల ఆవరణలో కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాలల ఆర్చరీ మెన్ అండ్ ఉమెన్ కాంపీటీషన్స్ మంగళవారం నిర్వహిస్తున్నట్లు శాతవాహన కళాశాల ప్రిన్సిపాల్ కె.శంకరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనాలనే విద్యార్థులు కళాశాల గుర్తింపు కార్డుతో హాజరు కావాలన్నారు. మంగళవారం ఉదయం 9 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని, ఈ పోటీల్లో ప్రతిభ చూపిన వారిని కృష్ణా యూనివర్సిటీ మెన్ అండ్ ఉమెన్ టీమ్‌కు ఎంపిక చేస్తామని చెప్పారు. ఎంపికైన సభ్యులు డిసెంబర్ 19 నుంచి 22వ తేదీ వరకు పంజాబ్‌లో జరిగే సౌత్ వెస్ట్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఆర్చరీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

కరాటేలో సత్తా చాటిన విద్యార్థి



లబ్బీపేట(విజయవాడతూర్పు): తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 19న నిర్వహించిన ఆలిండియా ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ 8వ కాంటినెంటల్ షోటోకాన్ కరాటే డు ఇండియా కప్ 2023 పోటీల్లో నలంద విద్యార్థి సౌర్యపురోహిత్ అద్భుత ప్రతిభ చూపాడు. తెలంగాణ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో సబ్ జూనియర్ విభాగంలో 8వ తరగతి చదువుతున్న సౌర్య పురోహిత్ గోల్డ్‌మెడల్‌తో పాటు రూ.10 వేలు నగదు బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం విద్యార్థిని ఆ స్కూల్ ప్రిన్సిపాల్ మాదల పద్మజ, కరాటే కోచ్ శ్రీహర్ష, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

సామాన్యులకు నాణ్యమైన వైద్యమే లక్ష్యం

- వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్
- జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు 100 పూర్తి



రాణిగారితోటలో ఆరోగ్య మేళాలో వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న దేవినేని అవినాష్, డెప్యూటీ మేయర్ దుర్గ, కార్పొరేటర్ రామిరెడ్డి తదితరులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): రాష్ట్రంలోని సామాన్యులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం వైద్య రంగంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. అందులో భాగంగా స్పెషాలిటీ వైద్యులతో ప్రజలకు చేరువలో జగనన్న ఆరోగ్య సురక్ష మెగా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా సోమవారం 19వ డివిజన్ పున్నమ్మతోట, 17వ డివిజన్‌లోని రాణిగారితోట శాంపిల్ బిల్డింగ్, 15వ డివిజన్‌లోని వినోద్ పబ్లిక్ స్కూల్‌లో మెగా ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఆయా శిబిరాలను దేవినేని అవినాష్ లాంఛనంగా ప్రారంభించారు.

శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి..

ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని 100 సచివాలయాల్లో మెగా ఆరోగ్య శిబిరాలు నిర్వహించామన్నారు. ఆయా వైద్య శిబిరాల్లో స్పెషాలిటీ వైద్యులు పాల్గొని, అనారోగ్యంతో ఉన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇక్కడ స్పెషాలిటీ వైద్యులను ప్రజల చెంతకు పంపి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. వైద్య రంగంలో ముఖ్యమంత్రి చేపట్టిన కార్యక్రమాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. గత ప్రభుత్వం వైద్య రంగాన్ని నిర్వీర్యం చేసి, పేదలకు వైద్యాన్ని దూరం చేసిందని ఆరోపించారు. ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, కార్పొరేటర్లు తంగిరాల రామిరెడ్డి, ఎండీ రెహానా నాహీద్, వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు బుర్రి జగ్జీవన్‌రావు, చింతగుంట విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో ఆదరణను చూసి ఓర్వలేకే విమర్శలు

కృష్ణలంక(విజయవాడతూర్పు): ప్రజల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు విమర్శలకు దిగుతున్నాయని దేవినేని అవినాష్ మండిపడ్డారు. రాణిగారితోటలో సోమవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఆయన పాల్గొని ప్రారంభించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో అవినాష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. నగరంలో 90 శాతానికి పైగా రోడ్లు, పార్కుల నిర్మాణం పూర్తి చేశామన్నారు. నగరంలో ఫ్లైఓవర్ల నిర్మాణం పూర్తి చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని చెప్పారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా ఉండి అసెంబ్లీలో ఏ రోజు కూడా నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడలేని దద్దమ్మ గద్దె రామ్మోహనరావు అని విమర్శించారు. అరకొర మిగిలిన రోడ్లు, గుంటల వద్దకు వెళ్లి ఫోటోషూట్ చేయడం సిగ్గు చేటన్నారు. నియోజకవర్గ అభివృద్ధిపై దమ్ము ఉంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు. టీడీపీ చేసిన స్కామ్‌లను కప్పిపెట్టేందుకే సీఎం జగన్‌పై విమర్శలు చేస్తున్నారన్నారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్, ఆ పార్టీ నాయకులు టీడీపీ మాయలో పడ్డారన్నారు. ఉచిత ఇసుక పేరుతో టీడీపీ దోపిడీ చేసినప్పుడు పురందేశ్వరికి కనపడలేదా అని ప్రశ్నించారు. టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు సీఎం జగన్‌పై ఎన్ని విమర్శలు చేసినా రాష్ట్ర ప్రజలందరూ సీఎం వైఎస్ జగన్ వెంటే ఉన్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి తెలియజేసేదే సామాజిక బస్సు యాత్ర అన్నారు. కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

స్మృతివనం పనులు గడువులోగా పూర్తి చేయండి

పటమట(విజయవాడతూర్పు): బందరురోడ్డులోని స్వరాజ్‌మైదానంలో జరుగుతున్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్మృతివనం పనులు వేగవంతం చేయాలని, పనులు గడువులోగా పూర్తి చేయాలని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. సోమవారం ఆయన ఈ ప్రాంతాన్ని సందర్శించి, పనులను పరిశీలించారు. డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జీవిత చరిత్రలో భాగంగా బాల్యం నుంచి రాజ్యాంగం రాసేంత వరకు ముఖ్యమైన ఘట్టాలకు సంబంధించిన ఛాయ చిత్రాలను, వస్తువులను ప్రదర్శించేందుకు మ్యూజియాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంబేడ్కర్ పోరాట పటిమ, సేవలు భావితరాలకు ఎంతగానో స్ఫూర్తిదాయకమని ఆ నిర్మాణ పనుల్లో ఎటువంటి లోపం లేకుండా జరగాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా సందర్శకులు సందర్శించే విధంగా 125 అడుగుల కాంస్య విగ్రహం, స్మృతివనం అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ప్రాజెక్ట్ మేనేజర్ జావీద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాల హర్షం..

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): స్మృతివనం నిర్మించడం పట్ల ప్రజా సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ ప్రజాసంఘాల ప్రతినిధులతో కలిసి సోమవారం స్మృతివనాన్ని సందర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, డీహెచ్‌పీఎస్ ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, బుట్టి రాయప్ప, వెంకట్రావు, ఈశ్వరరావు, కొండపల్లి కృష్ణ ఉన్నారు.

ఉత్సాహంగా ‘వై ఏపీ నీడ్స్ జగన్’



సంక్షేమ పథకాల లబ్ధి వివరాల బోర్డును ఆవిష్కరించిన అవినాష్, నాయకులు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): రాష్ట్రంలో పేద ప్రజలకు మంచి చేయడంతోనే ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా మళ్లీ వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కావాలని అడుగుతున్నామని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ చెప్పారు. 6వ డివిజన్ 32వ సచివాలయ పరిధిలోని బ్రహ్మానందరెడ్డి నగర్‌లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఆ సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాల ద్వారా జరిగిన లబ్ధిని వివరిస్తూ సచివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ ప్లే బోర్డును అవినాష్ ఆవిష్కరించారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఇంటింటికీ వెళ్లి అవినాష్ కరపత్రాలను అందజేసి వివరించారు.

కొండ ప్రాంతాల్లో అభివృద్ధి..

అవినాష్ మాట్లాడుతూ లక్షలాది మందికి అవసరమైన ధ్రువీకరణ పత్రాలను అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. ఇప్పుడు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారన్నారు. ఈ సచివాలయం పరిధిలో 5,590 మందికి 19 కోట్ల 50 లక్షల రూపాయలను వివిధ సంక్షేమ పథకాల రూపంలో అందజేశామని చెప్పారు. వైఎస్.జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాతే కొండ ప్రాంతాల్లో అభివృద్ధి మొదలైందన్నారు. కొండ చివరి ప్రాంతాలకు సైతం వలంటీర్లు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని చెప్పారు. ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్నాం కాబట్టే దమ్ముగా ధైర్యంగా ఆంధ్రాకు జగనే కావాలి అని అడుగుతున్నామని అవినాష్ అన్నారు. కార్పొరేటర్ వియ్యపు అమర్నాథ్, తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ఇజ్జాడ తేజ, పార్టీ డివిజన్ అధ్యక్షుడు లంకా అబ్బినాయుడు, బుర్రి జగ్జీవన్ రావు, ప్రభుదాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్పందన అర్జీలను త్వరగా పరిష్కరించండి

- వీఎంసీ కమిషనర్ స్వప్నిల్‌దినకర్ పుండ్కర్
- స్పందనకు 30 ఫిర్యాదులు



స్పందనలో అర్జీని స్వీకరిస్తున్న వీఎంసీ కమిషనర్ స్వప్నిల్‌దినకర్ పుండ్కర్, అధికారులు

పటమట(విజయవాడతూర్పు): ప్రజల నుంచి వచ్చిన స్పందన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని, సమస్యలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్‌దినకర్ పుండ్కర్ ఆదేశించారు. వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం జరిగిన స్పందనలో ఆయన అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా నగరంలోని ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన 30 మంది అర్జీదారుల నుంచి దరఖాస్తులు తీసుకుని సంబంధిత అధికారులకు సిఫార్సు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేయాలని, అర్జీదారుల సంతృప్తే లక్ష్యంగా పనిచేయాలన్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంపై - 15, యూసీడీ విభాగం - 6, ఇంజినీరింగ్ విభాగం - 5, రెవెన్యూ, హెల్త్, ఎలక్షన్, అడిషనల్ కమిషనర్(ప్రాజెక్ట్)విభాగంపై ఒక్కో ఫిర్యాది అందిందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ కె.వి. సత్యవతి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రత్నావళి, ప్రాజెక్ట్ ఆఫీసర్(యూసీడీ) రోహిణి, జాయింట్ డైరెక్టర్ (అమృత్) కె.లత, డెప్యూటీ సిటీ ప్లానర్ జుబిన్ సిరన్ రాయ్, చీఫ్ ఇంజినీర్ ప్రభాకర్‌రావు, డెప్యూటీ కమిషనర్(రెవెన్యూ) వెంకటలక్ష్మి, ఏడీహెచ్ శ్రీనివాస్, ఎస్టేట్ ఆఫీసర్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు

నూతన భవనం పరిశీలన

పటమట(విజయవాడతూర్పు): విజయవాడ నగర పాలకసంస్థ ప్రధాన కార్యాలయం ప్రాంగణంలో జరుగుతున్న నూతన జీ ప్లస్ 9 భవనాన్ని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్‌దినకర్ పుండ్కర్ సోమవారం పరిశీలించారు.

భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నాణ్యత ప్రమాణాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. గ్రౌండ్, మొదటి, మూడవ అంతస్తు వాణిజ్యపరంగా కేటాయించగా, రెండవ అంతస్తులో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో కొన్ని విభాగాలకు కేటాయించామని చెప్పారు. లైటింగ్, ఇంటీరియర్, ఫ్లోరింగ్, పెయింటింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

పోలీస్ స్పందనకు 91 ఫిర్యాదులు



వృద్ధుడి సమస్యను తెలుసుకుంటున్న డీసీపీ అజిత వేజెండ్ల

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ టీకే రాణా ఆదేశాల మేరకు రూరల్ డీసీపీ అజిత వేజెండ్ల సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బాధితుల నుంచి అర్జీలను స్వీకరించి వారితో మాట్లాడటంతో పాటు దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి అర్జీలను స్వీకరించారు. అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలకు ఆమె ఆదేశాలు జారీ చేశారు. ఈ ఫిర్యాదుల్లో 24 నగదు లావాదేవీలకు సంబంధించినవి, 14 భార్యాభర్తలు, కుటుంబ కలహాలు, 21 సివిల్ వివాదాలు, వివిధ మోసాలకు సంబంధించినవి 13 ఫిర్యాదులు, 5 ఇంటి అద్దె, ఒక బైక్ దొంగతనం, ఇతర చిన్న చిన్న సమస్యలు మొత్తం 91 ఫిర్యాదులను డీసీపీ స్వీకరించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ



భవానీపురం(విజయవాడపశ్చిమ): భవానీపురం శివాలయం సెంటర్‌కు చెందిన జై హనుమాన్ భక్త బృందం అండ్ జీఆర్ఆర్, బీఎంఆర్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో గొల్లపూడిలోని మహాత్మాగాంధీ హోల్ సేల్ కమర్షియల్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన అయ్యప్ప స్వామి కలశపూజ, 3వ పడిపూజ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. భారీగా నిర్మించిన వేదిక వరకు 18 మెట్లు ఏర్పాటు చేయగా పైన అరటి దొప్పలతో స్వామివార్ల పూజా మందిరాలను నిర్మించారు. కేరళ సంప్రదాయ రీతిలో రాము గురుస్వామి పూజాధికాలను నిర్వహించారు. స్వామివారికి పంచహారతులు, హరివరాసనం నిర్వహించారు. గాయకులు కుమార స్వామి కీర్తనలు ఆలపించారు. కాంప్లెక్స్ ప్రాంగణం అయ్యప్ప శరణు ఘోషతో మారుమోగింది. పీఠాధిపతి, గురుస్వామి జి.రమణారెడ్డి, గురుస్వామి మల్లేశ్వరరావు నేతృత్వంలో నిర్వహించిన పడిపూజా మహోత్సవంలో వేలాదిగా అయ్యప్పలు, భవానీలు, గోవింద స్వాములు పాల్గొన్నారు.

26 నుంచి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ప్రతి లబ్ధిదారునికి పథకాలు అందించేందుకు ఈ నెల 26వ తేదీ నుంచి ప్రారంభం కానున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి కమిటీ సభ్యులతో వర్చువల్‌గా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి జనవరి 26వ తేదీ వరకు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహిస్తారన్నారు. ఇందులో భాగంగా వివిధ ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు ఆయుష్మాన్ భారత్, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి యోజన, సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, విశ్వకర్మ యోజన, పోషణ్ శక్తి నిర్మాణ్ అభియాన్, జన్ ధన్ యోజన తదితర పథకాలను ప్రచారం కల్పించాలన్నారు. రోజుకు రెండు పంచాయితీల్లో ప్రచార వాహనంతో చిత్ర ప్రదర్శన, సాంస్కృతిక ప్రదర్శనలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. నియోజకవర్గాల వారీగా గ్రామీణ, పట్టణ, ఏజెన్సీ ప్రాంతాల్లో లబ్ధిదారులతో సమావేశాలు నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. యాత్ర జరిగే రోజుల్లో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కోరారు.

ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు జిల్లా స్థాయిలో డీపీవో నోడల్ అధికారిగా వ్యవహరిస్తారన్నారు. ప్రచారానికి అవసరమైన సామగ్రిని సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సమావేశంలో డీపీవో జయచంద్ర గాంధీ, డీఆర్డీఏ పీడీ శ్రీనివాస రావు, ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి, పంచాయతీ రాజ్ ఎస్ఈ ఎ.నాగేశ్వరరావు, ఫిషరీస్ డీడీ నాగరాజా, అగ్రికల్చర్ జేడీ ఎస్.నాగమణమ్మ పాల్గొన్నారు.

విద్యార్థుల మృతి బాధాకరం



విద్యార్థి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న అవినాష్


పటమట(విజయవాడతూర్పు): స్నేహితులతో కలిసి సరదాగా ఫొటోషూట్ తీసుకునేందుకు వెళ్లి చెరువులో పడి విద్యార్థులు మృతి చెందడం బాధాకరమని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. విద్యార్థుల కుటుంబ సభ్యులను సోమవారం ఆయన పరామర్శించారు. 14వ డివిజన్‌కు చెందిన విద్యార్థులు గుజ్జర్లపూడి అంకిత్, నడికుదిటి శివవర్ధన్ గన్నవరం సావరగూడెం చెరువులో పడి విద్యార్థులు మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం విద్యార్థుల మృతదేహాలను సందర్శించి, నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను అవినాష్ పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతో భవిష్యత్ ఉన్న విద్యార్థులు అకాల మరణం చెందడం బాధాకరమన్నారు. యువత, విద్యార్థులు సామాజిక మాధ్యమాల వ్యామోహంలో ప్రాణాలు కోల్పోవద్దని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య డి.సూర్యచంద్రరావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 56వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు ఉత్సవం ఆ కళాశాల గ్రంథాలయ ప్రాంగణంలో సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సూర్యచంద్రరావు మాట్లాడుతూ.. గ్రంథాలయాలను విద్యార్థులు పూర్తి స్థాయిలో వినియోగించుకున్నప్పుడే మంచి విజ్ఞాన సంపన్నులవుతారన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ గ్రంథాలయాలను వినియోగించుకొని అనేక మంది గొప్ప మహనీయులుగా ఎదిగారన్నారు. అటువంటి వారి జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీలకు నగరంలోని పాఠశాలలు, కళాశాలల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులకు బహుమతులను అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, గ్రంథాలయ విభాగాధిపతి శ్రీనివాసురాజు, అసిస్టెంట్ లైబ్రేరియన్లు నాగలక్ష్మి, విజయలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తిక పూజలు



స్వామి వారికి పంచహారతులు



సహస్ర లింగార్చన నిర్వహిస్తున్న అర్చకుడు



వన్‌టౌన్ పాత శివాలయంలో భక్తుల రద్దీ

తొలి సోమవారం కావడంతో ఆలయాలకు పోటెత్తిన భక్తులు



మొగల్రాజపురం శివాలయంలో..



దీపాలు వెలిగిస్తున్న మహిళలు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): పవిత్రమైన కార్తిక మాసం తొలి సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని నగరంలోని పలు శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. పరమశివుడిని స్మరించుకుంటూ భక్తులు చేసిన హరనామస్మరణతో ఆలయాలు మారుమోగాయి. తెల్లవారుజాము నుంచి శివాలయాలన్నింటిలోనూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధానంగా స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, లింగార్చన తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా జరిపారు. ప్రధానంగా ఆయా ఆలయాల్లో భక్తులు తెల్లవారుజాము నుంచి క్యూలైన్లలో బారులు తీరారు. ఉదయం, సాయంత్రం ఆలయాల్లో దీపాలు వెలిగించారు. వన్‌టౌన్ శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో నక్త దీక్షా మహోత్సవాలను పురస్కరించుకొని స్వామి వారికి రుద్రాభిషేకం, బిల్వార్చన, దశశాంతులు, సహస్రనామార్చనలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.

మల్లేశ్వర స్వామికి విశేష పూజలు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న మల్లేశ్వర స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. మల్లేశ్వర స్వామి వారి బాలాలయంలో స్వామి వారికి పంచామృత అభిషేకాలు, అర్చనలు జరిపారు. త్రికాల పూజలను నిర్వహించగా పలువురు ఉభయదాతలు పూజల్లో పాల్గొన్నారు. నటరాజ స్వామి వారి ఆలయం సమీపంలో సహస్ర లింగార్చన నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పూజలో పాల్గొన్నారు. సాయంత్రం శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్లకు పంచహారతుల సేవ అనంతరం ఊంజల్ సేవ, సహస్ర దీపాలంకరణ సేవ జరిగింది.

యనమలకుదురు ఆలయంలో..



పెనమలూరు: యనమలకుదురు గ్రామంలో వేంచేసి ఉన్న పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామివారి ఆలయంలో సోమవారం కార్తిక పూజలు నిర్వహించారు. మొదటి కార్తిక సోమవారం కావటంతో భక్తులు ఉదయం 5 గంటలకే ఆలయానికి వచ్చారు. స్వామివారికి ఏకరుద్రాభిషేకం, విశేష అలంకరణ, శాంతిక ల్యాణం చేశారు. రాత్రి కార్తిక దీపాలు వెలిగించారు. అనంతరం పటమటకు చెందిన హవీష్ చౌదరి కళాక్షేత్ర అకాడమీ చిన్నారులతో కూచిపూడి నృత్య ప్రదర్శన అత్యంత వైభవంగా చేశారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ డైరెక్టర్ వీజీ రెడ్డి సతీమణి వీజీ బిందు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 43 మందికి జైలు, జరిమానా

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): మద్యం సేవించి వాహనాలు నడిపే 43 మందికి జైలు, జరిమానా విధిస్తూ ఏడో అడిషనల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్, ఆరో మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తులు సోమవారం తీర్పు వెల్లడించారు. వీరిలో ఒక వ్యక్తికి 19 రోజులు, రూ.10 వేలు జరిమానా, 18 మందికి 2 రోజుల నుంచి 15 రోజుల వరకు జైలు శిక్షతో పాటు రూ.10 వేలు జరిమానా విధించారు. ఇద్దరికీ ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున జరిమానా, మిగిలిన 22 మంది వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.10 వేలు జరిమానా విధించారు.

- వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): కేబీఎన్ కళాశాల రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 22, 23 తేదీల్లో ‘రసాయన శాస్త్రంలో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర, ప్రస్తుత ప్రగతి, రానున్న పరిస్థితులు’ అంశంపై జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు తెలిపారు. కళాశాల ప్రాంగణంలో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు.

సాక్షి బిజినెస్
మంగళవారం
21-11-2023

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు		
సెన్సెక్స్ ▽	140	65,655
నిఫ్టీ ▽	38	19,694

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

విదేశీ సూచీలు (సోమ రెండు రాత్రి 11.30 గంటలకు)			
నాస్‌డాక్	14,246	△	121
డోజోన్స్	35,072	△	125
ఎఫ్‌టీఎస్ఈ 100	7,496	▽	8
డాక్స్	15,901	▽	18
షాంఘై	3,068	△	14
నికాయ్	33,388	▽	197

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ రూ.లలో

ముంబై	
బంగారం (99.9 స్వచ్ఛత)	60,888
బంగారం (99.5 స్వచ్ఛత)	60,644
వెండి (కేజీ)	72,561

ఫారెక్స్ రేట్లు రూ.లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్		82.52	84.19
£	బ్రిటన్ పౌండ్		102.38	105.73
€	యూరో		89.52	92.61
¥	జపాన్ ఎన్ (100)		55.11	56.80
AU$	ఆస్ట్రేలియా డాలర్		53.39	55.74
S$	సింగపూర్ డాలర్		59.89	64.58
SAR	సౌదీ రియాల్		21.27	22.89
UAE D	యూఏఈ దిర్హామ్		21.79	23.59
¥	చైనా యువాన్		10.51	12.58

నష్టాలొస్తున్నా ఫ్యూచర్స్ ట్రేడింగ్

ఇన్వెస్టర్ల తీరుపై సెబీ చైర్‌పర్సన్ మాధవి పురి ఆశ్చర్యం



బాంబే స్టాక్ ఎక్స్చేంజ్‌లో ఇన్వెస్టర్ రిస్క్ రిడక్షన్ యాక్సెస్ (ఐఆర్ఆర్ఏ) ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభిస్తున్న బీఎస్ఈ చైర్‌పర్సన్ ఎస్ఎస్ ముంద్రా, ఎండీ, సీఈఓ సుందరరామన్ రామమూర్తితో సెబీ చైర్‌పర్సన్ మాధవి పురి బుచ్

ముంబై: ఫ్యూచర్స్, ఆప్షన్స్ విభాగంలో 90 శాతం మంది నష్టపోతున్నా.. ఇన్వెస్టర్లు మాత్రం డెరివేటివ్స్‌నే ఇష్టపడుతుండటం ఆశ్చర్యం కలిగిస్తోందని మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ చైర్‌పర్సన్ మాధవి పురి బుచ్ వ్యాఖ్యానించారు. ఇన్వెస్టర్లు దీర్ఘకాలిక దృష్టితో మదుపు చేయాలని, తద్వారా ద్రవ్యోల్బణాన్ని మించి రాబడులు అందుకోవడానికి అవకాశం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. బీఎస్ఈలో ఇన్వెస్టర్ రిస్క్ రిడక్షన్ యాక్సెస్ (ఐఆర్ఆర్ఏ) ప్లాట్‌ఫాంను ఆవిష్కరించిన సందర్భంగా బుచ్ ఈ విషయాలు తెలిపారు. సెబీ ఇటీవల నిర్వహించిన అధ్యయనంలో ఎఫ్అండ్ఓ సెగ్మెంట్‌లో ట్రేడింగ్ చేసిన 45.24 లక్షల మందిలో కేవలం 11 శాతం మంది మాత్రమే లాభాలు ఆర్జించినట్లు వెల్లడైందని ఆమె చెప్పారు. పరిస్థితులు తమకు అనుకూలంగా ఉండవని తెలిసీ చాలా మంది ఇన్వెస్టర్లు డెరివేటివ్స్‌పై బెట్టింగ్ చేస్తుండటమనేది తనకు కాస్త గందరగోళ వ్యవహారంగా అనిపిస్తుందని బుచ్ చెప్పారు. ప్రతిరోజూ ఎఫ్అండ్ఓ సెగ్మెంట్‌లో డబ్బులు పోగొట్టుకోవడం కన్నా పెట్టుబడుల విషయంలో దీర్ఘకాలికమైన, నిలకడైన వ్యూహాన్ని పాటించడం శ్రేయస్కరమని, తద్వారా సంపదను సృష్టించుకోవడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆమె వివరించారు.

ఐఆర్ఆర్ఏతో పొజిషన్ల స్క్వేర్ ఆఫ్..
బ్రోకరేజీ సిస్టమ్‌లో అంతరాయం ఏర్పడ్డ పక్షంలో ట్రేడరు తమ ఓపెన్ పొజిషన్లను స్క్వేర్ ఆఫ్ చేసుకునేందుకు ఐఆర్ఆర్ఏ ప్లాట్‌ఫాం ఉపయోగపడుతుంది. పరిశ్రమ వర్గాల ప్రకారం బ్రోకరేజీ సిస్టమ్ పనిచేయకపోతే ఐఆర్ఆర్ఏని డౌన్‌లోడ్ చేసుకునేందుకు ట్రేడర్‌కి ఎస్ఎంఎస్ వస్తుంది. దాన్ని ఉపయోగించుకుని రెండు గంటల వ్యవధిలోగా ట్రేడరు తమ ఓపెన్ పొజిషన్స్‌ను స్క్వేర్ ఆఫ్ చేసుకోవచ్చు.

రెండో రోజూ మార్కెట్ డీలా

సెన్సెక్స్ 140 పాయింట్లు డౌన్ • 65,655 వద్ద ముగింపు • నిఫ్టీ 38 పాయింట్లు మైనస్

వరుసగా రెండో రోజు దేశీ స్టాక్ మార్కెట్లు డీలా పడ్డాయి. **విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల(ఎఫ్‌పీఐలు) నిరంతర అమ్మకాలు** ప్రభావం **చూపాయి. ఆటో, యుటిలిటీ, కమోడిటీ షేర్లు అమ్మకాల** ఒత్తిడికి **లోనయ్యాయి. వెరసి సెన్సెక్స్ 140 పాయింట్లు క్షీణించి** 65,655 వద్ద **ముగిసింది. నిఫ్టీ 38 పాయింట్ల నష్టంతో 19,694** వద్ద స్థిరపడింది. **ఆద్యంతం హెచ్చుతగ్గుల మధ్య కదిలిన మార్కెట్లు** చివరికి **అమ్మకాలదే పైచేయి కావడంతో వెనకడుగు** వేశాయి. **వెరసి సెన్సెక్స్ 65,844 పాయింట్ల** వద్ద గరిష్టాన్ని **తాకగా.. 65,548 స్థాయిలో** కనిష్టాన్నీ చవి **చూసింది. ఇది 247 పాయింట్ల** నష్టం **కాగా.. ఇంట్రాడేలో** నిఫ్టీ సైతం **19,756–19,670 పా**యింట్ల మధ్య **ఊగిసలాడింది.** దీర్ఘకాలంగా **బలపడుతున్న** వడ్డీ రేట్లు, **ప్రపంచ ఆర్థి**క మందగమ**నంపై ఆం**దోళనలు **అమ్మకాలకు** దారి చూపు**తున్నట్లు** మార్కెట్ **విశ్లేష**కులు అభిప్రా**య**పడ్డారు.

ఐటీ ప్లస్‌లో
ఎన్ఎస్ఈలో ప్రధానంగా ఆటో, మీడియా, మెటల్, ఎఫ్ఎంసీజీ, రియల్టీ రంగాలు 0.8–0.3 శాతం మధ్య డీలా పడగా.. ఐటీ 0.6 శాతం పుంజుకుంది. నిఫ్టీ దిగ్గజాలలో అదానీ ఎంటర్, బజాజ్ ఫైనాన్స్, ఎంఅండ్ఎం, ఎస్‌బీఐ లైఫ్, అల్ట్రాటెక్, బజాజ్ ఫిన్, టాటా మోటార్స్, ఏషియన్ పెయింట్స్, అదానీ పోర్ట్స్, హెచ్‌యూఎల్, యూపీఎల్, టాటా స్టీల్, జేఎస్‌డబ్ల్యూ 2.6–1 శాతం మధ్య నష్టపోయాయి. ఇతర బ్లూచిప్స్‌లో దివీస్, ఎయిర్‌టెల్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్, కోల్ ఇండియా, ఓఎన్‌జీసీ, టెక్‌మహీంద్రా 2–0.7 శాతం మధ్య లాభపడ్డాయి.

చిన్న షేర్లు ఓకే
బీఎస్ఈలో మిడ్ క్యాప్ ఇండెక్స్ యథాతథంగా నిలిస్తే.. స్మాల్ క్యాప్ 0.4 శాతం బలపడింది. ట్రేడైన షేర్లలో 1,997 నీరసించగా.. 1,840 పుంజుకున్నాయి. నగదు విభాగంలో వారాంతాన రూ. 478 కోట్ల విలువైన షేర్లు విక్రయించిన ఎఫ్‌పీఐలు తాజాగా మరో రూ. 646 కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. అయితే దేశీ ఫండ్స్(డీఐఐలు) స్వల్పంగా రూ. 78 కోట్ల విలువైన స్టాక్స్ కొనుగోలు చేయడం గమనార్హం!



రూపాయి రికార్డ్ కనిష్టం



డాలరుతో మారకంలో దేశీ కరెన్సీ చరిత్రాత్మక కనిష్టానికి చేరింది. ఇంటర్‌బ్యాంక్ ఫారెక్స్ మార్కెట్లో డాలరుతో మారకంలో 12 పైసలు కోల్పోయి 83.38 వద్ద ముగిసింది. ఇది సరికొత్త కనిష్టంకాగా.. ఇంతక్రితం ఈ నెల 13న 83.33 వద్ద నిలవడం ద్వారా లైఫ్‌టైమ్ కనిష్టానికి చేరింది. కాగా.. వారాంతాన రూపాయి 83.26 వద్ద నిలవగా.. తాజాగా 83.25 వద్ద స్థిరంగా ప్రారంభమైంది. ఆపై బలహీనపడుతూ చివరికి 83.38కు చేరింది. అయితే ఆరు ప్రధాన కరెన్సీలతో మారకంలో డాలరు 0.4 శాతం నీరసించి 103.48 వద్ద కదులుతున్నప్పటికీ ముడిచమురు బలపడటం, విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలు ప్రభావం చూపినట్లు ఫారెక్స్ వర్గాలు పేర్కొన్నాయి. లండన్ మార్కెట్లో బ్రెంట్ చమురు బ్యారల్ 0.75 శాతం పెరిగి 81.21 డాలర్లకు చేరింది. ఇక మరోవైపు ఈ నెల 10కల్లా దేశీ విదేశీ మారక నిల్వలు 46.2 కోట్ల డాలర్లు తగ్గి 590.32 బిలియన్ డాలర్లకు చేరాయి.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

21-11-2023	
విశాఖ	535–00
చిత్తూరు	603–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	535–00
విజయవాడ	535–00
రిటైల్ ధర (డజను)	72.00
20-11-2023 ఫామ్ ధర...	
హైదరాబాద్	535–00
వరంగల్	537–00
రిటైల్ ధర	5.95

కెనరా బ్యాంక్ నుంచి కొత్త ఉత్పత్తులు

118వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ప్రారంభం


ఎండీ, సీఈవో
కె. సత్యనారాయణ రాజు

హైదరాబాద్: ప్రభుత్వరంగ కెనరా బ్యాంక్ 118వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పలు కొత్త ఉత్పత్తులను కస్టమర్లకు అందుబాటులోకి తీసుకొచ్చింది. కెనరా బ్యాంక్ ఎండీ, సీఈవో కె. సత్యనారాయణ రాజుతోపాటు బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ఈ ఉత్పత్తులను ఆవిష్కరించారు. కార్పొరేట్ కస్టమర్ల కోసం ప్రత్యేకంగా 'కార్పొరేట్ ఏఐ1' అనే సేవను ప్రారంభించింది. ఇందులో భాగంగా ఇంటర్నెట్ బ్యాంకింగ్‌తోపాటు, ప్రత్యేకంగా 'కెనరా ఏఐ1 కార్పొరేట్' అనే యాప్ ద్వారా లావాదేవీలు నిర్వహించుకోవచ్చు. అలాగే, 18 రకాల సేవలను వాట్సాప్ బ్యాంకింగ్ చానల్ ద్వారా అందిస్తున్నట్టు ప్రకటించింది. కస్టమర్లు 9076030001 అనే వాట్సాప్ నంబర్‌కు హాయ్/హెలో అని మెస్సేజ్ పంపడం ద్వారా, కావాల్సిన సేవను పొందొచ్చు. అలాగే, కెనరా యూపీఐ 123 పే పేరుతో ఫీచర్ ఫోన్లను వినియోగిస్తున్న వారి కోసం ఐవీఆర్ ఆధారిత యూపీఐ సేవను సైతం కెనరా బ్యాంక్ తీసుకొచ్చింది. ఏ బ్యాంక్ ఖాతాదారులు అయినా 'కెనరా యూపీఐ 123 పే' సేవలను వినియోగించుకోవచ్చని ప్రకటించింది.



పోస్టాఫీసుల్లో బ్లూడార్ట్ డిజిటల్ లాకర్ సేవలు




న్యూఢిల్లీ: భారతీయ తపాలా శాఖతో బ్లూడార్ట్ ఒప్పందం చేసుకుంది. ఇందులో భాగంగా ఎంపిక చేసిన తపాలా కార్యాలయాల్లో బ్లూడార్ట్ డిజిటల్ లాకర్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీనివల్ల పార్సిల్ పొందాల్సిన వ్యక్తి రోజులో 24 గంటల్లో ఎప్పుడైనా డిజిటల్ లాకర్ వద్దకు వెళ్లి తీసుకోవడానికి అవకాశం ఉంటుందని బ్లూడార్ట్ ప్రకటించింది. ఎలాంటి సంతకాలతో పనిలేదని పేర్కొంది. పోస్టాఫీస్‌తో వ్యూహాత్మక ఒప్పందంలో భాగంగా ఎంపిక చేసిన పోస్టాఫీసుల్లో ఆటోమేటెడ్ డిజిటల్ పార్సిల్ లాకర్స్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపింది. లాకర్లలో పార్సిల్స్ సురక్షితంగా ఉంటాయని, తమకు కేటాయించిన కోడ్‌ను నమోదు చేయడం ద్వారా సులభంగా ప్యాకేజీను పొందొచ్చని వివరించింది. కేవలం గుర్తింపు ఉన్న వ్యక్తే వీటిని పొందగలరని తెలిపింది. కస్టమర్లు తమ వీలు ప్రకారం ప్యాకేజీలను పొందే అవకాశం కల్పించడమే ఇందులోని ఉద్దేశంగా బ్లూడార్ట్ ఎండీ బాల్‌ఫోర్ మాన్యుయేల్ ప్రకటించారు.

వృద్ధి స్పీడ్‌కు 'ఎన్నికల' అడ్డంకి

- 2024 ఎకానమీ అంచనా తగ్గించిన గోల్డ్‌మన్ శాక్స్
- 6.4 శాతం నుంచి 6.3 శాతానికి..



ముంబై: భారత్ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 2024 వృద్ధి అంచనాలను అమెరికన్ బ్రోకరేజ్ సంస్థ 10 బేసిస్ పాయింట్లు తగ్గించింది. 2023లో తొలి 6.4 శాతం అంచనాలను తాజాగా 6.3 శాతానికి తగ్గిస్తున్నట్లు తాజా నివేదికలో పేర్కొంది. ఎన్నికల సంవత్సరం అనిశ్చితి నెలకొనే అవకాశం తన తాజా అంచనాలకు కారణంగా పేర్కొంది. 2023–24 ఆర్థిక సంవత్సరంలో 6.2 శాతం, 2024–25 ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం వృద్ధి నమోదవుతుందని సంస్థ అంచనావేసింది. ఇక 2024లో వినియోగ ధరల సూచీ (సీపీఐ) ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం 5.1 శాతంగా ఉంటుందన్నది శాక్స్ అంచనా. 2023లో ఈ అంచనా 5.7 శాతంగా పేర్కొంది. 2025 తొలి నెలల్లోపు ఆర్‌బీఐ రెపో రేటు ప్రస్తుత 6.5 శాతం నుంచి అరశాతం తగ్గుతుందన్నది గోల్డ్‌మన్ శాక్స్ అంచనా. డాలర్ మారకంలో రూపాయి విలువ 2023లో సగటును 83గా ఉంటే, 2024లో 82కు బలపడుతుందని శాక్స్ నివేదిక పేర్కొంది.

ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. వివరించే కార్యక్రమంలో భాగంగా..


తిరుపతి జిల్లా గూడూరులో సంక్షేమ పథకాల వివరాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు


కృష్ణా జిల్లా పామర్రులో అభివృద్ధి పనులకు సంబంధించిన బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్


అంబేడ్కర్ కోనసీమ జిల్లా భట్నవిల్లిలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు


వైఎస్సార్ జిల్లా పైడికాలువలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పి. రవీంద్రనాథరెడ్డి


పశ్చిమగోదావరి జిల్లా ప్రాతాళ్లమెరకలో సంక్షేమ పథకాలపై లబ్ధిదారులతో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ నరసింహరాజు

విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో

భారీ అగ్ని ప్రమాదం

- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి
- బాధితులను ఉదారంగా ఆదుకోవాలని.. అధికారులకు ఆదేశం


మంటలను అదుపుచేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

సాక్షి, విశాఖపట్నం: విశాఖపట్నం షిప్పింగ్ హార్బర్‌లో ఆదివారం రాత్రి ఘోర అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఓ బోటులో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో ఈ దుర్ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో మొత్తం 45 బోట్లు కాలిపోయాయి. ఉద్దేశ్యపూర్వకంగానే కొందరు మద్యం మత్తులో ఈ బోట్లకు నిప్పు పెట్టినట్టు పోలీసులు ప్రాథమికంగా అనుమానించినప్పటికీ అది నిర్ధారణ కాలేదు. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే సీఎం జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. బాధిత మత్స్యకారులను ఆదుకునే విషయంలో ఆయన చాలా ఉదారంగా స్పందించారు. దగ్ధమైన బోట్ల విలువలో 80 శాతం మేర పరిహారంగా అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అలాగే, ఈ ఘటనపై లోతైన దర్యాప్తు జరిపి కారణాలు వెలికితీయాలన్నారు.

ప్రమాదవశాత్తూ దుర్ఘటన..
తొలుత.. ఆదివారం అర్ధరాత్రి కొంతమందితో కలిసి ఓ యూట్యూబర్ హార్బర్‌లోని జీరో నెంబర్ జెట్టీలో లంగరు వేసి ఉన్న బోటులో మందు పార్టీ చేసుకున్నాడని, వారిలో వారికి గొడవ మొదలై నిప్పు పెట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని అనుమానించారు. అలాగే, యూట్యూబర్‌కు చెందిన బోటును మరొకరికి అమ్మారని, కొనుగోలు చేసిన వ్యక్తి ఆ సొమ్మును సకాలంలో ఇవ్వకపోవడంతో బోటును తగులబెడ్తానని కొన్నాళ్లుగా హెచ్చరిస్తున్నాడని, అలా ఆదివారం అర్ధరాత్రి అన్నంత పనీ చేశాడన్న ప్రచారం కూడా జరిగింది. సంఘటన స్థలంలో ఉండి తగలబడిపోతున్న బోట్లను తన సెల్‌ఫోన్లో యూట్యూబర్ చిత్రీకరించి తన యూట్యూబ్‌లో ఉంచడం కూడా ఈ అనుమానాలకు బలం చేకూరింది. దీంతో పోలీసులు ఆ యూట్యూబర్‌తో పాటు మరొకరిని అదుపులోకి తీసుకున్నారు. ప్రాథమిక విచారణలో అది నిర్ధారణ కాకపోవడంతో ప్రమాదవశాత్తూ అగ్నిప్రమాదం సంభవించిందని పోలీసులు కేసు నమోదు చేశారు. మరోవైపు.. ఈ జెట్టీలో 10 రోజుల క్రితం వరకు సీసీ కెమేరాలు ఉండేవి. కానీ, హార్బర్ ఆధునీకరణ పనుల కారణంగా వీటిని తొలగించారు. దీంతో ఘటనపై దర్యాప్తునకు ప్రతిబంధకంగా మారింది.

45 మెకనైజ్డ్ బోట్లు అగ్నికి ఆహుతి..
ఈ ప్రమాదంలో మొత్తం 45 మెకనైజ్డ్ బోట్లు దగ్ధమైనట్లు అధికారులు గుర్తించారు. వీటిలో 36 బోట్లు పూర్తిగాను, తొమ్మిది బోట్లు పాక్షికంగాను దగ్ధమయ్యాయి. కొన్ని బోట్లు పూర్తిగా నీటిలో మునిగిపోగా మరికొన్ని వాటి ఆనవాళ్లు మాత్రమే కనిపిస్తున్నాయి. ఇక సోమవారం తెల్లవారుజామున వేటకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్న బోట్లు, వేటకు వెళ్లి హార్బర్‌కు వచ్చిన బోట్లు కూడా ప్రమాదానికి గురయ్యాయి. ఈ బోట్లలో ఉన్న వేల లీటర్ల డీజిల్, టన్నుల కొద్దీ వేటాడి తెచ్చిన చేపలు, రొయ్యలు అగ్నికి ఆహుతయ్యాయి. ఒక్కో బోటు విలువ దాని స్థితిని బట్టి రూ.25 నుంచి 60 లక్షల వరకు ఉంటుందని అంచనా. ఈ లెక్కన అగ్నిప్రమాదంతో కోట్లాది రూపాయల నష్టం వాటిల్లినట్టు భావిస్తున్నారు.

అప్రమత్తమైన యంత్రాంగం
ప్రమాద వార్త తెలుసుకున్న వెంటనే విశాఖ జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. అందుబాటులో ఉన్న అగ్నిమాపక శకటాలను హుటాహుటిన ఘటనా స్థలానికి తరలించింది. అగ్నిమాపక శాఖ శకటాలతో పాటు విశాఖ పోర్టు అథారిటీ, కోస్టుగార్డు, నేవీలకు చెందిన అత్యాధునిక ఫైర్ ఫైటింగ్ వాహనాలను రంగంలోకి దించారు. సుదీర్ఘ శ్రమ అనంతరం ఎట్టకేలకు సోమవారం వేకువజామున మంటలను అదుపు చేయగలిగారు. మంటలు ఇతర బోట్లకు వ్యాపించకుండా విజయవంతంగా కట్టడి చేశారు.

తప్పిన పెనుముప్పు..
హార్బర్‌లో అగ్నిప్రమాదం సంభవించిన ప్రాంతానికి కొద్దిమీటర్ల దూరంలోనే హిందుస్తాన్ పెట్రోలియంకు చెందిన డీజిల్ బంకరింగ్ ఇన్‌స్టాలేషన్ ఉంది. అక్కడ 365 కిలోలీటర్ల డీజిల్ నిల్వలున్నాయి. అలాగే, హార్బర్ సమీపంలోనే విశాఖ కంటైనర్ టెర్మినల్ ప్రైవేటు లిమిటెడ్ (వీసీటీపీఎల్) కూడా ఉంది. అక్కడ ఇతర దేశాలకు ఎగుమతి చేసే సరుకూ సిద్ధంగా ఉంది. దీంతో ఏదైనా పేలుడు సంభవించి ఆ శకలాలు వచ్చి పడితే ఏం జరుగుతుందోనని ఆందోళన చెందారు. అయితే, అలాంటి ప్రమాదం జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. మరోవైపు.. పోలీసు, అగ్నిమాపక శాఖ, మత్స్యశాఖ, రెవెన్యూ శాఖల అధికారులు రాత్రంతా ప్రమాద స్థలంలోనే ఉంటూ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించారు.

ఎంపీ, ఎమ్మెల్యేల పరామర్శ
ఘటనా స్థలిని విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్‌కుమార్, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, మత్స్యశాఖ కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయచందర్, కలెక్టర్ ఎ. మల్లికార్జున, పోలీస్ కమిషనర్ ఎ. రవిశంకర్, జాయింట్ కలెక్టర్ కేఎస్ విశ్వనాథన్‌లు ఫిషింగ్ హార్బర్‌కు చేరుకుని ప్రమాదం తీరుతెన్నులను పరిశీలించారు. బోటు యజమానులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. మరోవైపు.. టీడీపీ, జనసేన, సీపీఐ, సీపీఐ(ఎం) నాయకులు హార్బర్‌ను సందర్శించారు.

నష్టం తేలగానే పరిహారం: మంత్రి అప్పలరాజు

ఇక ఈ ప్రమాదంపై సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అత్యంత ఉదారంగా స్పందించారని మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు తెలిపారు. ఈ ఘటనలో బోట్లు కాలిపోయిన యజమానులకు వాటిల్లిన నష్టంలో 80 శాతం పరిహారంగా ఇవ్వాలని ఆదేశించారని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశాలతో సోమవారం మధ్యాహ్నం మంత్రి ఘటనాస్థలిని సందర్శించారు. కాలిపోయిన, మునిగిపోయిన బోట్లను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ దుర్ఘటన దురదృష్టకరమన్నారు. దగ్ధమైన బోట్ల విలువ నష్టాన్ని అంచనా వేశాక ఆ మొత్తంలో 80 శాతం ప్రభుత్వం తక్షణమే పరిహారంగా చెల్లిస్తుందన్నారు. గతంలో హుద్‌హుద్, తిత్లీ తుపానుల సమయంలోనూ ఈ హార్బర్‌లో బోట్లు దెబ్బతిన్నాయని.. కానీ, అప్పటి ప్రభుత్వం వీరికి నష్టపరిహారం ఇస్తామని హామీ ఇచ్చినా అమలుచేయలేదని ఆయన గుర్తుచేశారు. అందువల్లే ప్రభుత్వ పరిహారంపై నమ్మకంలేక మత్స్యకారుల్లో ఆందోళన నెలకొందన్నారు. కానీ, సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన హామీని కచ్చితంగా అమలుచేస్తారని అప్పలరాజు స్పష్టంచేశారు. మంటలను అదుపుచేయడంలో విశాఖ పోర్టు, సీఐఎస్ఎఫ్, నేవీ తదితర సంస్థలు ఎంతో కృషి చేశాయని కొనియాడారు. త్వరలోనే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టంచేశారు.

బాధిత మత్స్యకారులపట్ల

సీఎం జగన్ ఉదారత

బోట్ల విలువలో 80 శాతం పరిహారం ఇవ్వండి

మానవతా దృక్పథంతో సాయం చేయండి	బోట్లకు బీమా లేదనో లేదా వేరే ఇతర సాంకేతిక కారణాలు చెప్పకండి
	భవిష్యత్తులో బోట్లకు బీమా చేయించుకునేలా తోడ్పాటునివ్వండి
	ఇలాంటి కష్టకాలంలోనే వారికి మనం భరోసా కల్పించాలి

సాక్షి, అమరావతి: విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో అగ్నిప్రమాదం కారణంగా బోట్లు కోల్పోయిన మత్స్యకారులకు కనీవినీ ఎరుగని రీతిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహాయం ప్రకటించారు. దగ్ధమైన బోట్ల విలువలో 80 శాతం మేర పరిహారంగా అందించాల్సిందిగా అధికారులను ఆయన ఆదేశించారు. మంత్రి సీదిరి అప్పలరాజు ఘటనా స్థలానికి వెళ్లాలని కూడా సూచించారు. ఈ దుర్ఘటనపై సోమవారం ఉదయం సీఎంఓ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. సీఎం ఆదేశాల మేరకు మంత్రి సీదిరి అప్పలరాజు సహా జిల్లా కలెక్టర్ ఘటనా స్థలానికి వెళ్లారని.. బాధితులకు పూర్తి భరోసానిచ్చామని వారు చెప్పారు. ప్రమాదంలో 36 బోట్లు దగ్ధం కాగా, మరో 9 బోట్లు పాక్షికంగా దెబ్బతిన్నాయన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. ప్రమాదంలో బోట్లు దగ్ధంకావడం మత్స్యకారుల జీవితాలకే పెద్దదెబ్బ అని.. ఇలాంటి పరిస్థితుల్లో వారి జీవితాలను నిలబెటాల్సిన అవసరం ఉందన్నారు. సాయం విషయంలో అత్యంత మానవతా దృక్పథంతో వ్యవహరించాలన్నారు. మానవత్వం అనే పదానికి అర్థం చెబుతూ.. మత్స్యకారుల జీవితాలను తిరిగి నిలబెట్టేలా ఈ సాయం ఉండాలన్నారు. అందుకే ఈ విషయంలో ఉదారంగా ఉండాలని ఆదేశించారు. దగ్ధమైన బోట్ల విలువలో 80శాతం మేర పరిహారంగా ఇవ్వాలని, వారు తిరిగి తమ జీవితాలను నిలబెట్టుకునేలా అండగా ఉండాలన్నారు. బోట్లకు బీమా లేదనో, లేక వేరే ఇతర సాంకేతిక కారణాలను చూపి బాధితుల జీవితాలను గాలికి వదిలేయడం సరికాదన్నారు. ఇలాంటి కష్టం కాలంలోనే వారికి పూర్తి భరోసా కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందని సీఎం జగన్ అధికారులకు స్పష్టంచేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాద సమయాల్లో ఇబ్బందిలేకుండా బోట్లకు బీమా చేయించుకునేలా అధికారులు తోడ్పాటు అందించాలన్నారు.

రూ.12కోట్ల మేర నష్టం!
ఇక ప్రాథమిక అంచనా ప్రకారం.. బోట్ల దగ్ధం కారణంగా దాదాపు రూ.12 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లుగా భావిస్తున్నారని, అధికారులు తుది నివేదిక సిద్ధంచేస్తున్నారని సీఎంఓ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.


ఘటనాస్థలిని పరిశీలిస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు